శ్రీ పి· అశోక గజపతి రాజు:– ఇది డెమోక్రసీనా అధ్యక్షా? ఈ విధంగా వీరంతా గగ్గోలు చేయడం న్యాయం కాదని, ప్రజాస్వామ్యం కాదనీ, ఇలా వుంటే మంచిది కాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను· అధ్యక్షా, మనం ప్రాధమిక విద్యకోసం రు·549·60 కోట్లు ఎవరి కోసం తెచ్చాము అధ్యక్షా, పేదవారికి తెచ్చాము· పేద పిల్లల కోసం····

(అంతరాయం)

పేదవారు చదువుకోవాలని మనం లోన్ తెచ్చి స్కూల్స్ ఏర్పాటుచేసి వారు చదువుకొని బాగుపడడానికి అస్కారం కలిగిస్తున్నాము·

(కాంగ్రెస్ ఐ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు పోడియంను చుట్టుముట్టారు)

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:– ఇది చాలా సీరియస్ విసయం· ఏమిటి అధ్యక్షా, ఇది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నథింగ్ సీరియస్· ప్రతిదానికి సీరియస్‌గా వస్తే ఎట్లా? ప్లీజ్ మీస్థానాలకు వెళ్లండి· మీరు కూర్చోండి నేను మాట్లాడుతాను· మీరు ముందు కూర్చోండి·

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్.– సార్ హౌస్‌ను వాయిదా వేసి డిస్కస్ చేయండి· ఎడ్జర్న్ చేసి ఫ్లోర్ లీడర్లతో మాట్లాడండి·

శ్రీ పి. అశోక గజపతి రాజు:- అధ్యక్షా, ప్రైమరీ ఎడ్యూకేషన్‌కు సంబంధించి..

శ్రీమతి కొమ్మారెడ్డి జ్యోతిదేవి (వెల్‌లోనుండి):- మాట్లాడిందే మాట్లాడుతున్నారు ఇదేమిటి సార్?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పటికి 2 గంటలు అయింది. నన్ను మాట్లాడనివ్వండి.

శ్రీ బద్దం బాల్ రెడ్డి:- సభ వాయిదా వేసి చర్చకు అనుమతించండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముఖ్యమంత్రిగారు మాట్లాడుతారు. దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఆల్ అపోజిషన్ లీడర్స్‌ను రిక్వెస్ట్ చేస్తున్నాను. మీరు పర్మిషన్ ఇస్తే 5 నిముషాలు మాట్లాడుతాను. మీరు కొంచం మాట్లాడకుండా నాకు పర్మిషన్ ఇస్తే మాట్లాడుతాను. ఏమి జరిగిందో చెప్పడానికే అడుగుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి. ప్రతి పార్టీకి 5, 6 సార్లు ఇచ్చాను. సిఎం గారిని మాట్లాడనివ్వండి సార్. కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- డాక్యుమెంట్లు పెట్టమనండి సార్.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఫ్లోర్ లీడర్లకు విజ్ఞప్తి చేస్తున్నాను. చెప్పమంటారా వద్దా? పోడియం వద్దకు ఎందుకు వెళుతున్నారు. చెప్పండి. దానిని బట్టి మాకు అర్థం అవుతున్నది. మీకు సభ మీద ఇంటరెస్ట్ లేదు. పోడియం మీద ఇంటరెస్ట్ పోడియం వద్దకు ఎందుకు వచ్చారు? ఇది అసెంబ్లీనా ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి.

(కాంగ్రెస్ ఐ పార్టీ గౌరవసభ్యులు సర్వశ్రీ ముద్దు కృష్ణమనాయుడు, కె. ఆర్ సురేష్ రెడ్డి, కన్నా లక్ష్మినారాయణ, డి. ఎస్ రెడ్యానాయక్, శ్రీమతి కొమ్మారెడ్డి జ్యోతిదేవి, ఎన్. వరదరాజులు రెడ్డి, వై.ఎస్. వివేకానందరెడ్డి పోడియం వద్ద నుండి అంతరాయం కలిగించ సాగారు).

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:– మైక్ ఇవ్వండి చెబుతాను. విషయం ముఖ్యమంత్రిగారు మమ్మలను చెప్పమన్నారు. మేము చెబుతున్నది ఒకటే. వారు మాట్లాడుతామని చెబుతున్నారు. మేము అడిగింది అసలు ఎగ్రిమెంట్ వుంటే ముందు పెట్టండి చర్చించుదామని అన్నాను. మా వద్ద లేదని అంటే తెప్పి తమకు ఇచ్చాము. తమరు గవర్నమెంట్‌కు పంపండి. అవునా కాదా చెప్పమనండి. అవునంటే సర్క్యులేట్ చెయించమనండి. మీరు ఏమి మాట్లాడుతారు, మేము ఏమి మాట్లాడుతాము సమస్య కాదు, రాష్ట్ర ప్రజలకు అర్థం కావలసిన తీవ్ర సమస్యలు వున్నాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సిఎం. గారిని మాట్లాడనివ్వండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఒకసారి మైక్ ఇవ్వండి సార్. మాకు కూడా అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎన్నిసార్లు ఇవ్వాలి సార్?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– హౌస్‌ను ఆర్డర్‌లోకి తెస్తారా? లేకపోతే ఇట్లాగే మాట్లాడుతారా? ఈ మాదిరిగానే చేద్దాము అంటే ఇట్లాగే చేద్దాము. లేకపోతే హౌస్ ఆర్డర్‌లోకి వస్తే మాట్లాడతాము. మీ ఇష్టప్రకారం చేస్తే చేయండి. మాకు అభ్యంతరం లేదు.

శ్రీ పాటూరి రామయ్య:– మేము చెబుతున్న విషయానికి విలువ లేదా? మేము అంత బాధ్యతరహితంగా ఇక్కడ కూర్చొని మాట్లాడుతున్నాము అంటారా?

(అంతరాయం)

జరుపుకోనివ్వండి సార్. హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టి సభ జరుపుకోమనండి. ఆర్డరులో పెట్టి ఎక్కడ నడుపుతారు. ఏమిటిది? ఈ రకమయిన బెదిరింపులు కుదరవు.

శ్రీ వి. జనార్థన్‌రెడ్డి:– మైక్ ఇవ్వండి సార్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఫ్లోర్ లీడర్స్ ఏమంటారో చెప్పండి. ఇది పద్ధతా చెప్పండి. నేను ఏమి చెప్పాలో చెప్పండి. అసెంబ్లీ స్మూత్ చేయాలి. గొడవ కావాలి. ఏమిటిది? చేతకాని వాళ్లు. అసెంబ్లీనా బజారా? అసెంబ్లీ బజారులాగా కనిపిస్తున్నది. సభ్యత లేకుండా ఏమిటిది? అసెంబ్లీ అంటే గౌరవం లేదు. ప్రజాస్వామ్యం అంటే గౌరవం లేదు మీకు.

శ్రీ వి. జనార్థన్‌రెడ్డి:– మాకు మైక్ ఇవ్వండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– హౌస్ ఆర్డరులో లేదండీ· ఆర్డరులోకి రానివ్వండి·

(కాంగ్రెస్ ఐ గౌరవ సభ్యులు మైక్ ఇవ్వవలసిందిగా తమ స్థానాల నుండి వెల్‌లోకి వచ్చి డిమాండ్ చేయసాగారు)

శ్రీ వై.ఎస్·వివేకానంద రెడ్డి:– ఇంత అన్యాయం ఏమిటి సార్· మైక్ ఇవ్వండి· అక్కడ మాట్లాడుతున్నప్పుడు మాకు మైక్ ఇవ్వకపోతే ఎట్లా? మైక్ ఇవ్వండి· మాట్లాడనివ్వండి·

· శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– ఒకమాట వినండి సార్·

శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు:– ఇక్కడ సిపిఐ, సిపిఎం, ఎంఐఎం, ఎంబిటి, లక్ష్మీపార్వతిగారున్నారు· మేము రిక్వెస్ట్ చేసేది అసెంబ్లీని సజావుగా నడుపుకుందాము· లేదంటే ఒక పద్ధతి ప్రకారం పోదాము· మనం కోరిందే కావాలని ఏది చెబుతున్నా కాదని డిస్ట్రబెన్స్ చేయడమే ఏకైక లక్ష్యంగా అసెంబ్లీని డిస్ట్రబ్ చేసుకొంటూ పోదామా? అల్ పార్టీస్ చాలా డెస్పరేట్‌గా వున్నారు· అసెంబ్లీని స్తంభింపచేయాలనే నిర్ణయం దీనిని బట్టి అర్థం అవుతోంది· నిన్నటి నుండి ప్రయత్నం చేస్తున్నారు· మాకు వేరే కార్యక్రమం లేదని తెలియజేస్తున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అమానుల్లాఖాన్‌గారు ముందు మాట్లాడండి· తరువాత ఫ్లోర్ లీడర్లు మాట్లాడిన తరవాత ఇతరులకు అవకాశం ఇస్తాను·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– నా మనవి ఏమిటంటే ఇప్పుడు ముఖ్యమంత్రిగారు వచ్చారు· చెప్పడానికి సిద్ధంగా వున్నారు· చెప్పమనండి· కానీ ముందు ఫ్లోర్ లీడర్స్‌కు ఇవ్వండి ఆ తరువాత సి·ఎం· గారు చెబుతారు· ఇప్పుడు ఫ్లోర్ లీడర్స్‌కు ఇవ్వండి·

శ్రీ పి· జనార్థన్ రెడ్డి:– అధ్యక్షా, ఉదయం 9·00 గంటలకు అసెంబ్లీ మొదలయితే, ఇప్పుడు 11·15 లకు ముఖ్యమంత్రిగారు వచ్చి కాంగ్రెస్‌వారు బెదిరిస్తే బెదిరిపోతారంటే మర్చిపోవాలి· మేము బెదిరించేవాళ్లం కాము· ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష పార్టీల నుండి ఒక్క కాంగ్రెస్‌ను డివైడ్ చేయాలని ప్రయత్నం చేస్తున్నారు· ఎన్· టి· రామారావు, లక్ష్మీపార్వతి మధ్య ఆయన ఆయన భార్య అపార్థాలు, తగాదాలు పెట్టారు· ఈ ప్రపంచ బ్యాంకు కండిషన్స్ విషయంలో ముఖ్యమంత్రిగారు 14, మే, 1998న ఒక లెటరు రాశారు, మరల 4 ఫిబ్రవరి, 1999న డాక్యుమెంట్లు తయారుచేశారు· ఆ ఎగ్రిమెంట్ కాపీలు ఈ సభ టేబుల్‌మీద పెట్టాలి· ముఖ్యమంత్రిగారు కానీ ప్రభుత్వం తరఫున అధికారులు గానీ అందులో ఎవరెవరు సంకేతాలు పెట్టారో తెలియజేయాలి· వరల్డ్‌బ్యాంకుకు ఒప్పుకొన్న ప్రకారం పేదప్రజలకు బియ్యం రెండు రూపాయలనుండి వారి ఇష్టం వచ్చినట్లు పెంచారు· ఎలక్ట్రిసిటీ బోర్డును రెండు ముక్కలు చేశారు· ఆర్టీసిని ప్రైవేటైజేషన్ చేస్తున్నారు· సింగరేణి గనులను ప్రైవేట్‌కి చేస్తున్నారు·

ముందు ఆ డాక్యుమెంట్స్ టేబుల్‌మీద పెట్టి వర్క్ జరపాలి. ముందు డాక్యుమెంట్స్ పెట్టండి. అప్పటివరకు సభ ఎడ్జర్న్ చేయండి. తరువాత వర్క్ జరగాలని మనవి చేస్తున్నాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– ముఖ్యమంత్రిగారు ఈ సభను నడిపించడం కోసం కొన్ని అభిప్రాయాలు చెప్పారు. మేము ఉదయం నుండి చెబుతున్నాము. వారు లేరు. మా ఓపికను పరీక్షించారు. మైక్ ఇవ్వలేదు. ఇలా అరిస్తేనే హార్స్ పేషింట్స్‌కు హార్స్ ట్రిబుల్ వస్తుంది. అటువంటి దశకు తెచ్చారు. చీఫ్ మినిస్టరుగారు 5 నిముషాలు మాట్లాడుతామని అన్నారు. ఆయనకు మాట్లాడే హక్కు ఉంది. లీడర్ ఆఫ్ ది హౌస్. ప్రొద్దుటి నుండి రెండు గంటలనుండి ప్రయత్నిస్తున్నాము. మేము చెప్పేది రెండు నిముషాలు పిని...

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– ఈరోజే ఎమర్జన్సీ వచ్చిందా? ఈ రోజు దారిలో ఎక్కడయినా ఫైర్ యాక్సిడెంట్ ఉపద్రవం జరిగి ముఖ్యమంత్రిగారు రాకపోతే తప్పుపట్టి వస్తు.–దీనిమీద రెండు–మూడు–సార్లు డిస్కషన్ చేయాలని–కూడా అనుకొన్నాము. బీఏసిలో వచ్చింది. ఈరోజు ఒకింటా ప్రాజెక్టు ఖరారుకు సెంట్రల్ మినిస్టరు వచ్చి ఆయన మళ్లీ ఇమీడియట్‌గా బాంబే వెళ్లాలంటే అక్కడ వుండవలసి వచ్చింది. ఈ సమయంలోనే బ్లాక్ చేయాల్సిన పరిస్థితి ఏమి వచ్చింది? కావాలంటే ఏమేం కావాలో చెప్పండి. థరోగా డిస్కస్ చేయాలని అనుకొన్నాము. చేయడానికి సిద్ధంగా వున్నాము.

11.20 ఉ. కానిమీరు, ఏదో మేము రెండు గంటలు నెలబెట్టేస్తామని అన్నారు. ప్రొసీజర్‌ను బ్రేపాస్ చేసేటంత భయంకరమైన పరిస్థితులు ఏమి వచ్చాయో మీరు చెప్పండి.

(ప్రతిపక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– సర్, సి.ఎం.గారికి పీర్–ఆక్యుపేషన్ వుందని అన్నారు. వారికి వున్న పీర్ ఆక్యుపేషన్స్ గురించి మాకు తెలియవు. ఇంతసేపు మాట్లాడిన మంత్రులు, ఇంటర్వీన్ అయిన మినిస్టర్లు ఎవరూ వారి పీరాక్యుపేషన్ల గురించి చెప్పలేదు. అయినా సరే, వారు ఇప్పుడు వచ్చి చెప్పారు. మీరు ఏదో బిజీగా వున్నారు. మేము 27 రోజుల నుంచి అడుగుతున్నాము.

(తీవ్ర అంతరాయం)

లాస్ట్ సెషన్స్‌లో క్వశ్చన్ వచ్చింది. మేమంతా వాకౌట్ చేసాము. ఒరిజినల్ డాక్యుమెంట్స్ పెట్టండి. మీరు ఇప్పుడు ఇచ్చిన నోట్‌లో చెప్పారు, On May 4th 1998 I had written a letter of Development Credit Agreement to the President of World Bank. ఈ లెటర్ ఏమిటండీ? Thereafter, the agreement on the APERP was signed with the World Bank on

February 4th 1998. What is that Agreement? What is the Appraisal of the World Bank? All these documents must be placed. మేము మొదటినుంచి అడుగుతున్నాము. సి.ఎం.గారిని నేను మళ్ళీ అడుగుతున్నాను. ఇది ఆయన ఆవేశంతో కాదు, లేక వేరే పొలిటికల్ పాయింట్స్ కోసం కాదు. ఆంధ్రప్రదేశ్ యొక్క సమగ్ర అభివృద్ధి కోసం, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ట్రాన్సపరెన్సీ రావడం కోసం చేసిందా ఆ సీక్రెట్ డాక్యుమెంట్? ఇదేమీ డిఫెన్స్ డాక్యుమెంట్ కాదు. ఇందాక వారు చెప్పారు, డిఫెన్స్ డాక్యుమెంట్‌లాగ ఇది సీక్రెట్, ఎట్లా పెడతామని అన్నారు. మా దగ్గర కాపీలు వున్నాయి, మేము సప్లయి చేసాము. అదే ఒరిజినల్ డాక్యుమెంట్ అయితే సర్క్యులేట్ చేయించండి. వారి దగ్గర వుంటే ఇప్పించండి. మేము ఎన్నో రోజుల నుంచి అడుగుతున్నాం. అర్ధరాత్రి 12.30, 1.00 గంట వరకు సెషన్ పెడుతుంటే మేము సహకరించాము. ఇప్పుడు కాకపోతే ఒక గంట తరువాతన్నా పెట్టండి. మేము సహకరిస్తాము, మాకు అభ్యంతరము లేదు. డాక్యుమెంట్లు ఏవైతే వున్నాయో వాటిని హౌస్‌లో పెట్టండి. We are ready for discussion. If the authenticated documents are placed in the House we are ready for discussion. We have also stated that we have come here with preparation...

శ్రీ పాటూరి రామయ్య:- సర్,

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- రామయ్యగారూ, ఎవరు మాట్లాడినా అదే పాయింట్ కాబట్టి, నేను ఇంకా సమయం వృధా చేయదలచుకోలేదు. ఇంతకు ముందు రాఘవరెడ్డిగారు ఒక డాక్యుమెంట్ చూపించి, మా దగ్గర డాక్యుమెంట్ వుందని అన్నారు. మీ దగ్గర వున్న డాక్యుమెంట్ వరల్డ్ బ్యాంకు ఇంటర్‌నెట్‌లో పెట్టారు. ఆ ఇంటర్‌నెట్‌లో వుండే డాక్యుమెంట్‌లను మార్కెట్‌లోకి పోతే తీసుకోవచ్చు. వరల్డ్ బ్యాంక్ అప్రైజల్‌లో చాలా క్లియర్‌కట్‌గా ఏమి అప్రైజల్ చేసారో అది ఇంటర్నెట్‌లో వుంది కాబట్టి మీకు దొరికింది రహస్య డాక్యుమెంట్ కాదు. నాగేశ్వరరావుగారు అన్నారు, మాదగ్గర ఫ్యాక్ట్స్ వున్నాయి, డాక్యుమెంట్ వుందని అన్నారు. అది మీ దగ్గరే కాదు. అందరి దగ్గరా వుంది ఇది రహస్యం కాదు. రహస్యం కాని దానిని పట్టుకుని ఏదో ఎక్కడనుంచే కొత్తగా తెచ్చామని అన్నారు. మేము మీకు ఈ కాపీ కూడా ఇస్తాము. We are placing this copy also.

(ప్రతిపక్ష సభ్యులనుంచి అంతరాయం)

మీరు వినండి, ఓపిక పట్టండి, ఇప్పుడు నాగేశ్వరావుగారు ఒకమాట చెప్పారు. నేను మొదటి రోజునుంచి అడుగుతున్నాను. పోయిన అసెంబ్లీలో కూడా అడిగాను. దీనిపైన డిస్కస్ చేద్దామని అన్నాను. ఇప్పుడు కూడా మీరు కాలయాపన చేసి, ఎవరు చేసారో చెప్పను, ఇప్పుడే అర్థంఅంటే ఎట్లా? ఈ బడ్జెట్ సెషన్‌లో 45 రోజులనుంచి మాట్లాడుతున్నాము. నేను బి.ఎ.సిలో చెప్పాను, మీరు మీ వర్షన్ చెప్పాలి. నేను నా వర్షన్ చెప్పాలి. ఎవరు ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడారో ప్రజలకు తెలియాలి కాబట్టి మేము సిద్ధంగా వున్నాము, భయం అవసరం లేదు. నేను చెప్పినట్లుగా అప్రైజల్ డాక్యుమెంట్

పెడుతున్నాము. 3 ప్రాజెక్ట్ డాక్యుమెంట్లను పెడుతున్నాము. మేము ఏ సంతకాలు పెట్టామో ఆ ప్రాజెక్ట్ అగ్రిమెంట్లు, లోన్ అగ్రిమెంట్ కాని, డవలప్‌మెంట్ క్రియేషన్ అగ్రిమెంట్ – ఈ మూడింటిలో మా అరోరా గారు సంతకం పెట్టించారు. ఒక అర్ధగంటలో అవి మీ ముందుర పెడతాము, మీరు డిస్కస్ చేయండి. రాష్ట్ర ప్రజానీకానికి తెలియనీయండి. నా బాధంతా ఒక్కటే. దీనిని పెట్టడానికి మా గవర్నమెంట్ సిద్ధంగా వుంది. మేము సిద్ధంగా వున్నాము. కాని ఈ రోజు జరిగిన దానికి, ఆ పద్ధతికి నేను చాలా బాధపడుతున్నాను.

(తేవ్ర గంతరాయం)

క్వశ్చన్ అవర్‌ను జరగనీయండి. క్వశ్చన్ అవర్‌ను బ్లాక్ చేయడం పద్ధతి కాదు. ఈ రోజు, రేపు, ఎల్లుండి, మూడు రోజులు వుంది. ఏ ఇష్యూపైన అయినా సరే, ఏ సమస్యపైన అయినా సరే, ప్రభుత్వం భయపడవలసిన అవసరం లేదు. భయపడే సమస్యే లేదు. ఏ డాక్యుమెంట్ అయినా పెట్టడానికి సిద్ధంగా వున్నాము. ఎందుకంటే నీతి నిజాయితీగా పోతున్నాము, ప్రజలకోసం పోతున్నాము. ఈ రోజు మీరు డిస్పరేట్ మూడ్‌లోకి పోయి, అసెంబ్లీలో ఏమీ చేయలేకపోయామనే పరికతనంతోనే కావాలని మీరు ప్రతిరోజూ ఈ విధంగా చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. కాబట్టి దీనిని ప్రజలు క్షమించరు. క్వశ్చన్ అవర్‌ను అయిపోనీయండి. 12 గంటలకు స్మెక్లోస్ట్ చేయించి కాపీలను ఇస్తాము. 12 గంటలనుంచి డిస్కస్ చేద్దాము.

(ప్రతిపక్ష సభ్యులనుంచి తేవ్ర అంతరాయం)

Mr. Deputy Speaker: Let us go for Question Hour, if you agree.

Sri Puvvada nageswara Rao:- We are agreeing. నాది ఒక చిన్న సబ్మిషన్. సి.ఎం.గారు చెప్పిన దానికి ఒక సజెషన్ ఇస్తాను, నాకు మైక్ ఇవ్వండి.

శ్రీ పాటూరి రామయ్య:– ఉదయం 2.00 గంటలనుంచి మేము అడుగుతున్నది అదే. మేము వరల్డ్ బ్యాంకు కండిషన్స్ గురించి, ఒప్పందాలను గురించి చర్చించాలని బి.ఎ.సి.లో మొదట కోరినపుడు గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా చర్చించండని చెప్పారు. కాని వారు ఇక్కడ నోట్ మాత్రమే పెట్టారు. అది కాదండి. అప్రైజల్ రిపోర్టులు, డాక్యుమెంట్లు ఇక్కడ పెట్టండి. అందులో గౌరవ ముఖ్యమంత్రిగారు వ్రాసిన లెటర్స్ కూడా వున్నాయి. అవి పెట్టండని మేము కోరాము. దానికి 2 గంటలసేపు అక్కడ వుండే మినిస్టర్‌గారు పెద్ద రాద్ధాంతం చేసి, ఆ నెపం మామీద వేస్తారేమిటి? అయన ఎందుకు ఆ మాట అంటారు? అవి ఏవి లేవని ఎట్లా నెబుతారు?

అది ఇంటర్‌నెట్‌లో వుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అది పెట్టమనండి. అదే సందర్భంలో...

(తేవ్ర అంతరాయం)

అది వారు చెప్పలేదు కాబట్టి మా దగ్గర వున్నదని మీదగ్గరకు పంపించాము. ఇంటర్‌నెట్‌లో వుందని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. అది సర్క్యులేట్ చేయమనండి. అది పెట్టకుండా ఏమి చర్చిస్తాము?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– సర్, ఉదయం ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి, ప్రపంచ బ్యాంక్‌తో ప్రభుత్వం ఏరకంగా అగ్రిమెంట్ చేసుకుందో, దానిని మీ ముందుపెట్టి డిస్కస్ చేయాలని ప్రతిపక్ష నాయకులందరూ కోరారు. గౌరవ ముఖ్యమంత్రిగారు వచ్చారు. వారు, 5 నిమిషాలు నేను మాట్లాడతాను, ఫ్లోర్ లీడర్స్‌ను అందరినీ ఒప్పుకోమని చెప్పారు, మేము హృదయపూర్వకంగా ఒప్పుకున్నాము. వారు మాట్లాడేటపుడు ఒక విషయం చెప్పారు. ఈ రోజే ఇంత ఎమర్జెన్సీ వచ్చిందా? ఎందుకు ఇంత తొందర పడుతున్నారని అడిగారు. నెల 15 రోజులనుంచి అసెంబ్లీ నడుస్తోంది. బి.ఎ.సి.లో అనుకున్నట్లుగా ఎన్నో విషయాలను అసెంబ్లీలో లేవదీశాము. షార్ట్ డిస్కషన్ గురించి– డ్రింకింగ్ వాటర్ సప్లయి గురించి, మ్మెనారిటీల ప్రాబ్లమ్స్ గురించి, ఎ.పి.ఎకనామిక్ ప్రాజక్ట్ గురించి, విజన్ 2020 గురించి – ఎన్నో అనుకున్నాము, ఏ ఒకట్నైనా మాట్లాడే అవకాశం దొరికిందా? దొరకడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– సర్, బాల్‌రెడ్డిగారు అర్ధరాత్రి 1.00, 2.00 గంటల వరకు వుంటున్నామని అన్నారు. ఎప్పుడూ కూడా గవర్నమెంటు అసెంబ్లీ వద్దని అంటుంది, ప్రతిపక్షాలు కావాలని అంటాయి. ఈ సంవత్సరం విడ్డూరం ఏమిటంటే, గవర్నమెంట్ అసెంబ్లీ కావాలంటోంది, ప్రతిపక్షాలు మాకు వద్దనే పరిస్థితికి వచ్చాయి.

(ప్రతిపక్ష సభ్యుల నుండి తేవ్ర అంతరాయం)

దేనినిబట్టి మీరు అర్థం చేసుకోవమ్మ. మీరు ఆలోచిస్తే, అసెంబ్లీకి మేము రామని చెప్పి బాయ్‌కాట్ చేసిన సందర్భాలున్నాయి. ఇంకా మీరు ఏమి మాట్లాడతారు? ఇవన్నీ ఆలోచించుకోవాలి. ఇంకా మీ సమస్యలు రాలేదంటే, సమయాన్ని ఏ విధంగా ఉపయోగించుకొంటున్నారో ఆలోచించాలి. ఈవాళ రెండున్నర గంటల సమయం పోయింది. కమ్యూనిస్టు పార్టీలంటే నాకు గౌరవం వుండేది కాని....

(అంతరాయం)

11.30 ఉ. రాఘవరెడ్డిగారు మీరు పెద్దవారు. మీరు కూడా అవగాహన చేసుకోలేకపోతున్నందుకు నాకు బాధ వేస్తోంది. క్రమశిక్షణ మీరు తప్పుతున్నారేమో అనే బాధ నాకుంది. మీరు 'ఎమోషన్'లోకి వెళుతున్నారు. సమయాన్ని వృధా చేసుకొనే పరిస్థితిక్ వస్తున్నారు. సభ మరో రెండు రోజులే జరుగుతుంది. సమయాన్ని వినియోగించుకోండి. ఈ సబ్జక్ట్‌ని ఇక వదిలిపెట్టండి. నేను డాక్యుమెంట్స్ అన్నీ పెడతాను.

డాక్యుమెంట్స్‌లో ఏమి ఉంది, అది రాష్ట్ర ప్రజానీకానికి ఎలా ఉపయోగపడుతున్నది, రాష్ట్రంలో ఉన్న 8 కోట్ల మంది ప్రజలు తెలుసుకోవాలి. మీరు ఎంత ఎక్కువగా దీని విషయమ్మె మాట్లాడతారో అంతకంటే ఎక్కువ ప్రజలకు తెలుస్తుంది. మీరు మాకు సహాయం చేస్తున్నారని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ పి. అశోక గజపతి రాజు:– అధ్యక్షా, నాపైన వీరు నింద వేస్తున్నారు. నేనేమి చేయాలి. నాపైన ఎంత వత్తిడి తీసుకువచ్చారంటే బహుశా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ చరిత్రలో మొట్టమొదటిసారిగా ఒక శాసనసభా వ్యవహారాల మంత్రిని ఇక్కడకి పిల్చి, ఘెరావ్ చేశారు. అది కూడా పెద్దలు నాకు అందరిపై గౌరవం ఉన్న పెద్దలు అది చేశారు. ఇటువంటిది ఎక్కడైనా జరిగిందా? ఇది పార్లమెంట్ వ్యవహారం కాదని పదేపదే నేను మనవి చేశాను.

(అంతరాయం)

అనవసరమైన, ప్రజలకు పనికి వచ్చేవి కానటువంటి నిందలు వేశారు. నేను వారిని చర్చ చేయమని ప్రార్థించినప్పటికీ నాపై నిందలు వేయడం అన్యాయమని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అందరూ కూర్చోండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రపంచబ్యాంకు నుండి తీసుకొన్న ఋణాలకు సంబంధించిన డాక్యుమెంట్స్‌ని హౌజ్‌లో పెడతామని అన్నారు. వారు సమాధానం చెప్పడానికి కూడా సిద్ధంగా ఉన్నారు. దయచేసి మీరు సభని అరగంటసేపు వాయిదా వేసిన తరువాత చర్చిద్దాము. ఈ గందరగోళంలో మీరు చర్చను కంటిన్యూ చేస్తే బాగుండదు. దయచేసి అరగంట సేపు సభని వాయిదా వేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– కాలయాపన ఎందుకు చేస్తున్నారు. సభ సమయం వృధా అౌతోంది. అరగంటలో డాక్యుమెంట్స్ అన్నీ వస్తాయి. అప్పుడు చర్చిద్దాము. క్వశ్చన్ అవర్ అయినా కానీయండి. డిస్కస్ చేద్దాము. సభ సమయం వృధా చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ముఖ్యమంత్రిగారు, ఫైనాన్స్ మినిస్టర్‌గారు మాపైన అభాండాలు వేశారు. మమ్మల్ని చెప్పనీయండి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముఖ్యమంత్రిగారు కాని, అశోక గజపతిరాజు గారు కానీ మీ పేర్లను ప్రస్తావించలేదండీ.

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ముఖ్యమంత్రిగారు మాపై రిమార్క్ చేశారు. మమ్మల్ని చెప్పుకోనియకపోతే ఎట్లా? ముఖ్యమంత్రిగారు రెండు గంటల సేపు సభలో లేరు. వచ్చిన వెంటనే అభియోగం చేస్తే ఎట్లా? రాత్రి ఒంటిగంట వరకు అసెంబ్లీలో మేమూ వర్చులో పాల్గొన్నాము. ప్రభుత్వంతో సహకరించాము.

(అంతరాయం)

(శ్రీ ఎం. కోదండరెడ్డి, శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి, శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి, శ్రీ పి. రాజశేఖరం, శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి, శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్‌లు పోడియం వద్ద బైటాయించారు.)

(అంతరాయం)

శ్రీ అశోక గజపతి రాజు:- ఇది వాక్ నడిపించే తీరుకాదు.

Mr. Deputy Speaker: I am appealing that all of you to resume your seats. Otherwise I will adjourn the House for the rest of the day.

Sri Ashok Gajapathi Raju:- The House is not sitting for adjournment. It is for discussion. All the Floor Leaders are expected to co-operate in making discussion more vibrant contributing to healthy democratic practice. Unfortunately,..

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- మళ్లీ ఫ్లోర్ లీడర్లకు అప్పీల్ చేస్తున్నాను. మీరు వారి ఒపీనియన్ తీసుకోండి. హౌజ్‌ని కొంత మంది అడ్జర్న్ చేయించుకొని వెళ్లిపోదామని అనుకొంటున్నారు. మీరు హౌజ్‌ని అడ్జర్న్ చేయడానికి వీలులేదు. హౌజ్ అడ్జర్న్ చేయడం కరెక్ట్ కాదు. నేను మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. మీరు ఫ్లోర్

లీడర్ల కో-ఆపరేషన్ తీసుకోండి. కాంగ్రెస్ పార్టీవారు పోడియం వద్ద కూర్చొంటామంటే వారేమి చెపుతారో చెప్పమనండి. వారు పోడియం వద్ద కూర్చొంటారా? లేక వర్బలో పాల్గొంటారా అన్నది కాంగ్రెస్ పార్టీవారే తేల్చుకోవాలి. ఏమి చేస్తారో మీరు చెప్పండి. మిగిలిన పార్టీ లీడర్ల అభిప్రాయాలు తీసుకోండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి అందరూ ఎవరి సీట్లలో వారు కూర్చోండి.

(పోడియం వద్దనున్న సభ్యులు తమ తమ స్థానాల్లో కూర్చొన్నారు.)

(అంతరాయం)

శ్రీ వి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఫిబ్రవరి 16వ తేదీ నుండి సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఆరోజున జరిగిన బి.ఎ.సి.లో మేము సమావేశాలను మార్చి 30 వరకు దాకా పొడిగించాల్సినదిగా కోరాము.-మళ్లీ స్పీకర్‌గారు బి.ఎ.సి. ఏర్పాటు చేసి సా. 4.40 ని.ల నుండి రాత్రి 8.00 గంటల వరకు ప్రతి రోజూ సమావేశమౌదామని చెప్పారు.

11.40 ఉ. అయినా 9, 10 గంటల వరకూ, సిన్న చిన్న రాత్రి 1.00, 12.00 గంటలు అయినా కూడా మేము సహకరించాము. ఒకరోజు వోం డిమాండ్స్ వచ్చినప్పుడు రాత్రి ఎనిమిది గంటలకు పూర్తి చేయమని మిమ్ములను కోరాము. మీరు కూడా ఎంతో ప్రయత్నం చేసినప్పటికి శాసనసభా వ్యవహారాల మంత్రిగారి మొండి పట్టుగానే అన్ని అపోజిషన్ పార్టీల వారూ అడిగినప్పటికీ సభను కంటిన్యూ చేశారు. మేము వాకౌట్ చేశాము. అసెంబ్లీకి రావడానికి మేము భయపడవలసిన అవసరం లేదు. మేము అసెంబ్లీకి రోజూ రావాలనే కోరుతున్నాము. ఈ ప్రభుత్వం చేసే అవినీతి పనులు బయటకు తీసుకు వస్తాము. మీరు ఈ హౌస్‌ను ఇంకో నాలుగు రోజులు, కాదు ఇంకో నెల నడిపించండి మేము తప్పకుండా సహకరిస్తాము.

అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సమస్య. ఏడుకోట్ల ఆంధ్రరాష్ట్ర ప్రజలకు దీనికో సంబంధం వుంది. వారు ఈ అగ్రిమెంటు ద్వారా రాష్ట్రాన్ని వరల్డ్ బ్యాంకుకు తాకట్టు పెట్టారు. రెండు రూపాయల కిలో బియ్యం కార్డులు తగ్గిస్తామనీ, 2.5 శాతం ఉద్యోగస్థులను తగ్గిస్తామని గానీ, ఈ విషయాలన్నీ ప్రపంచ బ్యాంకు కండిషన్స్‌లో వున్నాయి. మన ముఖ్యమంత్రిగారు 14.5.1998న ఏ లెటర్ అయితే వ్రాశారో ఆ కాపీని ఎ.పి.ఇ.ఆర్.సి. వారు స్వేచ్ఛగా తీసుకున్నారు. ముందుగానే అశోకగజపతిరాజుగారో, ముఖ్యమంత్రిగారో ఉదయం 9 గంటలకు మేము అడిగినప్పుడు ఈ కాపీని పెట్టి వుంటే ఇంత గొడవ జరిగేది కాదు. దీనికి కారకులు ఎవరోగానీ వారు యిప్పటికైనా, ఈ కాపీని యిక్కడ పెట్టాల్సి బాగుంటుంది. ఆ కాపీని యిక్కడ పెట్టిన తరువాతనే యిక్కడ చర్చ జరగాలని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- హోం మినిస్టరుగారిని స్టేట్‌మెంట్ యివ్వనీయండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- మీరు మాకు అవకాశం యివ్వడంలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎన్ని సార్లు చెపుతారు? ఉదయం నుంచి చెపుతూనే వున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఇప్పుడు పువ్వాడ నాగేశ్వరరావుగారు రియాక్ట్ అవుతాము అంటున్నారు. కాంగ్రెసు పార్టీ వాళ్లను కూర్చోండి రియాక్ట్ అవుతాము అన్నాము. వారు రియాక్ట్‌అయ్యారు. కూర్చున్నారు. ఇప్పుడు నాగేశ్వరరావుగారు అంటున్నారు. మళ్లీ ఎడిషనల్‌గా రియాక్ట్ అవవలసిన అవసరం లేదని నా అభిప్రాయం. ఎందుకంటే వాళ్లు రియాక్ట్ అయ్యారు. ఇష్యూ అయిపోయింది. 5 నిమిషాలు స్టేట్‌మెంట్ యిచ్చిన తరువాత డిస్కషన్ చేద్దాము. ఎందుకు టైము వృధా చేస్తారు. స్టేట్‌మెంట్ యిచ్చిన తరువాత డిస్కస్ చేద్దాము. రెండు మూడు గంటలు చర్చిద్దాము. లేకపోతే అనవసరంగా టైము వేస్ట్ అవుతుంది. సబ్జక్ట్‌పైన పోదామని మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- సి.ఎం.గారు రాగానే అడిగారు. ఈ గొడవ ఎందుకు వచ్చింది అని. ఇన్ని రోజులు లేకుండా యిప్పుడు ఎందుకు వచ్చింది అంటున్నారు. మీరు యిక్కడ యిచ్చిన స్టేట్‌మెంట్‌లో ఎ.పి.ఇ.ఆర్.బి. వరల్డ్ బ్యాంక్ ఎయిడెడ్ అని ఒక స్టేట్‌మెంట్ వుంది. దానిని చదివిన తరువాత ఫ్లోర్ లీడర్ రామయ్యగారు ఒక డాక్యుమెంటును మీకు యివ్వడం జరిగింది. వారు యిచ్చిన దానికి, మీరు యిచ్చిన దానికి చాలా తేడా వుంది. దానిని చూడాలని చెప్పారు. ఇక్కడి సభ్యులు దానిని థాలెండ్ చేస్తున్నారు.అదే సి.ఎం. గారు వరల్డ్ బ్యాంకులో వారి కండిషన్స్‌కు ఒప్పుకున్నారని. దానిని గురించి యింత గొడవ వచ్చింది. మరి ఇప్పుడు మీరు చెప్పండి. మీరు యిచ్చిన స్టేట్‌మెంట్ కరెక్టా? పాలూరి రామయ్యగారు యిచ్చిన డాక్యుమెంట్ కరెక్టా? దానిని మీరు చూడాలి.

(అంతరాయం)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- మీరు చాలా పక్షపాతము చూపుతున్నారు. స్పీకర్‌గారూ మాకు అవకాశం యివ్వండి.

శ్రీ వి. అశోక గజపతిరాజు:- ఇదేమిటండీ? పక్షపాతం అని తమరిపైన నింద వేస్తున్నారు. I object it. We are in democratic Government. What is this?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇప్పటికి ఆరుసార్లు అవకాశం యిచ్చాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– మమ్ములను మాట్లాడనీయరు. మేము మాట్లాడేది వారికి అర్థం కాదు. ఆయనకు తెలుగు రాకపోవడం మా దురదృష్టం.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను యిచ్చాను. మీరు మాట్లాడండి.

Sri Asaduddin Owaisi:- He should not act like a Jack in the box. His behaviour is like that.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– హ్యూమరస్‌గా మాట్లాడినప్పటికి తెలుగు రాకపోవడం మూలంగా ఆయనకు ఏమీ అర్థం కాదు. చావువస్తోంది. వచ్చిన చావు ఇదే. పక్షపాతం అన్నాను. ఉక్షవాతం కాదు. మీరు జాక్ ఇన్ ది బాక్స్ అంటే అన్ పార్లమెంటరీ కాదు.

ముఖ్యమంత్రిగారు స్పందించిన మాట వాస్తవం. దానిని మేము కాదనడం లేదు. ఇక్కడ హౌస్ 16 ఫిబ్రవరి నుండి మొదలు అయినప్పటికీ, ఈ ఇష్యూ గూర్చి చర్చిస్తున్నప్పుడు దానికి సంబంధించి ఒరిజినల్ డాక్యుమెంట్స్ కావాలని అందరం, అన్ని ప్రతిపక్ష పార్టీల వారం అడగడం జరిగింది. ఇన్ని రోజులు ఊరుకుని ఈ రోజు ఎందుకు చర్చిస్తున్నారని అడిగితే, దానికి ముఖ్యమంత్రిగారే ప్రశ్నకు సమాధానం చెపుతున్నారండీ. మా ప్రభుత్వం సిన్సియర్‌గా అన్నీ చేస్తున్నది. అంటే, ఈ విషయంలో కూడా అడిగిన డాక్యుమెంట్స్ వస్తాయని ఊరుకున్నారు. ఇప్పటికీ ఎటువంటి డాక్యుమెంట్స్ యివ్వక పోవడంతో ఇక ఊరుకోలేకపోయారు. క్వశ్చన్ అవర్‌లోనే దీనిని గూర్చి ప్రస్తావించడం జరిగింది. అడ్జార్న్‌మెంట్ మోషన్ యివ్వడం జరిగింది. అప్పటి నుంచీ యివ్వకుండా యిప్పటికిప్పుడు ఇస్తే మేము ఎప్పుడు దానిని చూడాలి? ఎప్పుడు డిస్కస్ చేయాలి? ఇంతకు ముందే రిపోర్ట్స్ పెట్టివుంటే రెండున్నర, 3 గంటల కాలం వేస్టు అయ్యేది కాదు. ప్రభుత్వ లోపాన్ని పెట్టుకుని ప్రతిపక్షాలను అనడం సమంజసం కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– లక్ష్మీపార్వతి గారికి వేరే ఏదో పని వున్నట్లు వుంది. వారు ఇక్కడ వుండకుండా వెళ్లిపోవాలనుకుంటున్నట్లున్నారు. మీరు వెళ్లడానికి వీలు లేదు. సిమ్ములను వదిలే సమస్య లేదు. కాబట్టి మీరు వుంటున్నారు. అమానుల్లా ఖాన్ ఏదో డాక్యుమెంట్, ఏదైతే రామయ్యగారు పెట్టారో అది ఇంటర్‌నెట్‌లో వుందే వారు పెట్టారు. ఇంటర్‌నెట్‌లో ఏదైతే వుందో అది వారికి చూడడం తెలియకపోతే మీ పిల్లలను అడిగితే ఇంటర్నెట్ డాక్యుమెంట్ చెపుతారు. అదే ఇక్కడ పెట్టడం జరిగింది. ఇందులో రహస్యం ఏమీలేదు; ఇంటర్నెట్‌లో వరల్డ్ బ్యాంక్ అప్రైజల్ రిపోర్ట్ అని, వారు రాసుకున్నది పెట్టారు మేము సంకం పెట్టింది పెట్టలేదు; మీరు బి.ఎ.సి.లో ఈ విషయం అడిగారు; మీ అందరి మేము చెప్పాము.

(అంతరాయం)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ప్రతిపక్షంలో ఫ్లోర్ లీడరుగా నేను గెలిచి ఇక్కడకు వచ్చాను. రాత్రి 10 గంటల వరకూ నేను ప్రొసీడింగ్స్ తెలుసుకుందామన్న ఉద్దేశ్యంతో వుండటం జరుగుతోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ కూర్చుంటూ వుంటే ముఖ్యమంత్రిగారు నేను ఏదో పెళ్లిపోవడానికి తొందర పడుతున్నట్లుగా అంటున్నారు. ఇంటర్‌నెట్‌లో వుంది అని వారు అంటున్నారు. ఇంటర్‌నెట్‌లో వుంటే ఎంతమందికి తెలుస్తుంది? రహస్యం కాదు అన్నప్పుడు ఆ డాక్యుమెంట్స్‌ను ఇక్కడ పెడితే సరిపోతుంది. అలా ఉదయమే చేసివుంటే ఈ విధంగా మూడుగంటల పాటు సభను స్తంభింపచేయవలసిన అవసరం వుండేది కాదు. మీ సిన్సియారిటీపై మాకు ఇంతకు ముందు వున్న నమ్మకాన్ని కంటిన్యూ అయ్యేలా మీరు చేయవలసిందిగా కోరుతున్నాను.

Sri Gade Venkatreddy:- Sir, on a point of Order.

11.50 ఉ. (అంతరాయం)

అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెబితే పర్మిషన్ ఇవ్వాలి. మేము బడి పిల్లలం అనుకొన్నారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ దేనికండీ. బిజినెస్ స్టార్టు కాలేదు.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- కమర్షియల్ ట్యాక్స్ మంత్రిగారు, బిల్లు ఇంటర్‌డ్యూస్ చేయండి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బిల్లు ఇంటర్‌డ్యూస్ చేయడానికి ఏమైనది? బిజినెస్ కూడా స్టార్టు కాలేదు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దేనిమీద పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెబుతారు?

Sri Gade Venkat Reddy:- This is a right of the Member.

Sri P. Ashok Gajapathi Raju:- What is the point of order? Without there being any business what is the point of order?

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, నేను ఏమి పాయింట్ ఆఫ్ ఆర్డర్ రైజ్ చేయాలని అనుకొన్నాను అంటే ఉదయం అడ్జర్న్‌మెంటు మోషన్ ఇచ్చారు. ఎడ్జర్న్‌మెంటు మోషన్ ఇచ్చిన తరువాత

(అంతరాయం)

పొద్దున జరిగింది. 11 గంటలకు ముఖ్యమంత్రిగారు వచ్చారు. ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత టేబుల్ మీద పెడతాము అంటే అసలు ఈ గొడవ వుండేది కాదు.

Sri P.Ashok Gajapathi Raju:- Sir, Point of Order.

Sri Gade Venkata Reddy:- What is his point of order. Let me complete first.

Sri P. Ashok Gajapathi Raju:- My point of order is that I have quoted...

(Interruptions)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, మొదటి నుంచి డాక్యుమెంట్స్ అవోడిషన్ ఎర్రర్స్ అన్నీ కోరుతున్నాయి. లాస్టుట్మము షారు నోటీసుకు క్వశ్చన్ వచ్చింది. ఎప్రాయిజల్ డాక్యుమెంట్ ఎగ్రిమెంటు ప్రపంచ బ్యాంకుకు మీరు ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ఒక రివోర్టు తయారు చేశారు. ఒక 10 మంది ప్రపంచ బ్యాంకు ఆదిపత్యంలో ఒక రివోర్టు తయారు చేశారు. ఆ రివోర్టు తయారు చేసిన తరువాత చర్చలో ఒక అండర్ స్టాండింగ్‌కు వచ్చారు. ఒక అండర్‌స్టాండింగ్‌కు వచ్చి ఒక అగ్రిమెంట్ ఎంటర్ అయ్యారు. మేము మొదటి నుంచి కోరుకొన్నది ఏమిటంటే ఆ అగ్రిమెంటు పెట్టండయ్యా అని So, Appraisal document is different from Agreement. Appraisal document is different. మూడు రకాల్నెన కార్యక్రమాలు ఉన్నాయి ఈ ఇస్యూమీద ముఖ్యమంత్రిగారు కాగితాలు పెడతామని చెప్పారు. చాలా సంతోషం. అది ఉదయం జరిగితే ఇంత గొడవ ఉండేది కాదు. అది వేరే విషయం. I do not want to enter into controversy. నేను ఏమి అంటున్నాను అంటే ఈ ఇష్యూ అయిన తరువాత Then let him make a statement. Unless this issue is decided, what action you are going to take. What procedure you adopt in the Assembly? ముఖ్యమంత్రిగారు చాలా పెద్ద, పెద్ద పదాలు ఉపయోగించినప్పుడు, మీరు సభానాయకుడుగా ఆ గౌరవం కాపాడే బాధ్యత మీద వుంది. మీరు చీటికి మాటికి నిందలు వేయడం భావ్యంగా లేదని మనవి చేస్తున్నాను. మాట్లాడగల శక్తి మాకు ఉన్నది. కాని మేలాగా తొందరపడి మాట్లాడే అలవాటు మాకు లేదు అనే మాట మనవిచేస్తున్నాను. దీని

డిసిషన్ ఇవ్వండి. ఈ డిసిషన్ ఇచ్చిన తరువాత Then let the House go on.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, వారు చెప్పారు కాబట్టి నేను సమాధానం ఇస్తున్నాను. లేకపోతే ఇచ్చే వాడిని కాను. షార్ట్ నోటీసు డిస్కషన్ కోసం మూడు రోజుల ముసుపే అసెంబ్లీలో పెట్టాము. అదే సర్క్యులేటు అయినది. ఈ రోజు ఉయదం డిస్కషన్ అప్పుడు డాక్యుమెంట్సు లేవు మేము డిస్కషన్ చేయమని అంటే అప్పుడు జరిగేది ఎదో మీసేవాళ్లు. ఇప్పుడు ఏమి చెప్పాము అప్పుడు అదే చెప్పేవాళ్లం. ఒక పద్ధతి ప్రకారం హౌస్ రన్ చేయకుండా మనం అనుకొన్నపళంగా మొత్తం రావాలనే పరిస్థితి మీరు తేసుకొచ్చారు. నేను ఈ రోజు 11 గంటలకు వచ్చాను. నేను డాక్యుమెంట్సు పెడతానని అన్న తరువాత సమయం వృధా చేయవద్దు అన్నాను. నేను గట్టిగా మిమ్ములను పరుషమ్మెన పదాలతో మాట్లాడానా చెప్పండి. ఈ సమయాన్ని వృధా చేయవద్దునని అప్పీల్ చేస్తున్నానని గట్టిగా చెప్పాను. అసరుగా చెబితే మీరు బాధపడితే ఎట్లా? మీరు వాడే పదజాలం కాని మీరు మాట్లాడే మాటలు కాని మెళకు వస్తే మీకు ధైర్యం వుంటే? దమ్ము ఉంటే? ఇంకా ఆ భాషలను నేను చెప్పలేదు. బజారులో మాట్లాడే మాటలను ఇక్కడ మాట్లాడి నేను గట్టిగా మాట్లాడితేనే మీరు బాధపడితే మీరు బాధ పడుతున్న అన్న తరువాత మీరు కావాలని చేస్తున్నారు అంటున్నాను. కనుకనే చెబుతున్నాను. నేను ఎప్పుడు పరుష పదం వాడలేదు. దయచేసి ఇప్పటికైనా కాలయాపన చేయకుండా ఎజండాకు పోదాము. పరుషమ్మెన పదాలు వద్దు. వేరే అసెంబ్లీ మాదిరిగా మన అసెంబ్లీని కూడా కించపరచవద్దు గౌరవంగా మాట్లాడటం మంచిది. గట్టిగా మాట్లాడితే గౌరవం వస్తుందని అనుకొంటాము. కాని మనం గౌరవాన్ని పోగొట్టుకొన్నవాళ్లు అవుతాము. దయచేసి రెగ్యులర్ బిజినస్‌కు వెళ్లండి మీకు అన్నీ డాక్యుమెంట్సు ఇస్తాను. మీరు ఇంటర్‌నెట్ వుంది అన్నారు. నేను మాట్లాడడం కాదు మీరు రికార్డు చూస్తే ఒక్క మాట కుడా అవుబాఫ్‌వే మాట్లాడ లేదు. అసెరిఫ్‌వ్‌గా చెప్పాను అయితే మీరు అసెంబ్లీకి రావడంలేదు ఇవి అన్నీ అవాస్తవాలు. ఎందుకు కాలయాపన చేస్తున్నారు. కాలం ఎందుకు వృధా చేస్తున్నారు? లెటర్సు ఇచ్చి ఎడిటర్సులో బయట వాళ్లు ఇస్తున్నారు. ప్రజలు మనల్ని అడిగే పరిస్థితికి వచ్చారు నిదే మీకు రిమైండు చేస్తున్నాను. ఈ స్టెడు కాదు, ఏస్టెడో మీకు తెలుసు. ఇంకా ఎక్కువ వద్దు దయచేసి కాలయాపన చేయవద్దు చర్చకు పోదాము. మనం మాట్లాడే దాంట్లో మీ పాయింట్సు మీరు చెప్పండి, మా పాయింట్సు మేము చెబుతాము. ఫైనల్‌గా ప్రజలు అర్థం చేసుకొగల్గుతారు. ఇక్కడ ఉండే ప్రజలకు ఎవరెవరు ఏమీ మాట్లాడుతున్నారో అర్థం చేసుకొనే శక్తి వుంది. మూడు డాక్యుమెంట్సు ఇస్తానన్నాను. కొంతమందికి అయితే డాక్యుమెంటు అర్థం కాదు మీకు అయితే అర్థం అవుతుంది, ఎందుకంటే మీరు లాయర్ కనుక ఇవి అన్నీ స్క్రూటినైజ్ చేసివుంటారు. ఈ రోజు I will place Development Credit Agreement, Loan Agreement and Project Agreement. వాళ్ల రిపోర్టు మనది కాదు. వాళ్లు ఇంటర్ సెట్‌లో పెట్టారు ఆ రిపోర్టు కూడా కావాలంటే అది కూడా ఇస్తాను. కాపీలు అవుతున్నాయి వచ్చినవెంటనే ఇస్తాను. మీరు వెంటనే చర్చ చేపట్టండి అసెంబ్లీలో కంటిన్యూగా సహకరించమని కోరుతున్నాను. అసెంబ్లీ కొనసాగించడం కోసం యాడ్‌ఫుల్ చర్చ దాని కోసం మళ్లీ సహకరించమని కోరుతున్నాను.

Mr.Deputy Speaker:- All the papers are deemed to have been laid on the table of the House.

సభాసమక్షంలో ఉంచిన పత్రములు

1) A copy of the Report of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 1998 No.3 (Civil), Finance Accounts and Appropriation Accounts for 1997-98, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

2) A copy of G.O.Ms.No.438, PR&RD (Act.IV) Department, dt. 24-10-1998 regarding amendment to the (Rules prescribing the preparation of Budget of Mandal Parishads in the Districts of Andhra Pradesh) Rules, 1995, as required under Section 268 (4) of A.P. Panchayat Raj Act, 1994.

3) A copy of Audit Report of the Andhra Pradesh State Financial Corporation for the year 1996-97, in Compliance with Section 37(6) of the State Financial Corporation Act, 1951.

4) A copy of G.O.Ms.No.52, Labour Employment Training and Factories Department, dt. 30-9-1997 with which certain amendments are issued to A.P. Factories Rules, 1950, as required under Section 115(2) of the Factories Act, 1948.

ప్రభుత్వ బిల్లులు:

(1) 1999. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధి సెస్సు (సవరణ) బిల్లు.

Sri S. Satyanarayana Rao:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Rural Development Cess (Amendement) Bill 1999."

Mr.Deputy Speaker:-Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Rural Development Cess (Amendment) Bill 1999."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

హోమ్ శాఖామంత్రి స్టేట్‌మెంట్ చట్ట వ్యతిరేకంగా చిన్న పిల్లలను సేకరించడం మరియు వారిని విదేశాలకు పంపడం గురించి.

ప్రభుత్వ బిల్లులు:

12:00 మ. 2. 1999, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (సవరణ) బిల్లు.

Sri B.Satyanarayana Murthy:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 1999."

Mr.Deputy Speaker:- Motion moved. The Question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 1999."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

Sri P.Ashok Gajapathi Raju:- Minister for Finance & Legislative Affairs) Sir, I beg to present the Supplementary Estimates of Expenditure for 1998-99.

Mr.Deputy Speaker:- The Supplementary Estimates of Expenditure for 1998-99 are presented.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- ఎన్నోసార్లు చెప్పాను. అర్థంకాకపోతే ఆయన వద్ద వదిలించుకోండి. ఏ భాషలో చెప్పాలో నాకు అర్థంకావటంలేదు ఉర్దూలో చెప్పాలో తెలుగులో చెప్పాలో ఇంక మరే భాషలో చెప్పాలో నాకర్థం కావటంలేదు డాక్యుమెంట్స్ ఇవ్వమని అడిగారు. ఇస్తామని చెప్పాను. మొక్కై వినగొన్నడిలే ఏటి లాభం? మీ కోసం మొక్కై మీద బల్లల మీద చూపిస్తే ఏమి లాభం.

హోమ్ శాఖా మంత్రి స్టేట్‌మెంటు చట్ట వ్యతిరేకంగా చిన్న పిల్లలను సేకరించడం మరియు వారిని విదేశాలకు పంపడం గురించి.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- లక్ష్మీపార్వతిగారు ఎడిజర్న్‌మెంట్ మోషన్‌లో ఈ అంశం మూవ్ చేశారు. ఈరోజు స్టేట్‌మెంట్ ఇస్తానని చెప్పటం జరిగింది. సమయంలేనందున

తెలుగులో అనువాదించటం జరగలేదు. రాఘవరెడ్డిగారికి, మిగతా పెద్దలకు మనవిచేస్తున్నాను. ఇప్పటికిప్పుడే స్టేట్‌మెంట్ తయారుచేసాను. ఇంగ్లీష్‌లోనే చదువుతాను.

Good Samaritan Evangelical and Social Welfare Association with its headquarters at Sathyavedu of Chittoor's District under directorship of S.Peter Subbaiah is maintaining a creche at Plot No.171, Baiamrai Society, Mahindra Hills, Secunderabad, for last one year. They are flouting the legal provisions and converted adoption as a business proposition for making money.

On credible information Police visited the above creche and found 56 children out of whom 23 are procured from Nalgonda District, 20 are procured from Juvenile Welfare Board, Jaipur, 3 from Juvenile Welfare Board, Tirupathi and rest from other parts of the State. Of these 56,4 are male and 52 are female babies. The age of the Children ranges from one month to one year. Children brought from Jaipur are above one year.

Preliminary enquiry reveals that the Good Samaritan Evangelical and Social Welfare Association is engaging the services of few social workers, through whom they are procuring infant children by paying Rs.2,000/- to 3,000/- to parents of the children. The social workers who are procuring the children are said to be paid about Rs.15,000/-to 20,000/- per child. During process of adoption, this organisation is found to be creating relianquishment affidavit of the parents with fictitious names, attested by Notary which amounts to forgery. With the above said forged document, family court is made to issue guardianship certificate infavour of adoptive parents in Foreign Countries, who inturn learnt to be paying 2000 to 3000 US Dollars per child. It is learnt that so far 17 children were sent to USA and one to Denmark. A case in Crime No.59/99 u/s 468, 471 IPC has been registered at PS Thukaramgate and is under investigation.

A Similar case was also registered in Cr.No.23/99 u/s 370, 372, IPC on 23.03.1999 at Halia PS of Nalgonda District and one Margaret Sanyogitha r/o Secunderabad who is working for Bud Blossom Organisation, was taken into custody, on 26.03.1999, for procuring 3 infant children from Nalgonda District for the sake of money. These 3 children were handed over by her to Creche Centre of Good Samaritan Evangelical & Social Association, Hyderabad. This case is also under investigation. ఇటువంటి పాపాలు కొన్ని జరుగుతున్నాయి. రికగ్నిషన్‌కు సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారి సెంట్రల్ ఎడాప్షన్ రిసోర్స్ ఏజన్సీ లైసెన్స్ ఇస్తుంది. లైసెన్స్ తీసుకుని ఎస్టాబ్లిష్ చేసిన తరువాత కొన్ని సంస్థలవారు బయట దేశాలవారికి ఈవిధంగా పిల్లలను అమ్మటం జరుగుతోందని మనవిచేస్తున్నాను. సుబ్బయ్య మొదలైన వారందరినీ అరెస్ట్ చేయటానికి తగు చర్యలు తీసుకుంటున్నాము. దీనికి సంబంధించినవారిని ఒకరిని ఇప్పటివరకు అరెస్ట్‌చేయటం జరిగింది. అదేవిధంగా జ్యోతి, సుచిత్ర అనే ఇద్దరిని కస్టడీలోకి తీసుకుని క్వశ్చన్ చేయటం జరుగుతోంది. అన్నీ వివరంగా ఇన్‌వెస్టిగేట్ చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్.కోదండరెడ్డి:– అధ్యక్షా, ఈ విషయమ్మై మేము మాట్లాడినప్పుడు హోంమినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ చేసిన తర్వాత మాట్లాడమని మీరు మమ్మల్ని ఆదేశించారు, మేము ఒప్పుకున్నాము. చాలా బాధతో డెప్యూటీ స్పీకర్‌గారికి ఒక విషయం మనవిచేస్తున్నాను. ఉదయం మేము ఒక అంశం లేవనెత్తితే రెండు గంటల తరువాత ముఖ్యమంత్రిగారు శాసనసభలోకి వచ్చి.....

(అంతరాయం)

డా.ఎస్.జనార్ధనరెడ్డి:– అధ్యక్షా.....

(అంతరాయం)

శ్రీ ఎమ్.కోదండరెడ్డి:– జనార్ధన్‌రెడ్డిగారు బాధ్యతగల మంత్రి. ప్రతిపక్షానికి అధికారం ఉంది. మా ఆవేదనను వ్యక్తంచేయటానికి, మా బాధను వ్యక్తంచేయటానికి మాకు అధికారం ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– హోంమినిస్టర్‌గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ మీద మాట్లాడండి

శ్రీ ఎమ్.కోదండరెడ్డి:– ఒకే మాట సర్. ఒక్కసారి ముఖ్యమంత్రిగారు చదివిన తరువాత మాట్లాడినవన్నీ రికార్డ్ తీసి చూడండి. ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలతో కూడా మనవిచేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి వారు ఎన్నో వ్యాఖ్యలు చేశారు. వారు ఏవిధంగా మాట్లాడారో ఒక్కసారి రికార్డ్ చూడమని మనవిచేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దాంట్లోకి మరలా పోకండి. మరలా అది వద్దు. హోంమినిస్టర్‌గారి చెప్పినదాని మీదా మాట్లాడండి.

శ్రీ ఎమ్.కోదండరెడ్డి:– తమరు దయచేసి వినండి సర్. ఇది రిక్వెస్ట్ చూత్రమే శాసనసభా పక్షం నాయకుడంటే మేము గౌరవం ఇస్తాము. శాసనసభా పక్షం నాయకుడు అందాగా వ్యవహారంచేయాలి. ముఖ్యమంత్రిగారు గౌరవప్రదంగా ఉండాలి. శాసనసభలో వారు మాట్లాడేప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలి. బాధ్యతతో మాట్లాడాలి. నేను మనవిచేసేది ఏమంటే ముఖ్యమంత్రిగారు ఒకానొక సందర్భంలో కాంగ్రెస్ వారు శాసనసభ సాఫీగా నడవకుండా అడ్డంతగులుతున్నారని అంటున్నారు. మరొక సందర్భంలో మా ఫ్లోర్ లీడర్‌ని జనార్ధనరెడ్డిగారిని ఉద్దేశించి చదవలేకపోతే చదివించుకొండని అన్నారు. ఏమి మాట్లాడుతున్నారు సర్ వీరు. ఇది అన్‌ఫెయిర్, దీనికి తీవ్ర నిరసన తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఈ విధంగా వ్యవహరించడం మంచిది. కాదు. ఆ మాటల్ని ఉపసంహరించుకోవాలని మనవిచేస్తున్నాను.

12.10 మ. | శ్రీ కె.సుబ్బరాజు:– అధ్యక్షా, గౌ.హోంశాఖామాత్యులు ప్రవేశపెట్టిన స్టేట్‌మెంట్‌కు సంబంధించినంతవరకు...

(అంతరాయం)

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– సార్, హోంమినిస్టర్ గారిచ్చిన స్టేట్‌మెంట్ మీదనే మాట్లాడతాను నాకు మైకు ఇవ్వండి. సార్, ముఖ్యమంత్రిగారు నావద్దకు గురించి అడిగారు. నేను ఎలక్ట్రికల్ ఇంజనీర్ని. నేను ముఖ్యమంత్రి గారికి ఏమవు నేర్పుతాను. నా చదువు గురించి ఆయనకేమి తెలుసు? ఆయన దొడ్డిదోవన అధికారంలోకి వచ్చారు.

(అంతరాయం)

సార్, హోంమినిస్టర్ గారు ఇప్పుడే ఒక స్టేట్‌మెంట్ చదవడం జరిగింది. ఈ బాలమ్మరాయ్ సొసైటీ, మహేంద్ర హిల్స్ లోని గుడ్ సమారిటిన్ ఎవాంజెలికల్ అండ్ సోషల్‌వెల్ఫేర్ అసోసియేషన్‌కు సంబంధించిన పీవీర్ సుబ్బయ్య అనే వ్యక్తి వారం రోజుల క్రితం ఇన్నించిన సుమారు 56 మంది చిన్న పిల్లలను, ఇంకా మంత్రి గారి స్టేట్‌మెంట్‌లో

లేదు కాని 20 మంది అమ్మాయిలను ఖైరతాబాద్ బాలల జైలు నుండి తీసుకొచ్చాడు. నేను రాత్రి 10 గంటల నుండి 12 గంటల వరకు అక్కడేవున్నాను. అందరితో కన్‌సల్ట్ చేసి డిస్కస్ చేయడం కూడా జరిగింది. ఈ రాష్ట్రంలో ముఖ్యంగా ఎల్బీనగర్, మహబూబ్‌నగర్ లాంటి తాండాల నుండి ఇబ్రహీంపట్నం హయత్‌నగర్ అటువంటి ప్రాంతాల నుండి జ్యోతి అనే సోషల్ వర్కర్ వెళ్ళి లంబాడి వాళ్ళతో మాట్లాడి రు.2500/- తలిదండ్రులకు ఇచ్చి ఆ పిల్లలను తీసుకొచ్చి ఈ పీటర్ సుబ్బయ్య అనే వ్యక్తికి 15 వేల రూపాయలకు ఇవ్వడం జరుగుతుందని తెలిసింది. అతను అమెరికా, డెన్మార్క్, దుబాయ్ దేశాలకు ఈ పిల్లలను ఎగుమతి చేయడం జరుగుతుంది. మీ స్టేట్‌మెంటును బట్టి సుమారు రెండు నుండి మూడు వేల డాలర్లకు అమ్మాయిలను అమ్మడం జరుగుతుందని చెప్పడం జరిగింది. సుమారు లక్ష రూపాయలకు పెద్ద పిల్లలను తీసుకువచ్చి వ్యాపారం చేయడం జరుగుతున్నది. ఈరోజు మేము గట్టిగా మాట్లాడితే మీరు గట్టిగా మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. ఒక సంవత్సరం నుండి ఈ వ్యాపారం జరుగుతున్నది. ఒక సంవత్సరం నుండి అక్కడ ఒక బిల్డింగ్ అద్దెకు తీసుకొని సుమారు 20, 30 మంది దాయిలను పెట్టుకుని పనిచేస్తున్నారు. వారు ఉదయం 8.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు కొంతమంది, మళ్ళీ రాత్రి 8.00 గంటల నుండి ఉదయం 8.00 గంటల వరకు కొంతమంది పనిచేస్తుంటారు. అక్కడ ఒకరు ఇన్‌ఛార్జ్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. కొన్ని హాస్పిటల్స్ నుండి చిన్న చిన్న పిల్లలను మాయం చేస్తున్నారు. నీలోఫర్ హాస్పిటల్ నుండి కానీ, ఇతర హాస్పిటల్స్ నుండి కానీ ఈ పిల్లలు మాయమవుతున్నారని చెప్పడం జరిగింది. ఆ విధంగా మాయమైన పిల్లలను ఇటువంటి సంస్థలకు అమ్మివేయడం జరుగుతున్నది. ఈ విధంగా అమ్మాయిలతో వ్యాపారం చేస్తున్నారు. ఈ 56 మంది పిల్లలలో నలుగురు మగపిల్లలున్నారు. మిగతా 52 మంది ఆడపిల్లలున్నారు. ఆడపిల్లలందరూ ఫెయిర్ కలర్ ఉన్న వారే. వీరందరినీ అమెరికాకు పంపించడం జరుగుతుందని చెబుతున్నారు. ఎవరికైనా పాస్‌పోర్టు ఇవ్వాలంటే పోలీసు వారి క్లియరెన్స్ కావాలి. పోలీసువారు వారికి ఏవిధంగా క్లియరెన్స్ ఇవ్వడం జరుగుతున్నది? మీ ఇంటిలిజెన్స్ డిపార్ట్‌మెంట్ ఏమి చేస్తున్నది? అక్కడున్న పోలీసు డిపార్ట్‌మెంట్ ఏమి చేస్తున్నది? ఎక్కడయినా చిన్న చిన్న ఇన్‌సిడెంట్, భార్యాభర్తలు తగవులాడుకుంటేనే వారిద్దరినీ తీసుకొచ్చి పోలీసు స్టేషన్‌లో పెడతారు. అక్కడ వ్యాపారం జరుగుతుంటే మీ పోలీసు డిపార్ట్‌మెంట్ ఇంటిలిజెన్స్ డిపార్ట్‌మెంటు ఏమి చేస్తున్నాయి? ఈరోజు ఏలూరులో అమ్మాయిల వేలం జరుగుతున్నది. అంత జరిగినా అడిగే నాధుడు, పట్టించుకునే నాధుడు లేదు. చిన్న చిన్న వంటి పిల్లలను వారి తల్లిదండ్రులకు తెలియకుండా తీసుకొచ్చి వారిని అడాప్షన్ యాక్ట్ క్రింద తీసుకున్నామని చెప్పడం జరుగుతున్నది. ఆ పిల్లల తలిదండ్రుల నుండి నోటరీ తీసుకుంటున్నారా, సంతకాలు తీసుకుంటున్నారా అన్న విషయాలు ఎంక్వయిరీ చేశారా? వారి ఆర్థిక పరిస్థితి బాగాలేక వారి పిల్లలను నిజంగా అడాప్షన్‌కు ఇస్తున్నారా అన్న విషయాలు మీరు ఎంక్వయిరీ చేస్తున్నారా? తెలంగాణా లాంటి వెనుకబడ్డ ప్రాంతం నుండి ఇంకా మాచర్ల, గుంటూరు జిల్లా నుండి తీసుకురావడం జరిగిందని చెబుతున్నారు. మాచర్ల కూడా వెనుకబడిన ప్రాంతమే. ఆవిధంగా తలితండ్రులు ఒప్పుకొని తరువాత తీసుకువచ్చారా లేక బలవంతంగా తీసుకొచ్చారా? ఈ పిల్లలను విదేశాలకు ఎగుమతి చేస్తుంటే ఇంతవరకు ఏమీ

చర్య తీసుకోలేదు. ఈ పీటర్ సుబ్బయ్య అనే వ్యక్తిని ఇంతవరకు అరెస్ట్ చేయలేదు. ఈరోజు రాష్ట్రంలో కనీవినీ ఎరుగని సంఘటనలు జరుగుతున్నాయి. జ్వెళ్ళ నుండి ఫ్లేదీలు పారిపోతున్నారు. మహిళలపైన మానభంగాలు జరుగుతున్నాయి. దొంగనోట్లు ప్రింట్ చేస్తున్నారు. దొంగ వికాసపత్రాలు ప్రింట్ చేస్తున్నారు. ఇన్ని జరుగుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేకపోతే ఎలా? ఇంటలిజెన్స్ డిపార్ట్‌మెంట్ ఏమిచేస్తున్నది? నడిబజారులో, హైదరాబాదు సిటీలో నాలుగయిదు ప్రాంతాలలో ఇవి జరుగుతున్నా మీరు గమ్మున కూర్చున్నారు. పాలుత్రాగే పసిపిల్లలను, దిక్కూ దిశా లేకుండా ఈవిధంగా ఎత్తుకు పోయి అమ్ముతుంటే మీ డిపార్ట్‌మెంటు ఏమీ చేస్తున్నది? కాబట్టి దీనికి నైతిక బాధ్యత వహించి హోంమినిస్టర్ గారు రాజీనామా చేయాలని కోరుతున్నాను. వారిని తగినవిధంగా శిక్షించాలని కోరుతున్నాను. దోషులను వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతున్నాను.

(శ్రీ కరణం రామచంద్రరావు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ మాధవరెడ్డి:– సార్, జనార్ధన్‌రెడ్డిగారికి ఒక క్లారిఫికేషన్. జనార్ధన్‌రెడ్డి గారు దీని మీద స్పందించి అప్రిషియేట్ చేస్తారనుకుంటే, పోలీసు వారు తీసుకున్న చర్యలను అప్రిషియేట్ చేస్తారనుకుంటే పోలీస్ డిపార్ట్‌మెంట్ ఏమి చేస్తుంది, ఇంటిజెన్స్ డిపార్ట్‌మెంట్ ఏమి చేస్తుంది అని విమర్శిస్తున్నారు. ఈరోజు జరుగుతున్న సంఘటనల మీద ఎప్పటికప్పుడు అరికట్టడం కోసం కృషిచేస్తున్నాము. దొంగనోట్ల గురించి మళ్ళీ మాట్లాడుతున్నారు. దానిగురించి గతంలోనే సమాధానం చెప్పాము. ఆ కేసును సి.బి.ఐ.కి ఇచ్చాము. దొంగనోట్లను పట్టుకుంది జనార్ధనరెడ్డి గారా సార్. ఎవరు పట్టుకున్నారు? పోలీసు డిపార్ట్‌మెంటు వారు పట్టుకున్నారు.

(అంతరాయం)

ఎన్నిసార్లు చెప్పినా జనార్ధనరెడ్డిగారు చెప్పిందే చెబుతుంటారు. ఎలుకతోలు తెచ్చి ఎన్నిసార్లు ఉతికినా నలుపు నలుపే కానీ తెలుపు కాదు. ఎన్నిసార్లు చెప్పినప్పటికీ మాట్లాడిందే పదిసార్లు మాట్లాడుతుంటారు. దొంగనోట్లు మీరు పట్టుకోలేదా? మేం పట్టుకున్నాం. అప్రిషియేట్ చేయాలి. ఇవన్నీ గత 40, 50 సంవత్సరాల నుండి ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో పెంచి పోషిస్తూ వచ్చారు. అవన్నీ సరిదిద్దడానికి మేము పాటుపడుతున్నాం.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:– మీరు వచ్చిన తరువాతనే ఇవన్నీ జరుగుతున్నాయి.

శ్రీ ఎ.మాధవరెడ్డి:– ఈ పిన్న పిల్లల విషయంలో కూడా మేమే పట్టుకున్నాము. ఈ పీటర్ సుబ్బయ్య అనే వ్యక్తి ఏ పార్టీ మనిషో మీకు తెలియదేమో కాస్త తెలుసుకోండి. మేం చేస్తున్నదానిని అప్రీషియేట్ చేయండి. కావాలంటే సలహాలు ఇవ్వండి. పాస్‌పోర్టులు ఎవరిచ్చారు, ఎలా ఇచ్చారని అడుగుతున్నారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు పోలీసు వెరిఫికేషన్ అవసరం లేదు. కావాలంటే ముందు ఆ విషయం తెలుసుకోండి.

శ్రీ వి.జనార్ధన్‌రెడ్డి:– రెండు సంవత్సరాల నుండి జరుగుతున్నదని ప్రజలు చెప్పడం జరిగింది.

శ్రీ ఎ.మాధవరెడ్డి:– అధ్యక్షా, ఈ విషయం తెలియగానే మా డిపార్ట్‌మెంట్ స్పందించింది. ప్రభుత్వం స్పందించి వారు అడగ్గానే స్టేట్‌మెంట్ కూడా ఇచ్చాము. కొంతమందిని కస్టడీలోకి కూడా తీసుకున్నాము. కొంతమందిని అరెస్ట్ చేశాము. ఇంకా కొంతమందిని అరెస్ట్ చేయవలసివుంది. తీసుకోవలసిన చర్యలు వెంటనే తీసుకున్నాము. స్టేట్‌మెంట్ కూడా ఇవ్వడం జరిగింది. అది తప్పా? దీనిని అప్రీషియేట్ చేయండి.

(అంతరాయం)

శ్రీ వి.జనార్ధన్‌రెడ్డి:– సార్, మేము దీనిని టీరో అవర్‌లోనే రెయిడ్ చేసివుండేవాళ్ళం రాత్రి రెండుగంటల సేపు అక్కడే ఉన్నాము. అన్నీ చూసిన తరువాతనే, ఎంక్వయిరీ చేసిన తరువాతనే మేము మాట్లాడడం జరుగుతున్నది. మేము పెర్సీవారిని కూడా అక్కడకు తీసుకెళ్ళడం జరిగింది. ఉట్టిగానే మేము మాట్లాడడం లేదు. ఇంత జరుగుతున్నా మీ ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ ఏమిచేస్తున్నది? పోలీసులు ఏమిచేస్తున్నారు? ఇంత పెద్ద వ్యాపారం జరుగుతున్నా మీ దృష్టికి రాలేదంటే హోంమినిస్టర్ గారు రాజీనామా చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ.మాధవరెడ్డి:– అధ్యక్షా, ఇంటెలిజెన్స్‌డిపార్ట్‌మెంటూ అన్నీ సక్రమంగానే పని చేస్తున్నాయి కాబట్టి వెంటనే పట్టుకోగలిగాము. రాజీనామా చేయాలంటున్నారు. ఒంటి పలావ్ కోసం నక్క ఆశపడినట్లుంది. నేను రాజీనామా చేస్తే మీరు హోంమినిస్టర్ అయ్యేది ఉందా? మేము ఇక్కడే అంటాము, మీరు అక్కడే ఉండాలి. మీరు ఇక్కడకు వస్తామని ఆశించకండి.

శ్రీ కె. సుబ్బరాజు:– అధ్యక్షా, ఇది చాలా చింతించవలసిన అంశం. పసి పిల్లలు, పుట్టికేవలం కొన్ని రోజులు కూడా గడవని పిల్లలను అపహరించడం, కొనుగోలు చేయడం ద్వారా వారిని విదేశాలకు అమ్మే విష సంస్కృతి మన రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో,

పట్ట వ్యతిరేకంగా చిన్న పిల్లలను సేకరించడం మరియు వారిని విదేశాలకు పంపడం గురించి.

ముఖ్యంగా చిత్తూరు, నల్గొండ, హైదరాబాదులో ఉన్నదని చెప్పారు. ఇవే కాకుండా రాష్ట్రంలో అనేకప్రాంతాలలో ఈ రకమైన పరిస్థితి ఉంది. పైకి చక్కటి, మంచి సంస్థల పేరుతో ఉన్న సంస్థలు సోషల్ వర్క్ పేరుతో చిన్న పిల్లలను కొంత పరిహారం ఇచ్చి కొనుగోలు చేయడం చేసి విదేశాలకు తరుక్కుకునే పరిస్థితిని అరికట్టడానికి రాష్ట్రంలో సీరియస్ చెకప్ అనేది అవసరం. విజయవాడ నగరంలో గత మాసం రోజుల నుంచి 20 12.20 మంది పిల్లలు అపహరించబడ్డారు. 7,8 మంది సోకిరు, యిప్పటికీ దారాపు మ. 10, 12 మంది పిల్లలు దొరకక అనేకమంది ఆందోళన పడుతున్న పరిస్థితి ఉంది ఈ పిల్లలను అపహరించి విదేశాలకు అమ్మే విషయంలో మరింత పికెలెన్స్ పెంచడం పల్ల ది యితర ప్రాంతాలలో జరుగకుండా వెరిఫికేషన్, సిఫా పెట్టారి. ఇది చాలా విచారకరమైన విషయం. జువైనల్ వెల్ఫేర్ బోర్డు అన్నది గవర్నమెంటుకు సంబంధించినది. అందులోంచి కూడా ముగ్గురు అపహరించబడ్డారంటే మన వాళ్లు ఎంత బాగా చేస్తున్నారో ఆలోచించాలి. ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకొని మగతా ప్రాంతాలలో జరుగకుండా అరికట్టడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:– మంత్రిగారు ఈ విషయానికి సంబంధించి స్టేటుమెంటు పెట్టామని అంటున్నారు, సంతోషం, ఈకార్యకలాపాలు ఒక సంవత్సరం నుంచి నడుస్తున్నాయి. ఒక నెల పసిపిల్లలను ఎందుకు అమ్ముకోవలసి వచ్చిందో ప్రభుత్వం పరిశీలించవలసిన అవసరం ఉంది. ఆ తల్లిదండ్రులను అంతగా వేదనకిం వేధిస్తోంది. ఒకవైపు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, రెండవవైపు పసిపిల్లలను అమ్ముకోవలసిన పరిస్థితి ఎందుకు వచ్చిందో, అందులో గిరిజనులు అమ్ముకుంటున్నారు, ఈ విధంగా పరిస్థితి ఎందుకు ఏర్పడిందో ప్రభుత్వం గమనించవలసిన అవసరం ఉంది. గిరిజనులకు ఐ.టి.డి.ఎ. వంటి సంస్థలను పెట్టినా వారు ఎందుకు ఆ విధంగా చేస్తున్నారో ప్రభుత్వం ఈ విషయాన్ని తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఈ పిల్లలంతా నెలరోజుల వాళ్లే, ఈ విషయం గడిచిన ఒక మాసం నుంచి అప్పుడప్పుడు పత్రికలలో వస్తోంది. ఒకవైపు వీళ్లు ఒక సంవత్సరం నుంచి ఈ వ్యాపారం చేస్తున్నారు, యిప్పటికే 70 మంది పట్టుబడ్డారని చెబుతున్నారు. అసలు ఏవిధంగా రాకెట్ మొదలైందో తెలుసుకోవాలి. ఇంతకుముందు ఆడపిల్లలను బొంబాయికి అమ్మే వారు, అపుడు ఆ రాకెట్ వచ్చింది, యిప్పుడు పసిపిల్లలను అమ్ముకునే పరిస్థితి ఉంది. విగేకాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చదువుకున్న యువకులను, ప్రజలను మోసం చేశారు, యిపుడు పసిపిల్లలను అమ్ముకుంటున్నారు. ఈ విధంగా వివిధ రకాల దుస్థితి రాష్ట్రంలో దాపురించింది. వీటన్నింటినీ అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. నిందితులను పట్టుకొని చర్యలు తీసుకోవాలి. ఇక్కడ మనమంతా

ఆనందంగా ఉన్నాం, వాళ్లు ఒక మాట అంటే, మేము కూడా మరొక మాట అన్నాం, అనే విధంగా కాకుండా, అసలు జనానికి ఎందుకు ఈపరిస్థితి వచ్చింది, వారికి విముక్తి కల్పిస్తారా, లేదా, ఆలోచించాలి. ఇలాంటి పనులు చేసేవారు ఎందుకు తయారు అవుతున్నారో ఆలోచించి దాన్ని కర్బ్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. కేవలం వారిని పట్టుకున్నామని సంతృప్తి పడితే చాలదు, ఇంటెలిజెన్స్‌ను మరింత తీవ్రతరం చేయాలి, ఈసంఘటనలతో పాఠాలు నేర్చుకోవాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- స్పీకర్ సార్, గుడ్ సమేరిటన్ ఇవాంజిరికల్ అండ్ సోషల్ వెల్ఫేర్ అసోషియేషన్‌కు చెందిన పీటర్ సుబ్బయ్య మోసం చేస్తున్నారని అతనికి సంబంధించి యిన్వెస్టిగేషన్ చేస్తున్నామని హోంమంత్రిగారు చెబుతున్నారు. అందుకు వాళ్లను అభినందిస్తున్నాను. నల్గొండ డిల్లాలోని జానారెడ్డి కాలనీకి చెందిన కేర్, జ్యోతి అనే మహిళల ద్వారా అందిన సమాచారం మేరకు దీన్ని బయటికి తీయడం జరిగిందని చెబుతున్నారు, అందుకు అభినందిస్తున్నాను. వారు సమాచారం యిస్తేనే మీరు చర్యలు తీసుకున్నారు. గతంలో కూడా చిన్న పిల్లలను అరబ్ దేశాలకు పంపిస్తున్న సందర్భంలో, అవిషయాన్ని పోలీసు దృష్టికి వస్తే కనీసం సంబంధిత వ్యక్తికి శిక్ష చేయలేదు, యిప్పుడు సుబ్బయ్య విషయంలో కూడా అదే జరుగుతుందేమోననే అనుమానం ఉంది. రెండు అంతస్తుల్లో అయన సంస్థ ఉన్నదని చెబుతున్నారు, హోటల్‌లో, లాడ్జింగులో ఉంటున్నారని చెబుతున్నారు, రెండు మూడు రోజులకు ఒకసారి మహేంద్రహిల్స్‌లోని తన సెంటర్‌కు వస్తాడని చెబుతున్నారు, ఈరకంగా చెబుతున్న పోలీసులను సుబ్బయ్యను ఎందుకు పట్టుకోరు? ఈమధ్యకాలంలో చాలామంది పిల్లలను కిడ్నాపు చేసిన సందర్భాలలో పోలీసు స్టేషన్‌కెళ్లి కంప్లెయింట్ యిస్తే దాన్ని 'మిస్సింగ్' కేసు క్రింద వ్రాసుకుంటున్నారు. చిన్న పిల్లల అమ్మకం గురించి మేము జీరో అవర్‌లో రెయిడ్ చేస్తే హోంమినిష్టర్‌గారు స్టేట్‌మెంట్ కూడా యిచ్చారు. ఈ చిన్న పిల్లల అమ్మకం గురించి పత్రికలలో పెద్ద ఎత్తున ప్రకటించడం జరిగింది. చాలామంది అందోళన వ్యక్తం చేస్తున్నారు, రాఘవరెడ్డిగారు చెప్పినట్లు అమ్మాయిలను తీసుకెళ్లి బొంబాయిలో అరబ్ దేశాల్లో, అమెరికాలో అమ్ముకుంటున్నారు. అసలు దొంగ పాసుపోర్టులు ఏవిధంగా వస్తాయి, ఏవిధంగా యిచ్చారు, ఆవిధంగా చేస్తున్నపుడు మీదగ్గర ఉన్న ఎస్.బి. ఇంటెలిజెన్స్ దాన్ని ఏవిధంగా రెకమెండ్ చేసింది, స్టేటులో ఉన్న ఇంటెలిజెన్స్ వాళ్లకు అన్ని శక్తిసామర్థ్యాలున్నాయి, కాని ఈ చిన్న పిల్లలు విషయంలో పూర్తిగా విఫలం అయ్యారని చెప్పక తప్పదు. చిన్న పిల్లలు కిడ్నాపు విషయంలో గాని, దొంగనోట్లను ముద్రించడంలో, నకిలీ ఇందిరా వికాస పత్రాలను తయారు చేయడంలో నిందితులను మేమే పట్టుకున్నామని చెబుతున్నారు, ప్రజలు ఫిర్యాదు చేస్తే మీరు వెళ్లి పట్టుకుంటున్నారు చాలా సంతోషం, ఈరోజు చిన్న పిల్లల అమ్మకంపై అసెంబ్లీలో రెయిడ్ అయింది, మీరు స్టేట్‌మెంట్ యిచ్చారు, దానికి కూడా సంతోషం, అయితే ప్రజలు చెబితే పట్టుకోకుండా, మీరే

స్వయంగా పట్టుకున్నట్లయితే అపుడు మేము మీరు పట్టుకున్నారని సర్టిఫై చేస్తాం. మేము ప్రతిరోజు ఫిర్యాదు చేసినప్పటికీ వాటిని కిడ్నాపు కేసుక్రింద బుక్ చేయకుండా 'మిస్సింగ్' కేసు క్రింద వ్రాసుకుంటున్నారు. గతంలో యిద్దరు మహమ్మదీయ పిల్లల విషయంలో ఈ విధంగా జరిగితే మిలటరీవాళ్లు అటాక్ చేయడం జరిగింది. ఏడ్నెనా కిడ్నాపు జరిగినపుడు పేదవాళ్లు ఎవ్వి కంప్లేయింటు యిస్తే వారిని దగ్గరకు రానీయరు. అక్కడ ఉన్న సెంట్రీ దగ్గరకు రానీయడు, పోలీసు స్టేషన్లలో పోలీసుల ప్రవర్తన మంచిగా ఉండాలి. పేదవాళ్లు కంప్లయింట్ యిస్తే తీసుకోరు, అసలేవారు గిరిజనులు, పేదవాళ్లు వాళ్లు ఎందుకు కంప్లెయింట్ యిస్తున్నారో తెలుసుకోవాలి. కాని ఆ విధంగా చేయడం లేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అది కిడ్నాపు కాదు, అరు సంవత్సరాలలోపు వయసుంటే అది పోలీసు వెరిఫికేషను క్రిందకు రాదు, డైరెక్టుగా పాసుపోర్టు అధికారికే ఆ సౌకర్యానికి సంబంధించి అధికారాలుంటాయి. మా వెరిఫికేషను క్రిందకు రాదు, అది అసలు కిడ్నాపు కాదు. మీరు పూర్తిగా చదువుకొని మాట్లాడితే బాగుంటుంది– కేవీ. జ్యోతి అనే వారు మధ్యవర్తులుగా ఎప్పి యిన్వాల్వేషన్ యిస్తే వారిని అభినందిస్తారు గాని పట్టుకున్న పోలీసులను మాత్రం అభినందించరు. అయిదు, పది సంవత్సరాల క్రిందటి కేసుల గురించి చెప్పడం మంచిది కాదు, అరు సంవత్సరాల వయసులోపల ఉంటే దాన్ని వెరిఫికేషను తీసుకునే అవసరం పోలీసులకు లేదు. డైరెక్టుగా పాసుపోర్టు అధికారే చూసుకుంటారు, ఆయనకు ఆ అధికారాలున్నాయి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– పోలీసు ప్రవర్తన సరైన పద్ధతిలో ఉండాలి. కిడ్నాపు కేసు పెడితే మిస్సింగు కేసనీ బుక్ చేస్తున్నారు. కంప్లెయింట్ను తీసుకోవడం లేదు. దీనివల్ల కేసుల విషయంలో జాప్యం జరుగుతోంది. ఇంటెలిజెన్స్ ఫెయిల్యూర్ అవుతోంది. ఈ పద్ధతులో ఉన్నవాళ్లను ఏమీ చేయాలి. పాత కేసుల గురించి చెప్పవద్దని హోంమినిస్టరు గారు అంటున్నారు, గతంలో జరిగిన కేసులే యిపుడు జరుగుతున్నాయి, మనమంతా పేదరికంలో ఉన్నాం, నిరుద్యోగ సమస్య ఉంది, ఆడబిడ్డ పుడితే తల్లిదండ్రులు ఎదమీద కుంపటిలా భావిస్తున్నారు. పిన్న పిల్లలతో వ్యాపారం చేస్తున్నారు, కిడ్నాపులు జరుగుతున్నాయి, వీటిని అరికట్టడానికి స్పెషల్‌గా ఒక పోలీసు స్క్వాడ్‌ను పెడతారా? అమ్మాయిలను వేశ్యలుగా చేస్తున్నారు, కావున యిటువంటి విషయాలను, కార్యకలాపాలను అరికట్టడానికి ఒక స్పెషల్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకుంటారా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

స్వయంగా పట్టుకున్నట్లయితే అపుడు మేము మీరు పట్టుకున్నారని సర్టిఫై చేస్తాం, మేము ప్రతిరోజు ఫిర్యాదు చేసినప్పటికీ వాటిని కిడ్నాపు కేసుక్రింద బుక్ చేయకుండా 'మిస్సింగ్' కేసు క్రింద వ్రాసుకుంటున్నారు. గతంలో యిద్దరు మహారాష్ట్రీయ పిల్లల విషయంలో ఈ విధంగా జరిగితే మిలటరీవాళ్ళు అటాక్ చేయడం జరిగింది. ఏడ్నెనా కిడ్నాపు జరిగినపుడు పేదవాళ్ళు ఎవ్వి కంప్లెయింటు యిస్తే వారిని దగ్గరకు రానీయరు, అక్కడ ఉన్న సెంట్రీ దగ్గరకు రానీయడు, పోలీసు స్టేషన్లలో పోలీసుల ప్రవర్తన మంచిగా ఉండాలి. పేదవాళ్ళు కంప్లయింట్ యిస్తే తీసుకోరు, అసలేవారు గిరిజనులు, పేదవాళ్ళు వాళ్ళు ఎందుకు కంప్లెయింట్ యిస్తున్నారో తెలుసుకోవాలి. కాని ఆ విధంగా చేయడం లేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అది కిడ్నాపు కాదు, ఆరు సంవత్సరాలలోపు వయసుంటే అది పోలీసు వెరిఫికేషను క్రిందకు రాదు, డైరెక్టుగా పాసుపోర్టు అధికారికే ఆ విషయానికి సంబంధించి అధికారాలుంటాయి. మా వెరిఫికేషను క్రిందకు రాదు, అది అసలు కిడ్నాపు కాదు. మీరు పూర్తిగా చదువుకొని మాట్లాడితే బాగుంటుంది– కేరీ, జ్యోతి అనే వారు మధ్యవర్తులుగా ఎవ్వి యిన్వర్టేషన్ యిస్తే వారిని అభినందిస్తారు గాని పట్టుకున్న పోలీసులను మాత్రం అభినందించరు. అయిదు, పది సంవత్సరాల క్రిందటి కేసుల గురించి చెప్పడం మంచిది కాదు, ఆరు సంవత్సరాల వయసులోపల ఉంటే దాన్ని వెరిఫికేషను తీసుకునే అవసరం పోలీసులకు లేదు. డైరెక్టుగా పాసుపోర్టు అధికారే చూసుకుంటారు, అయనకు ఆ అధికారాలున్నాయి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– పోలీసు ప్రవర్తన సరైన పద్ధతిలో ఉండాలి. కిడ్నాపు కేసు పెడితే మిస్సింగు కేసనీ బుక్ చేస్తున్నారు. కంప్లెయింట్లు తీసుకోవడం లేదు. దీనివల్ల కేసుల విషయంలో జాప్యం జరుగుతోంది. ఇంటెలిజెన్స్ ఫెయిల్యూర్ అవుతోంది. ఈ పద్ధతులో ఉన్నవాళ్లను ఏమీ చేయాలి. పాత కేసుల గురించి చెప్పవద్దని హోంమినిస్టరు గారు అంటున్నారు, గతంలో జరిగిన కేసులే యిపుడు జరుగుతున్నాయి, మనమంతా పేదరికంలో ఉన్నాం, నిరుద్యోగ సమస్య ఉంది, ఆడబిడ్డ పుడితే తల్లిదండ్రులు ఎదమీద కుంపటిలా భావిస్తున్నారు. చిన్న పిల్లలతో వ్యాపారం చేస్తున్నారు, కిడ్నాపులు జరుగుతున్నాయి, వీటిని అరికట్టడానికి స్పెషలీగా ఒక పోలీసు స్క్వాడ్‌ను పెడతారా? అమ్మాయిలను వేశ్యలుగా చేస్తున్నారు, కావున యిటువంటి విషయాలను, కార్యకలాపాలను అరికట్టడానికి ఒక స్పెషల్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకుంటారా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

12:30 [illegible] Dr. Speaker Sir, this is a clear cut case of child trafficking. There are three [illegible] in the statement of the Home Minister, it is stated that the police visited the creche and found 50 children out of which 23 are procured from Nalgonda District, 20 are procured from Juvenile Welfare Board, Jaipur, 3 from Juvenile Welfare Board, Tirupathi and rest from the other parts of the State. I would like to know as to how the Juvenile Welfare Board could handover the infants to the Good Samaritan Evangelical and Social Welfare Association. Secondly, a case in Crime No. 59/99 under Sections 468 and 471 of IPC has been booked. Section 468 IPC deals with forgery of documents while Section 471 IPC I believe, deals with using of forged documents as genuine. They are not at all relevant to the present case. This is a clear cut case of infants. Secondly, a case in Crime No. 23/99 under Sections 370 and 372 of IPC has been registered. These sections are also not relevant as they deal with disposal of slaves and selling of minors for the purpose of prostitution. The Hon'ble Home Minister said that this is not a case attracting Section 360 IPC. At the same time, he said that the child below the age of 4 years, does not require all these for getting passports. This is contrary to what we are talking here. Sir, first of all it is the responsibility of the police department. Special Branch has to look into the passports. Instead of going into the flimsy grounds, they should verify all the details and passports should be given to the parents. Hon'ble leader of the Congress Party has raised a valid point as to what is the Special Branch doing? Legal methodologies have to be followed.

Mr. Speaker Sir, I would like to know as to why Sri S. Peter Subbaiah has not been arrested so far. They are also talking of some city based advocate. The Joint Commissioner

పట్టి వ్యభిచారంకంగా చిన్న పిల్లలను
సేకరించడం మరియు వారిని విదేశాలకు
పంపడం గురించి.

has gone on record. Secondly, Sir, one Margaret Sangeetha r/o Secunderabad who is working for Bud Blossom Organis [illegible] whether she is arrested? This is an important issue. I request the Hon'ble Minister for Home to take steps to inform all the International Airports so that Sri S. Peter Subbaiah will not leave the shores of our country. Here I would like to cite one incident. Once we staged a dharna in front of the Government Maternity Hospital and we also lodged complaints with the Charminar Police. Sir, there are many incidents which were not reported. Sir, this incident has come to the notice-off people. This is a very big mafia; International mafia is working on. The Government should go into the depth of it. Sir, I believe that Sections 468 IPC and Section 471 IPC are not at all relevant in this case. Legal methodologies have to be followed and the culprit must be hooked.

శ్రీమతి ఎస్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, ఈరోజు మాసార్జీ తరఫున ఈ ఇష్యూ మీద ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. దానిమీద హోం మినిస్టర్‌గారు స్పందించి స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. ఈ సమస్యని పరిష్కరించడానికి మీకు అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రోజే కాదు, నేను ఎం.ఎల్.ఎ.గా గెలిచి ఈ శాసనసభలో అడుగుపెట్టిన తరువాత ఈ విషయం గురించి చెపుతున్నాను. వారిని పట్టుకోవడంలో పోలీసుల పాత్ర అభినందింపదగిందే అయినా పత్రికలు ఇప్పటినుంచే కాదు, గత రెండు సంవత్సరాలనుంచి నల్గొండ ఏరియాలోని గిరిజన తాండాలో పసిపిల్లలు పుడితే వారి మూఢాచారాల వల్లగాని లేక ఆర్థిక ఇబ్బందులవల్లగాని ఆ పసిపిల్లల గొంతులో వడ్ల గింజవేసి చంపడం, బలవంతంగా పూడ్చిపెట్టడం, వేడినీళ్ళు గొంతులో పోసి చంపడం జరుగుతోందని, అందులోనూ ఆడపిల్ల పుడితే అరిష్టం వస్తుందనే మూర్ఖత్వంతో వారిని చంపివేయడం జరుగుతోందని పత్రికలు అనేకసార్లు సీరియస్‌గా కథనాలు వ్రాస్తూ వచ్చాయి. దానిపై అనేకసార్లు స్పందించి సభ దృష్టికి తీసుకువస్తే ఎప్పుడు కూడా హోం మినిస్టరుగారు మేము నోట్ చేసుకొన్నాం, పరిశీలిస్తాం అన్నారు తప్ప రెండు సంవత్సరాలనుంచి జరుగుతున్న ఇష్యూమీద ఆరోజే సుమోటుగా స్పందించి వర్గ కేసుకొని వుంటే ఈ రోజు ఇలాంటి పరిస్థితి వచ్చి ఉండేది కాదు. ఈ రోజైనా పోలీసులు అరెస్టు చేసినందుకు వారిని అభినందిస్తున్నాను. ఇప్పటికైనా ఈ అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో మహిళలపై

జరుగుతున్న అత్యాచారాలుగాని, మహిళా శీతువులకు జరిగే అన్యాయాలుగాని వెలుగులోకి రావటానికి పోలీసులు బాగానే పనిచేస్తున్నారు; కాని సకాలంలో పోలీసులు పనిచేసివుంటే ఈనాడు ఇంత తీవ్రస్థాయిలో ఈపని జరిగివుండేది కాదు; అంతేకాక ఈ వ్యవహారం వెనకవున్న వ్యక్తులెవరో ప్రభుత్వం సరైన సమాచారాన్ని తెలుసుకోలేకపోయిందనేది స్పష్టంగా తెలుస్తోంది. వలకుర్తి నియోజకవర్గంలోని జానారెడ్డి కాలనీ తండాకు చెందిన ముగ్గురు గిరిజన బాలికల గురించి జ్యోతి, ఇంకో అమ్మాయి ఇద్దరూ కలిసి ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడం జరిగింది. ఈ తండాకు చెందిన సహపత్, హేమా నాయక్, సాండూ నాయక్, మంగ్లూ నాయక్ నుంచి ఈ పసిపిల్లలను 2 వేల నుంచి 4 వేల రూపాయలకు ఈ సంస్థ కొనుగోలు చేయడం జరుగుతోందని గుడ్ సమరిటన్ ఎవెంజెలికల్ అలయన్స్ వెల్ఫేర్ ఎసోసియేషన్ లెటర్ హెడ్‌తో పాటు పత్రికలలో ప్రకటించడం జరిగింది (ఈ సందర్భంలో శ్రీమతి ఎన్. లక్ష్మి పార్వతీగారు సంస్థ లెటర్‌హెడ్ ప్రచురించిన ఈనాడు పత్రికను సభలో చూపించారు). ఇందులో కథానాయకుడు పీటర్ సుబ్బయ్య. అతను ఈ సంస్థను అడ్డం పెట్టుకుని విదేశాలతో సంబంధాలు పెంచుకొని, అమాయకులైన గిరిజన నాయకులను చేతిలో పెట్టుకొని ఈ వ్యవహారం నడుపుతున్నారు. ఈ సంస్థను స్థాపించక ముందు కూడా ఈ వ్యవహారం జరిగింది అనడానికి అనేక ఆధారాలు ఉన్నాయి. పసిబిడ్డల తల్లిదండ్రులు కూడా ఎవరూ కంప్లెయింట్ చేయలేదు. ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే పసిపిల్లల తల్లిదండ్రులెవరూ సంస్థ గురించి కంప్లెయింట్ చేయలేదు, దీనిగురించి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ విషయం వెలుగులోకి రావడానికి మహిళలే కారణం అని చెబుతున్నారు. కొన్ని పేపర్లలో ఇందులో మహిళల ఇన్‌వాల్వ్‌మెంట్ కూడా ఉంది అంటున్నారు. అందువల్ల సరైన ఇన్‌ఫర్మేషన్ ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. వారం రోజుల బిడ్డలను తీసుకువచ్చి ప్రధానంగా డెన్మార్క్, అమెరికా దేశాలకు పంపించడం జరుగుతోంది. ఈ సంస్థ మెయింటెనెన్స్‌కు కొన్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టడం జరుగుతోంది. అక్కడ ఆయాలుగాని, మేట్రన్లుగాని సిబ్బంది అంతా కలిపి 65 మంది ఉన్నారు. వారికి నెల నెలా లక్షలాది రూపాయల మేరకు దీతభత్యాల క్రింద చెల్లించి ఈ సంస్థ పోషిస్తుందంటే దీని వెనక ఎంత పెద్ద రాకెట్ వుందో అర్థం చేసుకోవాలి, కోట్లాది రూపాయలు సంపాదిస్తే తప్ప లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి ఒక సంస్థను నడిపించడం సాధ్యంకాదు అనేది ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం ఉంది. ఈ విషయం గురించి ప్రభుత్వం లోతుగా ఎంక్వయిరీ చేయవలసిన అవసరం ఉంది. అయన సుబ్బయ్యగాని, ఎల్లయ్యగాని ఇలాంటి సంస్థలను నడుపుతూ సంఘ విద్రోహ శక్తులుగా మారిన వ్యక్తుల మీద పూర్తిగా నిఘా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది; మహిళలకు న్యాయం చేయవలసిన అవసరం ఉంది. అన్నింటికంటే మించి తల్లిదండ్రులు బాధపడడం లేదు, వారు సంతోషంగా వారి బిడ్డలను ఇచ్చివేస్తున్నారు, ఇది ఒక దురాచారం మాదిరి తల్లిదండ్రులు అడ బిడ్డలను అమ్ముకొనే పరిస్థితి గిరిజన తాండాలలో వచ్చింది. ఇది ఎలాంటి పరిస్థితిలో

ఉత్పన్నమ్మెందనేది కూడా ప్రభుత్వం తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఇది మూఢాచారాల వల్ల ఇది జరుగుతుంటే ఇది తప్పు అని చెప్పి వారిని ఎడ్యుకేట్ చేయవలసిన అవసరం ఉంది. వారికి ఫ్యామిలీ ప్లానింగ్‌ను సేర్పవలసిన అవసరం ఉంది. ఆర్థిక ఇబ్బందులవల్ల ఇలాంటివి జరుగుతుంటే అధికారులు తీనకుండా ఐ.టి.డి.ఎ. ద్వారా వారికి నిధులను అందజేసి వారిని ముందుకు నడిపించవలసిన అవసరం ఉంది. ఇక ఈ సంస్థకు చెందిన వ్యక్తులను అరెస్టు చేసారో లేదో కూడా కరెక్ట్‌గా ఇన్‌ఫర్మేషన్ ఇవ్వలేదు. ఈ లావాదేవీలో మధ్యవర్తిగా పనిచేసిన సఫావత్ కేరీని పోలీసులు బుధవారంనాడు అదుపులోకి తీసుకొని తీసుకువచ్చారు. ఆ మహిళకు ఇందులో సంబంధం వుందా లేదా చెప్పవలసిన అవసరం ఉంది. మరో మహిళ కూడా స్వచ్ఛంధ సంస్థలో రెజిస్టర్‌గా పనిచేస్తూ ఈ కొనుగోలు వ్యవహారం చేసోంది అన్నారు. ఆ మహిళ విషయం కూడా బయటపెట్టవలసిన అవసరం ఉంది. అదేవిధంగా ఈ సంస్థకు అనుబంధంగా అమెరికాలో ఒక సంస్థను ఏర్పాటుచేసి ఆ సంస్థ ద్వారా భారీ ఎత్తున కొనుగోలు చేయడం వాస్తవమా?

12.40 మ. | దీనికి మరొక అనుబంధ సంస్థ పని చేస్తున్నది. అమెరికా గవర్నమెంటు దృష్టికి తీసుకురావలసిన అవసరం వుంది. హైదరాబాదులో గాంధీనగర్, పెద్దమారేడుపల్లిలో స్వచ్ఛంధ సంస్థలు అనుబంధంగా పనిచేస్తున్నాయి. ఇవి ప్రభుత్వ దృష్టికి వచ్చాయా? గమనించవలసిన అవసరం వుంది. ఈ పనిపిల్లలను వయస్సులో వుండే యువతులను తీసుకుపోతున్నారు. వారి పేదరికాన్ని అడ్డం పెట్టుకుని అందమైన పిల్లలకు ఒక రకంగా ఉపయోగిస్తున్నారు. వేరేవారిని సర్వెంట్లుగా ఉపయోగిస్తున్నారు. కొన్ని దేశాలలో లివర్, కిడ్నిస్ తీసుకుని మందుల్లో ఉపయోగించే విధానం కోసం కొన్ని ప్రైవేటు సంస్థలు శిశువులను కొనుగోలు చేస్తున్నారని వినిపిస్తున్నది. దాని గురించి కూడా ప్రభుత్వం ఎంక్వయిరీ చేయించాలి. మహిళా సంవత్సరంలో దురదృష్టం కొద్ది అన్ని మహిళలకు సంబంధించిన సమస్యలే ఎక్కువ అవుతున్నాయి. ఎన్నో అత్యాచారాలు జరిగాయి. ఒకసారి ఆలోచించాలి. ఈస్టు గోదావరి జిల్లాలో జరిగిన సంఘటన మీద, వార్తమీద స్పందించారు. ప్రభుత్వ ఇంటిలిజెన్సు ఏమి చేస్తున్నది? సంవత్సరాలుగా పాతుకుపోయిన అనాచారాలు, అక్రమాలను కొంతమంది చేస్తుంటే ప్రభుత్వానికి ఏమి ఇన్‌ఫర్మేషన్ సాధించగలుగుతున్నారు? ఇంటెలిజెన్సు రిపోర్టులు వ్యర్థం అయిపోయాయి. రాకెట్స్ పనిచేస్తున్నాయి. ప్రభుత్వం స్పందించి సంఘవిద్రోహశక్తుల మీద వెంటనే కఠిన చర్య తీసుకుని వారిని నాన్‌బెయిల్‌గా చేసి శిక్షించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎంసురాజన్:– ఈయన నా నియోజకవర్గంలో ఉన్నాడు గత 10 సంవత్సరాలుగా, ఈయన విషయాన్ని చాలాసార్లు జిల్లాపరిషత్తు మీటింగులో చాలా స్టేట్‌మెంట్లు ఇచ్చాను. ఇతను నివాసం ఒరిజినల్‌గా మద్దాను దగ్గర కానంగికోట. ఆ ప్రక్కన

అమెరికావారి మోరల్స్ కమిటీ వున్నది. అంగులో వదువుకుని బాగా ట్రైనింగ్ అయ్యాడు. వారికి గొప్ప వచ్చింది; బైబిల్‌లో గుడ్‌సమరిటన్ అనే వాలంటరీ ఆర్గనైజేషన్ పెట్టాడు ఆరోజు నుంచి అతనికి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం గాని, విదేశాల నుంచి కొన్ని లక్షల రూపాయలు వస్తున్నాయి. ఈ విషయాన్ని నేను చాలా పర్యాయాలు పత్రికలకు కూడా చెప్పాను ఆరోజు ఎవరూ కూడా దానిని పట్టించుకోలేదు దానిని పత్రికలు తప్ప ఎవరు పర్య తీసుకోలేదు. ఇంతకాలానికి మన గౌరవనీయులైన పెద్దలు ముఖ్యమంత్రిగారు, మన హోంమంత్రిగారు యిది పత్రికల్లో వచ్చిన వెంటనే స్పందించడం జరిగింది. హోంశాఖ డిపార్ట్‌మెంట్‌కు, కమీషనరుకు ప్రత్యేకంగా ఆయనచ్చి ఒక ఆదేశం యిచ్చి వెంటనే ఎక్కడ వున్నా సమాచారం తెప్పించుకోవాలని కమిటీని వేశారు. నేను కూడా ఈరోజు మార్నింగు పేపరులో చూశాను. యీ విషయం, ఇతని దగ్గర చాలా డబ్బులు ఉన్నాయి ఎక్కడెక్కడ ఎంత డబ్బులు ఖర్చు చేస్తున్నారో తెలియదు. నా నియోజక వర్గంలో కొంతమంది రాజకీయ నాయకులు ఈయన దగ్గర వున్న డబ్బులను చూసి ఎంఎల్ఏ, ఎంపి సీట్లు ఇస్తామని డబ్బులు తీసుకుని హైదరాబాదుకు, ఢిల్లీకి తిప్పుతున్నారు. దేశవిదేశాలలో కూడా పోయి దుబారా ఖర్చు చేయిస్తున్నారు. అధ్యక్షా, వీరు గతంలో ఇలా ఎంఎల్ఏ సీటు అప్లయి చేస్తే కనీసం ఇవ్వకుండా ఒక జడ్‌పిటిసి సీటు ఇచ్చారు కాంగ్రెసులో. జడ్‌పిటిసికి కనీసం 20 లక్షలు ఖర్చుచేశారు. ఆయన డబ్బులు, పలుకుబడితో, ప్రజల పలుకుబడి వున్నదని నా సత్యవీడు నియోజకవర్గంలో ఖర్చుపెట్టారు. ఆవేళ మెజారిటీతో నేను గెలిచాను. డబ్బు బలం, కాంగ్రెసు బలం, పార్టీబలం ఎంతవరకు పని చేసిందో కూడా గమనించాలని సభాముఖంగా తెలియ చేస్తున్నాను. అటు తర్వాత కాంగ్రెసు గవర్నమెంటు వచ్చింది. కాంగ్రెసు గవర్నమెంటులో వారు చేసే అవకతవకలు మంచిపని ఏమైనని ఇద్దరు గన్‌మెన్‌లను ఇచ్చారు. కనీసం అతను ఎం.ఎల్.ఏ కాదు; మంత్రికాదు; ఆ గన్‌మెన్స్ వెనుక పోతుంటే, చూస్తుంటారు టౌన్‌లో. మేము కూడా ఎంఎల్ఏగా వున్నాము కాని, యీ మాదిరిగా ఎప్పుడూ లేదు. అలా వున్నది. ఇతనికి ఎంఎల్ఏ కావాలని పెద్ద కోరిక వుంది. ఇతని కోరిక నెరవేరాలంటే, చంద్రబాబునాయుడి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీలో జరగదని, ఏమి చేశారంటే, కొంతమంది నాయకులు అలా గట్టిగా పట్టుకుని నాయకుడు కావాలని అక్కడ వున్న కాంగ్రెసు నాయకులను ఏమి చేశారంటే, పాపం, అమాయకుడు డబ్బు ఖర్చు చేశారు. ఊరికినే వచ్చింది కాబట్టి, ఎంఎల్ఏ, ఎంపి ఎలాగూ రాదు; 10 మందిని వెంటపెట్టుకుని తిరుగుతాడు. అంత అల్ప సంతోషి. అటువంటి పరిస్థితులలో గట్టిగా పట్టుపడితే, ఎంపి, ఎంఎల్ఏ అని, కాంగ్రెసు సెక్రటరిని చేశారు అతన్ని. ఇతను ఏ ఎలక్షన్స్ వచ్చినా, ఎవరు అయినా పెద్దపెద్ద నాయకులు వచ్చినా, సోనియాగాంధీగారు ఎవరు ఢిల్లీలో వచ్చినా ఖర్చు చేస్తారు. చాలామంది పంపిదించుకున్నారు. కాని, ఇతని మాదిరిగా ఖర్చు చేసేవారు లేరు. పెద్దపెద్ద ఎడ్వర్టయిజ్‌మెంట్లు ఇస్తారు. ఇతర దేశాల్లో వారికి టాటా చెప్పితేగాని, నాయకులు వస్తే టాటా చెప్పితేగాని, ఖర్చు చేస్తాడు. నేను ఆశ్చర్యపోయేది. సోనియాగాంధీ మీటింగులకు

వర్క్ చేయాలంటే, అందరిని పిలిచి ఖర్చు పెట్టినా [illegible] జరగా లన్న నియోజకవర్గంలో, టౌన్లలో అతనే [illegible] ఖర్చు చేశారు అప్పుడు గౌరవనీయులు ముద్దు కృష్ణమనాయుడు కూడా [illegible] అండు కూడా పెట్టాము. ఈవిధంగా అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు ఎంక్వయిరీ చేయండి అంటే, అయన కూడా, పాపం, ఎంక్వయిరీ చేయలేదు. అరకు గౌరవనీయులు కమీషనరుగారు వర్క్ రేసుకున్నారు. అల్ఫ్రెడ్‌గారికి బ్యాగ్రౌండ్‌గా నెయిస్ ఏమైనా జరిగితే హార్ట్‌పేషంటును అని, నన్ను చంపేస్తున్నారని, చాలా సార్లు, ఎస్పీకి టిలిగ్రాం ఇవ్వడం జరిగింది. కాబట్టి, దీన్నిబట్టి మాస్తే ఎంతో కాలం నుంచి ఈ విషయం పత్రికల్లో వచ్చింది కాని యీరోజు మార్నింగు పత్రికల్లో మాసి నాకు ఆశ్చర్యం కలిగింది. ఇలా వున్నాడా? ఇంకెవర్నైనా వున్నారా? అనే సందేహం వస్తుంది. భయపెట్టి, యీ విషయాలు నిబిసిబిడి చేతగాని, సభాసంఘాన్ని గాని వేసి వీళ్ళనంత తొందరలో ఎంక్వయిరీ చేసి బయట పెట్టి, ఇటువంటి వారిని కఠినంగా శిక్షిస్తే తప్ప యీ రాష్ట్రం, దేశం బాగుపడదని సభాముఖంగా తెలియచేస్తున్నాను. కాబట్టి, వీళ్ళనంత తొందరగా ఎంక్వయిరీ చేయించ వలసిందిగా కోరుతున్నాము. ఇతనికి పాసుపోర్టులు ఇతర దేశాలకు వున్నాయి. కాబట్టి అన్ని విషయాలను అపుచేసి, చర్య తీసుకోవాలి. ఈ విషయంలో చాలా జాగ్రత్తగా మాడాలి. జనార్ధనరెడ్డిగారు ఆయన పేపర్లో రావడం ఎక్కడో పోయి మాశాను అన్నారు. ఇది ముందు చర్యతీసుకుంటే బాగుండేది. హోంమంత్రిగారికి, ఎస్పీగారికి చెప్పడం జరిగింది.

12-50 మ. స్టేట్‌మెంట్‌కూడా జనార్ధనరెడ్డిగారు చేశారు. ఆయన వెళ్ళి మాశారని, ఇది ముందే విచారణ చేసి వుంటే బాగుండేదని వారు చెప్పడం జరిగింది. నేను సంతోష పడుతున్నాను. ఎందుకని అంటే అతను ఏ పార్టీ అనేది తెలియకుండా మాట్లాడారు. అతను పక్కా కాంగ్రెస్ మనిషి.

(ప్రతిపక్షం నుంచి అంతరాయం)

వారి క్యాండిడేట్‌పైన ఏమీ చెప్పడంలేదు; అతను కాంగ్రెస్ పార్టీని అడ్డము పెట్టుకుని చేస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీకికూడా చెడ్డపేరు. ఇంతవరకు కాంగ్రెస్‌లో అతనికి టికెట్టు కూడా రాలేదంటే అవినీతిపరుడని, స్వార్థపరుడని కాంగ్రెస్ వాళ్ళు కూడా చాలాసార్లు టికెట్ ఇవ్వకపోవడానికి కూడా కారణం వాస్తవమే. నేను ఊరికే చెప్పడం లేదు. పార్టీపరంగా కూడా నేను చెప్పడం లేదు. ఆ సుబ్బయ్య అనే అతను ఏవిధంగా ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని మోసం చేసి డబ్బులు సంపాదించిన సంగతి కూడా బయటకు లాగాలి. అతని స్వార్థం ప్రయోజనాలకు బలిఅయ్యారు. అందుచేత దీనిపై వెంటనే సి-బి-సి-ఐ-డి- విచారణ కానీ, లేకపోతే సభా సంఘాన్ని వేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:– అధ్యక్షా,....

ఛైర్మన్:– కూర్చోండి. ఇస్తాను

శ్రీ వి. జనార్ధన్‌రెడ్డి:– ముద్దు కృష్ణమనాయుడు పేరు మెన్షన్ చేశారు కాబట్టి ఆయనను మాట్లాడనియ్యండి.

ఛైర్మన్:– ఇస్తాను కూర్చోండి. రామచంద్రారెడ్డి తరువాత ఇస్తాను.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, అత్యంత దారుణం. మానవత్వం మంట గలిపే విధంగా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించి విదేశాలకు పసిపిల్లలను వెళ్ళియిస్తున్న విషయం ఈ రోజు రాష్ట్ర ప్రజలంతా చర్చించుకుంటున్నారు. ఈరోజు సత్యవేడు శాసనసభ్యులు ఎమ్మెల్యేగారు చెప్పినట్లు పీటర్‌సుబ్బయ్య గత చరిత్ర ఏమిటో, అతను అంచెలంచెలుగా ఎదగడం, భారతదేశం అంతట విమానాలలో ప్రయాణించే శక్తి ఏ విధంగా వచ్చింది. ఇవన్నీ ఒకసారి ఆలోచిస్తే దాలా క్రింది స్థాయినుంచి కూడా ఈ రోజు పసిపిల్లలను అమ్ముకునే స్థాయికి వచ్చిన వ్యక్తి. ఈరోజు కాంగ్రెస్ పార్టీలో అతను కీలకమైన వ్యక్తి; ఈ రోజు ఎంత అవమానకరమైన విషయం ఏమిటంటే కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీగా ఈ పీటర్ సుబ్బయ్య వ్యవహరించారు.

(ప్రతిపక్ష పార్టీలనుంచి అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– అధ్యక్షా, వారిని డిస్మార్స్ చేయడం నా ఉద్దేశ్యం కాదు. కానీ ఈ హౌస్‌లో మూడు గంటలసేపు చర్చోపచర్చలు జరిగిన తరువాత ముఖ్యమంత్రిగారు మాకు డాక్యుమెంట్స్ గం '12.00లోపు ఇస్తాము అన్నారు. తరువాత చర్చ మొదలుపెట్టమన్నారు. ఈ మధ్యలో హోమ్ మినిస్టరుగారు మాట్లాడారు. మాకందరికి సంబంధం కాబట్టి మాట్లాడారు. ఇప్పుడు సమయం ఒంటిగంట అవుతున్నది. The purpose of our adjournment motion and the promise given by the Chief Minister are being diverted. దయచేసి డాక్యుమెంట్స్ తెప్పించండి. దానిమీద చర్చ ప్రారంభించే విధంగా వెడదాము. It will help everybody.

ఛైర్మన్:– రామచంద్రారెడ్డి గారిని ముగించనియ్యండి. మాట్లాడండి.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, ఈరోజు తుకారాం పోలీసు స్టేషన్ పరిధిలోని బాలంరాయి మహేంద్రాహిల్స్‌లో వున్న ఇంటిలో గుడ్‌నమరిటన్ అవేలాండికల్ అండ్ సోషల్‌వెల్‌ఫేర్ అసోసియేషన్ పేరుతోవున్న సంస్థలో 56 పసికందులను విక్రయానికి సిద్ధం చేసినట్లు సమాచారం అందినట్లు, వెంటనే పోలీసులు చాకచక్యంగా దాడి జరిపి ఆ ముఠా సభ్యురాలిని అదుపులోకి తీసుకున్నారు.

(ప్రతిపక్ష పార్టీల నుంచి తీవ్ర అంతరాయం)

ఈరోజు నేను మనస్ఫూర్తిగా పోలీసు డిపార్ట్‌మెంట్ అల్‌ఫ్రెడ్‌గారిని, హోమ్ సీనియర్ మాధవరెడ్డిగారిని, పోలీసు సిబ్బందిని అభినందిస్తున్నాను. ఎందుకంటే ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా దీనొప్పనే అందరు మాట్లాడుకుంటున్నారు. చాలా మంది పేదరికంలో వున్న కుటుంబాలలో కూడా ఈరోజు డబ్బుకోసం రు. 2000 లేదా రు. 3000 డబ్బు తీసుకుని పిల్లలను అమ్ముకునే పరిస్థితులలో ఈ ముఠా ఏ విధంగా ఇంత చాకచక్యంగా కొన్ని వందల పిల్లలను విదేశాలకు పంపించడం – అమెరికా, ఆస్ట్రేలియా, రష్యా ఇలా ఇతర దేశాలకు అమ్ముతున్న వార్త ఈరోజు దినపత్రికలో రావడం జరిగింది. ఈరోజు పీటర్ సుబ్బయ్య కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకుని, కాంగ్రెస్ పార్టీ నాయకులతో వున్న సన్నిహిత సంబంధాలతో పసిబిడ్డలను విదేశాలకు అమ్మడం జరిగిందని ఈ సభాముఖంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈరోజు పేపర్‌లో ఇంకొక విషయం వచ్చింది. ఈరోజు అనమల మండలం, బానారెడ్డి తాండాకు చెందిన సభావత్ భీరీ అనే మహిళ ఇంటిమ్మీద దాడి చేయగా హైదరాబాద్‌కు చెందిన టెలిఫోన్‌నెంబరు లభించింది. ఈ హైదరాబాద్‌లో ఆ టెలిఫోన్ నెంబరు ఎవరిది? ఇది కాంగ్రెస్ పార్టీ వాళ్లదని సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఈ పసిబిడ్డల విక్రయం విషయంలో పూర్తిగా కాంగ్రెస్ నాయకులకు సంబంధం వున్నది. దీనొప్పన సి.బి.ఐ. విచారణ చేయండి. తిరుపతికి సోనియాగాంధీ వస్తే లక్షలాది రూపాయలు వెచ్చించి లారీలె పెట్టి మందిని తరలించారు. పేపర్లో ఫుల్‌పేజీలో అడ్వర్టైజ్ చేసిన ఘనత పీటర్ సుబ్బయ్యకే దక్కింది. విచారణ చేయండి. సి.బి.సి.ఐ.డి. విచారణ జరపండి.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:– సి.బి.ఐ. విచారణ చేయమనండి.

(అంతరాయం)

శ్రీ చింతల రామచంద్రారెడ్డి:– ఈరోజు కాంగ్రెస్ పార్టీకి మాట్లాడే నైతిక హక్కులేదు. ఈ రోజు పసిపిల్లలను విక్రయించే ముఠాకు కాంగ్రెస్ పార్టీ వాళ్లు మద్దతు పలుకుతున్నారంటే ఇంతకంటే ఘోరమైన విషయం లేదు.

హోమ్ శాఖామంత్రి స్టేట్‌మెంట్: చట్ట వ్యతిరేకంగా చిన్న పిల్లలను సేకరించడం మరియు వారిని విదేశాలకు పంపడం గురించి.

(శ్రీ పి. రామస్వామి, శ్రీ ఎన్. రాఘవరెడ్డి, శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, శ్రీ ఎన్. నరసింహారెడ్డి, శ్రీ ఎం.టి. చౌహాన్, శ్రీ డి. నాగేందర్‌ల నుంచి తీవ్ర అభ్యంతరం)

పీటర్ సుబ్బయ్య కాంగ్రెస్ పార్టీలో సెక్రటరీగా పనిచేశారా? లేదా? అని వారిని అడుగుతున్నాను. ఉడ్.పి.బి.సి. మెంబర్ టికెట్ ఇచ్చారా లేదా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, రామచంద్రారెడ్డిగారు ఈ ప్రపంచ బ్యాంకు వ్యవహారాన్ని ప్రక్కకు తరలించడానికి దీనిని కాంగ్రెస్ వాళ్ల మీదకు నెడితే కాంగ్రెస్ వాళ్లు కాసేపు గోల చేస్తారు. ఈ వ్యవహారం పేరే మలుపు తిరుగుతుంది. డైమ్ గడిచిపోతుందని ప్రయత్నం చేస్తున్నారు. అందుకని ఇదంతా ఇష్యూను డైవర్ట్ చేయడానికి ప్రయత్నం తప్ప ఇంకొకటీ కాదు. మేము కొనకు డాక్యుమెంట్స్ పెట్టమని అన్నందుకు తప్పనిసరిగా పెట్టవలసి వస్తున్నందున అది కాస్తా ప్రక్కకు మలుపుదామనే ఇంత ప్రయత్నం. అయ్యా, ఎవ్వరినీ అయినా పట్టుకోవలసినదే కాదనము. కాంగ్రెస్ అయినా, కమ్యూనిస్ట్ అయినా, తెలుగుదేశం వారు అయినా పట్టుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నది. చర్చను డైవర్ట్ చేయడానికి ప్రయత్నం చేయవద్దని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, వివిధ పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు వాళ్ల అభిప్రాయాలు చెప్పారు. ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకొంటాము. సి.బి.సి.ఐ.డి.కి ఇస్తాము.

(కాంగ్రెస్ సభ్యులనుండి "సి.బి.ఐ.కి యివ్వండి. అభ్యంతరం లేదనే" మాటలు)

సి.బి.ఐ.కి అవసరంలేదు. సి.బి.సి.ఐ.డి.కి తప్పనిసరిగా ఇస్తాము. అతని పాస్‌పోర్టు సీజ్ చేశారా, ఇతర దేశాలకు వెళ్లే అవకాశం వుందని కొందరు సభ్యులు అడిగారు. ఆల్ ఇంటర్నేషనల్ ఏరోడ్రమ్స్‌కు కూడా సమాచారం యివ్వడం జరిగింది.

1.00 ను. తరువాత ఫీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ వారికి కూడా ఇచ్చాము. దానికి కావలసిన చర్యలు అన్నీ తీసుకుంటున్నాము. ఏ పార్టీ వారైనా ఎవరైనా వదిలిపెట్టేది లేదు. అన్ని చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. ముద్దు కృష్ణమ నాయుడు:– ఈ పని బిడ్డలను అమ్ముతున్నారని తెలిసి జనార్ధనరెడ్డిగారు వెళ్లి చూసి వచ్చారు. మా పార్టీ వారు రెయిడ్ చేసిన తరువాతనే హోం మినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మా నాయకులు వెళ్లి చూసి వచ్చి మాట్లాడారు. ఈ

సుబ్బయ్య మొట్టమొదటి నుంచి తెలుగుదేశం పార్టీ. మీరు అప్పుడు ఎం.ఎల్.ఏలు కాదు.

(అంతరాయం)

నేను సాక్షిని. ఇదే సుబ్బయ్య నాగులాపురంలో హాస్టల్ ఓపెన్ చేశాడు. ఆ హాస్టల్‌కు ఫారిన్‌ఫండ్ వస్తుందని ఇదే ఎంసురాజన్ వచ్చి మంచివాడని హాస్టల్ ఓపెన్ చేస్తే బాగుంటుందని అంటే నేను అప్పుడు మంత్రిగా ఉన్నాను. నేనుపోయి ఓపెన్ చేశాను. ఎంసురాజన్, నేను వెళ్ళాము. ఎంసురాజనే సుబ్బయ్యను పైకి తెచ్చాడు.

(అంతరాయం)

అట్లా అనుకుంటే ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ అయనే. గోపాలకృష్ణా రెడ్డి, రామచంద్రా రెడ్డి కాంగ్రెస్ పార్టీ వారే. ఎవరు మీలో కాంగ్రెస్ పార్టీ వారు కాదు?

(అంతరాయం)

కాంగ్రెస్ పార్టీ మీ అందరికీ ప్రాణం పోసింది. మీలో చాలా మంది కాంగ్రెస్ పార్టీలో ఉన్నవారే కదా? చంద్రబాబు నాయుడుతో సహా అందరూ కాంగ్రెస్ పార్టీవారే. కాకుంటే ఈ రోజున జరిగిన ఇష్యూను ఖండించండి. దానిమీద చర్చ తీసుకోమని చెప్పండి. అయన కాంగ్రెస్ నాయకుడని, కాంగ్రెస్ వారికి సంబంధం ఉందని చెప్పవద్దండి. అట్లా అనుకొంటే అతను నా ఫోటోతో, చంద్రబాబునాయుడు ఫోటోతో ఎంసురాజన్ ఫోటోతో, ఎన్.టి.రామారావు గారి ఫోటోతో అడ్వర్టయిజ్‌మెంట్ చేశారు. ఆ అడ్వర్టయిజ్‌మెంట్‌ను పట్టుకుని మీరు రాజకీయం చేయాలనుకోవద్దు. సుబ్బయ్యను ఎంసురాజన్ పైకి తీసుకు వచ్చాడు. ఇద్దరికి వివాదం వచ్చింది కాబట్టి ఆయన కాంగ్రెస్ పార్టీలోకి రావమ్మ. ఆయనకు కాంగ్రెస్ పార్టీలో పదవి ఇవ్వలేదు. ఆయన కాంగ్రెస్ పార్టీకి సింపథైజర్‌గా ఉండవమ్మ. కాదని చెప్పడం లేదు. కాంగ్రెస్ పార్టీ సింపథైజర్ అయినంత మాత్రాన కాంగ్రెస్ పార్టీకి ఆపాదించడం దురదృష్టకరం.

(అంతరాయం)

ఆ విధంగా చెప్పడం మంచిది కాదు. ముఖ్యమంత్రితో సహా చాలామంది కాంగ్రెసులో పుట్టి పెరిగిన వారే, ఆ కాంగ్రెస్ పార్టీ నుంచి పైకి వచ్చిన వారే. ఈ మంత్రులలో లెక్క వేసుకుని చూస్తే 75 శాతం కాంగ్రెస్ వారున్నారు. తప్పులేదు. ఏ పార్టీకి సంబంధించిన

వార్నెనా, కాంగ్రెసు పార్టీలో నుంచి నమ్మిన కుటుంబాల వారే 75 శాతం ఉన్నారు. ఎంసురాజన్ కాకనోనమ్ము. మూధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చినవారే. చాలానుంది కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే.

(అంతరాయం)

ఛైర్మన్: కమీ టు ది సబ్జెక్ట్.

శ్రీ ఎ. మాధవ రెడ్డి:– సర్ నన్ను సమాధానం చెప్పనివ్వండి. నాకు కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం కూడ లేదు. మొదటి నుంచి ఇండిపెండెంట్‌గా వచ్చాను. నన్ను సమాధానం చెప్పనివ్వకుండా అసలు డ్రైవర్ట్ చేస్తున్నారు సర్. నన్ను చెప్పనివ్వండి.

(అంతరాయం)

శ్రీ ఎస్. రాఘవ రెడ్డి:– సర్, ఇలా ఒకరిమీద ఒకరు ఆరోపణలు చేసుకుని ఇష్యూ డ్రైవర్ట్ చేస్తున్నారు. రీస్ట్రక్చరింగ్ ప్యాకేజీ మీద స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. అది రానివ్వకుండా కాలయాపన చేయాలని వారు చూస్తున్నారు.

ఛైర్మన్:– కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:– దీనిమీద ఎంక్వయిరీ వేయమని మేము కూడా చెబుతున్నాము. అది అమానుష చర్య. చర్య తీసుకోవద్దని చెప్పడం లేదు. ఏ చర్య తీసుకున్నా కాంగ్రెస్ పార్టీ సహకారం చేస్తుంది. రాఘవరెడ్డిగారు అన్నట్లు వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ ముఖ్యమైన సమస్య. దానిని గురించి చర్చించాలి. పేపర్లలో వచ్చినా కూడ ఒక సంవత్సరం నిద్రపోయింది. ఒక సంవత్సరం నుంచి వచ్చినప్పటికీ నిద్రపోయి ఈ రోజు కళ్ళు తెరిచింది. మేము ఘనకార్యం చేశామంటున్నారు. మా పార్టీ తరఫునుంచి యాక్షన్ తీసుకోమని మేము డిమాండ్ చేశాము.

శ్రీ ఎ. మాధవ రెడ్డి:– దీనిమీద ఇంత డిస్కషన్ అవసరం లేదని వారి అభిప్రాయం చెప్పారు. ఇంత డిస్కషన్ అవసరం లేదు. మేము తీసుకోవలసిన చర్యలు మేము తీసుకుంటున్నాము. సుబ్బయ్య కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వ్యక్తి కావచ్చు. అయినంత మాత్రాన కాంగ్రెస్ పార్టీ వారు చేస్తున్నారని నేను అనడం లేదు. మొన్న దొంగనోట్ల విషయంలో వారు తీశారు కాబట్టి ఎంసురాజన్ అదే ఉద్దేశ్యంతో మాట్లాడినట్లు ఉన్నాడు. వివిధ పార్టీలలో మంచివారు ఉండవచ్చు, చెడ్డవారు ఉండవచ్చు ఎవరో చేసినంత మాత్రాన పార్టీకి అంతటికి రుద్దడం మంచిది కాదు. ముద్దుకృష్ణమ

నాయుడుగారు మీ లీడర్‌కి మొదలు చెప్పండి. ఇక్కడ ఎంతమంది అరెస్టు చేయడానికి తగిన చర్యలు తీసుకొంటాము. ఈ కేసు కూడ సి.బి.డి.కి ట్రాన్స్‌ఫర్ చేయడం జరుగుతుందనీ ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇలాంటి సమస్యలు రాష్ట్రంలో, దేశంలో చాలా ఉన్నాయి. వీరంతా కూడ సెంట్రల్ అడాప్షన్ రీసోర్సస్ ఏజెన్సీ పేరుతో గవర్నమెంటాఫ్ ఇండియా నుంచి లైసెన్సు తీసుకుంటున్నారు. అడాప్షన్ కోసం ఇతర దేశాలకు పంపిస్తున్నారు. మన రాష్ట్రంలో, దేశంలో కూడ ఇటువంటి ఆర్గనైజేషన్స్ ఉన్నాయి. వాటి అన్నిటి మీద మన రాష్ట్రంలో ఉన్న వాటిమీద అన్నిటిమీద వాచ్ చేస్తున్నాము.

(అంతరాయం)

ఇటువంటి సంఘటనలు జరగకుండా తప్పకుండా చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

1999 – 2000 సంవత్సరమునకు వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక గ్రాంట్ల కొరకు అభ్యర్థన – పదిహేడవ రోజు

అభ్యర్థన నెం. IX	–	రవాణా పరిపాలన
అభ్యర్థన నెం. XV	–	ప్రజా పనులు
అభ్యర్థన నెం. XIII	–	చిన్నతరహా ఓడరేవుల అభివృద్ధి
అభ్యర్థన నెం. XI	–	రోడ్లు, వంతెనలు

Sri K. Chandrasekhar Rao:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.21,61,82,000/- under Demand No.IX - Transport Administration".

Sri B. Gopalakrishna Reddy:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.181,11,73,000/- under Demand No.XV-Public Works,"

"That the Government be granted a sum not exceeding Rs. 6,31,40,000/- under Demand No.XLIII - Minor Port Development," and

"That the Government be granted a sum not exceeding Rs.800,83,99,000/- under Demand No.XLIV - Roads and Bridges."

Chairman:- Demands moved.

Cut motion Nos.1185 to 1323 are deemed to have been moved.

To reduce the allotment of Rs. 21,61,82,000/- for Transport Administration by Rs. 100/-

కృష్ణా జిల్లా, పర్యాటక కేంద్రమైన కూచిపూడిలో బస్‌స్టాండు నిర్మాణం చేపట్టమని ప్రభుత్వానికి తేది 28-07-1998 మరియు 25-12-1998 లలో విజ్ఞప్తులు చేసినప్పటికీ, ఇంతవరకు ఏటాంటి పర్యలు చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 21,61,82,000/- for Transport Administration by Rs. 100/-

ఆవంటి మండలము అవంటి గ్రామములో ఆర్.టి.సి. బస్ స్టేషను నిర్మించమని వివిధ పర్యాయములు కోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసుకోవందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 21,61,82,000/- for Transport Administration by Rs. 100/-

అవంటి నుండి హైదరాబాద్ వరకు ఆర్.టి సి. బస్సును నడపమని వివిధ పర్యాయములు కోరినను యింతవరకు ఏ చర్య తీసికోనండకు నిరసనగా

To reduce the allotment of Rs. 21,61,82,000/- for Transport Administration by Rs. 100/-

పాలకొల్లు నుండి అవంటకు (వయా పెనుమదం ఎ. వేమవరం మీదుగా) షటిల్ సర్వీసు బస్సును నడపమని వివిధ పర్యాయములు కోరినను యింత వరకు ఏ చర్య తీసికోనందుకు నిరసనగా

Sri K. Bojji:- Sir I beg to move:

To reduce the allotment of Rs. 21,61,82,000/- for Transport Administration by Rs. 100/-

ఖమ్మం జిల్లా, చర్లమండలం, పూసుగుప్ప గ్రామములోని ఆర్.టి.సి. బస్సును నడపనందుకు నిరసనగా.

Sri N. Narsimha Reddy:- Sir I beg to move:

To reduce the allotment of Rs. 21,61,82,000/- for Transport Administration by Rs. 100/-

నల్లగొండ జిల్లా కనగల్లు మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి ఆర్.టి.సి. బస్స్టాండు నిర్మాణమునకు కేటాయించినా నేటికి బస్స్టాండ నిర్మాణమునకు నిధులు కేటాయించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 21,61,82,000/- for Transport Administration by Rs. 100/-

నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలో బస్ స్టాండ నిర్మాణమునకు ఉచితంగా భూమి ప్రజలు సమకూర్చినా, బస్ స్టాండ నిర్మాణమునకు నిధులు మంజూరి చేసి నిర్మాణము చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 21,61,82,000/- for Transport Administration by Rs. 100/-

నల్గొండలో 2వ బస్‌డిపో కొరకు ప్రభుత్వ భూమి కేటాయించిన వెంటనే బస్ డిపో నిర్మాణమునకు చర్యలు తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 21,61,82,000/- for Transport Administration by Rs. 100/-

నల్గొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని బస్ స్టాండ్ అపరిశుభ్రంగా మరియు అవరణలో కంప చెట్లు మొలిచి ప్రయాణీకులకు అసౌకర్యంగా వున్న దానికి చర్యలేనుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 21,61,82,000/- for Transport Administration by Rs. 100/-

ఏ.పి.యస్.ఆర్.టి.సి. నల్గొండ డిపో వారిని నారాయణపురం నుండి నయాశెరి గూడెం బీమర్నాయాల చౌటుప్పలకు బస్సు సౌకర్యం కల్పించమని దాల సార్లు గ్రామ సర్పంచను, ప్రజలు కోరుచున్నా బస్సు సౌకర్యం కల్పించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 21,61,82,000/- for Transport Administration by Rs. 100/-

నార్కెటుపల్లి డిపో వారిని చిననారాయణపురం మీదుగా శెరిబాయి గూడం ద్వారా యల్లారెడ్డి గూడెం, నల్గొండకు బస్సు సౌకర్యం ఏర్పాటుకు పదే, పదే కోరినా బస్సు ఏర్పాటు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 21,61,82,000/- for Transport Administration by Rs. 100/-

నల్లగొండ బస్‌స్టాండ్‌ను పూర్తి స్థాయిలో నిర్మించక ప్రజలకు అసౌకర్యంగా వున్న దానిని పూర్తి చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 21,61,82,000/- for Transport Administration by Rs. 100/-

ఆర్.టి.వో. కార్యాలయంలో ఏజెంటు వ్యవస్థని పెట్టి మధ్య దళారి విధానాన్ని ప్రభుత్వం ప్రోత్సహించమన్నదానికి నిరసనగా

Smt. P. Bharathi:- Sir I beg to move:

To reduce the allotment of Rs. 21,61,82,000/- for Transport Administration by Rs. 100/-

హైదరాబాద్ టు వయా వాడపల్లి, గుంటూరు హైటెక్ బస్సునీ ఎన్నిసార్లు అడిగిన వెయ్యలేదు. గుంటూరు టు వయా వాడపల్లి హైదరాబాద్ 2 హైటెక్ బస్సులు వెయ్యనందుకు నిరసనగా

Sri Ch. Raji Reddy:- Sir I beg to move:

To reduce the allotment of Rs. 21,61,82,000/- for Transport Administration by Rs. 100/-

వరంగల్ ఏ.పి.యస్.ఆర్.టి.సి. వారు జనగామ డిపోనుండి బీమంకి బస్సు నడిపి. ప్రజలందరు కోరినా యమ్.డి.గారు పర్మిషన్ ఇచ్చిన జనగామ నుండి నడపనందుకు నిరసనగా

Sri J. Ranga Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 21,61,82,000/- for Transport Administration by Rs. 100/-

నల్గొండ జిల్లాలో లారీ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ రంగములో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు చట్ట పరమైన హక్కులు అమలు జరపనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

నల్గొండ జిల్లా, నేరెడుచర్ల బస్ స్టాండ్‌కు కంపౌండ్ వాల్ నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

నల్గొండ జిల్లా, కోదాడ నుండి వయా బేతవోలు, జెర్రిపోతుల గూడెం, కట్టవారి గూడెం, రాయినిగూడెం నుండి మిర్యాలగూడ వరకు ఆర్.టి.సి. బస్ నడపనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

నల్గొండ జిల్లా, మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండల హెచ్ క్యూలో బస్‌స్టాండ్ ఏర్పాటు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ నుండి సూర్యాపేట వయా పించకల దిన్నె, ఆర్.టి.సి. బస్సు నడుప నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

నల్గొండ జిల్లా, గరిడేపల్లి మండల హెచ్ క్యూలో ఆర్.టి.సి. బస్ స్టాండ నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా

Sri K. Venkat Narsiah:- Sir I beg to move:

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా మధిర బస్ డిపోకి ఒక ఫాస్టెక్ బస్ మంజూరు చేస్తామని యిచ్చిన హామీని నెరవేర్చనందుకు నిరసనగా

Sri K. Ramulu:- Sir I beg to move:

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

రాష్ట్రంలో ఏ.పి.యస్.ఆర్.టి.సి. డిపోలలో అవుట్ గోయింగ్ చార్జు మట్టూ సుమారు 5మంది ఆఫీసర్లతో పని లేకున్నా 5 మంది ఆఫీసర్లను కొనసాగిస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

రంగారెడ్డి జిల్లా, ఇబ్రాహింపట్నం ఏ.పి.యస్.ఆర్.టి.సి. డిపోలో ప్రజల సౌకర్యార్థము బస్సుల సంఖ్యను పెంచనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపట్నం ఏ.పి.యస్.ఆర్.టి.సి. నుండి బయలు దేరు బస్సులను ఆరుట్ల గ్రామంలో, ముదిరాజ్ రశీత వాడల దగ్గర రిక్వెస్టు స్టేజీగా గుర్తించి ప్రజల సౌకర్యార్థము బస్సులను ఆపనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపట్నం ఏ.పి.యస్.ఆర్.టి.సి. డిపో నుండి మాల్, నల్లబెల్లి, చింతపట్ల, దాడిపల్లి, బీదోడ్, రంగాపురం, జూపాల ఆరుట్ల, చిత్తాపూర్, తాళ్లపల్లి గూడెం, ముకునూర్, దండుమ్మైలారం గ్రామాల ప్రజలకు రవాణ సౌకర్యము కల్పించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

షాద్‌నగర్ ఏ·పి·యస్·ఆర్·టి·సి· డివో నుండి కొత్తూరు, పెద్దతుప్ర, అమీర్‌పేట, మంచాన్‌పల్లి, మహేశ్వరము, తుక్కుగూడ, కొంగదరా వీర్యాల, కొంగరకలాన్, మంగల్‌పల్లి, శేరిగూడ, ఇబ్రహీంపట్నం మండల కేంద్రము వరకు ప్రజలకు రవాణా సౌకర్యము కల్పించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

షాద్‌నగర్ ఏ·పి·యస్·ఆర్·టి·సి· డివోనుండి, కొత్తపేట, మురళీనగర్, ధన్నారము, పులిమామిడి, జెట్కారము, కొత్తగూడెం, రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండల కేంద్రము వరకు ప్రజలకు రవాణా సౌకర్యము కలిగించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ ఏ·పి·యస్·ఆర్·టి·సి· డినోనుండి అబ్దుల్లాపూర్, లస్కర్‌గూడెం, మాదపుగూడెం, మజీద్‌పూర్, నెర్కపల్లి, దండుమైలారం, ముకునూర్, కాశ్నపల్లిగూడ, చిత్తాపూర్, మంచాల్, ఆరుట్ల, గ్రామం వరకు ప్రజలకు రవాణా సౌకర్యము కలిగించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

రంగారెడ్డి జిల్లా మహేశ్వర మండలకేంద్రము నుండి మరియు కందుకూర్ మండల కేంద్రము నుండి ఇబ్రహింపట్నం మండల కేంద్రములో ఉన్న కోర్టు వరకు సకాలములో కోర్టు హాజరగునట్లు ప్రజలకు రవాణా సౌకర్యము కలిగించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలము సరస్వతి గూడెం గ్రామం నుండి లేమూరు, గూడూరు గ్రామాల మీదుగా కందుకూరు మండల కేంద్రమునకు ప్రజలకు రవాణా సౌకర్యము కల్పించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

రాష్ట్రములోని ఏ.పి.యస్.ఆర్.టి.సి. డిపోలలో కార్మికుల కొరత తీర్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

రాష్ట్రములో ఏ.పి.యస్.ఆర్.టి.సి. సంస్థలో ఎక్కువ మంది అధికారుల అనగా డిప్యూటీ సి.టి.యమ్ డిప్యూటీ సి.పి.యమ్., డిప్యూటీ సి.ఏ.ఒ., సి.టి.యమ్., సి.పి.యమ్., ఆర్.యమ్.ఇ.డి. గార్ల నియామక మూలంగా ప్రజల, ప్రభుత్వ ఖజానా దుబారా చేస్తున్నందుకు నిరసనగా

Sri S. Venkata Veeraiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా కుసుమంచిలో బస్టాండ్_నిర్మాణంకు_నిధులు మంజూరి అయినను నిర్మాణం ప్రారంభించుతామని హామి ఇచ్చి ఇప్పటి వరకు పని ప్రారంభించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా పాలేరులో బస్టాండ్ మంజూరి అయినను నిర్మాణం ప్రారంభిస్తామని హామి ఇచ్చినను పనులు ప్రారంభించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

ఖమ్మం జిల్లాలో నేలకొండపల్లి బస్టాండ్ నుండి రామాగూడెం, కుసుమంచిల మధ్య షటిల్ సర్వీస్ నడుపుతామని హామీ ఇచ్చికూడ నడుపనందులకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కుసుమంచి మధ్యన నడుపుతున్న బస్సు సర్వీస్ ముధాపురంలో ట్రింకు రావాల్సి ఉన్నను రానందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

ఖమ్మం నుండి సూర్యాపేట మధ్యలో నడుస్తున్న బస్సులు జీళ్లచేరువు గ్రామంలో ఆపుతామని హామీ ఇచ్చి కూడ ఆపనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

ఖమ్మం నుండి కాకరవాలు గ్రామాల మధ్య అదనంగా ట్రిప్పులు ఆర్.టి.సి. వారు నడుపుతామని హామీ ఇచ్చికూడ నడుపనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

ఖమ్మం నుండి వైరారాయి పేట గ్రామంకు మధ్య అదనంగా 1బస్సు ట్రిప్పును నడుపుతామని హామీ ఇచ్చికూడ ఆపనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

ఖమ్మం కోదాడ మధ్య నడుపుతున్న బస్సులు గోకిన పల్లి, గువ్వల గూడెం గ్రామల మధ్య బస్సులు ఆపవల్సి ఉన్నను ఆపనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

ఖమ్మం నుండి పమ్మి, చిరుమర్రి, సున్నంబ్బారం గ్రామాలకు ప్రత్యేకంగా బస్ నడుపుతామని హామి ఇచ్చినను ఇవ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

ఖమ్మం నుండి మల్లిన్నపాలెం గ్రామంకు అదనంగా 1 ట్రిప్పు బస్ నడుపుతామని హామిఇచ్చి కూడ నడుపనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

ఖమ్మం నుండి ముజ్జుగూడెం, అనాసాగరం, సదాశివపురం గ్రామాలకు బస్సు నడుపుతామని హామి ఇచ్చి కూడ నడపనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా పిండి ప్రోలు నందు బస్టాండ్ నిర్మాణంకు నిధులు మంజూరి చేస్తామని హామీ ఇచ్చి కూడ మంజూరి చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

-- ఖమ్మంలో రెండో డిపో నిర్మాణంకు హామి ఇచ్చికూడ ఇంతవరకు నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా ఇల్లెందులో బస్‌డిపో నిర్మాణంకు హామి ఇచ్చి కూడ మంజూరి చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా ముదిగొండలో ఏ.పి.యస్.ఆర్.టి.సి. బస్టాండ్ నిర్మాణంకు హామి ఇచ్చి కూడ నిర్మాణం చేపట్ట నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

ఖమ్మం జిల్లా కూసుమంచిలో ఏ.పి.యస్.ఆర్.టి.సి. బస్టాండ్ నిర్మాణంకు స్థలము ఇచ్చి, ప్రభుత్వ స్థలము ఆర్.టి సి. కి ఇవ్వడానికి హామీ ఇచ్చి కూడ ఇంతవరకు ఏ.పి.యస్.ఆర్.టి.సి.కి అప్పజెప్పనందుకు నిరసనగా

Sri C. Vittal Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

మెదక్ జిల్లా నర్సాపురం నియోజక వర్గములో బస్సు సర్వీసులను నడిపించుటలో పక్షపాత వైఖరి అనుసరించుట వలన ప్రయాణికులకు తీవ్రమైన ఇబ్బంది కల్గుతున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

మెదక్ జిల్లా నర్సాపురం కేంద్రములో బస్సు డిపో నిర్మాణము చేయగలమని గౌ.ముఖ్యమంత్రి గారు ప్రకటన చేయుట జరిగినది. బస్సు డిపో ఫౌండెషన చేయుట జరిగినది కాని బస్సు డిపో నిర్మాణం ప్రారంభించబడుటలో విఫలమైనందుకు నిరసనగా

Sri K. Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

విజయవాడ నుండి తిరుపతికి, విజయవాడ నుండి విశాఖకు ఎ.సి. స్లీపర్ బస్‌లు ఏర్పాటు చేయనందులకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

విజయవాడ నగరంలో మెట్రోలైనర్ బస్‌లు తగినన్ని ప్రవేశ పెట్టనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

విజయవాడ ఆర్.టి.సి. బస్ స్టేషన్‌లో పోస్టాఫీసును మూసి వేసేందుకు యత్నిస్తున్నందులకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

విజయవాడ ఆర్.టి.సి. బస స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఎస్కలేటర్లను ఏర్పాటు చేయనందులకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

రాష్ట్రంలోని ఆర్.టి.సి. బస్ స్టేషన్‌ల లోని షాపులకో అదనపు ధరల పేకియాల ద్వారా ప్రయాణికులను యిబ్బందులు పెడుతున్నందులకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

రాష్ట్రంలో పాత వాహనాలను నిషేధించాలనే ఆలోచనకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- fo Transport Administration by Rs.100/-

విజయవాడలో ఆర్.టి.ఎ. కార్యాలయ నిర్మాణానికి అవసరమగు నిధులు కేటాయించనందులకు నిరసనగా

Sri K.R. Suresh Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్‌లో విపరీతమైన అవినీతిని అరికట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

డిపార్ట్‌మెంట్‌లోని వివిధ ఫారాలు ప్రైవేటు వ్యక్తులు అమ్ముతున్నా ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

బస్సు చార్జీలు విపరీతంగా పెంచి ప్రయాణికులకు సరియైన సదుపాయాలు కల్పించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

ప్రైవేటు బస్సులు అద్దెకు తీసుకున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

Due to plying of private Buses Department is loosing huge revenue.

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

ప్రయాణికుల సౌకర్యమై బస్సు షెల్టర్లు నిర్మించక పోయినందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో విపరీతమైన అవినీతిని అరికట్టలేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.21,61,82,000/- for Transport Administration by Rs.100/-

సమయానికి బస్సులు నడువక పోవడం, ప్రయాణికులకు తీవ్ర యిబ్బంది కలుగుతున్నందుకు నిరసనగా

DEMAND NO.XV - PUBLIC WORKS Rs. 181,11,73,000/-

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.181,11,73,000/- for Public Works by Rs.100/-

నల్లగొండ పట్టణంలో షాదిభనా ఉర్దభవన్ నిర్మాణములో జరుగుచున్న జాప్యానికి నిరసనగా

To reduce the allotment of Rs.181,11,73,000/- for Public Works by Rs.100/-

నల్లగొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మొదటి అంతస్థుకు నిధులు మంజూరి అయిన భవనము నిర్మాణము చేయడంలో జాప్యం చేయుచున్న దానికి నిరసనగా

To reduce the allotment of Rs.181,11,73,000/- for Public Works by Rs.100/-

నల్లగొండ పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలకు పక్కా భవనములు నిర్మాణము చేయక విద్యార్థులకు చదువుకు ఆటంకం జరుగుచున్న ప్రభుత్వం నిర్లక్ష్యంగా వున్నదానికి నిరసనగా

To reduce the allotment of Rs.181,11,73,000/- for Public Works by Rs.100/-

నల్లగొండ జిల్లా కేంద్రంలో సర్కుట్ హౌజుకు నిధులు మంజూరి చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.181,11,73,000/- for Public Works by Rs.100/-

నల్లగొండ బాలుర జూనియర్ కళాశాలకు లెబ్రరి నిర్మాణమునకు నిధులు మంజూరి అయినా పనులు ప్రారంభించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.181,11,73,000/- for Public Works by Rs.100/-

నల్లగొండ పట్టణంలో ప్రభుత్వ భవనములకు అవసరమైన నిధులు మంజూరి చేసి వాటిని రిపేరు, వైట్ వాష్ చేయనందుకు నిరసనగా

Sri C. Vittal Redd:- Sir I beg to move:

To reduce the allotment of Rs.181,11,73,000/- for Public Works by Rs.100/-

మెదక్ జిల్లాలో గుర్రుడదల, జన్నారాం, దొల్తాబాదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రములు (నర్సాపురం నియోజక వర్గం పరిధిలో) భవనములు సకాలంలో రిపేర్లు మరియు కనీసం వైట్‌వాష్ చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.181,11,73,000/- for Public Works by Rs.100/-

ప్రాథమిక ఆరోగ్య కేంద్రము (శివంపేట్ మండల కేంద్రం) రిపేర్లు మరియు వైట్‌వాష్ సకాలంలో చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.181,11,73,000/- for Public Works by Rs.100/-

ప్రాథమిక ఆరోగ్య కేంద్రము (కొడిపల్లి మండల కేంద్రం) ను రిపేర్లు మరియు వైట్‌వాష్ సకాలములో చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.181,11,73,000/- for Public Works by Rs.100/-

---

పాతిమార్ మండలము పరిధిలో (వింతల బేరు డిస్‌పెన్సరీ భవనం) రిపేరు మరియు వైట్‌వాష్ భవనముల నిర్మాణం జరిగిన నాటినుండి ఇంతవరకు చేయనందుకు భవనము శిథిలావస్థలో పడివున్నందుకు నిరసనగా

Sri S. Venkata Veeraiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.181,11,73,000/- for Public Works by Rs.100/-

శమ్మం పట్టణంలో మంచినీటి కొరతను తీర్చటానికి స్థల సేకరణ చేసి కూడ సమ్మర్ స్టోరేజి ట్యాంక్ నిర్మాణంకు నిధులు మంజూరి చేస్తామని హామి ఇచ్చి కూడ చేయనందుకు నిరసనగా

Sri K. Ramulu:- Sir I beg to move:

To reduce the allotment of Rs.181,11,73,000/- for Public Works by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం నియోజక వర్గానికి ప్రభుత్వము నియోజక వర్గ అభివృద్ధి ఫండ్ ద్వారా యస్·సి·, బి·సి·, యస్·టి· వారగతుల వారికి కమ్యూనిటీ భవన నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా

Sri K. Subba Raju:- Sir, I by to move·

To reduce the allotment of Rs.181,11,73,000/- for Public Works by Rs.100/-

విజయవాడ ప్రభుత్వ సంగీత కళాశాల నూతన భవన నిర్మాణాన్ని చేపట్టకుండా జాప్యం చేస్తున్నందులకు నిరసనగా

Smt. P. Bharathi:- Sir, I beg to move.

To reduce the allotment of Rs.181,11,73,000/- for Public Works by Rs.100/-

జూనియర్ కాలేజీ మధ్యలో ఆగిపోయింది ఎన్ని సార్లు అర్జీలు ఇచ్చినా ఫలితం లేదు సి·యమ్ గారు స్వయంగా వెంటనే ఫలితం తెలియ జేస్తామని జవాబు అయితే వచ్చింది గాని ఫలితం మాత్రం నేటికీ అందలేదు 20 లక్షలు ఖర్చుపెట్టి నిరుపయోగంగా వున్న జూనియర్ కాలేజీ పూర్తి కావటానికి తగిన నిధులు కేటాయించనందుకు నిరసనగా

Sri D. Rajagopal:- Sir, I beg to move.

To reduce the allotment of Rs.6,31,40,000/- for Minor Port Development by Rs.100/-

కాకినాడ పోర్టును ప్రయివేట్కేషన్ చేయవద్దని వివిధ పర్యాయములు రిప్రజంటేషన్ చేసినను యింత వరకు ఏ చర్య తీసికోనందుకు నిరసనగా

Sri K. Subba Raju:- Sir, I beg to move.

To reduce the allotment of Rs.6,31,40,000/- for Minor Port Development by Rs.100/-

మచిలీపట్నం రేవు అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs.6,31,40,000/- for Minor Port Development by Rs.100/-

రాష్ట్రంలో రోడ్ల ప్రయివేటీకరణ యత్నాలకు నిరసనగా

Sri P. Janardhana Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

రోడ్లు, భవనాలు కాంట్రాక్టులు కేటాయించే కాంట్రాక్టర్స్‌లో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతున్నదానికి నిరసనగా

Sri D. Rajagopal:- Sir, I beg to move.

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

పాలకొల్లు నుండి దొడ్డిపట్ల ఆర్ అండ్ బి రోడ్డు బాగా పాడయినందున వివిధ పర్యాయములు రిప్రజంటేషన్ చేసినను యింతవరకు ఏ చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

మార్టేరు నుండి కోడేరు ఆర్.అండ్.బి. రోడ్డు బాగా పాడయిపోయినందున తగు గ్రాంటు మంజూరు చేయమని కోరినను యింత వరకు ఏచర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

మార్టేరు నుండి కోడేరు వరకు ఆర్.అండ్.బి. రోడ్డు యిరువైపుల గ్రావల్ రోడ్డు చేయనందున ప్రమాదాలు జరుగుచున్నందున తక్షణమే యిరువైపుల గ్రావల్ రోడ్డు వేయమని కోరినను యింత వరకు వేయనందుకు నిరసనగా

Sri P. Ramayya:- Sir I beg to move.

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

కృష్ణా జిల్లా, ఆర్.అండ్.బి.మచిలీ పట్నం డివిజన్‌లోని చల్లపల్లిలో ఆర్.అండ్.బి. రోడ్లకు ఇరువైపుల డ్రైయిన్లను నిర్మించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

కృష్ణా జిల్లా, ఆర్.అండ్.బి.మచిలీపట్నం, డివిజన్‌లోని చల్లపల్లి నుండి నడికుదురు రోడ్డును అభివృద్ధి పర్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

కృష్ణాజిల్లా, ఆర్.అండ్.బి.మచిలీపట్నం మొవ్వ రోడ్డును, మచిలీపట్నం కోసూరు (వయా కాజ) రోడ్డును అభివృద్ధి పర్చనందుకు నిరసనగా

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

నల్లగొండ అసెంబ్లీ నియోజక వర్గంలో ఆర్.అండ్.బి.రోడ్డును బి.టి. రోడ్డుగా మార్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by — — Rs.100/-

నల్లగొండ అసెంబ్లీ నియోజక వర్గంలో ఆర్.డి.సి. నిధులు ద్వార రోడ్డులను మంజూరి చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

నల్లగొండ పట్టణంలో అల్ సాన్వన్ పాఠశాల నుండి నాగార్జున సాగర్ చౌరస్తా వరకు రొడ్డు వెడల్పు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

నల్గొండ పట్టణంలోని బైపాస్ రోడ్డును జన్మభూమిలో పూర్తి చేసినా దానిని పూర్తిగా బి·టి· మంజూరి చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

నల్గొండ అసెంబ్లీ నియోజక వర్గంలోని పి·ఆర్· రోడ్లను ఆర్.అండ్.బి.వారు తీసుకోవాలని జడ్·పి·లో తీర్మాణము చేసి ప్రభుత్వానికి పంపినా నేటికి వాటిని తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

నల్గొండ అసెంబ్లీ నియోజక వర్గంలో స్పెషల్ యస్·ఆర్ ద్వారా కింద మెటల్ రోడ్లులను బి·టి·గా చేయమని మంత్రిగారు లెటర్ ఇచ్చిన నేటికి స్పెషల్ యస్·ఆర్· లో మంజూరి చేయనందుకు నిరసనగా

Sri K. Ramulu:- Sir I beg to move.

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలము దండు మైలారం గ్రామం నుండి తోపురాం పేట వరకు ఉన్న లింక్ రోడ్డు మెటలింగ్, మరియు బి·టి· చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

రంగారెడ్డి జిల్లా మంచాల మండలము రంగాపురం గ్రామం నుండి, లోయపల్లి వరకు ఉన్న రోడ్డు చెడిపోయి, బస్సులు నడవడానికి యిబ్బందులు కలుగుమన్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఆగపల్లి నుండి, గానుబూర్ క్రాస్ రోడ్డు వరకు ఉన్న లింక్ రోడ్డు అనగా, తూలెకలాన్ గ్రామం నుండి బ్రెంగాగి గూడ గ్రామం వరకు బి.బి. చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలము మీర్‌ఖాన్‌పేట గ్రామం నుండి ఎగిమెద్ద తాజీసర్ది, నానక్ నగర్, మేడిపల్లి తక్కెళ్ళపల్లి, కొత్తపల్లి గ్రామాల లింక్ రోడ్డును, మెటలింగ్ మరియు బి.బి. చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలము, కల్వకుర్తి క్రాస్ రోడ్డు నుండి, గూడూర్, లేమూర్, సరస్వతి గూడెం వరకు ఉన్న రోడ్డును మెటలింగ్, మరియు బి.బి. చేయనందుకు నిరసనగా

Sri Ch. Raja Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

వరంగల్ జిల్లాలో జనగామ నియోజక వర్గములో పి.ఆర్. రోడ్డును 3 సంవత్సరములు దాటిన ఆర్ అండ్ బి కి బదిలీ చేయనందుకు నిరసనగా

Sri N. Rama Mohan Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

వీనుకొండ నియోజకవర్గములో బొల్లాపల్లి మండలములో గల అన్ని రోడ్లు నడమధకు వీలులేని పరిస్థితులో వున్నందున, ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా రోడ్లు బాగు చేయనందుకు నిరసనగా

Sri J. Ranga Reddy: Sir I beg to move

నల్గొండ జిల్లా, మిర్యాలగూడ నుండి హోలీయా వెళ్లే రోడ్డు తుంగపాడు బొందంపై వున్న బ్రిడ్జి పూర్తిగా దెబ్బతిన్నందుకు క్రొత్త బ్రిడ్జి నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

నల్గొండ జిల్లా, మిర్యాలగూడ టు కోదాడ రోడ్లు పూర్తిగా దెబ్బతిని వున్నప్పటికి రెన్యువల్ చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

నల్గొండ జిల్లా, గరిడేపల్లి వయా గడ్డిపల్లి, సూర్యాపేట రోడ్డులో యన్-యస్-పి-మేస్ కాలువ దిగువ భాగములో గల బ్రిడ్జి వెడల్పు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

నల్గొండ జిల్లా, మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో గల చిలుకూరు నుండి జెర్రిపోతుల గూడెం మరియు హుజూర్‌నగర్ నుండి అమరారం, యాత వాకిళ్ల రోడ్డు రెన్యూవల్ చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

* నల్గొండ జిల్లా మిర్యాలగూడ టు హుజూర్ నగర్ రోడ్డులో గల చిల్లేపల్లి వద్ద గల మూసీనదిపై క్రొత్తగా బ్రిడ్జి నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

నల్లగొండ జిల్లా, హాజీనగర్ టౌనుకు బైపాస్ రోడ్డు వేయనందుకు నిరసనగా

Sri S. Venkata Veeraiah:- Sir I beg to move.

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మం జిల్లా, ఖమ్మం పట్టణంలోని మున్నేరు పైన డిసెంబర్ 25న సి·యమ్· గారు శంకుస్థాపన బ్రిడ్జి నిర్మాణంను చేసి వారు ఆ పనులు వెంటనే ప్రారంభింపుతామని హామి ఇచ్చి నేటికి పనులు ప్రారంభించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మం జిల్లా, ముదిగొండ, నెలకొండపల్లి మండలాల్లో పి·ఆర్· రోడ్లు ఆర్,అండ్· బి·కి తీసుకుంటామని హామి ఇచ్చి నేటికి తీసుకోనందుకు నిరసనగా (1· లక్ష్మీపురం టు వెంకటగిరి, 2· వీరుమూర్తి టు పమ్మి, 3· బాణాపురం టు పెద్ద మాండవ, 4· రామాగుండెం టు కట్టుకూరం)

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మం జిల్లా నెలకొండ పల్లి మోసుల మంచి మధ్య గల ఆర·ఆర·బి· రోడ్డు వెడల్పు చేయడానికి హామీ ఇచ్చి నేటికి వెరవేర్చనందుకు నిరసనగా

ముదిగొండ వల్లభిరోడ్డును వెడల్పు చేస్తామని హామీ ఇచ్చి నేటికి నెరవేర్చ నందుకు నిరసనగా

నామినేని గూడెం రాఘవేంద్ర మధ్య రోడ్డు వెడల్పు చేస్తామని హామీ ఇచ్చి నేటికి నెరవేర్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

1. ఖమ్మ జిల్లా, గొకిన పల్లి, గుర్తుల గూడెం గ్రామాల, పాత్ర గుడి వాగు పై రెండు గ్రామాల్లో బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చి నేటికి నెరవేర్చ నందుకు నిరసనగా

2. పాలేరు ట్యాంకుబండ్ వెడల్పుకు 5 కోట్లు మంజూరి అయి టెండర్లు పూర్తి అయినప్పటికి నిర్మాణం పనులు ప్రారంభించుతామని హామీ ఇచ్చి నేటికి నెరవేర్చనందుకు నిరసనగా

Sri K. Venkata Narasaiah:- Sir I beg to move.

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మం జిల్లా వైరా మండలం శిరిపురం (కె.జి.) నుండి కుర్నపల్లికి వాగుమీద బ్రిడ్జి నిర్మించుటకు యింక హామీ నెరవేర్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మం జిల్లా, తల్లాడ మండలం భస్యాపురం నుండి వెంకటాపురం రహదారి వాగుమీద కల్వరటు నిర్మించుటకు హామీ యిచ్చి నెరవేర్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మం జిల్లా, ఎర్రుపాలెం మండలం, రేమిడిచర్ల నుండి గట్టుగౌరవం వేళ్ళు రహదారి నుండి నాగార్జున సాగర్ వయాల పాడుపెజిర్ మీద బ్రిడ్జి నిర్మించుటకు యిచ్చిన హామీని నెరవెర్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మం జిల్లా మధిర పట్టణం బంజారా కాలనిలో రోడ్ల నిర్మాణం తేనందుకు పంచాయతి వారు యిచ్చిన హామీని నెరవేర్చవందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మం జిల్లా, వైరా మండలం ముసలిమడుగు, ... కుండకోడిమ ముసలిమడ్డి టు తాటపూడి గ్రామాలకు వెళ్ళుటకు వాగుమీద కల్వర్టులు కట్టుటకు యిచ్చిన హామీ నెరవేర్చ నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం రాజు పాలెం గ్రామం నుండిగట్ల గౌరవరం రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని యిచ్చిన హామీ నెరవేర్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మం జిల్లా, బోనకల్ మండలం బోనకల్ నుండి రాయన్నపేట (వయా అలపాడు) రోడ్డు నిర్మాణం పూర్తి చేసి బస్ సౌకర్యం కల్పిస్తామని యిచ్చిన హామీని నెరవేర్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మం జిల్లా, తల్లా మండలం బిల్లుపాడు నుండి కొత్త వెంకటగిరి మధ్యలో ఉన్న వాగుమీద బ్రిడ్జి నిర్మించుతామని యిచ్చిన హామీని నెరవేర్చ నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మం జిల్లా వైరా మండలం గొల్లపూడి నుండి తూటికుంట్లకు రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని యిచ్చిన హామీని నెరవేర్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మం జిల్లా, మధిర మండలంలో మాటూరు టు గాసవీడు రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తానని యిచ్చిన హామీని నెరవేర్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మం జిల్లా మధిర మండలం టి· గోపవరం టు మీనమోలు రోడ్డుమీద కల్వర్టు నిర్మించుటకు హామీ యిచ్చి నెరవేర్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మం జిల్లా, ఎర్రుపాలెం మండలం, ఎర్రుపాలెం టు గంపల గూడెం రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తానని యిచ్చిన హామీని నెరవేర్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మం జిల్లా, మధిర మండలం బయ్యారం గ్రామానికి రోడ్డు నిర్మాణం చేస్తానని యిచ్చిన హామీ నెరవేర్చనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మం జిల్లా మధిర నియోజక వర్గ వెైరా మండలం కొత్తపినపాక నుండి పాతపిన పాక రోడ్డు తారురోడ్డు నిర్మాణం పూర్తికి హామీ యిచ్చి పూర్తి చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మం జిల్లా మధిర నియోజక వర్గం వెైరా మండలంలో శీరిపురం (కె·క్రి·) వద్ద ఆర్·ఆండ్·బి.రోడ్డుకు వెైరా కెనాల్ మీద బ్రిడ్జి నిర్మాణానికి ఇప్పటికి ఆమోదించి పూర్తి చేయనందులకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మం జిల్లా, మధిర మండలంలోని ఆకుకూరు టు రాజేవరం వరకు తారురోడ్డు రిపేరు చేస్తామని పూర్తి చేయనందులకు నిరసనగా

Sri N. Rama Mohan Rao:- Sir I beg to move.

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

మంగళగిరి నియోజక వర్గంలో వున్న నిడమఱ్ఱి నుండి పరిమి వరకు వున్న ఆర్·అండ్·బి·రోడ్డును ఎన్ని సార్లు విజ్ఞప్తులు చేసినా పట్టించుకోకుండా వున్నందుకు నిరసనగా

Sri K. Bojji:- Sir, I beg to move.

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మం జిల్లా చర్ల మండలం, పూసగుప్ప గ్రామములోని రోడ్డును పూర్తిచేయ కుండా కాలయాపన చేస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఖమ్మం జిల్లా చర్ల మండలం, తాలుపేరు బ్రిడ్జి లోలెవల్ నుండి హైలెవల్ బ్రిడ్జికి సర్వేచేసి చాలాకాలమౌతున్నప్పటికీ, ఇంతవరకు నిధులు కేటాయించి పని ప్రారంభించ నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

మెదక్ జిల్లాలో జిన్నారం మండల పరిధిలో శివనవరము రహదారిని (బి·బి·) అప్ గ్రేడ్ చేయుటి కొరకు టెండర్లో పాల్గొన్న కంట్రాక్టర్స్ ఇంతవరకు కార్యక్రమాలు ప్రారంభించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

మెదక్ జిల్లా ఎన్నారము మండల పరిధిలో మాదారము నుండి జిన్నారం పయా కోడకంది మండల కేంద్రం వరకు బి.బి. కార్యక్రమము చేపట్టిన ఎంటొక్కర్ను ఎంత వరకు ప్రారంభించనందుకు నిరసనగా

Sri K. Subba Raju:- Sir, I beg to move.

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

విజయవాడ నగరంలోని ఎనుగ్గికేలాద్రి బైపాస్ రోడ్ అభివృద్ధిక నిధులు కేటాయించ నందులకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని స్టేట్ ట్రావేల్ల అభివృద్ధిక నిధులు కేటాయించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

విజయవాడ నగరంలో రోడ్ల విస్తరణకు నిధులు కేటాయించనందులకు నిరసనగా

Sri D. China Mallaiah:- sir, I beg to move.

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఇదుర్రి నియోజక వర్గంలోని రోడ్ల దుస్థితి పోగొట్టుటకు 12 కోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంకు నిధుల నుండి మంజూరీ చేస్తామని గుర్తించి నేటివరకు టెండర్స్ పిలువక పోయినందుకు ప్రజలు, ప్రభుత్వ అలసత్వానికి నిరసనగా

To reduce the allotment of Rs.800,83,99,000/- for Roads and Bridges by Rs.100/-

ఇందుర్తి నియోజిక వర్గములోని దేవకవపల్లి వాగుపై వంతెన నిర్మాణమునకు గౌ· ముఖ్యమంత్రిగారు జన్మభూమిలో వచ్చిన సందర్భంములో హామీ యిచ్చినారు· అధికారులు యింత వరకు ఎస్టిమేట్ వేయనందు వలన పనిప్రారంభము కానందుకు నిరసనగా

Chairman:- Cut motions moved.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- రీస్ట్రక్చర్ ప్రోగ్రామ్ మీద చర్చ చేయకుండా డిమాండ్స్ చర్చకు పెడితే ఎల్లుండి మమ్ములను సస్పెండ్ చేసి మీరు చర్చ చేసి పాస్‌చేసుకోవలసిందే·

ఛైర్మన్:- నౌ డిస్‌కషన్ ఆన్ రీస్ట్రక్చరింగ్ ప్రోగ్రామ్·

(అంతరాయం)

శ్రీ పి· అశోక గజపతి రాజు:- వాటీజ్ ది ప్రాబ్లమ్? నాకు అర్థం కావడం లేదు· రాఘవ రెడ్డిగారు ఎందుకు ఆగ్రహిస్తున్నారు? ఏమిటి? నాకేమీ అర్థం కాలేదు·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- మీకు చిత్తశుద్ధి ఉంటే డాక్యుమెంట్ మీద చర్చ జరపండి·

శ్రీ పి· అశోక గజపతి రాజు:- ఏమిటి మీ సమస్య, Document is under preparation. Fifty copies are already ready. If you want fifty copies I am ready to give them immediately. The rest of it is under preparation. They will come. 50 కాపీలు రెడీగా ఉన్నాయి· నేను టేబుల్‌పైన పెట్టమంటే పెట్టిస్తాను· కాపీస్ వచ్చే వరకు ఈలోపు చర్చ చేయండి· ఆయనకు ఆగ్రహం ఎందుకో నాకు అర్థం కాలేదు·

ఛైర్మన్:- డిస్కషన్ ఆన్ ఎ·పి· ఎకనామిక్ రిస్ట్రక్చరింగ్ ప్రాజెక్ట్·

(అంతరాయం)

శ్రీ పి· రామస్వామి:- డాక్యుమెంట్ కాపీస్ ఇవ్వమనండి·

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- వరల్డ్ బ్యాంక్‌కు సంబంధించి కాపీస్ ఉన్నాయి· అవి ఇవ్వమనండి·

ఛైర్మన్:- దానిపైనే డిస్కషన్. కాపీస్ వస్తున్నాయి. మీరు మాట్లాడండి.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- డాక్యుమెంట్స్ పెడతామన్నారు. ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ డాక్యుమెంట్ లేకుండా చర్చ ఎలా చేస్తాము? ఈ హోం మినిస్టరుగారు రెండు గంటలవరకు ఏదో సాగదీసి టైం గడిపేద్దామనుకుంటున్నారు. అలా కుదరదు.

శ్రీ పి. అశోక గజపతి రాజు:- ఈ ప్రాజెక్టుది అగ్రిమెంట్ ఉంది. అది కూడా డాక్యుమెంట్ ఉంది This is what we have done. Then Development Criterion Agreement. This is between Government of India and the World Bank. That is also ready. Loan Agreement with Government of India and the World Bank is being prepared. Project Appraisal Document is also being prepared for circulation. 50 కాపీలు తయారయ్యాయి. మిగతావి తయారవుతున్నాయి. వచ్చేస్తాయి. అవిగో కాపీలు వచ్చేశాయి కూడ. దేరీజ్ నో ప్రాబ్లమ్.

1.10 మ. డిస్కషన్ స్టార్ట్ చేయండి. కాపీలన్నీ వస్తున్నాయి. : What the State Government has signed and what the Government of India has gone into all this is there for you to see. There are no secrets about this at all.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మీకు వీరు కాపీలు యిచ్చారు కదా. మీ దగ్గర లేకపోతే వీరు యిచ్చింది తీసుకోండి.

శ్రీ పి. రామస్వామి:- అధ్యక్షా, ఒక్క నిముషం.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- 50 కాపీస్ వచ్చాయి. మిగతావి తరువాత సభ్యులకు అందరికీ పంపుతాము.

శ్రీ పి. రామస్వామి:- అధ్యక్షా, పిల్లల యొక్క అమ్మకం విషయంలో హోం మినిస్టర్‌గారు యిచ్చిన స్టేట్‌మెంట్‌లో ఎక్కడా కూడా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని, కేసులు బుక్ చేసింది అని మాత్రమే తప్ప, పిల్లలను వారి వారి తల్లిదండ్రులకు అప్పచెప్పే విషయంలో ఈ ప్రభుత్వం హామీ యివ్వలేదు. 56 మంది పిల్లలను వారి వారి తల్లిదండ్రులకు అప్పగిస్తామని బాధ్యతగల ప్రభుత్వం స్టేట్‌మెంట్‌లో ఎక్కడా చెప్పలేదు. 56 మంది పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించే బాధ్యత ఈ

ప్రభుత్వానికి వుందా, లేదా? వుంటే స్టేట్‌మెంట్‌లో ఎందుకు చెప్పలేదు· సిఐడి వల్ల యిది పరిష్కారం కాదు· సిబిసిఐడికి అప్పచెబితే న్యాయం జరుగుతుందని తనుద్వారా అడుగుతున్నాను· హోం మంత్రిగారిని జవాబు చెప్పమనండి·

ఛైర్మన్:– ఈ సబ్జెక్ట్ అయిపోయింది కూర్చోండి·

శ్రీ పి· రామస్వామి:– ఈ పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించడానికి చర్య తీసుకుంటాము అని ప్రభుత్వాన్ని చెప్పమనండి·

శ్రీ పి· జనార్థన్‌రెడ్డి:– ముఖ్యమంత్రిగారు మే 14, 1998 నాడు వ్రాసిన లెటర్ కాపీ – వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్‌కు వ్రాసింది – కావాలి·

శ్రీ పి· అశోక గజపతి రాజు:– ముఖ్యమంత్రిగారు వ్రాసిన లెటర్ కాపీ యిందులోనే వుంది· కావాలంటే పేజీ నంబర్ చెబుతాను·

శ్రీ పి రామస్వామి:– హోం మంత్రిగారు జవాబు చెప్పాలి·

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– మా లీడర్ ముఖ్యమంత్రి వ్రాసిన లెటర్ కాపీ అడిగారు·

శ్రీ పి· అశోక గజపతి రాజు:– ప్రాజెక్ట్ అప్రయిజల్ డాక్యుమెంట్‌లో ముఖ్యమంత్రిగారు వ్రాసిన లెటర్ వుంది· తమరు చదవమంటే చదువుతాను· Project Appraisal Document copies are circulated to the Hon'ble Members. It also contains the letter of the Hon'ble Chief Minister, dated 14th May, 1998. ముఖ్యమంత్రిగారు వ్రాసిన ఉత్తరం కూడా వుంది· చదవమంటే చదువుతాను· "When I met you in October, 1996 in New Delhi, I explained to you our government's vision of putting Andhra Pradesh on a path of sustainable growth and the development with a clear focus on enhancing the quality of life of the poorest segments of the people. I briefed you on our agenda in this regard which, you will please recall, include wide ranging reforms in public finance management, emphasis on education and health, infrastructure building, and providing a rational, credible and transparent macroeconomic environment. The Government of Andhra Pradesh is doing all that is

possible to mobilize resources, reorient expenditure priorities and enhance the levels of efficiency and productivity. The purpose of this letter is to request support from IBRD/IDA for this reform agenda. Please allow me to give you a brief background before proceeding to discuss the various components of the reform programme.

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:– ముఖ్యమంత్రిగారు వ్రాసిన లెటర్ యివ్వమనండి.

శ్రీ పి. అశోక గజపతి రాజు:– ఆ ఉత్తరం వారికి యిచ్చిన డాక్యుమెంట్‌లో వుంది. వారు అడిగినవన్నీ యిచ్చాము అధ్యక్షా, ఇప్పటికైనా చర్చ ప్రారంభిస్తే న్యాయంగా వుంటుందని తమద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ పి. రామస్వామి:– అధ్యక్షా, నాకు సమాధానం రాలేదు.

ఛైర్మన్:– హోం మంత్రిగారూ, జవాబు చెప్పండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– గౌరవ సభ్యులు రామస్వామి గారు పిల్లలను ఏమి చేస్తారని అడిగారు. కేసు సివిడికి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాము. నేను ఆర్గనైజేషన్‌కు కూడా వెళ్ళాను. అక్కడ 56 మంది పిల్లలు వున్నారు. పనిచేసేవారు, ఆయాలు వున్నారు. నేను విజిట్ చేశాను. పిల్లలందరినీ జాగ్రత్తగా మిల్క్, ఫుడ్ యిచ్చి చూడండి అని రిక్వెస్ట్ చేశాను. వారి పేరెంట్స్‌తో మాట్లాడి చిన్నారి పిల్లలను అప్పచెప్పడమా, ఏమి చేయాలనేది ఆలోచిస్తాము. సంఘటన జరిగినట్లు తెలియగానే వెళ్ళాము. అక్కడ పనిచేసే యిన్‌ఛార్జ్‌ని రిక్వెస్ట్ చేశాను, పిల్లలకు పాలు, ఆహారం యివ్వవలసిందిగా. అక్కడే వున్నారు పిల్లలు. వాచ్ పెట్టాము. పేరెంట్స్‌తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ పి. అశోక గజపతి రాజు:– 50 కాపీస్ సర్క్యులేట్ చేస్తున్నాము.

శ్రీ కె. రామకృష్ణ:– అధ్యక్షా, హోం మినిష్టర్‌గారికి సంబంధించి అడగదల్చుకున్నాము. నాకు అవకాశం యివ్వండి.

Sri P. Ashok Gajpathi Raju:– Sir, fifty copies are ready as of now. We are circulating them. There are three basic things here. The Project Agreement signed by the State Government is there. That is one angle. Then the Development Credit Agreement which is between the Government of India and

the World Bank is also there. Then Loan Agreement with the Government of India and them is there. The State Government is the signatory in this Project Agreement. I would like the Hon'ble Members to kindly make a note of them.

శ్రీ కె· రామకృష్ణ:- అధ్యక్షా, హోం మంత్రిగారికి చిన్న మనవి· ఇది మానవతా పిలువలకు సంబంధించిన అంశం· హోంమంత్రిగారు స్పందించారు· పత్రికల్లో, టివిలో చూసి చాలా ఆందోళన చెందుతున్నాము· హోం మినిస్టర్ గారు స్పందించి వెంటనే స్టేట్‌మెంట్ యివ్వడం అభినందించదగిన విషయం· ఇంతకుముందు ఖమ్మం జిల్లాలో గిరిజన మహిళను ఎన్‌కౌంటర్ చేసిన విషయం ఎడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చాము· అనంతపురం టౌన్‌లో రాములమ్మ, లక్ష్మినారాయణమ్మ అనే మహిళలను కిరాయి వంతకుల ముఠా పట్టపగలే మానభంగం చేయడం జరిగింది· దానిపై ఎడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చాము· విజయవాడ దగ్గర మహిళలను మానభంగం చేసిన విషయంలో కూడా ఎడ్జర్నమెంట్ మోషన్ యిచ్చాము· ఇవన్నీ 304 క్రింద మార్చి సమాధానం యివ్వ వలసిందిగా వ్యాశాము· అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపల రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను గురించి, వారి రక్షణ గురించి స్టేట్‌మెంట్ యివ్వవలసిందిగా తమద్వారా హోంమంత్రిగారిని కోరుతున్నాను· మంత్రిగారు స్పందించాలి· ఇన్ని రోజులు సమావేశాలు జరిపి ఎన్నో విషయాలు చర్చిస్తున్నాము· అనేక చోట్ల మహిళలపై జరుగుతున్న అత్యాచారాల విషయంలో మంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను· వారిని సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ ఎ· మాధవరెడ్డి:- గౌరవ సభ్యులు జీరో అవర్‌లో లేవనెత్తిన అంశాలకు సంబంధించి మేము సమాధానం తెచ్చిపెడుతున్నాము· కొన్ని స్టేట్‌మెంట్స్ రెడీ చేసుకున్నాను సమయం దొరకకపోవడం వల్ల స్టేట్‌మెంట్స్ యివ్వలేకపోతున్నాను· మహిళలకు సంబంధించి 304 క్రింద తమరు అడ్మిట్ చేస్తే స్టేట్‌మెంట్ ఇవ్వడానికి డిస్కషన్‌కు అవకాశం ఉంటుంది· తమరు అడ్మిట్ చేస్తే తప్పకుండా డిస్కస్ చేస్తాము·

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- అధ్యక్షా,

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, సంవత్సరం నుండి ఇది జరుగుతూ వుంటే ఏమి చేస్తున్నారు? చిన్న పిల్లలను ఎగుమతి చేస్తున్నారు· ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్, పోలీసు ఏమి చేస్తున్నారు? వరల్డ్ బ్యాంక్‌కు సంబంధించి సి·యం· లెటర్ మాకు రాలేదు· 14·5·98 నాడు సియం· వ్రాసిన లెటర్ అడుగుతే, వేరేవారితో చదివించుకోండని అన్నారు· గవర్నర్ ప్రసంగం రోజు స్పీకర్‌గారి ద్వారా మేము మాట్లాడినప్పుడు ధన్యవాదాలు తెలియ జేసేరోజు ఒక కాపీ పంపించారు· అందులో కండిషన్స్, రేషన్ కార్డులు తగ్గించాలని, 2·5 శాతం ఎంప్లాయీస్‌ను తగ్గించాలని, సింగరేణి కాలరీస్, ఆర్‌టిసి ప్రైవెటైజ్ చేయాలని,

యింకా ఎన్నో కండిషన్స్ వున్నాయి· అందుకొరకు ముఖ్యమంత్రిగారి లెటర్ కాపీ అడిగాము· అది యివ్వండి·

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I just want to set the record straight. This is a Project Agreement signed by the Government of Andhra Pradesh with the World Bank. There are two more copies of Loan Agreement which they have signed with the Government of India and Development Credit Agreement which they signed with the Govt. of India with regard to our State Project. These three are very much there placed on the Table of the House. Appraisal Document is also there. Copies of even that are also getting ready and they will be coming. Here, towards the end of it the Chief Minister's letter is also there. Not that it is not there. The Chief Minister's letter is there in its totality. Everybody can understand what it is. Sir, the thing is that the Government is not going to hide anything. There is nothing to hide. We are working for the development and upliftment of the poorer sections of the people and definitely this is a step in the right direction. Fiscal discipline is what we have been working at and they (World Bank) have recognised the fact that the State Government is moving in the direction of fiscal discipline. There is no problem on that. This document is also made available to them. What more do they want, Sir?

1·20 మ· | శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- అధ్యక్షా, మేము ఉదయం చాలా స్పష్టంగా అడిగాము· 3 డాక్యుమెంట్స్ అడిగాము· Documen of World Bank Report No. 17710 IN, Project Appraisal Document on proposed credit in the amount of SDR so many million dollars and a proposed loan of amount of so many million dollars for Andhra Pradesh Economic Reconstruction Project May 20, 1998. మేము ఈ డాక్యుమెంట్స్ కావాలని అడిగాము·

శ్రీ పి· అశోక గజపతి రాజు:- అరగంటలో వస్తాయి, మీకు యిస్తాము· సమస్య ఏమీ లేదు· There is no problem on that.

Sri Puvvada Nageswara Rao:- Sir, Hon'ble Chief Minister wrote a letter, dt. 14th May, 1998 on development policy to the President of the World Bank. Sir, let the letter also be supplied.

Sri P. Ashok Gajapathi Raju:- That is also being supplied along with the documents.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- మా దగ్గర లేదు. మీకు వచ్చి, మాకు ఎందుకు రాలేదో చెప్పమనండి. కాకపోయినా మా దగ్గర వుందనుకోండి.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I don't understand this. వారు వుంది అంటున్నారు ఒకపక్క. మరొకపక్క కావాలంటున్నారు. ఏదిఏమైనా వారికి యిప్పిస్తాము సర్. క్లారిటీ కోసం, కన్ఫ్యూజన్ రాకుండా నేను చెప్పాను అధ్యక్ష. ఇక్కడ ఒక డాక్యుమెంట్ వుంది. కేంద్రప్రభుత్వం దీనిపైన సంతకం పెట్టింది. Project Agreement Credit No. 3103 IN loan 4360 IN, Project Agreement Andhra Pradesh Economic Restructuring Project among International Development Association and International Banking for Restructuring and Development (World Bank) and State of Andhra Pradesh, 4th February, 1999. There is also another thing, i.e., Development Credit Agreement with regard to the Andhra Pradesh Economic Restructuring Project (between Government of India and the International Development Association, dated 4th February, 1999). This is Credit No. 3103 IN.. This is between the Government of India and the so-called World Bank. But the nenefits of all the programmes will come to the people of Andhra Pradesh. Similarly, Loan No. 4306 IN Loan Agreement again about Andhra Pradesh Economic Restructuring Project. But this is between the Government of India and the International Banking of Restructuring and Development, dt. 4-2-1999. So, there are three agreements which are given to the Hon'ble Members. One is directly related to the State Government. Two are by the Government of India and we are definitely part of the nation

of India and the loan money is to benefit the people and citizens of India residing in the State of Andhra Pradesh So, there should not be any confusion there. Sir, with regard to what they have asked here, I am to state that Project Appraisal Document of the proposed Credit Report 1770 In is the document of the World Bank. It is also coming. Fifty copies are getting ready. We will circulate and we will get rest of the copies also. You may kindly start the debate. It will be useful to all of us.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, అశోక గజపతి రాజుగారు 1999లో మాకు ఇండియా ఆంధ్రప్రదేశ్ ఎజండా ఫర్ ఎకనమిక్ రిఫార్మ్స్ అని 16.1.1997 కాపీ పంపించారు. దీనిలో ఏమీ లేదు. లోన్ ఎగ్రిమెంట్ యిప్పుడు యిచ్చారు. డెవలప్‌మెంట్ క్రెడిట్ అగ్రిమెంట్ ఒకటి యిచ్చారు. ప్రాజెక్టు అగ్రిమెంట్ యిచ్చారు. మేము ముఖ్యంగా అడిగేది ముఖ్యమంత్రిగారు మే 14, 1998 నాడు వ్రాసిన లెటర్ కాపీ. అది మాకు కావాలి. వరల్డ్ బ్యాంక్‌తో ఏమి అగ్రిమెంట్ అయినారో ఆ కాపీ కావాలి.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- ఒకకాపీ వుంటే ఆయనకు పంపించాను. 50 కాపీలు తయారవుతున్నాయి. దానిలో వుత్తరం వుంది. దయచేసి చూడండి. ఎనెగ్జర్ 13లోని 11వ పేజీలో వుత్తరం వుంది. నన్ను చదవమంటే పూర్తిగా చదువుతాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- మాకు రాలేదు.

శ్రీ పి.అశోకగజపతి రాజు:- ఒకపక్క మా దగ్గర వుంది అంటారు. కాపీ రాలేదు అని అంటారు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- డిస్కషన్ స్టార్ట్ చేస్తాము సర్.

Sri P. Ashok Gajapathi Raju:- Welcome, Sir. I am looking forward to this moment. If you want me to explain, I will explain. That also I can do.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- నన్ను మొదలెపెట్టమంటే మొదలుపెడతాను. వారు ఎక్స్‌ప్లెయిన్ చేస్తే మాకు అవకాశం వచ్చేది ఎప్పుడు? మా బుర్ర నిండా బాగా ఎక్స్‌ప్లెయిన్

కాబడి వుంది. ఏమి యిచ్చారో, ఏమి యివ్వలేదో బాగా తెప్పగలము. మాకు యిచ్చిన డాక్యుమెంట్స్‌లో ఏప్రయిజల్ డాక్యుమెంట్ లేదు. మాచెగ్గర వుంది. ముఖ్య మంత్రిగారి లెటర్ లేదు. అయినా బిగిన్ చేస్తాము.

Sri P. Ashok Gajapathi Raju:- If you want me to explain, I can explain about the loan.

Sri Puvvada Nageswara Rao:- Shall I begin, Sir?

ఛైర్మన్:- వారిని బిగిన్ చేయనీయండి.

Sri P. Ashok Gajapathi Raju:- O.K., welcome. the idea is that there should not be any misinformation. There should be information.

8.30 మ. | లఘు చర్చ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పునర్వ్యవస్థీకరణ ప్యాకేజ్ గురించి

*శ్రీ గాదె వెంకటరెడ్డి:- స్పీకర్ సార్, ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినా, కేంద్ర ప్రభుత్వం అయినా వరల్డ్ బ్యాంక్ నుండి, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుండి లోన్స్ తీసుకోవడం సర్వసాధారణమైన విషయం. తీసుకొంటున్న మాట వాస్తవం. అందులో విభేదం ఏదీ లేదు. మేము అధికారంలో ఉన్నప్పుడు కూడ ఈ లోన్స్ తీసుకోవడం జరిగిందనే మాట వాస్తవం. దాంట్లో మేము వ్యతిరేకించవలసిన అవసరం లేదు. కాని ఒక పద్ధతి ఉంది. వరల్డ్ బ్యాంక్ నుండి లోన్ తీసుకొనేటప్పుడు అది కేంద్రప్రభుత్వం ద్వారా రూట్ కావాలి. కేంద్రప్రభుత్వం అంగీకరిస్తేనే, వాళ్ళు యాక్సెప్ట్ చేసిన తరువాతనే వరల్డ్ బ్యాంక్ కాని, జపాన్‌కు చెందిన ఓ.ఇ.సి.ఎఫ్. కాని, ఏ లోన్ అయినా సరే తీసుకోవడం అన్నది సర్వసాధారణమైన విషయం. వరల్డ్ బ్యాంక్ నుండి లోన్స్ తీసుకొనేటప్పుడు కండిషన్స్ ఎలా ఉంటాయంటే, 70 శాతం లోస్ పోర్షన్, 30 శాతం గ్రాంట్ పోర్షన్ ఉంటుంది. కేంద్రప్రభుత్వానికి వచ్చిన తరువాత 70 శాతం లోనేగా రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చి, 30 శాతం సర్వసాధారణంగా గ్రాంట్‌గా ఇవ్వడం అనేది మామూలుగా జరిగే విషయం అని మీకు మనవి చేస్తున్నాను. అదే పద్ధతి ఇదివరకు తీసుకొన్న వరల్డ్ బ్యాంక్ లోన్స్ విషయంలో అమలు చేయడం జరిగింది...

Sri P. Ashok Gajapathi Raju:- Normally what you say is correct with 30% as grant. In this case we were able to get 50.70%

* Asterie mark before the name indicates conformation of the speech by the Hon'ble Member.

అది మరచిపోతే ఇంకొక రకంగా ఉంటుంది.

శ్రీ గాది వెంకటరెడ్డి:– సార్, మీరు చెప్పడానికి మాకే మీ అభ్యంతరం లేదు. You can tell in your reply. We are prepared to listen. You also listen to us. అందువల్ల నేను ఏమి మనవి చేస్తున్నాను అంటే another condition is interest portion is 13% అని ఈసందర్భంగా మనం జ్ఞాపకం పెట్టుకోవాలి. Rate of interest is 13%. Subject to correction. అయితే ఈ సందర్భంగా జ్ఞాపకం ఉంచుకోవాలి. వరల్డ్ బ్యాంక్ ఎవరికయితే లోన్స్ ఇస్తున్నారో వారికి అంటే Rate of interest it which they are giving is very very low. ప్రపంచ బ్యాంక్ నుండి అమెరికా వంటి దేశాలు, సంస్థలు తీసుకొనేటప్పుడు మనకున్న ఇంటరెస్టు రేటు వారికి లేదు. ఈనాడు ఆ డబ్బు అంతా ఉపయోగించుకొని, ప్రపంచంలోని ఇతర దేశాల ఎకనామిక్ కండిషన్స్ డామినేట్ చేయాలనే ఆలోచనతో ప్రపంచ ఆధిపత్యాన్ని చెలాయించాలని చూస్తున్న దేశాలు ఏ విధంగా ఆర్థిక స్థితిని ఎదుర్కొంటున్నాయో మీకు తెలుసు. నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను వరల్డ్ బ్యాంక్ నుండి కాని, ఐ.ఎం.ఎఫ్.. నుండి కాని లోన్స్ తీసుకున్న కొరియా, తైవాన్ వంటి దేశాల ఆర్థిక స్థితి ఈనాడు పూర్తిగా కొలాప్స్ అయిపోయాయని మనం చెప్పుకోకతప్పదు.

ప్రపంచ బ్యాంక్ ఆర్థిక సహాయ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినంతవరకు ఎ-పి--11, 111 ప్యాకేజ్‌లున్నాయి. ఎలక్ట్రిసిటీని ప్రక్కకు పెడితే, ఆరు సెక్టార్లో ఈనాడు 3320 కోట్ల రూ.లను ప్రపంచబ్యాంక్ సహాయం పొందడానికి ఒక అగ్రిమెంట్ ఎంటర్ కావడం జరిగింది. ఆ ఆరు సెక్టార్స్ – ఇరిగేషన్ సెక్టార్ విషయానికి వస్తే, ఇందులో 568 కోట్ల రూ.లు వరల్డ్ బ్యాంక్ ఫైనాన్స్, స్టేట్ గవర్నమెంట్ ఫైనాన్స్ వచ్చి 561 కోట్ల రూ.లు మొత్తం 1129 కోట్ల రూ.లు టోటల్ ప్యాకేజ్ కాస్ట్ అని మీకు మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈ టోటల్ ప్యాకేజ్ కాస్ట్‌లో 34 శాతం ఇరిగేషన్‌కు ఖర్చు పెట్టబోతున్నాం. అట్లాగే రోడ్ వైడినింగ్‌కు సంబంధించినంతవరకు 450 కోట్ల 4 లక్షల రూ లను వరల్డ్ బ్యాంక్, స్టేట్ గవర్నమెంట్ ఫైనాన్స్ 267 కోట్ల 6 లక్షలు మొత్తం ప్యాకేజ్ కాస్ట్ వచ్చి 718 కోట్ల రూ.లు, అంటే 21.6 శాతం. అట్లాగే ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు సంబంధించి, వరల్డ్ బ్యాంక్ ఫైనాన్స్ వచ్చి 549.6 కోట్ల రూ.లు, స్టేట్ గవర్నమెంట్ షేర్ వచ్చి 124.4 కోట్ల రూ.లు మొత్తం 674 కోట్ల రూ.లు, అంటే 20.3 శాతం అట్లాగే ఐసిడిఎస్ క్రింద పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ ఇవ్వడానికి కాను మొత్తం ప్యాకేజ్ కాస్ట్ 413.2 కోట్ల రూ.లు అయితే, దాంట్లో వరల్డ్ బ్యాంక్ నుండి 298 కోట్ల రూ.లు, స్టేట్ గవర్నమెంట్ నుండి 115 కోట్ల రూ.లు. అట్లాగే ప్రైమరీ హెల్త్‌కు సంబంధించినంతవరకు మొత్తం ప్యాకేజ్ కాస్ట్ 280.8 కోట్ల రూ.లు కాగా, అందులో వరల్డ్ బ్యాంక్ అసిస్టెన్స్ వచ్చి

237.6 కోట్ల రూ.లు, స్టేట్ గవర్నమెంట్ షేర్ వచ్చి 43.2 కోట్ల రూ.లు అంటే 3.5 శాతం అని తమరి దృష్టికి తీసుకొని వస్తున్నాను. పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ రిఫామ్స్ పేరుతో 104.8 కోట్ల రూ.లుతో ప్యాకేజ్ రూపొందించగా, అందులో వరల్డ్ బ్యాంక్ 73.2 కోట్ల రూ.లను, స్టేట్ గవర్నమెంట్ 31.6 కోట్ల రూ.లను అంటే మొత్తం 20 శాతం. ఈ విధంగా మొత్తం ఆరు సెక్టార్స్‌కు 3320 కోట్ల రూ. లను వరల్డ్ బ్యాంక్ నుండి లోన్ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నదని ఈ సందర్భంగా మీకు జ్ఞాపకం చేయవలసిన అవసరం ఉంది.

మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఏ విధంగా మెరుగుపరచాలనే పాయింట్ మీద మన గవర్నమెంట్ వారు వరల్డ్ బ్యాంక్‌కు రిఫెర్ చేశారు. ఒక టీమ్‌ను.....

Sri P. Ashok Gajapathi Raju:- Sir, if Sri Gade Venkat Reddy permits me to say and with your kind permission, I want to make a submission. The loan that he is talking of is 12.5% out of which 58.8% is coming as assistance. 41.2% is what we will have to pay as interest. That works out the interest component. If you take the totality of the loan it will be around 5%. Now getting such a soft loan from any other place for the benefit of poor people is extremely difficult. If the Hon'ble Members could also suggest where we can get softer loan, I am all for it. So, I am eagerly looking forward to your suggestions. దయచేసి, దానిని మరచిపోకుండా, పజేషన్స్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఇక్కడ నేనేమి డివియేట్ కావడం లేదు. మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి స్టడీ చేయమని చెప్పి వరల్డ్‌బ్యాంక్ టీమ్‌కు ఒక దానికి హ్యాండోవర్ చేయడం జరిగింది. It is prepared by the team consisting of ten experts. This is the team which considered the entire economic structure of our State and a report was submitted by them on 5-12-1996. It requires the ratification of the Government of India. For that reason they discussed on 6-12-1996. అట్లాగే ఈ సందర్భంగా large number of meetings were held between the Government of India and the World Bank. వరల్డ్ బ్యాంక్ అధికారులతో కానివ్వండి, మన రాష్ట్ర ప్రభుత్వాధికారులతో కానివ్వండి వాళ్లారు వర్సులు జరిగిన తరువాత, అల్టిమేట్‌గా వారు ఒక అప్రాయిజల్ రిపోర్టు ఇచ్చారు. అప్రాయిజల్ రిపోర్టు

నేను అనను కాని ఒక స్టడీ రిపోర్టు ఇచ్చారు. That is given by the World Bank team which was presented on 6-12-1996. They have submitted a report to the Government on 16-1-1997. The Hon'ble Chief Minister has written a letter to the President, World Bank on 14-5-1998. The letter speaks of the action taken on the suggestions made in the report. That is the text of the letter. Finally, after the discussions are over, on 25-6-1998 the Board approved this agreement. అందువల్ల ఆ అగ్రిమెంటును మొదటి నుండి అడుగుతున్నాం. I don't want to enter into controversy ఎట్టకేలకు ప్రభుత్వం ఈ కాగితాలు ఇచ్చినందుకు మేము హృదయపూర్వకంగా సంతోషపడుతున్నాం. అందువల్ల ఈ అగ్రిమెంట్ ఏమిటో అనేది ఒకసారి మనవి చేసుకోవలసిన అవసరం ఉంది. సార్, ఈ రాష్ట్రంలో కాని, ఈ దేశంలో కాని, లేదా అనేక ఇతర రాష్ట్రాల్లో కాని, ఇంకొక దేశంలోకాని కుడిషన్స్ పెట్టి అగ్రిమెంట్ కుదుర్చుకొని డబ్బు తెచ్చుకొనే సమస్య లేనే లేదు. ఇందాకే వెస్ట్ బెంగాల్ గురించి ఫ్రెండ్లీ పేపర్స్ తెచ్చి ఇచ్చారు. వెస్ట్ బెంగాల్‌కు సంబంధించి, వాళ్ళు 98 కోట్ల రూ.లు లోన్ తీసుకొన్నారు. ఈ 98 కోట్ల రూ.లను హెల్త్ అండ ఎడ్యుకేషన్ సంబంధించి తీసుకున్నారు. ఇందులో కండిషన్స్ ఏవీ లేవని మీకు మనవి చేస్తున్నాను.

1.40 మ.

(గౌ. ఉపసభాపతి అధ్యక్ష స్థానం వహించారు.)

Foreign investment they have taken only Rs.98.00 crores లోను తీసుకుని, వెస్ట్ బెంగాల్‌కి సంబంధించినంతవరకూ రూ.98 కోట్లుకు కండిషన్సు ఏమీలేవు. మనం కూడా లోను తీసుకున్నాం-- ఎ.పి.2 ప్రాజెక్టు క్రింద తీసుకున్నాం. ఫారెస్టు డిపార్టుమెంట్‌కి రూ.353 కోట్లు వరల్డ్ బ్యాంకు నుంచి తెచ్చాం. వనసంరక్షణ సమితులన్ మీరు చెబుతున్నారు. దానికి మేము తెచ్చాం వరల్డ్ బ్యాంకు నుంచి. మరి ఈ రూ.353 కోట్లకు షరతులు లేవు. ఎపి 2 ప్రాజెక్టు తీసుకువచ్చి కట్టాం. షరతులు లేవు. కాని దీనికి సంబంధించినంతవరకూ, నేనెందుకు బాధపడుతున్నానంటే Straight-away I am asking the Finance Minister. How did he send the budget proposal of 1996 for appraisal of the World Bank? అనేది చెప్పాల్సిన అవసరం ఉంది. వాళ్ళు చూపించారు. అయ్యా మేము బడ్జెట్‌లో యిది చేయబోతున్నాం. చూపించక, దానిని బేస్ చేసుకుని ముఖ్యమంత్రిగారు లెటర్ రాశారు. అందువల్ల Appraisal of the budget of 1996 to the World Bank ఇది చాలా ఘోరమైన, ప్రమాదకరమైన విషయం. రాష్ట్ర బడ్జెట్‌ని ప్రెజెంటు చేయక ముందే వాళ్ళు ఎప్రయిజల్‌కి పెట్టారు. It already appeared in the Press. Every Press has written this. The budget proposals have been put forward before the World Bank's team for appraisal అనేమాట

తమరు చెప్పక తప్పదు. దానిని ఆధారం చేసుకుని, Let us go the condition that has been stipulated by the World Bank తమ దృష్టికి తెస్తున్నాను. The very first suggestion is to reduce the fiscal deficit, from 3% GSDP in 1997-98 to 2.25% GSDP in 2000-03. This agreement is for five years. దీనిని ఏమన్నారంటే. 3వ శాతం రెవెన్యూ డెఫిసిట్ తగ్గించాలనే పాయింట్ వచ్చింది. దీనికి పన్నులు వేయమన్నారు. ఆర్నోవరు టాక్సు వేయమన్నారు. ఎంట్రీ టాక్సు వేయమన్నారు. వాటర్ టాక్సు పెంచేశారు. According to the suggestion given by the World Bank, all the taxes have been increased. మేరు కాదన్నా ప్రయోజనం లేదు. అందువల్ల దాదాపు మీరంగీకరించిన.....

Sri P. Ashok Gajapathi Raju:- I request Sri Venkat Reddy garu to show the sentence which you have read. సజెషన్సు అన్నీ మనం అంగీకరించామని కాదు. ప్రాజెక్టు అగ్రిమెంటు కాపీ తనుకు పంపించాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మా ఆలోచన ఒక విధంగా ఉంది, మీ ఆలోచన ఒక విధంగా ఉంది. మీరు చెప్పేది మీరు చెబుతారు, మేము చెప్పేది మేము చెబుతాము. దీనిలో వ్యవహారమంతా ఆలోచించవలసిన అవసరం ఉంది. కాబట్టి రెవెన్యూ డెఫిసిట్ తగ్గాలంటే ఏం చేయాలి?

శ్రీ పి. అశోక గజపతిరాజు:- రెవెన్యూ డెఫిసిట్ మీరు యిక్కడ తగ్గించమంటున్నారు. వారు కూడా తగ్గించమంటున్నారు. మన ప్రాజెక్టు ఎగ్రిమెంటు ఉంది. అది తమకు పంపించాను. తమరు ఏదో చెబుతున్నారు, అది వెదుకుతూ ఉన్నాను, కనబడటం లేదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఇదిగో జి.ఓ. ఇష్యూ చేశారు గవర్నమెంటు You have read it in the Assembly. It was to reduce the fiscal deficit from 3% GSDP in 1997-98 to 2.5% in Fiscal year 2002-03. This is there. That is what I have said now. మీరు వినండి. విని బాగా చెప్పండి. రెవెన్యూ డెఫిసిట్ తగ్గాలంటే ఏం చేయాలి? అందరినీ అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో పన్నులు విధించి టాక్సు రీస్ట్రక్చరింగు చేయాలని చెబుతో, ఈవిధంగా రాష్ట్రంలో కొత్తగా పన్నులు వేయడం జరిగింది. దానికి మీరేం చెబుతారో చెప్పండి. To restructure the tax structure. That is the condition laid down by the World Bank. Are you going to deny this fact? దానిని ఆధారం చేసుకుని ఖచ్చితంగా టాక్సు యింపోజ్ చేయడం జరిగింది. ఈ టాక్సుల వరకూ మనం మాట్లాడుకున్నాం. రీస్ట్రక్చరింగుకు ఆర్నోవరు టాక్సు పెట్టమన్నారు. ఈ తెలుగు దేశం వారు అపోజిషనులో ఉండగా దీనిని కాదన్నారు. వ్యతిరేకించారు.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- మీరు చెప్పేది ఎక్కడ ఉంది?

శ్రీ పాటూరు రామయ్య:- అధ్యక్షా, ఒక సజెషను. ఇది సీరియస్ డిస్కషను. కొన్ని సేము చెబుతాము. శాసనసభా వ్యవహారాల మంత్రిగారు ప్రతి మాటకు అడ్డు తగులుతున్నారు. ఎటు తిరిగే జవాబు చెప్పవలసిన వారు వారే. అన్నీ నోట్ చేసుకొని చెప్పాలి. కాని సగం మాటకూ లేవి అది కాదు, యిది కాదు అంటే ఎట్లా సార్? ఇది మంచిది కాదు.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, నేను అడ్డు తగిలేనా? నేను అడ్డుతగులడమేనా? Project Agreement was signed by the State Government and the Bank. Where are these clauses that he is talking about? వరల్డ్ బ్యాంకు గురించి మాట్లాడుతున్నాం, ప్రపంచమంతా తిరగడం కాదుకదా?

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:- మేము మాట్లాడేటప్పుడు ఈ రన్నింగ్ కామెంటరీ ఎందుకండీ?

శ్రీ పి. అశోకగజపతిరాజు:- నేను రన్నింగ కామెంటరీ ఎందుకు చేస్తాను అధ్యక్షా? అగ్రిమెంటులో ఎక్కడ ఉందో చూపించగలిగితే, I will by very happy. అయన అభూత కల్పన. This House should not be taken for a wilful right.

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:- మాట్లాడేటప్పుడు డ్రైవర్ను చేయవద్దని చెప్పండి సార్.

Deputy Speaker:- OK. Let him complete.

(బ్రేజర్ బెంచీల నుంచి అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- టాక్సు రీస్ట్రక్చర్ అంటే ఏమిటో తెలియకపోతే తెలుసుకోండి. కూర్చోండి. తెలుసుకొని మాట్లాడండి. వాల్యూ యాడెడ్ టాక్సు 85లో మొదటి తీసుకురావాలని వారి అభిప్రాయంగా వారు చెప్పారు. you hve also promised. ఎంట్రీటాక్సు మేము వేస్తే మీరు అపోజ్ చేశారు. మళ్లీ మీరు యింట్రడ్యూస్ చేశారు. మోటారు వెహికిల్‌టాక్సు ఉంది. ప్రతిసంవత్సరం దీనిని మార్చమని వరల్డ్‌బ్యాంకు చెప్పింది. రీస్ట్రక్చరింగుకు సంబంధించినంతవరకూ Concessions should be removed. Subsidies should go. These are the suggestions made by the World Bank. You cannot deny these. There are the conditions laid down so far as tax-restructuring is concerned. ప్రొఫెషనల్ టాక్సు కొత్తగా వేశారు. మేమే ప్రొఫెషనల్ టాక్సు కలెక్టు

చేసామని, డిస్ట్రిబ్యూట్ చేస్తామని ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. వాటర్ టాక్స్ పెంచారు. ఎంటర్ టాక్స్, లగ్జరీ టాక్స్ కొత్తగా పెట్టారు. All these taxes have been increased only with a view to reducing the revenue deficit. రెవెన్యూ డెఫిసిట్ ఎందుకు రెడ్యూస్ చేశారంటే పాయింట్ పేద ఈ టాక్స్ స్ట్రక్చరును మోడిఫై చేశారని మనవి చేస్తున్నాము. పన్నులు పెశారు. సేల్స్ రెవెన్యూ పెంచడానికి ప్రొహిబిషను రెమూవ్ చేయమని సజెషను ఇవ్వడం జరిగింది. రెండు రూపాయల కిలో బియ్యం పథకం పెంచాల్సిన అవసరం ఉంది. ఈ బియ్యం సబ్సిడీ, రాష్ట్రంలో....

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, రెండు రూపాయలు కాదండీ మూడున్నర.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రెండు రూపాయలు కాదు, మూడున్నర రూపాయలంటున్నారండీ.

1.50 మ. | దీనిలో కండిషన్స్ పెట్టారు. సబ్సిడీ అన్నారు. ఇది ఉంటా, లేదా చెప్పమనండి. ఉంది. ఎట్లాగండీ? బోగస్ కార్డ్స్ లేనివేస్తామన్నారు. కార్డ్స్ తగ్గిస్తామన్నారు. ఈ రకంగా అయితే కష్టం. నేను చదువుతాను, వినండి.

(ఇంటరప్షన్స్)

We will improve targetting of the beneficiaries of rice subsidy by eliminating bogus cards by January, 1999. నేను చెప్పలేదు ఈ మాట. దీనికి చెప్పే అవసరం లేదా? నేను మనవి చేస్తున్నాను. To achieve that object these people have taken steps, but they did not dare enough. దీనికి ఏం చేశారంటే, ఉన్న కార్డ్స్ తీసేసి, కొత్తవి పెట్టాలని నిర్ణయం చేశారు. Somehow they have gone back. They have not taken any steps to introduce new ration cards. అనే మాట అన్నారు. అందువల్ల నేను మనవి చేస్తున్నాను. They have gone back on the promise made by the Government regarding issuing new cards by eliminating all these existing ration cards. అనే మాట ఉంది. ఎలక్షన్స్ వస్తున్నాయి కనుక కొంత వెనక్కి పోయి ఉండవచ్చు. నేను కాదనడం లేదు. దీనికి సంబంధించినంత వరకు...

(అధికార పార్టీనుండి అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– వరల్డ్ బ్యాంక్ వారు అమాయకులా, ఎలక్షన్స్ అయిపోగానే తీసివేస్తాము అంటే నమ్మడానికి? ఎలక్షన్స్ ముందు అంటే నమ్మరు కానీ తరువాత తీసివేస్తాము అంటే నమ్ముతారు? వారు ప్రపంచమంతా లోన్స్ ఇస్తున్నారు. ఎట్లా మాట్లాడతారండీ? ప్రపంచ బ్యాంక్‌ని అంత అండర్ ఎస్టిమేట్ చేస్తున్నారు. ఎలక్షన్స్ తరువాత మేము పవర్ మొత్తం కార్డ్స్ తీసివేస్తాము, కరెంటు ఛార్జెస్ పెంచుతాము, మొత్తం ప్రాయివేటైజ్ చేస్తాము అంటే వారు నమ్ముతారూ? అది కాంగ్రెస్ వారు నమ్ముతున్నారు. అంత అమాయకులను చేస్తున్నారు ప్రపంచ బ్యాంక్ వారిని.

శ్రీ గాదె వెంకట రెడ్డి:– నేను చదివిన దానిలో తప్పు ఉందా? ఏమయినా తప్పు ఉంటే చెప్పండి. కార్డ్స్ తీసివేస్తామన్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఒక లాజిక్ ప్రకారం, డాక్యుమెంట్స్, అగ్రిమెంట్ ప్రకారం వెళ్తాము. దీనిలో ఏముందనేది మాట్లాడవచ్చు

శ్రీ గాదె వెంకట రెడ్డి:– నేను చదువుతున్నాను కదా? దీనిలో ఉన్న విషయాలే చదువుతున్నాను. క్రొత్తగా ఏమీ పోవడం లేదు. మీరు అగ్రిమెంట్ ఎంటర్ అయిన దానిని బట్టిపోతాము. దానికి మించి పోను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అందరి మెంబర్స్ వద్ద కూడా కాపీస్ ఉన్నాయి. ఏ పేజ్ ఏ లైన్ అనేది వారు చెబితే ఫాలో అవుతాము.

శ్రీ గాదె వెంకట రెడ్డి:– దీనిలో ఉంది. కాదంటే ఎట్లా?

శ్రీ జక్కా వెంకయ్య:– పేజ్ నెం.27, ఎ.పి.ఇ.ఆర్.పి.

శ్రీ పి. అశోకగజపతి రాజు:– అప్రైజల్ డాక్యుమెంట్, ప్రాజెక్ట్ అగ్రిమెంట్ అనేవి రెండు అంశాలు. ప్రాజెక్ట్ అగ్రిమెంట ఒకటి. లోన్ ఎట్లా అగ్రీ అయినారు, కండిషన్స్ ఏమిటి అనేవి ఉంటాయి. దీనిలో చెప్పండి.

శ్రీ పాటూరు రామయ్య:– చీటికిమాటికి ముఖ్యమంత్రిగారు లేస్తారు, అశోక్‌గజపతి రాజుగారు లేస్తారు. ఎట్లా?

శ్రీ పి. అశోక గజపతి రాజు:– చీటికి మాటికి కాదు. మన ఇష్టం వచ్చిన కండిషన్స్ అంటే ఎవరు ఒప్పుకుంటారు? ప్రతిపక్షాలు తమ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలు ఏమనుకుంటారు?

శ్రీ వి. జనార్థన్‌రెడ్డి:- వారిని వ్యాసి ఇవ్వమనండి, మేం ఎం మాట్లాడాలో.

శ్రీ పి. అశోకగజపతి రాజు:- మేము వ్యాసి ఇవ్వము. వారి సెక్రెటరీనీ కాదు. మేము వ్యాయడం, వారు వ్యాయడం కాదు. ప్రజలను మిస్‌లీడ్ చేయ్యడం మంచిది కాదు. ప్యాకెక్ట్ అగ్రిమెంట్, లోన్ అగ్రిమెంట్లలో కానీ నచ్చనివి ఉంటే ఈ కారణాల వల్ల నచ్చలేదు అని చెప్పమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వెంకటరెడ్డిగారు కంప్లీట్ చెయ్యండి. 25 మినిట్స్ అయింది.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- మధ్య మధ్యలో ఇంటరప్ట్ చేస్తుంటే ఎట్లా? రిప్లయ్‌లో చెప్పమనండి.

శ్రీ గాదె వెంకట రెడ్డి:- అధ్యక్షా, క్షీం చెప్పి అనడం పద్ధతి కాదు. క్రొత్త విషయాలు చెప్పేటపుడు, అనుమానించడం అని కాదు కానీ ఈ కండిషన్స్ ప్రకారం గవర్నమెంట్ ఇంటెన్షన్ ఏమిటి? ఒ.కె. మేము ఒప్పుకుంటాము. దీనిలో క్లియర్‌గా ఉందా, లేదా చెప్పమనండి. To improve targetting of beneficiaries of rice subsidy by eliminating bogus cards by January, 1999. That is there.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- బోగస్ కార్డ్స్ తీసివేయాలని అందరూ చెబుతున్నారు. మీరు కూడా చెబుతున్నారు.

శ్రీ గాదె వెంకట రెడ్డి:- సర్, నన్ను డిస్టర్బ్ చేస్తే ఎట్లాగండి? న్యూ కార్డ్స్‌ను ప్రవేశ పెట్టాలని గవర్నమెంట్ డిస్మెడ్ చేసింది. పేపర్లలో వచ్చింది. దానిని ఆపారు. కాదనడం లేదు. బోగస్ కార్డ్స్ పేరుతో తీసివేయడం అంటే ఫ్యామిలీస్ లెక్క వేస్తే 72 శాతం వైట్ కార్డ్స్ ఉన్నాయి. వరల్డ్ బ్యాంక్ వారు అన్నారు. 30 శాతం కార్డ్స్ రెడ్యూస్ చెయ్యాలని అన్నారు You don't agree for it. But you have accepted to reduce it to 55% in the name of eliminating bogus cards.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, నేను అగ్రీఅయినానని. వారు పిట్‌నెష్ క్రింద సంతకం పెట్టినట్లు మాట్లాడుతున్నారు. There is a document. You talk on the document. Government is a continuous process, Dont forget about it.

అయితే- మీరు ఒప్పుకున్నారు- ఇద్దరూ మాట్లాడుకున్నారు, ఏదో జరిగింది అనేది కాదు- ఆపాదించడం కరెక్ట్ కాదు- అందుకే అగ్రిమెంట్ కాపీస్ ఇచ్చాము- దానిని బేస్ చేసుకుని చెప్పండి- మీనింగ్‌లో విభేదాలా తప్పు ఉంటే ఎక్స్‌పర్ట్‌ని పిలిచి డిస్కస్ చేద్దాము.

శ్రీ గాదె వెంకట రెడ్డి:- అవన్నీ మేము స్టడీ చేశాను- 2-9-98న ప్రెస్ రిలీజ్ ఇచ్చాను- నోట్ తయారు చేశాము- Keeping in view the documents which you are having I have prepared a Note and I have released on 2.9.1998. I am telling you. నేను మనవి చేస్తున్నాను- డిస్టెబేస్డ్ చెప్పమనండి మాకు అభ్యంతరం లేదు- ఈ విధంగా రేషన్ కార్డ్ పద్ధతి ఉంది- మూడవ యాస్‌పెక్ట్ ఉంది- Act 2/94 in so far as Services are concerned. As per Act 2/94 you cannot recruit fresh candidates. I am not disputing that fact. మీరేమంటున్నారు, 1-9 శాతం అగ్రిమెంట్ అయిన నాటినుంచి అని ఉంది- అగ్రిమెంట్ ఎంటర్ అయిన నాటి నుంచి 1-9 శాతం సర్వీసెస్ 2003 సంవత్సరం లోపల తగ్గించాలి అనే కండిషన్ ఉంది- కాదా చెప్పండి- వారు అంగీకరించకపోవచ్చు- ఆ కండిషన్ ఉందా లేదా చెప్పమనండి- It is almost all accepted by you. That is what I feel. అందువల్ల మరొకటి మనవి చేస్తున్నాను- This is another condition which is imposed by the World Bank which you have accepted. మరొకటి కూడా దీనిలో ఉంది- ప్రయిమరీ ఎడ్యుకేషన్ కానీ హెల్త్ పాయింట్ ఆఫ్ వ్యూ అవ్వారు- We are spending very very little amount on this primary education and health. 2002 నాటికి పెంచాలని ఒక కండిషన్ ఉంది- దీనికి ఏం చేస్తున్నారు? ప్రయిమరీ ఎడ్యుకేషన్ పేరుతో ఉంది- ఈ పేరుతో రాష్ట్రంలో 5 జిల్లాలలో డి-పి-ఇ-పి- ప్రోగ్రాం క్రింద ఉంది- 14 జిల్లాలకు ఎక్స్‌టెండ్ చెయ్యాలని, స్కూల్ బిల్డింగ్స్ కట్టాలని నిర్ణయం చేశారు- దీని క్రింద స్కూల్ బిల్డింగ్ నిర్మాణానికి రు- 1 లక్ష కావాలి- ఎడ్యుకేషన్ కమిటీలో పెట్టాలి- రు- 1 లక్షలో 15 శాతం కమిటీ కట్టాలి- అంటే 15 వేలు కట్టాలి- రు- 85 వేలు ప్రభుత్వానిది- పీపుల్స్ పార్టిసిపేషన్, కంట్రిబ్యూషన్ అనేది మరొక ముఖ్యమైన పాయింట్- ఇది మంచి కండిషన్ కాదు- పీపుల్స్ కంట్రిబ్యూషన్ పేరుతో వర్క్స్ ఎగ్జిక్యూట్ చెయ్యడాన్ని ఇంతవరకూ చరిత్రలో ఎప్పుడూ జరగలేదు- హెల్త్‌కి సంబంధించి సజెస్ట్ చేశారు- ఎక్స్‌పెండిచర్ చాలా తక్కువ ఉంది, పెంచాలి అంటే పీపుల్స్ పార్టిసిపేషన్ పేరుతో, యూజర్స్ ఛార్జెస్ కలెక్ట్ చెయ్యాలని చెప్పారు- But they have gone back. అసెంబ్లీలో గొడవ జరిగితే ఊరుకున్నారు- వెట్ కార్డ్స్‌కి సంబంధించి యూజర్స్ ఛార్జెస్ కలెక్ట్ చెయ్యము అన్నారు- హెల్త్ పాయింట్ ఆఫ్ వ్యూలో కొంత యూజర్స్ ఛార్జెస్ కలెక్ట్ చెయ్యాలని, పీపుల్స్ పార్టిసిపేషన్ పేరుతో This is another item which they laid down some conditions.

2.00 ఇరిగేషన్ సెక్టార్‌లో వాటర్ యూజర్స్ అసోసియేషన్లను ఫార్మ్ చేసారు- వాటర్ మ- యూజర్స్ అసోసియేషన్లను ఫార్మ్ చేసిన తరువాత మొత్తం మెయిన్‌టెనెన్స్ కాస్ట్ చాలా తక్కువగా వుందనే పాయింట్ మీద 15 per cent total cost for repairs to canals, 15 per cent షేర్స్ రూపంలో చెల్లించాలి, మెయింటెనెన్స్ కాస్ట్ ఏదైతే వుందో, అది 90 శాతానికి పెరగాలి- 90 శాతానికి పెరిగిన తరువాత కెనాల్స్ రిపేర్స్ మెయిన్‌టెనెన్స్ వాటర్ యూజర్స్ అసోసియేషన్ వారు భరించాలనే కండిషన్‌ను పెట్టారు- This is another way of tax. This is another way of contribution from public. The entire cost has to be borne by the Members of the Ayacut. ఇది కూడా వుండవచ్చు మనమే చేస్తున్నాము- తరువాత What they have suggested is Capital Expenditure which we welcome it. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ చాలా తక్కువగా వుంది; which we welcome తక్కువగా వున్న క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ మనం పెంచాలి అనే అభిప్రాయాన్ని కూడా సజెస్ట్ చేయడం జరిగింది- అది కూడా చెబుతున్నాను- Government of Ardhra Pradesh accepted it. Under Loans and Advancess to increase the Capital out lays - Capital Expenditure including from 1.1% of GSDP in 1998 to at least 2.2% by 2001 and maintain that level thereafter. This is also another condition. That's why what I say is that this is good. I am appreciating it. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పెరగాలి, రాష్ట్రం చొక్క వంటది, ఆదాయం పెరగాలి అనేదానిలో We are not disputing about that. ఇందులో ఒక విషయం చెబుతాను- నేను ఇందులో వున్నవి చెబుతున్నాను, లేనివి చెబుతున్నాను- వున్నవాటిని మీరు యాక్సెప్ట్ చేసి, లేనివాటికి వక్రభాష్యం చెబితే కష్టం- ఈ కార్పొరేషన్స్ విషయంలో 39 Public Sector Undertakings are there in the State. కార్పొరేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ 29 వున్నాయి- In the name of Enterprises Reform which would finance the cost of Rs. 700.00 crores. As part of ongoing reforms towards enterprises, you want to privatise them. వీటిలో నడుస్తున్నాయి కాబట్టి మొత్తం ప్రైవేటు వాడికి ఇచ్చేద్దామని అంటున్నారు- ఇంతకు ముందు 3,000, 4,000 కోట్ల రూపాయలు ఎస్-ఎఫ్-పి-లో పెట్టాము- దానిని ఇప్పుడు అమ్మాలనీ అనుకుంటున్నాము- ఎందుకయ్యా అంటే వీటిలో ఎంతో మంది కాబట్టి- రు- 1380-00 కోట్లు నష్టం వచ్చిందని అన్నారు, రేపు అప్రాప్రియేషన్ బిల్లులో మేము చెబుతాము- నష్టం వస్తోంది కాబట్టి ప్రైవేట్‌కి చేయాలి- ప్రైవేట్‌కి చేయాలి కాబట్టి అమ్మెయ్యాలి మనం భరుంచెబ్దానికి, తక్కువ ధరలకు అమ్మేదానికి చాలా తేడా వుంటుంది-

తరువాత కొందరుకు కూడా ఒప్పుకున్నారు- నేను మనవి చేస్తున్నాను- రాష్ట్రంలో స్పిన్నింగ్‌మిల్స్ 11 వుంటే, 3 మిల్లులను కంటిన్యూ చేయరాదనుకున్నారు- పరుమారు, వీరాల, చీలకలూరిపేటలలో వున్న మిల్లులు కంటిన్యూ అయితే, ఇప్పటికి 6 మిల్లులను అమ్మెయ్యడానికి డిసైడ్ చేసారు- నంద్యాల, రాజమండ్రి, నెల్లూరు, ఆదిలాబాదు,

నిజామాబాదు స్పిన్నింగు మిల్లులను క్లోజ్ చేయడానికి నిర్ణయించారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ వుంది. ఆ డిబెంచర్స్‌లోకి పోతే కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలను క్లోజ్ చేయడానికి డిసైడ్ చేసారు. ఎందుకంటే నష్టాలలో నడుస్తున్నాయి కాబట్టి మూసివేయాలని కండిషన్ పెట్టారా లేదా అనేది చెప్పండి. 12 కార్పొరేషన్లను ఈ సంవత్సరమే క్లోజ్‌చేస్తామని మీరు అంగీకరించారా లేదా అనేది చెప్పండి. అది మీ లెటర్‌లోనే వుంది. మీ లెటర్ ఒకసారి మాసుకోండి. మీరు వ్రాసిన లెటర్‌లో ఈ కార్యక్రమం అంతావుంది. మీ లెటర్‌లో ఏవైతే స్టెప్స్ మీరు తీసుకున్నారో, వాటిని మెన్షన్ చేయడం జరిగింది. 14 మే, 1998 నాడు నేను ఈ స్టెప్స్ తీసుకున్నాను, మీరు అప్రైజల్ రిపోర్టు పంపించిన దానికి మేము ఈ చర్యలు తీసుకున్నామని లెటర్‌వ్రాసి జనవరి 25వ తేదీనాడు అగ్రిమెంట్ ఎంటర్ అయ్యారు. ఇవి మీ లెటర్‌లో వున్న విషయాలే. కొత్తగా చెప్పినవి అనుకోకండి. వారు వ్రాసినదానికే నేను చెబుతున్నాను. మీరు అంగీకరించండని లెటర్‌లో వ్రాసారు అనే మాటను మనవి చేస్తున్నాను. 39, 40 పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్ పోతున్నాయి; 29 కోపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్‌నుక్లోజ్ చేయాలి, ప్రైవేటైజ్ చేయాలని డిసైడ్ చేసుకున్నారు. వందలాది, వేలాది కార్మికుల పరిస్థితి ఏమిటి?

ఒక సంస్థ నష్టాలలోకి వచ్చినపుడు దానిని ఏ విధంగా తెరిపించాలి అనేది ఆలోచించాలి. ఒక ఎగ్జాంపుల్ చెబుతాను. సాంబశివరావుగారు మీ పి.ఎస్.గా వున్నారు. అంతకు ముందు చీరాల మిల్లు దొర్భాగ్యమైన పరిస్థితులలో వుంది. వారిని దానికి స్పెషల ఆఫీసర్‌గా వేస్తే, ఒకటిన్నర సంవత్సరాలలో లాభాలలోకి వచ్చింది. నష్టాలలో వున్న ఒక సంస్థను ఏ విధంగా బాగుచేయాలనే ఆలోచన చేయకుండా దానిని అమ్మేద్దామా లేకపోతే ప్రైవేటైజ్ చేద్దాము, వి.ఆర్.ఎస్. పెట్టి ఎంప్లాయీస్‌ను వెళ్లిపొమ్మందాము అని అంటే, వారు బజారు పాలవుతారు. This is also another condition that has been imposed by the World Bank. అనే మాట మనవి చేస్తున్నాను. ఇంక ఎలక్ట్రికల్ రిఫార్మ్స్ గురించి మాసినట్లయితే, రు. 3,600.00 కోట్లు లోన్ తీసుకొస్తున్నారు. దానికి తగినవిధంగా చట్టం పాస్ చేసినట్లు వరల్డ్ బ్యాంకుకు వ్రాసిన లెటర్ చెప్పారు. వాటర్ యూజర్స్ అసోసియేషన్‌కు కూడా ఒక చట్టం పాస్ చేశాము, మీరు అంగీకరించండని చెప్పారు. ఈ టాక్స్ రిఫార్మ్స్ తీసుకొచ్చారు, అంగీకరించమని అడిగారు. This is the letter of the Chief Minister. I am not speaking anything against that అయ్యా, మీరు చెప్పిన ప్రకారం ఈ విధంగా మేము చేసాము, మీరు ఈ వరల్డ్ బ్యాంక్ అగ్రిమెంట్‌కు అంగీకరించండని వ్రాసారా లేదా చెప్పండి 14 మే, 1998 నాడు మీరు వ్రాసిన లెటర్ ఒకసారి చదువుకోండి. ఇది మీకు తెలీయకుండా జరిగింది కాదు. ఒకసారి జ్ఞాపకం చేసుకోండి, దాని విషయాలను చెప్పవలసిన బాధ్యత వుంది. వారు ఏవైతే కండిషన్లు పెట్టారో, ఆ పద్ధతులలో మీరు రీ ఆర్గనైజ్ చేపారు. ఆ పద్ధతులలో చేయడానికి అంగీకరించారని తమ దృష్టికి తీసుకు రాదలుచుకున్నాను.

రోడ్స్ మెయిన్టెనెన్స్ వుంది. మీరు విజన్ 2020 అంటున్నారు. నేను అంటున్నాను, విజన్ 2020 వచ్చేసరికి రోడ్లు, ట్రాన్స్పోర్టు, టెలికాం వగైరాలు అన్నీ ప్రైవేటైజ్ చేయాలి. రోడ్స్ సెక్టారీల్లో బి.ఓ.టి. సిస్టమ్ పెట్టి, ప్రైవేటుపరం చేయాలని ఆలోచిస్తున్నారు. మొత్తం ప్రైవేటుపరం చేయడం ఒకటే పరిష్కారం కాదు అని నేను మనవి చేయదలచుకున్నాను. ప్రైవేటైజ్ చేసి కార్మికులను బజారుపాలు చేయడం మంచిది కాదు. A mixed economy is our policy. అని మనవి చేస్తున్నాను. ఒకప్రక్క పబ్లిక్ సెక్టార్ వుండాలి, మరొక ప్రక్క ప్రైవేటు సెక్టార్ వుండాలి. కాంపిటీషన్ వుంటే కాని ఈ దేశం యొక్క, రాష్ట్రం యొక్క ఎకానమీ బాగుపడదు. కోపరేటివ్ సెక్టార్, పబ్లిక్ సెక్టార్‌లో వున్న కార్పోరేషన్లను అమ్మిన తరువాత పబ్లిక్ సెక్టార్ వుండవలసిన అవసరం ఎక్కడుంది? ఇవన్నీ మీరు అంగీకరించిన షరతులతో కూడిన అగ్రిమెంట్ అనేమాట మనవి చేస్తున్నాను. ఇంకొక విషయం ముఖ్యమంత్రిగారు బాధపడను అంటే చెబుతాను. Why they are praising that you are the first Chief Minister in the entire Country. You have accepted reforms as per their suggestions. అమెరికా వంటి క్యాపిటలిస్ట్ కంట్రీస్ ఏమైతే వున్నాయో అవన్నీ కూడా చంద్రబాబునాయుడుగారిని బెస్ట్ బేస్ మినిస్టర్ అని, బెస్ట్ రిఫార్మిస్ట్ అని, డ్రీమ్ క్యాబినేట్ మెంబర్ అని అన్నారు. Don't take it personally.

శ్రీ ఎస్. చంద్రబాబు నాయుడు:- కమ్యూనిస్ట్ పార్టీలు రిఫార్మ్స్‌కు పోవడం లేదు. కాంగ్రెస్ పార్టీ స్టాండ్ ఈ పాయింట్ మీద ఏమిటీ? రిఫార్మ్స్ కావాలనుకుంటున్నారా వద్దా అని అడుగుతున్నాను, క్లియర్‌గా చెప్పండి. మేము అధికారంలో లేము కాబట్టి రిఫార్మ్స్ మానేస్తామని అంటారా? కమ్యూనిస్టులు చాలా క్లియర్. దాని గురించి ఎవరికీ బాధలేదు. రిఫార్మ్స్ వల్ల కొన్ని ఇబ్బందులు ఉన్నాయి కాబట్టి వద్దని అంటున్నారు. అవి వేరే మాట్లాడుకుందాము. కాంగ్రెస్ పార్టీ స్టాండ్ ఏమిటో చెబితే, We will he very happy for that. మా పార్టీ సిద్ధాంతం నేను క్లియర్‌గా చెబుతాను. We are for the mixed economy in the Country? మాది మిక్స్డ్ ఎకానమీ కావాలని పంచమడిలో సోనియాగాంధీ నాయకత్వం క్రింద తీర్మానం చేసారు. ఇక రెండో విషయం ఏమిటంటే, In the name of liberalisation we are not for exploitation. Liberalisation should be meant for poorer sections. That is our policy stand. ఈదువల్ల మేము చెప్పేది, దేశం యొక్క సంపద పెంచడానికి రు. 5,000 కోట్లో, 10,000 కోట్లో ఫారిన్ ఇన్‌వెస్ట్‌మెంట్ తేవడం ఏదైతే వుందో, We welcome it. But not in all aspects.

2.10 మ. చిన్న చిన్న కార్పోరేషన్స్‌ని తేసేసి ప్రయివేటుపరం చేయడమన్నది మా పాలసీకాదు. మా పాలసీ of Liberalisation only to this extent and not full liberalisation. This is the policy of my part.

I am telling you. You may accept it or may not accept it. అసెంబ్లీ మెంబర్స్, లా అండ్ ఆర్డర్, పోలీసు శాఖ, జుడీషియరీ, సాంఘిక సంక్షేమ శాఖ తతిమా నాలుగైదు శాఖలు తప్పితే విజన్ 2020 పేరుతో దేశం మొత్తాన్ని అమెరికా ఎకానమీలో ఏడ్చితే ఉందో ఆ పద్ధతిలో పెట్టాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఎవరికీ అర్థం కాకూడదన్న చందంలో పెద్దపెద్ద వాక్యాలు వాడారు. రాష్ట్ర సంపదనంతా ప్రయివేటు వారి చేతుల్లో పెడుతున్నారు. There should be general control. దేశంలో పేద ప్రజానీకం ఎక్కువగా ఉన్నారు. పేదప్రజానీకం దోచుకు తింటున్నారంటే ఈ లిబరలైజేషన్ పాలసీ ఈజ్ నాట్ గుడ్ అనే మాట మనవి చేస్తున్నాను. మీ క్యాబినెట్‌ని 'డిఫికల్ట్ అనే పెద్ద రిఫామిస్ట్ అని మిమ్మల్ని పెయిడ్ చేస్తున్నారు. బిజినెస్ పీపుల్ కూడా మీకు బెస్ట్ అవార్డ్ ఇస్తున్నారు. మీరు ఈ రాష్ట్రములో ప్రయివేటు వారిని తీసుకువచ్చి పెట్టాలని అనుకొంటున్నారు. మీకు అవార్డులు వచ్చినందుకు మాకు బాధలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గమనించాల్సి ఉంది. మన ఇంట్రస్ట్‌ని రాకుండా పెట్టే పద్ధతిలో ఉన్నారు. ఎడ్యుకేషన్ సెక్టారులో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గ్రాంటుగా ఇవ్వడానికి ఒప్పుకొందని కోట్ల రూపాయలు పెట్టారు అంగన్‌వాడి సెంటర్స్ కిచెన్ సెంటర్స్ పెట్టారు పిల్లలకు పాలు రూపాయలు పెట్టారు. అంగన్ వాడీ సెంటర్స్, కిచెన్ సెంటర్స్ పెట్టారు. పిల్లలకు పాలు గుడ్లు ఇస్తారు. లెక్కలో మాస్తే బాగానే ఉంటాయి కానీ అవి అక్కడ జరుగవు. ఆయా సెంటర్ల వారు కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రాంట్స్‌ని పైరవీలు చేసి తెచ్చుకు వచ్చే వారు ఉన్నారు. అంగన్‌వాడీల్లో ఉప్మా, పాల పేరుతో చేస్తుంటారు. పౌష్టికాహారం పెరుతో ఐ.సి.ఎస్. ప్రాజక్టని చెప్పి తీసారు I can say definitely that this is unproductive. అని చెప్పక తప్పవు. 1994లో తప్పు పొజీషన్ ఎట్లా వుండె నేడు ఎట్లా ఉందన్నది ఆలోచిస్తే అప్పుడు 11వేల కోట్ల రూపాయలు ఉంటే నేడు అది 20 వేల కోట్ల రూపాయలకు పెరిగింది. ప్రొడక్టివ్, అన్ ప్రొడక్టివ్ అనే విచక్షణ లేకుండా తీసుకు వస్తున్నాము. రాష్ట్ర సంపదను పెంచుతామని చెప్పి, పేద ప్రజానీకానికి ఉపయోగపడే విధంగా కండిషన్స్ పెట్టి బ్యాంకు లోన్స్ తీసుకొన్నారు. It is not in the interests of the State. You have mortgaged the interests of the State. అని చెప్పక తప్పదు. ఇటువంటివి దృష్టిలోపెట్టుకుని వరల్డ్ బ్యాంకుతో అగ్రిమెంట్‌కి వచ్చి ఫ్యూచర్ జనరేషన్స్ వారు ఒక్కొక్కరు ఎంత భరించాల్సి వస్తుందో అది భరించాల్సి వస్తుంది. ట్యాక్స్‌కి సంబంధించినంతవరకు we have reached the maximum stage. ఇంకా ట్యాక్సులు వేస్తే ప్రజలు ఊరుకోరు. అప్పు తీర్చాలంటే ఇంట్రస్ట్ క్యాలుక్లేట్ చేసుకోండి. చాలా కష్టమౌతుంది. అందువల్ల ఈ World Bank conditions are detrimental to the interests of the State and not for the welfare of the State. They have mortigaged the interests of the State to the World Bank. With this I will conclude.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– అధ్యక్షా, చివరకు ఏ అంశమ్మైతే దాలాకాలం నుండి చర్చించాలని అనుకొంటున్నామో అది చర్చకు వచ్చింది సంతోషం. మేము 'డాక్యుమెంట్

కావాలని అడుగుతున్నాము. మీరు ఇంటర్‌నెట్‌లో ఉన్నాయనీ, లైబ్రరీకి వెళ్లి చూసుకోండని చెప్పిన ప్రభుత్వం అల్టిమేట్‌లీ హౌజ్ ప్రాపర్టీ చేసినందుకు సంతోషం.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఆ విధంగా మాట్లాడడం సమంజసం కాదు. ఏద్నెతే రహస్యమ్మైన డాక్యుమెంట్ అన్నారో అది రహస్యం కాదు. ఇది ఇంటర్నెట్‌లో పెట్టారని చెప్పాను. ఇంటర్నెట్‌లో ఉంది తెచ్చుకోమన్నారనే విధంగా మామూలు వారు మాట్లాడితే బాధపడను కానీ మీ లాంటివారు మాట్లాడితే మాత్రం Go and verify records. It is on record.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- మీరు రికార్డులు చూసి చెప్పండి. నేను తప్పుంటే క్షమాపణ అడుగుతాను.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను ఏమన్నానంటే రామయ్యగారు ఇచ్చిన డాక్యుమెంట్స్ రహస్యమ్మైనవి కాదు ఇంటర్నెట్‌లో ఉన్నాయనీ, ఇంటర్నెట్‌లో చూడండని చెప్పాను. మీకు కావాలంటే ఇస్తామని కూడా చెప్పాను. డాక్యుమెంట్స్ రహస్యమ్మైనవని ఇంటర్‌నెట్‌కు వెళ్లి తెచ్చుకోండని అనలేదు.

(అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగార్ని నేను ఏమీ అనడం లేదు. లాస్ట్‌టైం డిస్కషన్ జరిగినప్పుడు They are on record. I am also on record. ఒకవేళ షోరపాటు జరగతే నేను క్షమాపణ అడుగుతాను. నాకు అగౌరవం కాదు. గతంలో డిస్కషన్ జరిగినప్పుడు కావాలంటే ఇంటర్నెట్‌లో ఉందనీ, లైబ్రరీకి వెళ్లి చూడండని You have gone on record. ష్రీద్దున కూడా ఈ డాక్యుమెంట్స్ గురించి అడుగుతుంటే Is it possible for any Government to place? అన్నారు. మీరు రికార్డులు చూడండి.

శ్రీ పి. అశోక గజపతి రాజు:- పువ్వాడ నాగేశ్వరరావు గారు నేను చెప్పిన మాట వాస్తవం. మీరు సీక్రెట్ డాక్యుమెంట్స్ అంటే పబ్లిక్ డాక్యుమెంట్స్ అన్నాను. మన ఇంటరినెట్‌లో ఉన్నాయని, లైబ్రరికెళ్లి చూడండని నేను చెప్పాను. It came in the context of being claimed as a secrete document. I am saying that it is a public document.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- అంత పబ్లిక్ డాక్యుమెంట్ అయిన దానిని పదేపదే ఈ శాసనసభలో అనేక పక్షాలు అడిగినా పెట్టడానికి ఇష్టపడలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పెట్టారు కదండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– ఎప్పుడు పెట్టారంటే మా గొంతులు అరిచీ అరిచీ పోయిన తరువాత. అల్టిమేట్‌గా డాక్యుమెంట్స్ సభలో పెట్టినందుకు సంతోషం. కాంగ్రెస్ సంగతి వారిని అడుగుతాను. కమ్యూనిస్టులు ఎలాగూ మారరు. ప్రతిదానికి వ్యతిరేకం I can understand them.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– నిమిష నిమిషానికి మార్చేస్తున్నారు. కమ్యూనిస్టులు రిథింకి లేరు. వారికి క్లియర్‌కట్ అయిడియా లేదు. కాంగ్రెస్ పార్టీ ఫిలాసఫీ చెప్పాను. కానీ కమ్యూనిస్టులు మారరని చెప్పలేదు. 5 నిముషాలకు, 5 నిముషాలకు మీరు స్లిప్ అయిపోతున్నారు. స్టెబిలిటీ కావాలి. లేకపోతే ప్రమాదము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– అధ్యక్షా,

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, సంతోషకరమైన విషయం ఏమంటే బర్ధన్‌గారూ సూర్జిత్‌గారూ మేము చంద్రబాబునాయుడుతో సంబంధాలు కట్ చేసుకొన్నామని చెప్పడం మాత్రం నిజం.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– గాదె వెంకటరెడ్డిగారు మీరు దానికి సంతోషమే గానీ నిమిష నిముషానికి మీలాగా అవకాశవాదం మాత్రం చేయడంలేదు. దానికి మాకు సంతోషం.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అవకాశవాద రాజకీయం మీది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– గతంలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు చేప్పటప్పుడు ముఖ్యమంత్రిగారు ఇంట్రావెన్షనిస్టో చెప్పారు. వేస్ట్ బెంగాల్‌లో ఈ సంస్కరణలకు వెళుతున్నారు. ప్రపంచ బ్యాంకు లోన్స్‌తీసుకు వచ్చారు. వెస్ట్ బెంగాల్‌లో ఏ కండిషన్స్ ఉంటే అవి ఆమోదిద్దాము. అవసరమైతే డిలిగేషన్‌ని కేడా పంపిద్దామని చెప్పారు. నేను ఆ సందర్భంలో ఒక సవాలులాంటిదే చేశాను. వెస్ట్‌బెంగాల్‌లో ఇటువంటి కండిషన్స్ ఇంపోజ్‌చేసి లోన్స్ తీసుకురాలేదు. ఒకవేళ ఇటువంటి పరిస్థితి ఉంటే నా శాసన సభ్యత్వానికి రాజీనామా చేస్తానని చెప్పాను. మారగ్గర వెస్ట్‌బెంగాల్‌కి సంబంధించినవి కూడా తెప్పించాము. వెస్ట్ బెంగాల్‌లో కూడా ఒకానొక దశలో వరల్డ్‌బ్యాంకు లోన్స్ వద్దని చెప్పాము. మేము మారాము. పెండింగ్ ప్రాజెక్టుల కోసం వరల్డ్ బ్యాంకు లోన్స్ తీసుకురండని చెప్పాము. ప్రయివేటు ఇన్‌వెస్ట్‌మెంట్ అయినా ఫరవాలేదన్నాము. మేము ఏ విషయంలో మారలేదంటే మనం తెచ్చే అప్పులు ఈ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు కాపాడడానికి ఉపయోగపడాలనీ, రాష్ట్రంపై ఆర్థిక భారం కాకూడదని, అల్టిమేట్‌గా ప్రపంచబ్యాంక్ యొక్క డెట్ ట్రాప్‌లో పడకూడదనే అభిప్రాయంలో సలహాలు ఇస్తున్నాము.

2-20 మ. ఇప్పుడు ఏ దశకు చేరామండీ? అధ్యక్షా, వెస్ట్ బెంగాల్ గురించి చెప్పావండీ? అందులో 1997-98, 1998-99 సంవత్సరాలకు వారు 38 కోట్ల రూపాయలు ప్రపంచబ్యాంకు నుండి అప్పు తెచ్చారు- అదీ 2 శాతం ప్లాన్ బడ్జెట్ నుంచి- మరి మీరు ఎంత తెచ్చారు? ఎంత శాతం యిస్తున్నారు అన్నది కొద్దిగా ఆలోచన చేయాలసి కోరుతున్నాను- వెస్ట్ బెంగాల్‌లో మూడు ప్రాజెక్టుల కోసం ప్రపంచ బ్యాంకు నుండి అప్పు తెచ్చారు- ఒకటి స్టేట్ హెల్త్ డెవలప్‌మెంట్ కోసం, సంతోషం- ప్రైమరీ హెల్త్, ప్రైమరీ ఎడ్యుకేషన్, ఇర్వాశ నదీజలాలను ఉపయోగించుకోవడం కోసం మీరు ఏమి చేసినా, అప్పుచేసినా మేము అడ్డంకులు సృష్టించలేదు- వెస్ట్‌బెంగాల్‌లో హెల్త్ సిస్టం కోసం, టెక్నికల్ ఎడ్యుకేషన్ కోసం టోటల్‌గా 6 ఏళ్లలో 700 కోట్ల రూపాయలకు అగ్రిమెంట్ అయింది- టెక్నికల్ ఎడ్యుకేషన్ కోసం 113 కోట్ల రూపాయలు అగ్రిమెంట్ అయ్యారు- పైషకల్పర్ కోసం 65 కోట్ల రూపాయలు అగ్రిమెంట్ అయ్యారు- ఇది ఈ వేళకువరకు మాకు వున్న సమాచారం- మీ వద్ద ఏదైనా అదనపు సమాచారం వుంటే నుళ్లి అడిగి తెలుసుకుంటాము- మీరు ముందు యిచ్చిన వివరణం దృష్టిలో పెట్టుకుని 6 అంశాలను గూర్చి అప్పుతేవడానికి మీరు అంగీకరిస్తున్నారు- రోడ్ల మెయింటేనెన్స్ చేయడంలో మీరు అప్పు తెచ్చారు- Primary Education, yes, I am accepting it, integrated child development services, nothing wrong, primary health nothing wrong.

(Interruptions)

But the conditions are not good.

(Interruptions)

That is a different thing. నీకు ఏమీ యిబ్బంది లేదు కదా? మేము మా అభిప్రాయాలను చెపుతున్నాము- పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ రీస్ట్రక్చరింగ్ public enterprises restructuring అనుని పాలసీలో ఈ ప్రాయివేటైజేషన్ అయువకు చాలా అనువుగా వున్న పాలసీగా కనిపిస్తోంది- వెంకటిరెడ్డిగారు యిప్పుడే చెప్పారు- విజన్ 2020 లోకి వచ్చేసరికి ప్రభుత్వం రంగ సంస్థలు మన రాష్ట్రంలో ఏమీ వుంటాయి? ప్రభుత్వం ఏమి నడుపుతోందో లేక దానినుంచి రిలీవ్ అవడానికి ప్రయత్నిస్తుందని చాలా స్పష్టంగా అర్థం అవుతున్నది- నిజంగా ఈ ప్రపంచ బ్యాంకు అప్పుల ద్వారా ఈ రాష్ట్రంలో పేద ప్రజలకు భూమిని పంచే కార్యక్రమం కూడా చేపడితే, అత్యవసరంగా వున్న ప్రజల యొక్క కొనుగోలు శక్తిని పెంచడం కోసం ఈ ప్రపంచ బ్యాంకు అప్పు ఉపయోగపడితే, అలాగే భవిష్యత్తులో రూపాయి విలువ మరింత పడిపోతే, ఇప్పుడే రూపాయి విలువ 43 పైసలకు పడిపోయింది- కనుక భవిష్యత్తులో ఈ భారం మరింత పెరగకుండా జాగ్రత్తగా తీసుకుంటే మనం ఆలోచించవచ్చు- నాకు భయం వేస్తున్నది- ఈ అప్రాయిజల్‌కు మీరు కండిషన్లీగా

ఒప్పుకున్నారని నా అభిప్రాయం కాదు. It is a document and it is before us now. తరువాత దానిని కోట్ చేస్తాము. సార్ బెంగాల్‌లో (వెస్ట్) ఈ రేస్ట్రిక్చరింగ్‌కు అంగీకరించలేదు. మీరంగీకరించారో లేదో తెలియదు. నేను చదివి వినిపిస్తాను కాదంటే కాదనండి. లేకపోతే లేదు. మాకు భయంగా వుంది. General risk possibility అందులో క్రిటికల్ రిస్క్ వున్నాయని కూడా చెప్పారు. అందులో General risk possibility, strong opposition to politically sensitive aspects of reforms - such as more effective targeting of rice subsidy staff rationalisation, privatisation, closure of unviable public enterprises and more effective collection of turn-over tax excessively. This risk is hightened by the Government due to State Assembly elections due by November, 1999 at the latest and in this run up to any election such changes would act as a local point for the Opposition. This is the appraisal, we have given.

శ్రీ ఎన్. వంద్రబాబు నాయుడు:- వాళ్లు ముందుగానే ఊహించి రాశారు. ఎగ్జాక్ట్‌గా వాళ్లు ఊహించినట్లే మీరు చేస్తున్నారు. అంతకు తప్ప మరొకటి చేయడం లేదు. అందువల్ల ఎస్సెన్షియల్ మాస్టే, రాజకీయాలు ఎప్పుడూ ఈ విధంగానే వుంటాయి. డెఫినెట్‌గా అపోజిషన్ పార్టీలు ఎక్స్‌పాయిట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. మీరు వాటర్ ఛార్జెస్ పెంచాము అన్నారు. అప్పుడు కాంగ్రెసు పార్టీ మాత్రమే అనేది. ఇప్పుడు కొత్తగా మీరుకూడా మొదలుపెట్టారు. ఇది వాళ్లు ఎక్స్‌పాయిట్ చేశారు. దానిని ప్రామగండా చేస్తారని వారు రాశారు. మీరు అదే చేయడానికి యిప్పుడు ప్రయత్నం చేస్తున్నారు. మేము కూడా ప్రజలకు ఏమీ చేశామన్నది చెప్పకుంటే, ప్రజలకు ఇంతవరకు అందుబాటులోకి ఏమి తెచ్చాము. ఎక్కడెక్కడ డబ్బులు ఖర్చు పెట్టాము అన్నది చెప్పడం కాదు. అల్టిమేట్‌గా న్యాయ నిర్ణయం ప్రజలే చేస్తారు. పెంచిన ధరల గూర్చి కాంగ్రెసు వారు చెప్పారు. బియ్యం ధరలు, కరెంటు ధరలు, వాటర్ ఛార్జీలు పెంచామన్నారు. ఈ పెంచిన తరువాతనే రెండు ఎలక్షన్స్ అయినాయి. మళ్ళి ఎలక్షన్స్ అయినాయి. అందులో 25 సీట్లు పెరిగాయి. ప్రజలే తీర్పు యిచ్చారు. ఈ రోజు ఇండియాలో ఏది జరిగిందో? ఏమి జరగబోతోందో వాళ్లు చెప్పారు. కొత్త డైరెక్షన్స్ ప్రకారం మనం పోతున్నాము. రేపు మళ్ళీ ఎలక్షన్స్ వస్తున్నాయి. ప్రజలు అమాయకులుకారు. పార్లమెంటులో మీరు చూస్తే వెస్ట్‌బెంగాల్ తరువాత ఏడ్నెనా పార్టీకి గవర్నమెంట్‌లో ఎక్కువ సీట్లు వచ్చాయంటే అది ఆంధ్రప్రదేశ్ ఒక్కటే. ఒక బి.జె.పి.కే ఎక్కువ సీట్లు వచ్చాయి. అది మరచిపోకూడదు. ఆ విధంగానే యిప్పుడూ వచ్చాయి. యిక ముందుకూడా వస్తాయి. మీకు వచ్చిన దానికన్నా ఎక్కువే వస్తాయి. రేపు ఎలక్షన్స్‌లో అందరూ చూస్తారు. మీరు అక్కడే వుంటారు. మేము యిక్కడే వుంటాము. ఇదో ఈ విధంగా మాట్లాడితే సీట్లు తగ్గిపోతాయని అనుకుంటున్నారేమో. అలాంటి అవకాశం మీకులేదు. ఎవరూ అడ్డుకోలేరు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– నేను అప్రహెన్షన్ గురించి చెప్పాను. వారు ఆ ట్రాప్‌లో పడకూడదని చెప్పడం జరిగింది. వింటే మంచిది, లేకపోతే వారి ఖర్మ. అఫర్మ్ పట్టుకపోతే మంచిది. I am telling only my apprehension. ఇందులో రిస్క్ రేటింగ్ గూర్చి చెప్పారు. అందువల్ల రిస్క్ మినిమం అని సజెస్ట్ చేశారు. The design of the projects has been carefully tied-up to deal with the political realities, the realities in the State. The M.T.R. would be time to allow for a significant review of the programme in the post-election period and for repraissal of Government of A.P.'s commitment to it. ఇది వున్నది కాబట్టి అప్రైజల్ దాంట్లో మేము భయపడుతున్నాము.

శ్రీ ఎన్. వంద్రిబాబునాయుడు:– నాగేశ్వరరావుగారూ అప్రైజల్‌లో ఏమి వుందో అది కాదు, అగ్రిమెంట్‌లో ఏడ్తే వుందో అదే కంటిన్యూ అవుతుంది. అంతే, అదే ఫైనల్. ఇప్పుడు ఇక్కడ 170 డిస్కషనుకు వస్తాయి. వాటిని మనం ఇంప్లిమెంట్ చేస్తున్నామా? అగ్రిమెంట్‌లో మనం ఏమని సంతకం పెట్టామో, అందులో ఏమి వున్నాయో అవే వుంటాయి. ఇది వారు వన్‌సైడ్‌గా రాశారు. మా అసెస్‌మెంట్ మేము క్లియర్‌గా ఏమేమి పెట్టామో అవన్నీ వున్నాయి. మేము 3 అంశాలమీద అగ్రిమెంట్స్ మీద సంతకాలు పెట్టాము. You can refer to it.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– అప్పు ఇచ్చేవాళ్ళు మనగురించి మాస్తారు. వాళ్ళ అండర్‌స్టాండింగ్ గురించి చెపుతున్నాను. మీరు అంగీకరించారని నేను అనడంలేదు. మీరు అంగీకరించినా, అంగీకరించకపోయినా, మీరు చేసిన వాటి గురించి ఎలాగో మేము యిక్కడ కోట్ చేస్తాము. Main conditions. Negotiations were made according to their opinion.కంపేర్ చేద్దాము. Assurances received only after negotiations. Reduce employment in Government services by 1.59%, reduce the salary component. I am reading the letter of the Hon'ble Chief Minister dated May 14, 1998. వారి అభిప్రాయం మాకు భయంగా వుంది. మేము అప్రిహెన్సివ్ గూర్చి చెపుతాము. ఇలా ప్రపంచ బ్యాంకు ప్రపంచ బ్యాంకులో లోన్స్ తీసుకున్న ప్రపంచ దేశాలు అందులో కూరుకుపోయి డెట్ ట్రాప్‌లో పడిన పరిస్థితి వుంది. ఆ కంట్రీలన్నీ చాలా ఇబ్బందికరమైన పరిస్థితులలో వున్నాయి. కనుక దయచేసి తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా మేము చెప్పడం జరుగుతోంది.

2.30 మ. రిడ్యూస్ ది సాలరీస్ ఇవన్నీ ఉంటాయి. ఇక్కడ దాని కోసికి నేను పోవడం లేదు. I will mainly depend upon the Hon'ble Chief Ministers' letter dated 14th may, 1999. ప్రధానంగా కోట్ చేస్తాను. వారు ప్రతిపాదికి

రియాక్ట్ అవుతున్నారు. Sir, again Annex. 13, page 4 of that letter it is mentioned that "we have streamlined the policies and procedures to attract private investment, both domestic and foreign into the State." నేనేమీ దానిలోకి పోవడంలేదు. It is a statement of facts. Further, page 3 of 11 - "Strong measures, including a strict control on hiring were introduced to contain expansion of employment in the State Government." మీ అభిప్రాయం మీకు కావచ్చు. మాకు నిరుద్యోగులకు ఉద్యోగం కావాలని ఈ ప్రభుత్వం మరింత ఆచి ప్రయాణం కావాలని ఈ ప్రభుత్వ ఆలోచనా విధానం ఉట్టిగా పనిలేకుండా కూర్చోబెట్టి జీతాలు ఇవ్వాలని కాని చెప్పడం లేదు. కాని మీ ఆలోచనా విధానంలోనే మొత్తం గవర్నమెంట్ ఎంప్లాయ్‌మెంట్ తగ్గించాలనే ఆలోచన కనిపిస్తున్నది. Fifth paragraph of page 3 of 11 the letter says that 'a broad public enterprise reform programme has been initiated in the past three years covering the state's 39 enterprises and over 40 cooperatives... The working group recommendations, which include privatization of several units, closure of unviable ones, and merger and restructuring of the others are at various stages of approval and implementation'. Why uou have to write all these things to the World Bank. I need not find correct argument. You want to convince the World Bank that I am doing all these things, therefore, you please sanction the loam.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- నిన్న మీరందరూ వచ్చి అడిగారు. ఇరవై వేల కోట్లా. ముప్పైవేల కోట్ల రూపాయలో గోదావరి జలాలకు కావాలని వరల్డ్ బ్యాంక్ మంత్రో, ఓ.ఎస్.ఇ.ఎఫ్. మంత్రో డబ్బు కేసుకురండని నిన్న మరంతా అడిగారు. పేద ప్రజానీకం ఉన్నారని వారికి అదుకోమని ఈ హౌస్ అంతా చెప్పారు. ఇట్లా నిముష నిముషానికి, రోజు రోజుకు ఒక మాట మెలుతున్నారు.

శ్రీ పువ్వాడ వాగేశ్వరరావు:- ఇప్పుడు కూడ మేము వెనకకు పోవడం లేదు. ఇప్పుడు కూడా మీకు వీరుల్చాహం కంగకూడదని వరల్డ్ బ్యాంక్ పెట్టిన కండిషన్స్ అన్ని ఒప్పుకోకుండా మీయిచ్చంత అప్పు తెచ్చి ఈ రాష్ట్రాభివృద్ధి చేయడానికి ఏమీ అభ్యంతరం లేదు. మీరు ప్రయత్నం చేస్తే మాకేమీ అభ్యంతరం లేదు. I am only quoting his letter. Let the people of the State understand the spirit and contents of the letter of the Hon'ble Chief Minister written to the World Bank.

ఆంధ్రప్రదేశ్ ప్రజలు అర్థం చేసుకోవాలనే ఉద్దేశ్యంతోనే చేస్తున్నాము. మరేదీ అపార్థంతో కాదు. చర్చింగ్ ప్రాసెస్ మీరు ఆంధ్రదేశ ప్రజలకు తెలియాలి. ఇందాక మీరు అన్నారు. మేమేమీ భయపడడం లేదని. మేము కూడ భయపడడం లేదు. ఆంధ్రదేశ ప్రజలకు తెలియాలనే మేము ఏ అంశాలపైన చెబుతున్నామో అన్న దానిమీద మేము కోట్ చేస్తున్నాము. Last para of page 3 of the Letter 'Work on the preparation of a financial restructuring program for Andhra Pradesh State Electricity Board (APSEB) has been initiated. This work is expected to be completed in the summer of 1998. సర్ ఇవన్నీ ఫ్యాక్ట్స్. ఎ.పి.ఎస్.ఇ.బి. మమ్ముల్ను బయటపెట్టి సస్పెండ్‌చేసి బిల్ పాస్ చేసుకున్నది ఎందుకో మాకు తెలుసు. ఎందుకు అరోజు చేసుకున్నారో తెలుసు. ఎందుకు ఏప్రిల్ ఫస్ట్‌కే ఇవన్నీ వేరువేరు కార్పొరేషన్స్ వేసుకున్నారో తెలుసు. ఎందుకంటే ట్వెంటీ పౌండ్ ప్రోగ్రామ్ ఇచ్చారు. యు హేవ్ కమిటెడ్ దేర్. ఈ కమిట్‌మెంట్ రీస్ట్రక్చర్ మన యొక్క సార్వభౌమాధికారాన్ని మన యొక్క హక్కుకు భంగకరంగా ఇతర దేశాల దగ్గర అప్పు తెచ్చేటప్పుడు వారు పెట్టిన కండిషన్స్‌పైన ఆత్మవంచన చేసుకుని తీసుకురావద్దనే ఉద్దేశ్యంతో ఇదంతా మనవి చేస్తున్నాను. The tenor of the letter. Page 5 para 3 - "The business community reacted positively to the policy initiatives of the Government of Andhra Pradesh". This is only your undertanding. ఈ బిజినెస్ కమ్యూనిటీ అంతా చాలా ఆనందంగా ఉందని వరల్డ్ బ్యాంక్‌తో చెప్పారు. That is the tenor of the letter.

(అంతరాయం)

ఉన్నాయండి. మేము వద్దనడం లేదు. మా అభిప్రాయం ఎవరిని ఉద్దేశించి చేస్తున్నారని. ఇక్కడ పేద ప్రజలున్నారు. రైతులున్నారు. కష్టజీవులున్నారు. ధరలు పడిపోయి చచ్చిపోతున్నారు. ఆత్మహత్యలు చేసుకున్నారు. దీనిమీద మీరు ఆలోచిస్తామంటే వుయ్ వుడ్ బి వెరీ హేపీ. కష్టజీవులున్నారు. ఎండకు ఎండి, వానకు తడిసే కష్టజీవులున్నారు. ఉత్పత్తిలో భాగస్వామ్యం అయ్యేవారు, గనిలో కార్మికులు ప్రజలు వీరంతా సంతోషించిన రోజున అందరికీ సంతోషం వస్తుందని ఆలోచించమని కోరుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులనుంచి – మేము అదే కోరుకుంటున్నాము.)

మీరు కోరుకుంటే మంచిదే. మాకూ సంతోషమే. ప్రజలు మిమ్ముల గురించి ఏమి ఆలోచిస్తే మేము అదే ఆలోచన చేస్తాము. Page 6 of the letter. As the above annual targets show reduction in the fiscal deficit will not follow a smooth trend because of the expected salary increase for the State Government Employees. సర్ ఇవన్నీ ప్రపంచ

బ్యాంక్‌కు మనం చెబుతున్నాము. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చెప్పండి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి చెప్పకుండా రహస్యంగా ఉంచారు. లేకపోతే పబ్లిక్ డాక్యుమెంట్ అయినా సరే వొద్దన వరకు మాకు ఇవ్వడానికి మనసొప్పలేదు. కాని ప్రపంచ బ్యాంక్‌కు వ్రాయడానికి మాత్రం మీకు మనసు ఒప్పింది. దానికే బాధపడుతున్నాం. However, the Government will make every effort to ensure that the salary bill stays at a sustainable level in the budget and the expected increase does not adversely affect the priority expenditure. The Government will consider all necessary measures to mitigate the impact including spreading the payment over a period of time and introduction of VRS in some departments in the course of time. ఇది వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్ సర్. రైస్ సబ్సిడీ. page 7 of the letter. As noted earlier, the Government has already reduced the budgetary impact of the rice scheme. The programme now covers about 70% of the population. Further rationalisation of scheme in both design and implementation to better target the subsidy to the poor is under contemplation. సర్ మాకు భయంగా ఉంది. టార్గెట్ అండ్ గ్రూప్స్ అంటున్నారు. ఇన్ ది నేమ్ ఆఫ్ దట్ కొత్త కార్డులు ఇవ్వవలసిన వారు చాలా మంది ఉన్నారు. బయట బోగస్ కార్డులున్నాయి. మేముకూడ సహకరిస్తాము. మీరు ధైర్యంగా దానికి ఒప్పుకోండి అని మీరు వరల్డ్ బ్యాంక్‌కి చెబుతున్నారు. ఇక్కడ ఆచరణలో ఏమి చేస్తున్నారు? ఆచరణలో ఎన్నికలు వచ్చిన ప్రతి సందర్భంలో, ఇప్పుడు కూడ ఏమి చేస్తున్నారో నాకు అర్థం అవుతోంది. In the name of that... I don't want waste my time - to eliminate the bogus cards and keep the rice subsidy schemes, Reforms will continue to reduce the size of the Government staff and to change its composition అ కాంపోజిషన్ కూడ ఛేంజ్ చేస్తామని చెప్పారు. అధ్యక్షా, టీచర్స్ బాగా చేస్తున్నారు. అభినందిస్తామని చెప్పాము కూడ. లాస్ట్‌టైమ్ అభినందించాము. ఏమీ రహస్యం లేదు. మళ్లీ మళ్లీ చెప్పమంటే ఇప్పుడు కూడ చెబుతాము. టీచర్స్ ఎంప్లాయ్‌మెంట్ ఇచ్చినందుకు సంతోషం ప్రకటిస్తున్నాము. కాని ఎ.పి. స్కూటర్స్ కాని రిపబ్లిక్ ఫోర్జ్‌కాని గుంతకల్ స్పిన్నింగ్ మిల్ ఇవన్నీ మూతపడుతుంటే చూస్తూ కూర్చున్నారు. దానిని బాధ పడుతున్నాము. వారికి ఇంతవరకు జీతాలు ఇవ్వలేదు. దానికి బాధ పడుతున్నాము. మా బాధ అర్థం చేసుకోమని కోరుతున్నాము. Page 9 of the letter - Public Enterprise reform 'To reduce the budgetary cost of public enterprises, a privatization and reform programme is urgently needed.' These contents are from the letter of the Hon'ble Chief Minister of a State written to the World Bank.

Sri P. Ashok Gajapathi Raju:- What is wrong in it? I do not understand.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- మీకు రాంగ్ కాదు. మీకున్న మెకం అటువంటిది, ప్రైవేటైజేషన్ మెకం అటువంటిది. మీరు వారెవరికో దాసోహం అవుతున్నారు, దయచేసి అర్థం చేసుకోండి. మాకేమీ ఫర్వాలేదు. మీరు గట్టిగా మీ అభిప్రాయాన్ని సమర్థించుకుంటే మా అభిప్రాయాన్ని మేము ఇంకా గట్టిగా సమర్థించుకోగలము. ప్రజలే డిసైడ్ చేసుకుంటారు.

శ్రీ అశోక గజపతిరాజు:- అగ్రిమెంట్ గురించి మాట్లాడలేదు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- ఏమి అగ్రిమెంట్? ఈ లెటర్ ఎవరు వ్రాశారు? అప్రైజల్ తరువాత This is the letter written to the President of the World Bank. I did not expect our Chief Minister would write such a letter to the World Bank President. I did not expect. I am rather surprised.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఏదైతే చెబుతున్నామో అదే వ్రాశాను. ఇదే అసెంబ్లీలో చెప్పాను, బయటా చెప్పాను, పబ్లిక్‌లో చెప్పాను. ఇదే రేపు ఎల్లుండి కూడా చెబుతాను. అన్ని మీటింగ్స్‌లో, ఎలక్షన్ కేంపెయిన్స్‌లో రేపుకూడా చెబుతాను. దీనిపైన మేనిఫేస్టో కూడా తీసుకువస్తున్నాను. మీకు కూడా చెప్పాను. ఫైనాన్స్ మినిస్టరుగా నేను ఉన్నప్పుడు కూడా చెప్పాను. నా డాక్యుమెంటేషన్ చూడండి, అందులో రహస్యాలు ఏమీ లేవు.

శ్రీ ఎమ్. బి. చౌహాన్ (దేవరకొండ):- అధ్యక్షా....

(టి.డి.పి. సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- అరుచుకోవడం వల్ల మీకు, మాకు లాభంలేదు. మేము చాలా ఓపికగా ఉన్నాము. వారి పాలసీ వారికి ఉంది. మేమేమీ కాదని అనము, వారి ఇష్టం. ఆంధ్రప్రదేశ ప్రజలకు మీరు ఏ కండిషన్స్ అయితే అ అప్రైజల్‌లో పెట్టారో, కార్డ్‌ను తగ్గిస్తామని, ఎంప్లాయ్‌మెంట్ తగ్గిస్తామని, ప్రైవేటైజేషన్ వైపు ప్రయాణం చేస్తామని....

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- పనికిరానివి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:-పనికిరానివో, పనికొచ్చేవో తెలుస్తుంది. విజన్ 2020 ; నాలిక నాలుగు తప్ప ఏమి మిగలవు. అదికాకూడదని మా ప్రార్థన. అది మీరు ప్రారంభించినట్లయితే,

మీ ఇష్టం. లెటరులోని పేజీ నంబరు 3లో చూడండి. రెవెన్యూ ఎనహాన్స్‌మెంట్‌లో టర్నోవర్ టాక్స్, లక్సరీ టాక్స్, ఎంట్రీటాక్స్ మొదలైనవన్నీ పెంచటానికి ఒప్పుకున్నాము. నా అభిప్రాయం ఏమంటే ఆంధ్రప్రదేశ్ ప్రజలమీద మరింత బర్డెన్ పడుతుందని. ఇప్పటికే అణగారిన ప్రజలు దేశంలో పెరిగి, అప్పుల బాధలు పెరిగి ఇబ్బందులు పడుతున్నారు. మీరు ట్రాన్స్‌పోర్టులో, వాటర్ రిసోర్సెస్ కెయిట్ చేసేదాంట్లో ఊపుగా వేసే ప్రైవేటైజేషన్ వల్ల ఈ బర్డెన్ ఆంధ్రప్రదేశ్ ప్రజలమీద, ముఖ్యంగా కష్టజీవులపైన మరింత భారం వేసే అవకాశం ఉంది. మరల మరలా లెటర్లు రాస్తున్నారు. గట్టిగా అమలుపరుస్తామని చెబుతున్నారు. మరలా ఒక్కసారి ఆలోచించుకోండి. ప్రజలకు దీనివల్ల ఏమేరకు లాభం అన్నది ఆలోచించుకోండి. ఏ అప్పులు తెద్దాము, ఏ అప్పులు తేవద్దు, ఏ కండిషన్స్ ఆమోదిద్దాము, ఏ కండిషన్స్ ఆమోదించవద్దు అనేవి పదేపదే ఆలోచించుకుని మరీ చేయండి. పబ్లిక్‌గానే చేశామని వారు అన్నారు. హౌస్ పాపర్స్‌గా ఆ డాక్యుమెంట్స్ చేయటానికి 26 రోజులు మేము వెయిట్ చేయవలసి వచ్చింది. చంద్రశేఖర్‌రెడ్డిగారు వచ్చి లెటర్, అప్రైజల్ అందరికీ పంపిస్తామని చెప్పారు. నాకు రాలేదు, అయినా మావద్ద ఉన్నాయి. గవర్నమెంట్ ట్రాన్స్‌పరెంట్‌గా ఉంటుందని సి.ఎమ్.గారు పదేపదే చెబుతున్నారు. ఈ విషయంలో ట్రాన్స్‌ఫరెన్సీ ప్రజలకు అవసరం కాదా? వరల్డ్ బ్యాంక్‌తో ఇటువంటి అప్రైజల్‌కు వచ్చాము, వారికి ఇటువంటి లెటర్ వ్రాశామని ప్రజలకు తెలియ చెప్పాల్సిన అవసరం లేదా? ప్రజలను మభ్యపెడుతున్నారు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– మీరు కేవలం భ్రమపడుతున్నారు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– వీరు భయపడుతున్నారు. ప్రభుత్వంరంగ పంశ్రమలను, ఉద్యోగస్తులను తాకట్టు పెట్టి పేద ప్రజలకు మరింత నష్టం ఈ ప్రైవేటైజేషన్ పాలసీ తెస్తుంది. ప్రజలకు ఇది దీర్ఘకాలిక నష్టాలను కలిగిస్తుందనేదే మా భయం. మా భయం నిజం కాకుండా చూసుకోవాలి. ఒకవేళ నిజమైతే దాని ఫలితం అనుభవిస్తారు. వరల్డ్ బ్యాంక్ ద్వారా ప్రపంచంలోని చాలాదేశాలు అప్పులు తెచ్చాయి. ఇటువంటి కండిషన్స్ పెట్టుకుని అప్పులు తెచ్చిన ప్రతి దేశంలోనూ రెసెషన్ వచ్చింది. ఏషియన్ టెయింట్స్‌గా పిలువబడే సింగపూర్, మలేషియా, ఇండోనేషియా మొదలైనవన్నీ ఇప్పుడు ఎక్కడ ఉన్నాయో చూడండి. దయచేసి పరిశీలన చేయండి. మనది వ్యవసాయక రాష్ట్రం. నూటికి 70 మంది వ్యవసాయం మీదే ఆధారపడుతున్నారు. మీరు ప్లాటిక్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పేరుతో డబ్బు తెచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అప్పులు ఇచ్చారు. మీరు కూడా ఇది రియల్టెట్ అయ్యారు. దయచేసి మీరు ఈ క్రింది వర్గాలవారు ఆంధ్రదేశంలో వ్యవసాయం చేసుకోవటానికి, వారికి నీరు ఇవ్వటానికి, వ్యవసాయం పెరగటానికి, పని కల్పించటానికి, వారి పర్చేజింగ్ పవర్ పెరగటానికి అవసరమైన రిఫామ్స్ తెచ్చే విధంగా ఆలోచన చేసి అటువంటి పనులకు అనుకూలంగా కండిషన్స్ పెట్టుకోవాలని కోరుతున్నాను. కాని ఇప్పుడు మీరు అంగీకరించిన కండిషన్స్‌వల్ల భవిష్యత్తులో రైస్ సబ్సిడీ, కరెంట్ ఛార్జెస్ పెంచేందుకు, ఎంప్లాయీమెంట్ అవకాశములు తగ్గించేందుకు, పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్ క్లోస్ చేయటానికి

అనుకూలిస్తుందని మనవిచేస్తున్నాను. ఇప్పటికే మీరు అన్ని అగ్రిమెంట్స్‌లో ఎంటర్ అయ్యారని అనుకోను. కాని ఇక్కడ మీ ఆలోచనా విధానం బాగోలేదని స్పష్టంగా చెబుతున్నాను. ప్రపంచ బ్యాంక్‌ను మరో ముద్దాపెట్టుకోవటానికి పోతే చేతులు కాలిపోతాయని మరొకసారి హెచ్చరిక చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జక్కా వెంకయ్య:– అధ్యక్షా, మన ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి కొరకు ప్రపంచ బ్యాంక్‌నుండి అప్పుతెచ్చుకునే క్రమంలో రాష్ట్రప్రభుత్వం ప్రపంచ బ్యాంక్ చెప్పిన షరతులకు ఆమోదం తెలిపింది. ఆ షరతులు ఆంధ్రప్రజల ప్రయోజనాలకు భిన్నంగా ఉన్నాయి. ఆంధ్రరాష్ట్రంలో అభివృద్ధి తాత్కాలికంగా కనపడినప్పటికీ భవిష్యత్తులో వ్యవసాయ రంగంలోగాని, పారిశ్రామిక రంగంలోకాని ఆంధ్రప్రదేశ్ వెనుకబడి కేవలం సర్వీస్ సెక్టారులో మాత్రమే కొంత అభివృద్ధి కనపడుతూ మిగిలిన అన్ని రంగాలూ రెబ్బతిని పోయే ప్రమాదం ఉంది. అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందని చెబుతున్నాము. ప్రపంచ బ్యాంక్ యొక్క స్వభావం ఏమిటి? ప్రపంచ బ్యాంక్ అమెరికా డామినేషన్ ఉంది. అమెరికాలోని వాల్ స్ట్రీట్ ప్రభుత్వాలను రక్షించటానికి, కొన్ని జి-7 దేశాలలో వచ్చిన సంక్షోభాలను మూడవ ప్రపంచ దేశాల మీద నెట్టి వారి ప్రయోజనాలను కాపాడటానికి పనిచేసేవే ఈ వరల్డ్ బ్యాంక్, ఐ.ఎం.ఎఫ్.లు అని చెబుతున్నాను. కొన్ని దేశాల ప్రయోజనాలకు తప్ప ప్రపంచ దేశాల ప్రయోజనాలకు ఈ వరల్డ్ బ్యాంక్, ఐ.ఎం.ఎఫ్.లు పనిచేయవు. వారిచ్చే అప్పులు తీసుకుంటే భవిష్యత్తులో అభివృద్ధి చెందే దేశాలన్నీ వారికి లోబడి ఉండాల్సి వస్తుందనే ఎస్సెన్స్‌ను మీరు ప్రధానంగా అర్థంచేసుకోవాలని మనవిచేస్తున్నాను.

2.50 మ. ప్రపంచ బ్యాంకు, ఐ.ఎ.ఎఫ్.ఏ దేశాలకు అప్పిచ్చినా మన రాష్ట్రానికి పెట్టిన షరతులే ఆ దేశాలకూ పెట్టడం జరిగింది. ఆ దేశాలలోన్ కూడా వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ ఎన్నికలు జరిపించారు. హౌల్త్ కమిటీల ఎన్నికలు జరిపించారు. మదర్ కమిటీల ఎన్నికలు జరిపించారు. ఆంధ్రరాష్ట్రంలో జరిపించినట్లే బ్రెజిల్‌లో జరిపించారు, ఇండోనేషియాలో జరిపించారు, థాయిలాండ్‌లో కూడా జరిపించారు. వాటి యొక్క సారాంశమేమంటే ఈ ఎన్నికలు జరిపించడం వల్ల ఎడ్యుకేషన్‌లో ప్రభుత్వ బాధ్యత ఉండకూడదని. ఎవరు తమ బిడ్డల్ని వదివించుకుంటారో వారి సెత్తిన బాధ్యత పెట్టాలనేది వారి మోటివ్. ఆ మోటివ్‌ను ఆంధ్ర రాష్ట్రంలో ప్రవేశపెట్టి ఆ రకంగా బిడ్డల చదువుకు తిల్లదండ్రులే బాధ్యత వహించాలని ప్రభుత్వ బాధ్యతను క్రమేణా తగ్గించుకోవాలనేది మొదటి షరతు. అదేవిధంగా హౌల్త్‌కేర్‌కు కూడా ప్రజలే బాధ్యత వహించాలనేని ప్రభుత్వం బాధ్యతను తప్పించుకోవాలనేది మరో షరతు. ఇప్పుడు ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు, హౌల్త్ కేర్‌కు కొంచెం ఎక్కువ ఖర్చు పెట్టమని చెప్పినప్పటికీ ఆ కమిటీల ఎన్నికల ప్రధానమైన ఉద్దేశం ఖచ్చితంగా ప్రభుత్వం బాధ్యతలనుండి తప్పించుకోమని చెప్పడమే. మన ఆంధ్ర రాష్ట్రం వ్యవసాయిక రాష్ట్రం. ఇక్కడ 22 లక్షల వ్యవసాయ పంపుసెట్లు కనెక్షన్స్ ఉన్నాయి. వ్యవసాయ రంగంలో అగ్రికల్చర్ కనెక్షన్‌కు ఇచ్చే సబ్సిడీ కేవలం రెండులకు

ఇచ్చే సబ్సిడీ కాదు. ఇది ఆంధ్ర దేశంలోని పేదప్రజానీకానికి ఇంకొక మాటలో చెప్పాలంటే మనం నిర్వహించే సబ్సిడీ స్కీముకు బైటగా రైతులు ధాన్యాన్ని అందివడానికి తోడ్పడేందుకు మనం రైతులకిస్తున్న ఎలక్ట్రిసిటీ సబ్సిడీ ఇది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు వారు చెప్పి లెక్కల ప్రకారం 39 శాతం కరెంట్ వ్యవసాయానికి ఇచ్చి 9 శాతం కలెక్ట్ చేస్తున్నామని చెబుతున్నారు. ఆ లెక్కల్లోని లోతుపాతులకు, వాస్తవాలకు నేను పోవడం లేదు కాని వారు చెప్పిన లెక్కల ప్రకారం 3 హెచ్‌పి తీసుకుంటే 50 పైసల ఫ్లాట్ రేటు వసూలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డువారు. ప్రపంచబ్యాంకు ఏమి చెప్పిందంటే 50 పైసల తక్కువరేటుకు ఇచ్చే పరిస్థితి బాగాలేదని. యూనిట్ మీద 50 పైసల చొప్పున వసూలు చేసేమాట ఉంటే 3 హెచ్‌పి కి రోజుకు 9 గంటల చొప్పున ఆరు మాసాలు వాడితే 1800 రూపాయల బిల్లు కట్టవలసివుంటుంది. 5 హెచ్‌పి తీసుకున్న వారు రోజుకు 9 గంటల లెక్కన 6 నెలలకు రు. 7500 బిల్లు కట్టాలి. 3 హెచ్‌పి పెట్టుకున్నవారు రు. 1800 బిల్లు కట్టుకొని 3 ఎకరాలు వ్యవసాయం చేసి పండించిన రైతు ఏ రేటుకు అమ్ముకోవాలి? డెల్టా ప్రాంతంలో పండించే రైతులతో ఎలక్ట్రిసిటీ ద్వారా పండించే రైతులు పోటీపడి పండించగలరా? అలా పండించడం అసంభవం. ప్రపంచబ్యాంక్ కోరేదేమిటి? మీరు అగ్రికల్చర్ సబ్సిడీని రద్దు చేయమని. ఆంధ్రరాష్ట్రంలో ఈ పెరిగిన విద్యుచ్ఛక్తి రేట్లకు ఆహారధాన్యాలను పండించలేదు, కేవలం వాణిజ్య పంటలకు పోతారు, వాణిజ్య పంటల్లో పోటీ ఎక్కువైన తరువాత ఎగుడుదిగుళ్లు మనం చూస్తూనే ఉన్నాం. ప్రత్తిరైతుల ఆత్మహత్యలూ ఇవన్నీ మనం చూస్తున్నాం. ప్రధానంగా అగ్రికల్చర్ సబ్సిడీని రద్దుచేయమని ప్రభుత్వానికి వరల్డ్‌బ్యాంకు చెప్పిందంటే మన ఆంధ్రరాష్ట్రంలో ఆహార భద్రతను దెబ్బతీయడానికి సామ్రాజ్యవాదులు ప్రయత్నిస్తున్నారు. ప్రపంచబ్యాంకు చెప్పింది మన ఆంధ్ర రాష్ట్రం ఒప్పుకుంది. ఇది ఒకరకంగా చెప్పాలంటే రైతులను దివాళా తీయించడానికి తోడ్పడే సబ్సిడీ. విద్యుచ్ఛక్తి సబ్సిడీ అచ్చం రైతులకిచ్చే సబ్సిడీ కాదు. సమాజానికిచ్చే సబ్సిడీ. దీనిని రైతులకిచ్చే సబ్సిడీగా భావించి దానిని రద్దు చేయమంటే బైటగా ఆహారధాన్యాలు సరఫరా కాకుండా చేయడానికి ప్రధానంగా వరల్డ్ బ్యాంక్ దెబ్బకొడుతోంది. ఇది ఆంధ్ర రాష్ట్ర రైతులకు, ఆహార భద్రతకు చాల నష్టం కలిగిస్తుందని మేం చెబుతున్నాము. ఈ పాయింట్‌ను మన రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకుంది ఆక్కడ కేంద్రంలో ఉండే బి.జే.పి కూడా ఒప్పుకుంది. తద్వారా రైతుల మీద, రైతుల మెడ మీద గొడ్డళ్లతో కొట్టి వారిని సర్వనాశనం చేయడానికి తోడ్పడే చర్యలకు ఒప్పుకున్నారని మనవిచేస్తున్నాను. ఇది చిన్న విషయం కాదు. రైతులకు ఎలక్ట్రిసిటీ మీద ఇచ్చే సబ్సిడీ మీద కోత పెట్టమని ప్రపంచబ్యాంక్ చెప్పిన విషయాన్ని సీరియస్‌గా ఆలోచించమని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు తిరుపతిలో మీటింగ్ పెట్టినప్పుడు ఎలక్ట్రిసిటీ సబ్సిడీ రద్దు మద పెద్ద రియాక్షన్ వచ్చింది. వారికి ఆ అనుభవం ఉంది కాబట్టి వారు ఆ అనుభవంతో ఆలోచించి మన ఆంధ్రరాష్ట్ర రైతుల యొక్క ప్రయోజనాలను దెబ్బ తీసే వర్య కాబట్టి దీనికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించివుంటే సమాధానం చెప్పవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వం మీద ఉందని మనవిచేస్తున్నాను. ఇక రేషన్ కార్డుల విషయానికి వస్తే ప్రపంచబ్యాంకు వాటిని 30 శాతానికి తగ్గించమని కోరింది. అయితే రాష్ట్రప్రభుత్వం

దానిని 50 శాతానికి తగ్గిస్తామని చెప్పింది. గౌ. ముఖ్యమంత్రిగారు రాసిన లేఖలో నిర్దిష్టమైన లెక్కలు లేవు కాని రానున్న ఎన్నికల దృష్ట్యా నేరుగా డాక్యుమెంట్లలో పెట్టకుండా ప్రజల కోపాగ్నిని తప్పించుకోడానికి వాటిని రేషనలైజ్ చేస్తామని చెప్పడం జరిగింది. రేషనలైజేషన్ అంటే ఏమిటి? బిలో పావర్టీ లైన్ 30 శాతం కంటే లేరు మీ లెక్కల ప్రకారం. అందుకే 30 శాతం సబ్సిడీ రైస్ తగ్గించమని చెప్పింది. అయితే మేము వెంటనే తగ్గించలేమని 55 శాతానికి తగ్గిస్తామని చంద్రబాబు నాయుడుగారు వారితో జరిగిన సంప్రదింపుల్లో ఆ రోజు చెప్పారు. ఈ విషయం వాస్తవమా కాదా? వరల్డ్ బ్యాంకు చెప్పింది 1.6 శాతం సబ్సిడీలున్నాయో అవి 0.7 శాతం కంటే ఎక్కువ ఉండడానికి వీలులేదని వారు షరతు పెట్టారు. దానిని మీరు ఆమోదించారు. మన జి.ఎస్.డి.పి. 1.6 శాతం నుండి సబ్సిడీ స్కీమ్ మీద 0.7 శాతం తగ్గించమంటే అర్థం ఏమిటి? కార్డులు తగ్గించాలి లేకపోతే 4 కిలోలు ఇచ్చే బియ్యాన్ని 2 కిలోలకు తగ్గించాలి. ఇంకొక మార్గం లేదు. పెగా ఇష్యూ ప్రైస్ పెరిగినప్పుడు మనమీద భారం పడుతుందన్న మాట వాస్తవం. మేము కాదనడంలేదు. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తామని మీ ఎలక్షన్ వాగ్దానమైనప్పటికే దానిని రు. 3.50 కు పెంచినప్పటికీ మార్కెట్ రేటు పెరిగింది కాబట్టి బరించి తీసుకుంటున్నారు. కాని మన జి.ఎస్.డి.పిలో 1.6 శాతం నుండి 0.7 శాతం కంటే ఎక్కువ సబ్సిడీ ఇవ్వడానికి వీల్లేదన్న షరతును రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఆమోదించింది? ఇది వ్యవసాయ కూలీలు, కష్టం చేసుకొని బ్రతికే కష్టజీవులకు ఇచ్చే అన్నదాత అయిన ఈ సబ్సిడీ స్కీమును తగ్గించడానికి రాష్ట్రప్రభుత్వం ఒప్పుకుంది. ఈ ఒప్పుకోవడమనేది ఒక రకంగా మీరు చేసిన వాగ్దానానికి భంగం అవునా కాదా? ఇది ఒచ్చితంగా సమాధానం చెప్పవలసిన అంశం అని ఘనపరిచేస్తున్నాను. ఇక మన రాష్ట్ర పబ్లిక్ సెక్టార్ల విషయానికి వస్తే మన స్టేట్ సెక్టారేల్ కొన్ని బలహీనతలున్నాయి. మన ఎలక్ట్రిసిటీ బోర్డు ఏర్పడిన నాటికి కేవలం 60 కోట్ల రూపాయల ఆస్థులను కలిగివుంది.

3.00 40, 50 మేగావాట్ల విద్యుత్ఉత్పత్తి సామర్థ్యం కలిగి, 67 కోట్ల పెట్టుబడితో ఉన్న
మ. విద్యుత్బోర్డు క్రిందపడి మీదపడి ఎన్నో యిబ్బందులు పడి మూడుశాతం రిటర్న్ను మీద ఆధారపడి, రూ. 47వేల కోట్లకు పైగా పెరిగింది ఎలక్ట్రిసిటీ బోర్డు. ఆంధ్రప్రదేశ్లోని చిన్నచిన్న వాడల్లో హరిజన, దళిత వాడల్లో కూడా విద్యుత్ సరఫరా జరుగుతోంది. అయినప్పటికీ 1.52 కోట్ల కుటుంబాలలో యిప్పటికే 80 లక్షల కుటుంబాలకే డొమెస్టిక్ కనెక్షన్స్ ఉన్నాయి, యింకా 48 శాతం పైగా కనెక్షన్స్ యివ్వవలసి ఉంది. అది పెద్ద సర్వీస్ చేసిందని చెప్పక తప్పదు. హైదేవభయ్యా మూడుశాతం రిటర్న్ను అయిదు శాతం చేసుకోమని చెప్పారు, అపాయింటుమీద చర్చ జరుపవచ్చు, ఆలోచించవచ్చు. ఇంత పెద్ద సర్వేసు చేసిన దాన్ని విడగొట్టి రీస్ట్రక్చర్ చేయమని ప్రపంచబ్యాంకు ఆదేశాలు యిస్తే, దాన్ని ముక్కలు చేసి ప్రభుత్వ యాజమాన్యం నుంచి ప్రైవేటువాళ్లకు తెగనమ్మి, ఆ రకంగా చేయడానికి నిర్ణయం తీసుకోవడం ఏరకమైన వివేకత అని అడుగుతున్నాను. 60 కోట్ల నుంచి 47వేల కోట్ల ఆస్తులను

సంపాదించి, మూడు శాతం రిటర్న్స్‌మీద ఆధారపడిన బోర్డును, ఎంతో సర్వీసు చేసిన బోర్డును, ప్రపంచబ్యాంకు ఆదేశాల మేరకు ప్రైవేటుపరం చేయడానికి, మూడు భాగాలుగా చేయడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన విషయం ఆంధ్రప్రజల ప్రయోజనాలకు భిన్నమైన చర్య అని చెబుతున్నాను.

అదేవిధంగా ఆర్.టి.సి. గురించి చెప్పాలి. దాదాపు 18 వేల బస్సులను నడుపుతూ, రాష్ట్రప్రజలకు చాలా సేవలు చేస్తోంది. మీరు ప్రపంచబ్యాంకుకు యిచ్చిన మాటలో ఆర్.టి.సి.ను భవిష్యత్తులో ప్రైవేటైజ్ చేస్తామని చెప్పారా, లేదా? చెప్పండి, భవిష్యత్తులో దీన్ని నడపమని చెప్పారు. ప్రైవేటు సర్వీసులకన్నా ఆర్.టి.సి. మంచి సర్వీసు చేస్తున్నది. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, మొదలైన అనేకచోట్ల ప్రైవేట్ సర్వీసులు మాకువద్దు, ప్రభుత్వ ఆర్.టి.సి. సర్వీసులే కావాలి, టౌన్ సర్వీసులు కావాలని ఆందోళన చేస్తున్నారు. ఆర్.టి.సి. ప్రభుత్వానికి సహోర్డినేట్‌గా, అండ దండలుగా ఉంది. ప్రభుత్వం నిర్ణయించిన అనేక సర్వీసులను చేస్తోంది. అటువంటిదాన్ని కాపాడవలసిన డిపార్టుమెంటేషన్ ఈ రాష్ట్రానికి ఉందా? లేదు. వరల్డ్ బ్యాంకు రీస్ట్రక్చర్ చేయమన్నది, రోజురోజుకు అంతా ప్రైవేటైజేషన్ చేస్తామన్నారు, నష్టాలలో నడుస్తోంది, సర్వీసు సరిగా చేయడం లేదని చెబుతూ, తర్వాత ప్రైవేటైజ్ చేయడానికి పునాదులు వేస్తున్నారు. ఇదంతా మీరు ప్రపంచబ్యాంకు చెప్పిన షరతులకు లోబడి చేస్తున్నారు, యిది ఆంధ్రప్రదేశ ప్రయాణికులకు నష్టం చేసే చర్య అని యింకొకటి కాదని చెప్పక తప్పదు.

అధ్యక్షా, రాష్ట్రంలో కోపరేటివ్ స్పిన్నింగు మిల్స్, షుగర్ ఫ్యాక్టరీలున్నాయి. అవి బాగానే నడుస్తున్నాయి. ప్రభుత్వానికి దృఢ సంకల్పం ఉంటే వాటిని నడిపించవచ్చు. ఖచ్చితంగా మంచి ఆఫీసర్లను వేసి, మేనేజింగ్ డైరెక్టర్లను వేసి ఒక సంవత్సరం కావలసిన పెట్టుబడి యిస్తే అవి లాభాల్లో నడుస్తాయి. నెల్లూరు స్పిన్నింగు మిల్లుకు సంబంధించి ఈ ప్రభుత్వ కేబినేట్ సబ్‌కమిటీకి చాలా రెప్రజెంటేషన్స్ యివ్వడం జరిగింది. మంచి ప్రతిపాదన చేయండి, ఒక కోటి రూపాయలు మాకు పెట్టుబడి క్రింద యివ్వండి. వాటిని లాభాల్లో నడిపిస్తామని చెప్పాం. కాదు, రెండు కోట్ల రూపాయలు వి.ఆర్.ఎస్.కు యిస్తాం, ఫ్యాక్టరీని నడపం అని చెబుతున్నారు. ఇది ఎక్కడి న్యాయం సార్? కోటి రూపాయలు పెట్టుబడికివ్వి, మంచి ఆఫీసర్లను యివ్వండి, లాభాల్లో నడిపిస్తామంటే, కాదు నడపమంటే నడపమని చెబుతున్నారు. ప్రపంచ బ్యాంకుతో నెల్లూరు కోపరేటివ్ స్పిన్నింగు మిల్లును మూసివేయడానికి అగ్రిమెంట్ చేసుకున్నాం, నడపమని అంటున్నారు. ఆరువందల మంది కార్మికులు వీధిన పడ్డారు. వాళ్లకు వి.ఆర్.ఎస్. యివ్వడానికి రూల్స్ అడ్డు వస్తున్నాయి. ప్రపంచబ్యాంకు ఒకటిన్నర నెల యివ్వమంది, ఒక నెల మాత్రమే యిస్తామని ప్రపంచబ్యాంకును అడ్డుపెట్టుకుని చెబుతున్నారు. వి.ఆర్.ఎస్. యిస్తామన్నారు, దానికి రూల్స్ లేవు, ప్రభుత్వం దానికి డబ్బులు కేటాయించలేదు. వి.ఆర్.ఎస్. యిచ్చి పంపబడిన వాళ్లను ప్రభుత్వ ఉద్యోగాలలో చేర్చుకోడదు, ఏ సివిల్ సర్వీసులోనూ చేర్చుకోకూడదని ప్రపంచబ్యాంకు వాళ్లు షరతు పెట్టారు. ఎంత మానవత్వ వ్యతిరేకమైన షరతు అది? వి.ఆర్.ఎస్. యిచ్చి పంపి, వాళ్లకు అవకాశం శక్తి

సామర్థ్యాలున్నా, వోటేసే శక్తి ఉన్నకూడా వి.ఆర్.ఎస్. తీసుకున్న వారు బ్రతకలేని విధంగా షరతులు పెట్టారు. మన ఆంధ్రప్రదేశ్‌లోని వర్కింగ్ ఫోర్స్‌మీద ప్రపంచబ్యాంకు నిర్దాక్షిణ్యంగా షరతుపెట్టింది. దానికి మన రాష్ట్రప్రభుత్వం ఎలా ఒప్పుకున్నది?

మన రాష్ట్రప్రభుత్వ సెక్టారులో, అదేవిధంగా కేంద్ర సెక్టారులో ఉండే పరిశ్రమలు భారతదేశంలో పెనుకబడిన పరిశ్రమల అభివృద్ధికోసం ఎంతో కృషిచేస్తున్నాయి, అటువంటి వాటి విషయంలో ప్రపంచబ్యాంకు ఎక్కడా పబ్లిక్‌సెక్టారు ఉండకూడదు, పబ్లిక్ సెక్టారును సర్వనాశనం చేయడమే ధ్యేయంగా పెట్టుకొని, ఆ షరతును మన ప్రభుత్వానికి చెప్పింది, దాన్ని మన ప్రభుత్వం ఒప్పుకున్నది. పూర్వం కంసుడికి తన అక్కచెల్లెల్లకు పుట్టిన శిశు సంతానం వల్ల తనకు సర్వనాశనం ఉందని ఏవిధంగా భయపడుతుండేవాడో, అదేవిధంగా అమెరికావాడికి భయం పట్టుకున్నది, పబ్లిక్ సెక్టారు ఎప్పటికైనా ప్రైవేటు పరిశ్రమలకు పోటీగా నిలబడుతుంది, ప్రైవేటు పెట్టుబడిదారులను కూలదోస్తుందనే భయం అమెరికా వాడికి పట్టుకున్నది. ప్రపంచబ్యాంకు ఆ సూత్రాన్ని తీసుకొని మన నెత్తిన రుద్దుతోంది. దాన్ని మన ముఖ్యమంత్రిగారు ఒప్పుకోవడం జరిగింది. ఆంధ్రరాష్ట్రంలో ప్రపంచబ్యాంకు ఆదేశాల మేరకే పబ్లిక్ సెక్టారును రూపుమాపాలని పూనుకున్నారు, వేలాదిమంది కార్మికులు 'అలో లక్ష్మణా' అంటూ కూటికి యిబ్బంది పడుతున్నారు. దీనికి బాధ్యులెవరు? ప్రపంచ బ్యాంకు షరతులను ఒప్పుకున్న రాష్ట్రప్రభుత్వానిది.

ప్రపంచబ్యాంకు వడ్డీ చాలా తక్కువని అంటున్నారు, వాస్తవమే, కాని మనం తెచ్చుకునే అప్పు రూపాయల్లో కాదు, డాలర్స్‌లో, ఇందాక నాగేశ్వరరావుగారు కూడా చెప్పారు. రిజర్వ్‌బ్యాంకులో క్రెడిట్ చేస్తారు, అగ్రిమెంట్ టైమ్ నుంచి మనం వడ్డీ కట్టాలి. వడ్డీ మూడుశాతం లోపు ఉంటుంది. మన రూపాయి డీవాల్యూ అయ్యేకొద్దీ మనం చెల్లించే అప్పు డాలర్స్‌లోనే చెల్లించవలసి వుంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ప్రజలకు మనం ఏవిధంగా రాంగ్ మెస్సేజ్ పంపిస్తున్నామో ఆలోచించాలి. సబ్జెక్టును సరిగా స్టడీ చేయకుండా మాట్లాడుతున్నారు. ప్రపంచబ్యాంకుకు సంబంధించి కార్యకలాపాలన్నీ సెంట్రల్ గవర్నమెంట్ నుంచి ప్రాసెస్ చేయడం జరుగుతుంది. 30 శాతం గ్రాంటు క్రింద, 70 శాతం లోను క్రింద యిస్తారు, 12.5 శాతం వడ్డీరేటుతో మనకు యిస్తారు. ఫారెన్ ఫ్లక్చేషన్స్ అన్నీ సెంట్రల్ గవర్నమెంట్ అబ్జార్బ్ చేస్తుంది. అది వాస్తవం, లేదు, మనం మునిగిపోతున్నామంటే నేను ఏమీ చెప్పలేను, సెంట్రల్ గవర్నమెంటు అబ్జార్బ్ చేసుకోవడానికి 12.5 శాతం వడ్డీ తీసుకొని 30 శాతం గ్రాంటు, 70 శాతం లోను క్రింద యిస్తారు, సెంట్రల్ గవర్నమెంట్ వాళ్లే సర్దుబాటు చేసుకొని ఫ్లక్చేషన్స్‌ను బేర్ చేస్తారు.

2.30 మ. శ్రీ జక్కా వెంకయ్య:–అధ్యక్షా, నేను ప్రాసీజర్ ఒప్పుకొన్నాను. తక్కువ వడ్డీకి ఇస్తున్నారు అని కూడా ఒప్పుకొన్నాను. అందులో సెంట్రల్ గవర్నమెంట్ మోడస్ ఆఫ్ అపరెండి టోలికి నేను వెళ్లడం లేదు. ఏదిఎమ్మెనా వారు డాలర్స్‌లోనే అప్పు

అప్పు ఇస్తారు. మనదేశంగాని, మన రాష్ట్రంగాని తిరిగి చెల్లించవలసింది కూడా డాలర్స్ లోనే. ప్రస్తుతం డాలరి రేటు రు. 42.53 పైసలు ఉంది. రేపు ఈ రేటు 60 రూపాయలు అయిందనుకోండి, అప్పుడు ఎట్లా? 5వేల కోట్లు మనం తెచ్చుకుంటే డాలర్స్‌లోనే మనం చెల్లించాలి. అది నేను చెప్పే పాయింట్, అప్పుడు ఎక్కువ అవుతోంది. వారు ఇండియన్ కరెన్సీలో అప్పు ఇవ్వడంలేదు, ఇండియన్ కరెన్సీలో తీసుకోవడం లేదు. ఈరోజు మనం వారి మీద ఆధారపడి అప్పు తెచ్చుకొని రీసట్రక్చర్ చేసుకోవచ్చు, మోడ్రనైజేషన్‌కు పోవచ్చు, కాని తిరిగి డాలర్స్‌లోనే చెల్లించవలసి వచ్చేసరికి మూడవ ప్రపంచదేశాల కరెన్సీలన్నీ డాలర్‌కు వ్యతిరేకంగా రోజురోజుకూ డివాల్యూ అయిపోతున్నాయి. మనం 5వేల కోట్లు తెచ్చుకొంటే 15వేల కోట్లు చెల్లించాలి. ఇదీ మా ఎక్స్‌పీరియన్స్, గత పదేళ్లలో భారత దేశ కరెన్సీ సెంట్‌పర్సెంట్ డివాల్యూ అయిపోయింది. Let it float to market conditions. అని ఫైనాన్స్ మినిస్టరుగారు అంటున్నారు. రూపాయి ఎక్స్‌చేంజ్ వాల్యూ మనం సిలబెట్టవలసిన అవసరం లేదు, మార్కెట్లో రూపాయి డాలర్‌తో పోటీ పడనివ్వండి. దానిని నిలదొక్కుకోనివ్వండి అని గౌరవ ఫైనాన్స్ మినిస్టరు యశ్వంత్‌సిన్హాగారు అంటున్నారు. ఇక్కడి ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంది, నిలదొక్కుకోనివ్వండి అంటున్నారు. కాని మనం అప్పులమీద ఆధారపడి వున్నప్పుడు, వారు పెట్టిన పెట్టుబడుల క్రింద ఏటా 25 శాతానికి పైగా ఇక్కడనుంచి తీసుకుపోయే ప్రమాదం వున్నప్పుడు, విదేశాలనుంచి డాలర్లలో అప్పుతెచ్చుకొని డాలర్లలోనే తిరిగి చెల్లించవలసిన పరిస్థితి వున్నప్పుడు మన ఋణభారం తడిసి మోపెడై మన గొంతుకు ఉచ్చు బిగుసుకుంటుందని కూడా నేను సునవి చేస్తున్నాను. మనకు ప్యాకేజీల కొరకు డబ్బు అవసరం వుంది కాబట్టి మేము అప్పు తెమ్మంటున్నాము, కాని అమెరికా నుంచి డాలర్లు తెమ్మని ఎప్పుడూ అనలేదు. పెట్టుబడి పెట్టగలిగిన సౌమత ఉన్న రైతులు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నారు, అందువల్ల బాండ్ల రూపంలో అప్పు తీసుకోమంటున్నాం. ప్రపంచబ్యాంకు డాలర్స్ కాదు మనకు కావలసింది. మన రైతుల దగ్గర, ప్రజల దగ్గర డబ్బు ఉంది. గత సంవత్సరం మీరు కోరితే రాష్ట్రంలో వారం రోజులలో 300 కోట్ల రూపాయల మేరకు ఎగ్రికల్చరల్ బాండ్స్ ద్వారా ఇచ్చారు. అందువల్ల మన రైతుల మీద విశ్వాసం పెట్టి ఆ విధంగా చేయవచ్చు. ఎంతే తప్ప ఎలక్ట్రిసిటీ సబ్సిడీని రద్దుచేయాలి, ఇంకో పనిచేయాలి అన్న ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గవలసిన అవసరం లేదు. పైగా మనము డాలర్సులో అప్పు తెచ్చుకొని డాలర్సులోనే తిరిగ చెల్లించాలంటే మనం ఊబిలోకి పోతాం. ముఖ్యమంత్రిగారు ముమ్మల్ని అంటున్నారు. మీరు చెప్పేవి 20 ఏళ్లనాటి సిద్ధాంతాలు అని అంటున్నారు. పాత సిద్ధాంతాలు కావు,- Asian tigers are becomming mice. They are licking their mouths. పులులన్నీ పిల్లులై పోయి తగిలిన గాయాలను నాక్కుంటూ కూర్చున్నాయి అని నేను చెప్పక తప్పదు. అందువల్ల ఈరోజు మనము గమనించవలసింది ఏమనంటే మన ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలు ఉన్నారు, రైతులు ఉన్నారు, ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేయదలచుకొంటే ఆంధ్రరాష్ట్ర ప్రజలు ప్రభుత్వానికి బాండ్ల రూపంలో అప్పు ఇవ్వగలిగిన పరిస్థితి ఉంది. దానిని వినియోగించుకొమ్మని మేము చెపుతున్నాం. నేషనల్ సెంటిమెంట్స్‌తో మన కాళ్ల మీద ఆధారపడి మనం అభివృద్ధి

కావడానికి అవకాశం ఉంది, ఈ అవకాశాన్ని వినియోగించుకోకుండా ప్రపంచ బ్యాంకు అప్పుకొరకు అర్రులు చాచవద్దని మేము కోరుతున్నాం. ఎప్పటికైనా సరే, ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తెచ్చుకొన్న ఏదేశం అయినాసరే తిరిగి వాళ్ల కాళ్లమీద పడి అప్పు అడిగే పరిస్థితి వచ్చింది. సౌత్ కొరియా అన్నారు, సౌత్ కొరియాలో ఒక నుడికారం వుంది. ఎవరైనా పాతగుడ్డలు కొని వేసుకొనివోతే ఓహో, ఇది ఐ.ఎం.ఎఫ్. ఫాషనా? భలే గుడ్డలు వేసుకువచ్చావయ్యా అని సౌత్ కొరియాలో అంటున్నారు. నేను ఈ విషయం చెప్పక తప్పదు. కొత్త గుడ్డలు కూడా కాదు, పాత గుడ్డలు కొనుక్కుని తొడుక్కుని మార్కెట్లోకి పోతే ఓహో, ఐ.ఎం.ఎఫ్. ఫ్యాషనా? భలే గుడ్డలు వేసుకొచ్చావయ్యా అని సౌత్ కొరియాలో అంటున్నారు అధ్యక్షా, నేను రుజువు చేస్తాను...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– చైనా ఎక్కడినుంచి డబ్బులు బారో చేస్తోందో చెప్పండి. 9, 10శాతం ఎక్కడినుంచి తెస్తున్నారు?

జక్కా వెంకయ్య:– చైనా సంగతికూడా చెబుతాను. చైనా వారి ఫారిన్ ఎక్స్‌పోర్టులో వారి టోటల్ ప్రొడక్షన్‌లో 14 పర్సెంట్ వారు లోన్ చెల్లించవలసిన పరిస్థితి. ఫారిన్ ఎక్స్‌పోర్టులో 30 పర్సెంట్ డెట్స్ సర్వీసుకు చెల్లించవలసిన పరిస్థితి ఉంది. అందువల్ల చైనాతో మనం పోలిక పెట్టుకోవలసిన పనిలేదు. వారి ఫారిన్ బైలేట్రల్ బ్రేడ్ 100 బిలియన్స్, మనదేమో 10 బిలియన్స్. అందువల్ల చైనాతో మనం పోలిక పెట్టుకోవలసిన పనిలేదు. ఒక డిబేట్ పెట్టండి, చైనాలోని ఆర్థిక వివరాలన్నీ పాయింట్ టు పాయింట్ నేను చెప్పగలను. చైనా ఆర్థిక పరిస్థితి, ఫారిన్ ఎక్స్‌పోర్ట్స్ అన్నీ చెప్పగలను...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– 20 ఏళ్ల క్రితం చైనా ఇంకా పేదరికంలో ఉంది. చైనాలో తిండి దొరకదు, కేవలం పాములు దొరుకుతాయి, కేవలం పాములే తింటారట అని ఆరోజుల్లో మనం చెప్పుకొనే వాళ్లం. 20 ఏళ్ల క్రితం మనం అట్లా మాట్లాడుకొనేవాళ్లం. కాని 20 ఏళ్ల తరువాత ఈరోజు మనకంటే ముందుకు పోయారు. మనకంటే ముందు వారు రిఫామ్స్ మొదలుపెట్టారు కాబట్టి మనకంటే ముందుకు పోయే పరిస్థితికి వచ్చారు, అది మీరు మరచిపోవద్దు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– ఇప్పుడుకూడా పాము మాంసం బాగా తింటారు, ఇటీజ్ ఎ కాస్ట్‌లీ ఫుడ్...

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– చైనాలో రిఫామ్స్ వల్ల ముందుకు పోయారు. దక్షిణ కొరియా గురించి వారు మాట్లాడారు కాని ఉత్తర కొరియా గురించి మాట్లాడడం లేదు. మనకు ఏవి కన్వినియంట్‌గా వున్నాయో వాటి గురించి మాట్లాడుతూ రెండు గంటలు ఉపన్యాసాలు ఇస్తాం మనం...

శ్రీ జక్కా వెంకయ్య:- ఉత్తర కొరియావారు రాకెట్స్ తయారుచేసి ప్రపంచంలోని చాలా దేశాలకు అమ్ముతున్నారు. ఆ విషయం గమనించడం మంచిది. ఉత్తర కొరియాలో వరుసగా మూడేళ్లపాటు కరువు వచ్చినా ఏ దేశాన్నీ ఆశ్రయించకుండా పండిన కొద్ది ధాన్యాన్ని బ్లాక్ మార్కెట్ జరగనీయకుండా అరికట్టి అందరూ పంచుకొని ఎవరూ చనిపోకుండా నిలుపుకొన్నారు. మనకంటే చైనా వెనుకబడి వున్నా అక్కడ రిఫామ్స్ 1983లో ప్రారంభించారు, మన దేశంలో రిఫామ్స్ 1985లో రాజీవ్‌గాంధీ గారు ప్రవేశపెట్టారు. అంతేకాని మనకన్నా ముందుగా వారు మొదలుపెట్టారు కాబట్టి అభివృద్ధి చెందారనే కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రిఫామ్స్ పెట్టింది రాజీవ్‌గాంధీగారో, నరసింహారావుగారో కాంగ్రెస్‌వారే చెప్పాలి, కమ్యూనిస్టులు కాదు, అది కూడా అర్థం కాకుండా ఉంది...

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, కమ్యూనిస్టు వారు మాట్లాడినా మేమే జ్ఞాపకం వస్తే కొంచెం ఇబ్బంది అవుతుంది. అందువల్ల కంగారుపడమాకండి. ఒక విషయం చెపుతాను నోనియాగాంధీ నాయకత్వం క్రింద మొన్న మా పాలసీని గురించి క్లియర్‌గా చెప్పడం జరిగింది. మాది మిక్స్‌డ్ ఎకానమీ, లిబరైజేషన్ అంటే ఎక్స్‌ప్లాయిటేషన్ కాదు, Liberalisation means welth to poor. These are the three items in so far as the Congress in concerned.

శ్రీ జక్కా వెంకటయ్య:- అధ్యక్షా, చైనా వాడి జోలికి మనం పోవడం లేదు, అయితే చైనా గురించి అమర్త్యసేన్‌గారు వ్రాసారు, చైనాలో ల్యాండ్ రిఫామ్స్, డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ వెల్త్, పబ్లిక్ సెక్టార్ యూనిట్స్‌ను కాపాడుకొనే పద్ధతి - వీటన్నింటి గురించి ఈ మధ్యన అమర్త్యసేన్‌గారు పుస్తకం వ్రాసారు. అందువల్ల వారితో మనం పోటీ పెట్టుకోవడం బాగాలేదని చెపుతున్నాను. ఏదిఏమైనా మేము చెప్పేది తెలుగుదేశం పార్టీ గురించి, కాంగ్రెస్ పార్టీ గురించి కాదు. మేము చెప్పేది ఏమిటంటే ఆంధ్ర రాష్ట్ర ప్రజలను ఉత్తేజపరచి, ఆంధ్రరాష్ట్ర ప్రజలమీద ఆధారపడి అభివృద్ధి కావాలని కోరుతున్నాం తప్ప ప్రపంచ బ్యాంకు విధించిన షరతులకు లోబడి, వారు చెప్పిన వాటిని అమలుపరచి, వాళ్ల కాళ్ల క్రింద వుండి, వాళ్లు ఇచ్చిన అప్పులను తీర్చేందుకు మళ్లీ వాళ్ల దగ్గర అప్పులు తెచ్చుకునే హీనస్థితికి దిగజారిపోయే పరిస్థితి ఆంధ్రదేశానికి దాపురించకూడదని మేము చెపుతున్నాం. ప్రతి ఏటా 1.9 పర్సెంట్ ఉద్యోగులను తీసివేస్తామని ఒప్పుకొన్నారు, ఎందుకని ఇట్లా తీసివేయాలి? కంప్యూటర్లకు లక్షలాది రూపాయలు ఖర్చుపెడుతున్నారు, ఉద్యోగులను బయటకు నెట్టివేస్తున్నారు, వారు బ్రతకడానికి అవకాశం లేదు.

3.20 మ.

కంప్యూటర్లను పెట్టి, ఉద్యోగులను బయటకు నెట్టివేయడం ఎవరి బాగు కోసం? దేశమంటే మనుషులు–యంత్రాలు కాదు. ప్రభుత్వం అనేది మనుషులకు ఉద్యోగం చూపించి, తిండిపెట్టి, వారిని పోషించి వారి సర్వీసును తీసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయవలసిన ప్రభుత్వం యంత్రాల మీద మోజుపడి నిరుద్యోగులను చేసి, బయటకు నెట్టివేస్తే ఏవిధంగా రాష్ట్రం అభివృద్ధి అవుతుంది? ఎంత బ్యాకువార్డ్ ఎకానమీలో అయినా వ్యవసాయరంగంలో, వ్యవసాయ కార్మికుడికి రోజుకు 110 రూపాయలు పని చేస్తున్నాడు; అతనికి ఇచ్చేకూలి 18 రూపాయలు కూడాలేదు. పరిశ్రమల్లో ఒక కార్మికునికి రోజుకు 10 వేల వాల్యూ సర్వీసుకు అతనికి ఇచ్చేది 100 రూపాయలు కూడా వుండదు. అందుకని, నేను చెప్పేది ఏమిటంటే, ఆంధ్రరాష్ట్రంలో 8 కోట్ల ప్రజలు ఉన్నారు. ముఖ్యమంత్రి ఉద్యోగాలు తీసివేయడానికి ఒప్పుకున్నాడు. మీరు బలపరచమని చెప్పండి? ప్రజలు ఎట్లా ఆమోదిస్తారు? నాకు అర్థం కావడం లేదు. వారు కోరుకునేది సబ్సిడీలు ఇవ్వకూడదు – ఇచ్చేది వుంటే, క్యాపిటలిస్టులకు, ఫారెన్ క్యాపిటలిస్టులకు ఇవ్వాలని కోరుకుంటున్నది. దానికి అప్రూవ్ చేస్తుంది. దానికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకున్నది. ప్రజలకు సబ్సిడీలు ఇవ్వాలని అంటున్నాము. ఉత్పత్తి ప్యాకెజ్‌లలో రైతులకు సబ్సిడీలు ఇవ్వాలి. రైతులపై ఆధారపడండి? రైతుల దగ్గర పని తీసుకుని ఆంధ్రరాష్ట్ర అభివృద్ధిని చేయండి? 50 వేల కోట్ల పెట్టుబడి పెట్టగలరు రైతులు యీ ప్రభుత్వానికి. ప్రభుత్వం ముందు అవకాశం కల్పించాలి. ప్రపంచ బ్యాంకు షరతులు నాకు గుర్తు ఉన్నంతవరకు ఫైనాన్స్ మినిష్టరుగారు ఏమన్నారంటే, అప్పు ఇచ్చేవారు షరతులు లేకుండా ఊరకనే ఇస్తారా అని అన్నారు. ఇప్పుడు షరతులను మాపకుండా తస్పిలచుకునే పరిస్థితిలో మాత్రం వుండకూడదు. చైనాలోని షరతులు చెప్పారు – మేము ఒప్పుకున్నాము అని చెప్పడానికి ఎందుకు బంకు అథ్యక్ష, ఆరిపోర్టును పెట్టమంటే, ఫైనాన్స్ మినిష్టరుగారు ఒక స్టేటుమెంటును పెట్టి దీని మీద చర్చించమన్నారు. అయ్యా, మీరు ఎలా మాట్లాడారు? మినిట్స్ పెట్టండి? ఏమి తీర్మానించారు? ఎగ్రిమెంట్స్ పెట్టండి? అంటే, ఇవి పబ్లిక్కు సంబంధించి డాక్యుమెంటు లాగా రహస్యంగా పెడతామని వాదించడం పద్ధతికాదు. వారు వాదించకుండా వేఫ్ మినిస్టరుగారు చెప్పిన నిర్ణయాన్ని ఉదయం చెప్పివుంటే, గలాటా లేకుండా, గొడవ లేకుండా మేము ఒప్పుకునేవారము. అందుకని, ఫైనాన్స్ మినిస్టరుగారు ఏదో ఈ రహస్య డాక్యుమెంటు ఇవ్వమని చెప్పడం వల్ల ఇది జరిగింది. ఏది అయినా ఇంత సీరియస్ ఎగ్రిమెంట్స్ – షరతులకు ఆమోదించిన ప్రభుత్వం – షరతులకు ఆమోదించక ముందే అసెంబ్లీలో పెట్టి చర్చించవలసిన బాధ్యత వుంది. ఎందుకంటే, తాకట్టుపెట్టి, ఫిస్కల్ డెఫిషిట్ గురించి అన్ని షరతులు పెట్టవద్దు. ఇది అంతా ఏమిటి? మన రాష్ట్రంలో మనం ఉత్పత్తి చేసుకోవాలి. డొమిస్టిక్ ప్రొడక్ట్ పెరగలేదు. ప్రజల దగ్గర అడిగి తీసుకుని ఒక్కొక్కసారి పెట్టుబడులు పెట్టాల్సివస్తే ఫిస్కల్ డెఫినిట్ 5–7 పర్సెంటు పోయినా నష్టం లేదు. ఆ పనిమీద ఎందుకు ప్రయత్నం చేస్తున్నది వరల్డ్ బ్యాంకు? వరల్డ్ బ్యాంకు ఎందుకు చేస్తుంది అంటే, వారు కోరుకునేది సబ్సిడీలు ఇవ్వకూడదని. ఈ షరతులపై చర్చ జరిపి, అసెంబ్లీలో ఆమోదం కొరకు ముందే పెట్టాల్సి వుంది ఎగ్రిమెంటు చేసిన తరువాత బయటపెట్టకుండా దాటవేయడం అనేది ఒక రకంగా క్విన్‌గా, ట్రాన్స్‌ఫరెంటుగా రాష్ట్ర

ప్రభుత్వం రాలేదని మేము కామెంట్ చేస్తున్నాము. ఏది అయినాగాని, ప్రపంచ బ్యాంకు చెప్పిన షరతులు కష్టతరమైనవి కష్టపెట్టకుండా, కడుపుకొట్టకూడదు. రెవెన్యూ మీద వేసే, సహకార, పబ్లిక్ రంగాన్ని దెబ్బతీస్తే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు, పరిశ్రమలను రుగ్మతపాలి, కార్మికులను నిరుద్యోగులుగా చేయడం జరుగుతున్నది. అందువల్ల యీ షరతులు అటు ప్రజల ప్రయోజనాలకు అన్ని విధాల నష్టదాయకమని తెలియ చేస్తున్నాము. దీనివి ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆలోచించి మార్చుకోవడం మంచిది. అట్లా ప్రపంచబ్యాంకు మీద ఆధారపడకుండా, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూల మీద, పరిశ్రమల మీద ఆధారపడి ఆంధ్రరాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని చెప్పి మేము కోరుకుంటూ వాకు యిచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- సార్, ఆంధ్రప్రదేశ్ రీస్ట్రక్చరింగు ప్యాకెజ్ కింద ప్రభుత్వం యిచ్చిన రిపోర్టు కూడా వున్నది. ఆ ప్యాకెజ్ వ్యవసాయ కంపొనెంట్స్‌కు ఇమ్మెడ్‌మెంట్ వేయరు. ఫస్ట్ ఇరిగేషన్, రోడ్స్ మెయిన్‌టెనెన్స్, ప్రైమరీ ఎడ్యుకేషన్, ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంటు సర్వీసెస్, ప్రైమరీ హెల్త్ అండ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్, రీస్ట్రక్చరింగు ప్యాకెజ్‌కు 3,320 కోట్లు. The share of the World Bank assistance is Rs. 2172.80 crores and the balance amount of Rs. 1147.20 crores is being financed by the State Government. అయితే, గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక విషయం చెప్పారు. వరల్డ్ బ్యాంకునుంచి తీసుకున్నది కేంద్రప్రభుత్వం కూడా దాంట్లో పెట్టుబడి వుంటుందని-దీనికి 30 పర్సెంటు అవి చెప్తున్నారు. పూర్తి పెట్టుబడిన ప్రభుత్వం డాలర్సులో చెల్లించాలి. పేమెంట్ చేసే దాంట్లో ఏరకంగా చేయాలని అనుకుంటున్నారు? గతంలో 70 శాతం రాష్ట్రాలు, 30 శాతం కేంద్రం వుంచుకునేది. ఇప్పటికే ఇది వుందా? విదేశీమారకద్రవ్య కష్ట గ్రూపులను కేంద్రం ప్రోత్సహించేది. యిప్పుడు రాష్ట్రానికి ఇవ్వబడుతుందా? విదేశీమారకం ఒడిదుడుకులను రాష్ట్రప్రభుత్వమే భరించవలసి వుంటుంది. దీని మూలంగా భారం పెరుగుతుంది. యీ విషయం స్పష్టం చేయాలి. 30 పర్సెంటు కేంద్రప్రభుత్వం ఉంచుకున్నప్పుడు, 70 పర్సెంటు రాష్ట్రానికి ఇచ్చినప్పుడు పూర్తిగా, కేంద్రప్రభుత్వం బాధ్యత వహించదని గతంలో వుండేది. ఇప్పుడు పరిస్థితి ఏమిటి? డైరెక్టుగా ప్రపంచ బ్యాంకు మంచి తీసుకుంది, మనం బాధ్యత వహిస్తున్నాం. ఏమైనా కేంద్రం సహకరిస్తుందాయని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ వి. అశోకగజపతి రాజు:- శ్రీ వి.పి. సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రానికి ఇచ్చే ఆ పద్ధతి మారింది. అంతకు ముందు శ్రీ బాల్‌రెడ్డిగారు చెప్పింది కరక్టు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- కమ్యూనిస్టు సోదరులు అంటున్నారు. వారికి కూడా తెలుసు. దీనివి విదేశీ పెట్టుబడులతో ఏరకంగా అభివృద్ధి జరగదని పదేపదే చెప్పుతుంది. గ్రామీణ ప్రాంతంలో కులవృత్తులు, స్వదేశీ పెట్టుబడుల మీద శ్రద్ధ తీసుకోవాలని

చెప్పుతున్నాము: గతంలో కాంగ్రెసు ప్రభుత్వం అప్పుడు చెసింది ఓడంకెళ్ళి ప్రతిపాదన గాని ఒప్పందాన్ని వ్యతిరేకించాము. కాంగ్రెసు ప్రభుత్వం చేసిన దానివి ఇవాళ కేంద్ర ప్రభుత్వంలో బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటికి కాంగ్రెసు చెట్టిన విషయాలను, కాంగ్రెసు సమర్థతతో పాసుచేయవలసి వచ్చింది. ఆరోజు చెప్పిన దానికి యీ రోజు కట్టుబడవలసిన పరిస్థితి వున్నది. ప్రభుత్వంలోకి రాగానే, పూర్తిమెజారిటీ లేదని వ్యతిరేకిస్తే ఎంతో కష్టం- అది చేస్తామని ఊరుకునే పరిస్థితి వుండదు. ఎగ్రిమెంటు ప్రకారంగా గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా అప్పుచేస్తే రేపు వచ్చే ప్రభుత్వంకూడా బాధ్యత వహించాలి. వారు చేతులు దులుపుకుని పోయినా, ఏ ప్రభుత్వం వచ్చినా బాధ్యత వహించాలని వుంటుంది. కాబట్టి, మనం అప్పులు చేసేటప్పుడు కొంచెం జాగ్రత్తగా చేయాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పుతున్నారు. 30 వేల కోట్లు తెమ్మన్నారు కదా – తెస్తే ఎందుకు బాధ అని అన్నారు. ఇప్పుడు 30 వేల కోట్లు తెస్తే, ఏరకంగా, ఇవాళ 50 లక్షల ఎకరాలు పంటలు పండించుకుంటే, సాగుబడిలోకి తెస్తే, 2 వేలు, 3 వేలు మె·వా· విద్యుత్ ఉత్పత్తిచేస్తే వీముడ్డిస్తున్నారు. అంటున్నారు- మంచిర్యాల్ నుంచి కాకినాడ ఓడరేవును అభివృద్ధి చేసుకుంటే మత్స్యకార్మికులు లాభపడతారు. విద్యుత్తును పెంచుకోగలుగుతాము.

3·30 మ· వ్యవసాయ పరంగా రు· 10 వేల కోట్ల రైతులు ఆర్థికంగా పెంచుకుంటే, దాని వల్ల ప్రభుత్వానికి చాలా లాభాలు వస్తాయి· ఎలక్ట్రిసిటీ విషయంలో లో వోల్టేజి ప్రాబ్లమ్ ఉంది· రైతులు మొరపెట్టుకుంటున్నారు· 18 గంటలు ఇవ్వాలంటే, 3000 వేల మేగావాట్లు థర్మల్ పవర్ ఉత్పత్తి చేస్తే ఇవ్వగలుగుతారు· రాష్ట్రంలో లోవోల్టేజి ప్రాబ్లమ్ ఉండదు· మోటార్స్, ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోవు· అభివృద్ధిని కాంక్షించేవాడిని నేను· రు· 3 వేల కోట్లు అప్పు తెచ్చిన దానికి మేము అడగడంలో తప్పేముంది? అప్పు తేవాలి· అయితే దేనికి ప్రయారిటీ ఇవ్వాలి? వ్యవసాయానికి ప్రయారిటీ ఇవ్వాలి· గ్రామాలలో అగ్రికల్చర్ క్రింద 70 శాతం మంది ఉన్నారు· వారికి ప్రయారిటీ ఇవ్వడం లేదు· ప్రభుత్వం ప్రయిమరీ ఎడ్యుకేషన్ విషయంలో చాలా చెప్పింది· దీని విషయం చూస్తే, 37 వేల టీచర్స్‌ను నియమించమన్నారు· పేరా టీచర్స్‌ను పెట్టేక్ చెయ్యడం ఏమిటి? ప్రభుత్వపరంగా పాఠశాలలు నడవాలి· విద్యను ప్రభుత్వం అందరికి అందించాలి· నిరక్షరాస్యత ఇంకా 52 శాతం ఉంది· అక్షరాస్యత తీసుకురావడానికి ప్రభుత్వం అక్షరజ్యోతి పథకం క్రింద కోట్ల రూపాయలు ఖర్చు చేసింది· కేంద్రప్రభుత్వం ఇచ్చిన డబ్బు ఏమయింది? ఏరంకగా చేస్తున్నారనే లెక్కలు కావాలి· పథకాలు మంచివే· అందరికీ విద్యను అందించడంలో చేసిన శ్రద్ధ తక్కువ· ఇది ప్రధానం ప్రభుత్వపరంగా పాఠశాలలు నడపడానికి లేదు· అది నష్టాలతో కూడుకున్న పని· ప్రయివేటులోనే పాఠశాలలు ఇవ్వాలి· కమిటీలు వేసుకోవాలి· ఇష్టం వచ్చినట్లు టీచర్స్‌ను నియామకం చేసుకోవాలి· ఇది ఎంతవరకూ సమంజసం? సుమారు రాష్ట్రం మొత్తంలో రు· 3 వేల కోట్లు విద్యమీద ఖర్చు పెడుతున్నారు· రానురాను అది రు· 5 వేల కోట్లకు పెరుగుతుందని అనుమానం· ప్రతిదీ పెరుగుతోంది· దానికి భయపడి అన్నిటినీ ప్రయివెట్టీక్ చేస్తే అది మంచిదేనా?

అట్టడుగున గల వర్గాలు, లేదా వెనుకబడిన వర్గాలు, గ్రామీణ ప్రాంతాలలో గల ప్రజానీకానికి ప్రభుత్వ పాఠశాలలే శరణ్యం. పబ్లిక్ స్కూల్స్, ప్రయివేట్ స్కూల్స్ కుక్కగొడుగుల మాదిరిగా వస్తున్నాయి. వీటివల్ల సామాన్య ప్రజలకు మేలు జరగదు. డబ్బు కట్టగలిగేవారు ఉంటే సరే. దానికి అభ్యంతరం లేదు. సోషలిస్ట్ లేని వారి సంగతేమిటి? థ్రీ ఎడ్యుకేషన్ ఉండాలి. దానిని తొలగించరాదు. సబ్సిడీ కాదు. విద్య ఉచితంగా అందించడం ప్రభుత్వబాధ్యత. ప్రభుత్వం ఆ బాధ్యత తీసుకోవాలి. అది తీసుకోకుండా ఏం పట్టదు అంటే చాలా బాధాకరం. అక్షరాస్యత ఎన్ని సంవత్సరాలకు సాధించగలుగుతారు అనేది ఆలోచించాలి. 50 సంవత్సరాలయినా 52 శాతమే అక్షరాస్యత ఉంది. దేశం పరిస్థితి ఇంతే. రాష్ట్రం పరిస్థితి ఇంతే, ఆరోగ్యం విషయం చూస్తే ఆరోగ్యమే మహాభాగ్యం అని అంటారు. హెల్త్ అందరికీ కావాలి. దీని విషయంలో ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. ఎన్నో కార్పొరేట్ హాస్పటల్స్ వచ్చాయి. పి.హెచ్.సి.లు పేరుకే ఉన్నాయి. కానీ అక్కడ మందులు ఇచ్చేవారు ఉండరు. డాక్టర్స్ ఉండరు. నర్సులు ఉండరు. స్వీపర్ ఉండరు. పేరుకు మాత్రమే ప్రయిమరీ సెంటర్ అని ఉంటుంది. మారుమూల గ్రామాలకు డాక్టర్స్ పోరు. అప్పాయింట్ చేసినా, మళ్ళీ మా వద్దకే రికమండేషన్‌కు వస్తారు. అదిలాబాద్ పోను, మహబూబ్‌నగర్ పోను అంటారు. పి.హెచ్.సి.ల విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవడం లేదు. ఎంతవరకూ ఈ విషయంలో చర్య తీసుకుని సాధిస్తారు అనేది ఉంది.

ప్రభుత్వ ఉద్యోగస్థులు 10 లక్షలమంది ఉన్నారు. ప్రపంచబ్యాంక్ కండిషన్ పెట్టినప్పుడు, ప్రభుత్వ ఉద్యోగస్థులను సంవత్సరంవారీగా మెల్లిగా తగ్గిస్తామని కంప్యూటర్స్ విధానం తెస్తామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్థులను తగ్గించాలి అనేది కండిషన ప్రపంచబ్యాంక్ అని కానీ, వెల్ఫెర్, టెక్నాలజీ విషయాలు ఆలోచిస్తే, ఈ రకంగా గవర్నమెంట్ ఎంప్లాయీస్‌ను తగ్గిస్తూ పోతే, చివరకు ఉద్యోగస్థులు ఎవరూ అక్కర లేదా: ప్రతీదీ ప్రయివేట్‌పరం చేస్తారా? ప్రభుత్వం పనిచేస్తుందా? ఒక్క పోలీస్ డిపార్ట్‌మెంట్ మాత్రమే ఉంటే సరిపోతుందా, మిగతావన్నీ ప్రయివేటు కావాలి అని అంటున్నాను. ఈ రకమైన ఆలోచన ఎందుకు వస్తోందో అర్థం కావడం లేదు. రాష్ట్రం కానీ, దేశం కానీ అభివృద్ధి కావాలి. అభివృద్ధినీ కాంక్షించేవాడినీ నేను.

(బెల్)

ఛైర్మన్:- సబ్జెక్ట్‌మీద మాట్లాడండి. 10 నిమిషాలయింది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- లేదు అధ్యక్షా, 5 నిమిషాలే అయింది. నేను అభివృద్ధిని నిరోధించేవాడిని కాదు. ఉద్యోగస్థులను, పబ్లిక్ సెక్టార్‌లోని కార్పొరేషన్స్‌ను మనం ఏ ఉద్దేశంతో పెట్టాము, అందులో వయిలేట్ అయినామా అనేది అంటున్నాను. కార్పొరేషన్స్ కానీ, అక్కడ పనిచేసే కార్మికులు కానీ, ఉద్యోగస్థుల విషయం కానీ ఆలోచిస్తే, ఏది నష్టంలో ఉంది? ఆర్.టి.సి.నే తీసుకోండి. 1 లక్ష మంది కార్మికులు పనిచేస్తారు. కోట్ల రూపాయల ఫ్యాపర్ ఉంది. గర్వంగా చెప్పుకోవచ్చు. ఆర్.టి.సి.కి సంబంధించి దేశం మొత్తంలో కూడా మన రాష్ట్రం ప్రథమస్థానంలో ఉంది. మంచి బస్సులు ఉన్నాయి.

డ్రాయివర్స్ ఉన్నారు. కార్మికులు బాగా ఉన్నారు. అడ్మినిస్ట్రేషన్ బాగా ఉంది. కొన్ని లోపాలు ఉండవచ్చు. అంత మాత్రాన ప్రయివేట్ కారాదని మా ఆలోచన. ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు ప్రయివేట్ కాకుండా, ఆనాడు నీలం సంజీవరెడ్డిగారు అన్ని రోడ్స్‌ను జాతీయం చేశారు. ఆర్.టి.సి. నడవాలి అన్నారు. ప్రయివేట్ చేస్తే ఎట్లా? ఇది సాధ్యం అవుతుందా? కోట్ల రూపాయలు వారికి ధారాదత్తం చేస్తారు. అట్లాగే కోఆపరేటివ్ సెక్టారులో రైతులు ఉన్నారు. షుగర్ ఫ్యాక్టరీస్ ఉన్నాయి. నిజాం షుగర్ ఫ్యాక్టరీ వచ్చింది. రైతులు బాగుపడుతున్నారు. బయట వారికి ఇస్తే డబ్బు ఇవ్వరు. రాత్రికి రాత్రి పోతారు. రైతులకు సమయానికి డబ్బు దొరకదు. కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ ఎన్నో ఆస్తులు పెంచుకున్నాయి. అయినా షక్కర్‌భవన్ కూడా అమ్ముకుంటున్నారు. ఎందుకు? అదే రకంగా స్పిన్నింగ్ మిల్స్ ఉన్నాయి. చేనేత కార్మికులకు కానీ, రైతులకు కానీ స్పిన్నింగ్ మిల్స్ చాలా అవసరం. ఇవన్నీ మూతపడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో బ్రతికే పరిస్థితి లేదు. పట్టణ ప్రాంతాలలో కార్మికులకు ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేదు. అన్నీ మూతపడిన తరువాత ప్రజలు ఏంచేసి బ్రతకాలి? గతంలో ఆర్.టి.సి. పెట్టడం తప్పయిందా? షుగర్ ఇండస్ట్రీస్ పెట్టడం తప్పయిందా? అన్నీ మూతపడిన తరువాత ఎట్లా కార్మికులు బ్రతుకుతారు? వి.ఆర్.ఎస్. తీసుకున్న వారికి సంవత్సరం అయినా ఆ డబ్బు ఇవ్వరు. వారిని బజారుపాలు చేస్తున్నారు. వారి నుండి పని తీసుకోరు. ప్రొడక్షన్ రాదు. వి.ఆర్.ఎస్. డబ్బు ఇస్తామని సంవత్సరాలయినా ఇవ్వరు. ప్రాపర్టీ అమ్మిన తరువాత ఏం చేస్తారు? ఇస్తారనే నమ్మకం లేదు. గతంలో పి.వి. నరసింహారావుగారు ఉండగా గోల్డెన్ షేక్‌హ్యాండ్ అని తెచ్చారు. కేంద్రంలో అదే పరిస్థితి ఏర్పడింది. కేంద్రం చేసింది ఇక్కడ మనం చేసినా, ఇది హర్షించదగిన విషయం కాదు. ఐ.డి.పి.ఎల్., బి.హెచ్.ఇ.ఎల్., హెచ్.సి.ఎల్, హెచ్.ఎ.ఎల్ సంస్థలను కాపాడాలని అంటున్నాము. బర్నాలా గారు అప్పుడో, ఇప్పుడో ఐ.డి.పి.ఎల్.కు రు. 200 కోట్లు ఆ రకంగా ఇస్తూ కాపాడడం జరుగుతోంది. ఐ.డి.పి.ఎల్‌లో తయారయిన టాబ్లెట్ ధర రు. 1 అయితే, బయట రు. 5కి దొరుకుతున్నది. మనం పబ్లిక్ సెక్టార్‌ను ఎందుకు పెట్టాము? గౌరవ ముఖ్యమంత్రి గారు రైతుబజారు పెట్టారు. ఎందుకు పెట్టారు?

3.40 మ. అంటే సామాన్య ప్రజలకు నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండాలి. తక్కువ ధరకు దొరకాలనే ఆలోచన. ఆ రోజున కూడ ఈ ఆలోచన చేశారు. అడ్మినిస్ట్రేషన్‌లో ఉన్నవారు కొంతమంది అవినీతి పరులు దానిని నాశనం చేసే పంధాలోఉండి ప్రైవేట్ వారికి చేయూతనిచ్చే వారు ఉండి ఉంటే వారిమీద కఠిన చర్యలు తీసుకోండి. కోఆపరేటివ్ సెక్టారులో మనం ఎన్నో పనులు చేయగలుగుతాము. ఎన్నో సాధించుకోగలుగుతాము. మొదటి నుంచి చెబుతున్నాము. మనం కుటీర పరిశ్రమ, మనకున్నటువంటి స్వదేశీ ఉత్పత్తి మీద మనకు నమ్మకం ఉండాలి. విశ్వాసం ఉండాలి. గౌరవ ముఖ్యమంత్రి గారు డ్వాక్రా విషయంలో కానీ, కుటీర పరిశ్రమల విషయంలో కాని నేను బజారులు పెడుతున్నాను రు. 10 కోట్లకు అమ్మారని చెబుతున్నారు. ఆ రకంగా చైతన్యవంతం చేసి ఇటువంటి విషయాలలో ముందుకు రావాలి. అటువంటి దానిలో క్రొత్త తున్నాము.

అదే రకంగా రేషన్ కార్డుల విషయంలో తెల్లరేషన్ కార్డులు కోటిపది లక్షలు పింక్ కార్డులు 50 లక్షలు ఉన్నాయి. మన రాష్ట్ర జనాభా ఏడు కోట్లు, ఎనిమిది కోట్లు, పది కోట్లు ప్రభుత్వానికి తెలియాలి. సెన్సెస్ ప్రకారం, ఏడుకోట్లు ఉన్నా కుటుంబానికి భార్య, భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నా నలుగురవుతారు. ఇవ్వాళ కోటి 65 లక్షలు మీరు లెక్క చూసుకున్నట్లయితే 6 కోట్ల ఆరవై లక్షలవుతారు. సుమారు ఏడు లక్షలు ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు విషయం ఆలోచిస్తే లెక్కలు సరిపోతున్నాయా? బోగస్ ఉంటాయి కాబట్టి వాటిని తొలగించవలసిన అవసరం ఉంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రాజకీయ నాయకులు పూర్తిగా అందుకే విశ్వాసం కోల్పోతున్నారు. క్రెడిబిలిటీ కోల్పోతున్నారు. ఈరోజు అన్ని పొలిటికల్ పార్టీస్ ఇక్కడ ఉన్నారు. ఉపన్యాసాలు సి.పి.ఎం. కాని, మీరు కాని కాంగ్రెస్ వారు కాని ఇష్టం వచ్చినట్లు దంచేస్తున్నారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- వాస్తవాలు చెబుతున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వినండి మీరు కూడా వినాలి. వాస్తవాలు కాదు. ఓపిక ఉండాలి. గవర్నమెంట్స్ రన్ చేసేవారు మాట్లాడడం కరక్టుకాదు. సి.పి.ఎమ్. వారు మాట్లాడితే నాకు బాధ లేదు. వారు ఎక్కడా గవర్నమెంట్ రన్ చేయడం లేదు. వారికి సాధకబాధకాలు తెలియవు. వారేం మాట్లాడినా చెల్లుతుంది కాని సి.పి.ఐ. రెండు గవర్నమెంట్స్ రన్ చేస్తున్నారు. కాంగ్రెస్ వారు 5, 6 గవర్నమెంట్స్ రన్ చేస్తున్నారు. మీరు గవర్నమెంట్ రన్ చేస్తున్నారు. ఈ రోజు మీ గవర్నమెంట్‌లో ఎక్కడైనా కిలో రు. 3.50 లకు బియ్యం ఇస్తున్నారా? ఎక్కడా ఇవ్వడం లేదు. ఈ రోజున కరెంటు రు. 50 లకు ఇస్తున్నాము. వెస్ట్‌బెంగాల్‌లో అయితే 50 పైసలు, 65 పైసలు పర్ యూనిట్ ఇస్తున్నారు. మనం 16 పైసలు, 15 పైసలకు ఇస్తున్నాము. ఈరోజు మనం ఆలోచిస్తే నేను డిబేట్ కూడ పెట్టమన్నాను. వెల్‌ఫేర్ ప్రోగ్రామ్స్, సంక్షేమ కార్యక్రమాలు భారత దేశంలో ఏ ప్రభుత్వం అయినా సరే ఆంధ్రప్రదేశ్ కంటే ఎక్కువ ఇస్తుంటే నేను ఛాలెంజ్ చేస్తున్నాను. డిబేట్ పెట్టమని అడుగుతున్నాను. పేదవారికి ఇచ్చారో, లేదో మాట్లాడుదాము. 80 శాతం 1 కోటి 13 లక్షలు మనం వైట్‌కార్డులు ఇచ్చి . బియ్యం ఇస్తున్నాము. రు. 1100 కోట్లు ఖర్చు పెడుతున్నాము. ఉపన్యాసాలు మనం చెబితే ఎవరూ నమ్మరు. ఏదో ప్రజల కోసం కాదు. మన కోసం మనం చెప్పుకునే పరిస్థితి వస్తే ప్రజలు నమ్మరు. అందుకే ప్రజల విశ్వాసం పూర్తిగా కోల్పోతున్నామని తెలియజేస్తున్నాను.

శ్రీ జక్కా వెంకయ్య:- తమిళనాడులో కరెంటు ఫ్రీగా ఇస్తున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- తమిళనాడు కాదు. మీ గవర్నమెంట్స్ కేరళ, వెస్ట్‌బెంగాల్ చెప్పండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఒక రిక్వెస్టు సార్. ఫ్రీగా ఇవ్వమని అనడం లేదు. ఈ ప్రభుత్వాన్ని నడపవద్దు అనడం లేదు. మీరు అన్ని ఫ్రీగా ఇవ్వాలని ప్రభుత్వం మునిగిపోవాలని అనడం లేదు. మేము మీ ప్రభుత్వం ఉండాలని ఆశించేవారం. మా ప్రభుత్వానికి సంకీర్ణంగా ఇన్‌డైరెక్టుగా సపోర్టు చేస్తున్నారు. మన గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియాలి. మీ బి.జె.పి. వారు ఏమి చేస్తున్నారు అంటున్నారు? మొన్ననే వాజ్‌పాయీగారు ప్రకటించారు. సంపాదనలేని వృద్ధులకు పది కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామని చెబుతున్నారు. అది మేరు అర్థం చేసుకోవడం లేదు. ఉచితంగా ఇస్తామన్నారు. పంజాబ్‌లో కరెంట్ ఛార్జీ ఏమి వసూలు చేస్తున్నారో, మన రాష్ట్రంలో ఏమి వసూలు చేస్తున్నారో అది ఆలోచించండి. ఏది ఏమయినప్పటికీ సబ్సిడీ అన్నప్పుడు రైతుకు మనం ఏమి మేలు చేస్తున్నాము? రైతుకు మేలు చేయడం లేదన్నదే మా బాధ. మేము ఉపన్యాసాల గురించి చెప్పడం కాదు. కొన్ని విషయాలను వాస్తవాలను చెబుతున్నాము.

ఎంప్లాయీమెంట్ విషయంలో, రేషన్ కార్డుల విషయంలో, పబ్లిక్ సెక్టార్ విషయంలో ఇవన్నీ జరుగుతున్నప్పుడు మనకు ప్రభుత్వాన్ని అడుగవలసిన బాధ్యత ఉంది. ప్రభుత్వాన్ని అడగడమంటే మొత్తం ఫ్రీగా ఇవ్వమని చెప్పడం కాదు. ఇవ్వాళ కేంద్ర ప్రభుత్వం పెంచిన దానికి ఒప్పుకుంటున్నారు. రు. 9.50 లకు పింక్ కార్డుమీద బియ్యం ఇస్తామంటున్నారు మేము వద్దనడం లేదు. దానిని వ్యతిరేకించడం లేదు. రేషన్ కార్డుల విషయంలో లేని వారికి ఇవ్వాలి. ఈ విషయం చెప్పండి. లక్షలాదిమందికి రేషన్ కార్డులు లేవు. అటువంటి వారికి ఇవ్వండి. లెక్క ప్రకారం కార్డులిచ్చి బోగస్ కార్డులుంటే తీసి వేయమని చెబుతున్నాము, తప్పు అంటే ఎలా?

ఛైర్మన్:– డిస్కషన్ వరల్డ్ బ్యాంకు లోన్స్ గురించి. రేషన్ కార్డుల మీదకాదు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఐ.సి.డి.ఎస్ ప్యాకేజీ గురించి వాస్తవానికి....

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– రెండురూపాయలకు కిలో బియ్యం ఇచ్చినప్పుడు 1989లో ఓడిపోయారు. ఇది కారణం కాదు. ఫ్రీగా ఇచ్చామా, తక్కువకు ఇచ్చామా అని కాదు. సబ్సిడి ఇస్తేనే గెలుస్తామంటే అని ఎవరైనా భ్రమ పడితే కాదు.

శ్రీమతి ఎన్.లక్ష్మీ పార్వతి:– మళ్లీ 94లో అంతకన్నా డబుల్ వచ్చింది.

శ్రీ పువ్వాడనాగేశ్వరరావు:– అంతకన్నా డబుల్ వచ్చింది. రేపు మళ్లీ పోదని ఏమీ చెప్పలేము. ప్రజలు అనేక విషయాల మీద రియాక్ట్ అవుతారు. ప్రజలు రియాక్ట్ అయినప్పుడు తీర్పు ఇస్తున్నారు. అందుకని ఫలానా దానిలో అలా ఇస్తే గెలుస్తామని కాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- బెంగాల్‌లో 42 సెక్షనలుంది. మొన్న మేము పోయినప్పుడు అడిగాము. ఒక జిల్లాలో ఎక్కువ ఉంది. ఒక జిల్లాలో తక్కువ ఉండి. ఒక్కో జిల్లాకు ఒక్కో తీరుగా ఉండి. కేరళ, బెంగాల్‌లో భూసంస్కరణలు అమలు చేశారు. కూలీ వారికి రు. 50 లు ఆడ, మగ తేడాలేకుండా రోజుకు దొరికే విధంగా గ్యారంటీ ఇచ్చారు. దానివల్ల పేదల చేతులలో డబ్బులు ఆడుతున్నాయి. అది మీరు చేయలేదు. వారు చేసింది మీరు చేయలేదు. మీరు చేసింది వారు చేయలేదు. ఎవరూ చేయలేనిది చెప్పడం బాగోలేదు. ఎవరి పద్ధతిలో వారు చేశారు. రు. 50 లకు ఇస్తామని వాగ్దానం చేసి ఇచ్చింది మీరు. ఆ వాగ్దానం చేసి మీరు వచ్చారు. వారు ఆ వాగ్దానం మీద రాలేదు. వారు ఇచ్చిన వాగ్దానం భూమి పంచుతాము, కూలి పెంచుతామని చెప్పారు. వారు వచ్చారు. చేశారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఐ.సి.డి.ఎస్. ప్యాకేజీ గురించి ఈ కొత్త ప్యాకేజీల విషయంలో...

శ్రీ ఎమ్. కోదండరెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా ఆవేశంగా మాట్లాడుతున్నారు ఈ రోజు. వారు సవాలు విసిరారు. మొత్తం దేశంలో కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాలలో ఎక్కడైనా రు. 3.50 లకు కిలో బియ్యం ఇస్తున్నారా అని. నేను మనవి చేస్తున్నాను. ఎలక్షన్ మ్యానిఫెస్టోలో చాలా ఆర్భాటంగా చెప్పుకున్నారు. తరువాత ఎత్తివేశారు. 5 సంవత్సరాలు కంప్లీట్ కాలేదు. మూడు సంవత్సరాలు కంప్లీట్ కాలేదు. ఈ మూడు సంవత్సరాలలో రు. 5 కోట్ల పన్నులు అదనంగా వేశారు. ఇది ఏ రాష్ట్రంలోనైనా ఉందా? ఇన్ని కోట్ల రూపాయలు పన్నులు వేసినది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- కోదండ రెడ్డిగారు, మీరు వేసిన పన్నులే. మేము ఏమీ వేయలేదు. మీరు 1992లో రు. 2.00 లనుంచి 3.50 లకు చేశారో అదే పెట్టాము. కరెంటు ఛార్జీ రు. 50లకు పెంచారు. అదే పెట్టాము. అంతేకాని అది పట్టుకుని అదనంగా పన్నులు వేస్తున్నారని మీరు కావాలని ప్రజలలోకి పోయి చెప్పుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప ఏమీ కాదు. కాంగ్రెస్ పార్టీవారు ఏదయితే పెంచారో అవే ఉంచి కంటిన్యూ చేశాము. ఒకప్పుడు ఆ డబ్బు అంతా మీరు తీసేశారు కాని ఆ డబ్బుతో మేము అభివృద్ధి కార్యక్రమాలకు పోతున్నాము. తప్ప ఇంకోటి కాదు. క్లియర్‌గా మీరు ఆలోచించండి. కిలో రెండు రూపాయల బియ్యం రు. 3.50 లకు పెంచింది మీరు. రు. 50 లు కరెంటు మేము ఏ స్లాబ్ అయితే పెట్టామో ఆ స్లాబు కూడా 1992లో మీరు పెంచింది. దాని కంటే పెంచింది ఏమీ లేదు. అవే ఉన్నాయి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- నన్ను కన్‌క్లూడ్ చేయనివ్వండి, సర్. మధ్యలో నన్ను డిస్టర్బ్ చేశారు. రెండు నిముషాలలో ముగిస్తాను.

శ్రీ ఎమ్. కోదండరెడ్డి:– అధ్యక్షా, మధ్యలో ముఖ్యమంత్రిగారు లేవినందుకు నేను కూర్చున్నాను. మనదగ్గర లెక్కలున్నాయి సర్. మూడు పార్టీలు కరెంటు ఛార్జీలు పెంచారు. నీటి తీరువా పెంచారు. కేవలం అది ఒక్కటే కాదు. ముఖ్యమంత్రిగారి పేపర్‌మెంట్ ఉండి. 50 కోట్లు మేము అప్పుడు స్టాంప్ రేట్ పెడితే 8 రు. 50 కోట్లు డైరెక్టుగా ప్రజలపై భారం పడేట్లు చేస్తున్నారు. కరెంటు ఛార్జీలు పెంచారు. మూడు మూడికే పొద్దున్న నుంచి అంటున్నారు. మీ ఆర్థిక పాలసీ ఏమిటి అంటున్నారు. నేను మనవి చేస్తున్నాను. 6.9.1998న పంచమడి సదస్సులో ఒక తీర్మానం ఉంది. తీర్మానంలో మూడు విషయాలున్నాయి. ఇందులో ఆర్థిక వ్యవహారం విషయానికి వస్తే చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. "1995 ఆవడి మరియు పార్టీ యొక్క తరువాత తీర్మానాలలో స్పష్టం చేసినట్లు, సమాజంలోని సాంఘిక సమూహ మరియు పౌమ్య వాటాలకు కట్టుబడి ఉండాలని తిరిగి స్పష్టం చేయడం జరిగింది."

3.50 సాంఘిక న్యాయంతో పెరుగుదల జోడీ అయ్యేలా మిశ్రమ ఆర్థిక వ్యవస్థ ద్వారా
మ. సంవత్సరానికి సరాసరి 7-8 శాతం పెరుగుదల సాధించడానికి ప్రభుత్వం చేసిన కార్యక్రమాలకు కట్టుబడి వుంటుంది. ఇంతకంటే స్పష్టంగా ఏమి కావాలండీ? పొద్దున నుండి పడేపడే అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ పాలసీ ఏమిటీ అని అంటున్నారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, మన రాష్ట్రాభివృద్ధి విషయంలో డబ్బు ఎక్కడి నుండి తెస్తారు అంటే, మన ముఖ్యమంత్రిగారు మనమంటే మార్గం వుంటుందని అంటారు. మనమూ, మార్గం రెండూ వున్నాయి. రైతుల నుండి బాండ్స్ తీసుకురాండి. పారిశ్రామికవేత్తల నుండి బాండ్స్ తీసుకురాండి. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయండి. ముఖ్యమంత్రిగారు ప్రపంచం మొత్తం తిరుగుతున్నారు. పొలికాష్టర్ ఆంధ్రాపాస్టర్‌లో నడుస్తుంది. విమానం కొనుక్కొని ప్రపంచం మొత్తం తిరిగి రుమ్మనండి. యన్‌ఆర్‌ఐలను డబ్బు యివ్వమనండి. సింపుల్ యింటరెస్టుకు డబ్బు యివ్వమనండి. అటువంటి మార్గాల ద్వారా డబ్బు సేకరించండి. మన రాష్ట్రాభివృద్ధిని మనం పెంచుకోవాలి. విదుద్యోగ, పేదరికం తొలగించే విధంగా మంచి పథకాలు తీసుకురండి. అప్పులేని పప్పుకూడు కాకుండా చూడండి. అంతా అప్పుక్కింద పోతే ఎలా? రైతు కష్టపడి గేదెలను మేపి, వాటికి మేత, పాలు పిడికితే లీటర్‌కు రు.10, లేదా రు. 15 వస్తాయి. మీవరల్ వాటర్ బాటిల్ ఇంకా లీటర్‌ది రు.15 వుంది వ్యత్యాసం ఎక్కడ వుందనేది గమనించండి. ప్రపంచబ్యాంకు షరతుల ద్వారా ఈ రకమైన పరిస్థితి వచ్చే ప్రమాదం వుంది. గతంలో ప్రభుత్వం పబ్లిక్ ట్యాక్స్ యిచ్చేది. ప్రపంచబ్యాంకు ఒత్తిడి వల్ల పబ్లిక్ ట్యాక్స్ యివ్వనందువల్ల మీరు తాగే పరిస్థితి లేదు. పబ్లిక్ ట్యాక్స్‌కు కూడా మీటర్ పెట్టి ట్యాక్స్ కట్టండి అంటున్నారు. ఇక్కడి పిండి డబ్బు వసూలు చేసే విధానాన్ని వ్యతిరేకించడం తప్పా? ఈ విషయం చెప్పనందుకు గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అప్పు చేయాలి, వద్దనడం లేదు. రు.10 లక్షల కోట్లు అప్పుచేస్తామని విజన్ 2020లో చెప్పారు. సామాన్య ప్రజలకు అందుబాటులో

వుండేవిధంగా పన్నులు పెంచకుండా, ఖీతాలకు పరిపడే విధంగా సరుకులు అందుతే ప్రజలు సుఖపడతారు. ఖీతాలు తక్కువ, ధరలు ఎక్కువ అయితే ప్రజలు వ్యతిరేకిస్తారు. నాకు సమయం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి యస్. లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, మొత్తానికి గత 45 రోజులుగా ఈ చర్చ సభముందుకు రావాలని ప్రతిపక్షాలు పట్టుపట్టడం, ప్రభుత్వం అంగీకరించి చర్చను సభముందుకు తీసుకురావడం జరిగింది. ఈ యొక్క ఆర్థిక పునర్నిర్మాణ ప్యాకేజ్‌కు సంబంధించి కొన్ని ఎగ్రిమెంట్స్‌కూడా ఇక్కడ పెట్టడం జరిగింది. ఎగ్రిమెంట్స్ మీద మాట్లాడగలిగిన కెపాసిటీ నాకు లేదు. అదృష్టం కొద్దీ మాపార్టీ ఏరాష్ట్రంలో అధికారంలో లేదు అధ్యక్షా. అందువల్ల యధేచ్ఛగా ఈ ప్రభుత్వాన్ని విమర్శించడానికి అవకాశం ఏర్పడింది.

(ఇంటరప్షన్స్)

ఇది చంద్రబాబు వాయిదు గారి పార్టీ మాది యన్‌టిఆర్ తెలుగు దేశం. ప్రభుత్వాన్ని విశేషంగా విమర్శించడానికి రెఢీ కలిగివున్నందుకు సంతోషపడుతున్నాను. హోం మంత్రిగారు యిక్కడే యిలాగే వుండాలని ఆశీర్వదిస్తున్నారు. నవ్వినన నాపచేనే పండుతుంది. అక్కడివారు ఇక్కడ కావచ్చు, ఇక్కడి వారు అక్కడ కావచ్చు. మా పిన్సిపుల్ వల్ల, మాపోరాటం వల్ల తప్పకుండా సక్సెస్ అవుతాము. యస్.టి.రామారావు గారి ఆశయాలను, సిద్ధాంతాలను తీసుకురాగలుగుతాము. నేను గర్వంగా చెప్పుకోగలను.

అధ్యక్షా, అప్పులు తెమ్మకురావన్నా చెబుతున్నారని ముఖ్యమంత్రి అన్నారు. అప్పులు తెమ్మంటారు, మరలా వద్దంటారు అని వారు అర్థంచేసుకోవాలో, ఆవేదనపడ్డారో తెలియడం లేదు. అప్పులు తేవడం సర్వసాధారణమైన విషయం. కోటీశ్వరులైన అప్పులు తేవలసిందే. ఏ రాష్ట్రం అయినా, ఏదేశం అయినా పరస్పర రుణాలపైన ఆధారపడవలసిన అవసరం వుంది. కవి వెూడప్ప 'అప్పు చేయవి వాడు దున్నపోతై పుట్టున్' అని అన్నాడు. ఎక్కడ అప్పు చేయాలి, ఎక్కడ అప్పు చేయకూడదు అని తెలిసి అప్పు చేయడంలో ప్రభుత్వ పామర్శ్యం విరూపించుకోవలసిన అవసరం వుంది. ఈరోజు ముఖ్యమంత్రిగారు వరల్డ్ బ్యాంక్ మండి తెప్పన్న అప్పులకు వివరణ యిస్తూ" ఆంధ్రప్రదేశ్‌ను నేను ఆర్థిక సంస్కరణలతో చాలా ముందుకు, విజన్ 2020కి తీసుకువోతున్నాను. ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతాను" అని చెప్పడం జరుగుతొంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఒక విషయం గమనించాలి. మన దేశ ఆర్థిక పరిధానాలను, ప్రపంచ ఆర్థిక విధానాలను, ప్రపంచంలోని యితర దేశాల ఆర్థిక విధానాలను కంపేర్ చేసే ముందు ఆయా దేశాల పరిస్థితులు, మన రాష్ట్ర పరిస్థితులను మనం దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుంది. అక్కడ వుండే అడ్మినిస్ట్రేషన్, అదే విధంగా అక్కడి రాజకీయ పార్టీలు, వారి మ్యానిఫెస్టోలు, వాటివి అమలు పరచే ధోరణులు, రాజకీయ అవినీతి, అధికారుల యొక్క యిన్‌వాల్వ్‌మెంట్, దాన్ని నియంత్రించలేని పరిపాలకుల అసమర్థత

యివన్నీ మాడవలసి వుంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పి.వి. నరసింహారావు గారి కాలంలో సరళీకృత ఆర్థిక విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. వారు ఆ విధానం పక్కెజ్ అవుతుందని ఆశించారు. దాని వల్ల చాలా నష్టపోయాము. దానివల్ల భారతదేశం తేవ్ర ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కుంటున్న పరిస్థితిని మనం గమనించాలి. ముఖ్యమంత్రిగారు మాటిమాటికీ చెప్తారు, కొరియా, ఇండోనేషియాలతో పోలుస్తూ వుంటారు. అదేశాల విధానాలు, రూల్స్ వేరు. వారి కఠిన నియమాలు వేరు. చెప్తాము రిఫార్మ్స్ ద్వారా డెవలప్ చేసుకున్నారు. ఎంత కఠిన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా ఆ స్థాయికి వారు వ్యూహరచన ఆలోచించవలసి వున్నది. ఆంధ్రప్రదేశ్ చిన్న రాష్ట్రం. ఈ చిన్న రాష్ట్రాన్ని పెద్దపెద్ద దేశాలతో సరిపోల్చి చూడడం సరికాదు. మన రాష్ట్ర స్థాయికి, మనకుండే ఆర్థిక తాకానికి తగిన విధంగా మనం అప్పులు తీసుకోవాలి. తగు ఆదాయాన్ని పెంపొందించుకునే విధంగా వివిధ రంగాల్లోని రుణాలు కేటాయించవలసిందే. ఈరోజు వీరు సమర్పించిన డాక్యుమెంట్స్‌లో వాటన్నింటిని గురించి, ఖర్చు గురించి సమాచారం లేదు. కొన్ని సందేహాలు తీర్చవలసిన అవసరం ఈ ప్రభుత్వం మీద వుంది. ప్రధానంగా వరల్డ్ బ్యాంక్ అప్పు ఊరికే యివ్వదు. అంతకంత సంపాదన వుండేనే, కఠిన నిబంధనలను, సంస్కరణలను వారు చెప్పినట్లుగా అవరిస్తేనే, వారి మార్గంలో నడుస్తేనే. విదేశీ ఆర్థిక సంస్థలు అప్పు యివ్వడానికి ముందుకు వస్తాయి. అందువల్ల మనం ఉదాహరణగా చెప్పుకునే ఇతర దేశాల్నైన చెప్పినా, మలేషియా, ఇండోనేషియా, థాయిలాండ్ మొదల్నైన దేశాలు వరల్డ్ బ్యాంక్ ఆర్థిక సంస్కరణలకు లోబడి వాటిని ఫాలో అయి, దిక్కుతోచని స్థితిలో, ఆర్థిక మాంద్యంలో పడ్డ విషయం మనం దృష్టిలో వుంచుకోవాలి. మంచితోబాటు కొంత చెడు కూడా ఊపించినప్పుడే మనం ముందుకు పోవడానికి మరింతగా అవకాశం వుండే పరిస్థితి వుంది. ఆ దేశాల ఆర్థిక సంస్కరణల విషయం మన రాష్ట్రం ఒకసారి ఆలోచించవలసిన అవసరం వుంది. వాళ్ళు ఎందుకు ఫెయిల్ అయ్యారు? అలా ఫెయిల్ కాకుండా మన రాష్ట్రాన్ని ముందుకు నడపగలమా అనేది ఆలోచించుకోవాలి. ప్రభుత్వాలు ఎప్పుడు మారతాయో తెలియదు. కానీ రుణాలు మాత్రం దీర్ఘ కాలం అయినవి. మార్కెట్ విలువల్లో మార్పులు వచ్చి రూపాయి విలువ తగ్గి డాలరు విలువ పెరుగుతే, అంతా కలిసి తడిసి మోపెడవుతుంది. దీన్ని ఎవరు భరించాలంటే రైతులు, మధ్యతరగతి ప్రజలు, సామాన్య ప్రజలు భరించవలసి వుంటుంది. వీరిపై భారం మోపెడు అవుతుంది. మన ఆర్థిక పరిస్థితి మేరనుకున్నట్లు స్వర్ణాంధ్రప్రదేశ్ కాకుండా అప్పుల బాధలతో, అకలి చావులతో భయంకర పరిస్థితి ఏర్పడుతుంది. మీరు సిన్సియర్‌గా చేయాలనుకున్నప్పుడు దానికి సంబంధించిన నిబంధనలు సిన్సియర్‌గా ఫాలో కావలసిన అవసరం వుంది. ఈ ఆర్థిక సంస్కరణలను అనుసరిస్తే మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రధానంగా దృష్టిలో పెట్టుకుంటే, ఇక్కడ వుండే నేచురల్ రిసోర్సెస్‌ను డెవలప్ చేసుకొని, మన రాష్ట్రాన్ని బాగా తీర్చిదిద్దగలం అనే పరిస్థితిలో ప్రభుత్వం ముందడుగువేయవలసిన అవసరం వుంది. ఈరోజు అపోజిషన్ పార్టీస్ బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తున్నాయి. అన్ని ప్రతిపక్షాల వారు మీకు మిత్రులు. రాష్ట్ర భవిష్యత్తును, మీ భవిష్యత్తును దృష్టిలో వుంచుకొని, మీకు యిష్టమ్మ మలాలము

ప్రభుత్వం ఆలోచించి, తప్పకుండా అనుసరించవలసిన అవసరం వుంది. నాకు ప్రధానంగా కొన్ని సందేహాలు వున్నాయి. ఈరోజు వరల్డ్ బ్యాంక్ ఆదేశాల మేరకు విద్యుత్ బోర్డును రెండు ముక్కలు చేశారు. మనం 1959లో విద్యుత్ బోర్డును ఏర్పాటుచేసుకోగలిగాము. ప్రజల జీవనంలో అది కూడా ఒక భాగంలాగా కలిసిపోయింది. కేవలం 200 మెగావాట్ల స్థాపిత సామర్థ్యంతో స్థాపించబడిన విద్యుత్‌బోర్డ్ 40 సంవత్సరాల్లో 7329 మెగావాట్ల సామర్థ్యంతో వుంది. ఆ విధంగా పెంచగలిగాము. అదేవిధంగా రు.5.5 కోట్ల వార్షికాదాయంతో ప్రారంభం కాగా నేడు టర్నోవర్ రు.5,000 కోట్లకు పెంచగలిగాము. కేవలం రు.1500 కోట్ల రు.2,000 కోట్ల నష్టం వస్తుందనే దృష్టితో ప్రభుత్వం ప్రైవేటీకరించడానికి పూనుకుంది.

4-00 పి- దీని గురించి ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వుంది. మౌలిక సదుపాయాలు అయినటువంటి రోడ్స్ మొదల్నైన వాటి కోసం అప్పులు చేస్తే, ఆ అప్పులు తీర్చడానికి ప్రయత్నించినప్పుడు ఆ సదుపాయాలు సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోతాయి. ఇది ప్రభుత్వం గమనించవలసి వున్నది. అధికపన్నుల ద్వారా వచ్చే ఆదాయంలో అప్పులు తీర్చాలంటే ప్రజలకు పెనుభారం అవుతుంది. కాల్వల నిర్వహణ, మరమ్మత్తుకు సంబంధించి అయ్యే ఖర్చుమ రైతుల నుండి వసూలు చేయవలసిందిగా వరల్డ్‌బ్యాంక్ ఆదేశం. పేక్ సందర్ కూడా నోట్ చేశాను. ఇప్పటికి నీటితీరువా రెండుసార్లు పెంచాము. అదే విధంగా విద్యుత్ ఛార్జీస్ విపరీతంగా పెంచాము, శ్లాబ్ రేటు పెంచాము. నీటిపారుదల రంగం నుండి ప్రభుత్వం తప్పుకొని వినియోగదార్లకు అప్పచెప్పడం, ఉద్యోగుల నియంత్రణ, ప్రతి సంవత్సరం వీటి తీరువా సమీక్షించే విధంగా ప్రపంచబ్యాంకు పొజిషన్‌తో టీవో తయారు చేశాము. 2000 సంవత్సరం నాటికి నిర్వహణ ఖర్చు రైతులనుండి వసూలు చేయాలనేది సారాంశం. నిర్వహణ పన్ను వసూలు ప్రైవేటు సంస్థలకు, కాంట్రాక్టర్లకు అప్పచెప్పాలనేది టీవో సారాంశం. అందువల్ల నీటితీరువా విపరీతంగా పెరుగుతుంది. ప్రభుత్వం ఈ బాధ్యత నుండి తప్పించుకోవడం వల్ల రాష్ట్రాభివృద్ధి కుంటుపడే ప్రమాదం వుంది. ఒక్కసారి మంజూరయిన అప్పును సకాలంలో వినియోగించుకోకపోతే ప్రతి మూడు నెలలకు 0.5 శాతం నుండి 0.75 శాతం కమిట్‌మెంట్ ఛార్జీలు చెల్లించవలసిన అవసరం కూడా వుంది. కాల్వల నిర్వహణ మరమ్మత్తు ఖర్చు అవి రైతుల నుండి వసూలు చేయాలని బ్యాంక్ ఆదేశించిన ప్రకారం ఈ ప్రభుత్వం పోతుంది. రేషన్ బియ్యం ధర రు.3.50 నుండి జారీ ధరలో సగానికి పెంచబడుతుంది. అందువల్ల వినియోగం సరఫరా చేయవలసిన అవసరం వస్తుంది. గతంలో విదేశీ అప్పు 70 శాతం రాష్ట్రానికి యిస్తే, 30 శాతం కేంద్రం భరించేది. ఇప్పుడు డైరెక్టుగా రాష్ట్ర ప్రభుత్వం వరల్డ్ బ్యాంక్ నుండి అప్పు తీసుకుంటోంది. ముఖ్యమంత్రిగారి సమర్థతకో, ఆంధ్రప్రదేశ్ పట్ల వరల్డ్ బ్యాంక్‌కు వున్నప్రేమో తెలీదు. కేంద్రం ద్వారా అప్పులు తెచ్చినప్పుడు మారకద్రవ్యంలో వీర్పడిన ఎగుళ్ళు, దిగుళ్ళును కేంద్రమే భరించేది. ఇప్పుడు రాష్ట్రం బాధ్యత వహించాలి. 1992 నుండి ఇప్పటివరకు

విదేశీ అప్పులు బాగా పెరిగాయి. అందులో రాష్ట్రం వాటా, అప్పుల శాతం బాగా పెరిగింది. పదేళ్ల కాలంలో రు.10 వేల కోట్లకు అప్పు పెరిగింది. ఈ భారం మనందరి నెత్తిమీద పడుతోంది. ఒకటి విదేశీ అప్పు, రెండు, అంతర్గత అప్పు, మూడు ప్రపంచ బ్యాంకు అప్పు మూడు అప్పులు కలిసి ఎంతవుతుందనేది ప్రభుత్వం ఆలోచించాలి. ఇండియా, ఆంధ్రప్రదేశ్ అజెండా ఫర్ ఎకనమిక్ రిఫార్మ్స్ బుక్‌లో 40, 41, 42 పేజీలలో యిచ్చిన ప్రకారం నీటిపారుదల రంగంలో రైతులు పూర్తిగా నష్టపోయే ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడింది. రేపు మెయిన్‌టెనాల్ మీద అధికారం ప్రైవేటు వ్యక్తులకు తప్ప రైతులకు చెందదు. వారికి యిష్టం వచ్చినట్లు ఛార్జెస్ పెంచినప్పుడు రైతులు ఆ భారాన్ని పూర్తిగా మోయవలసి వచ్చినప్పుడు, ఒక సంవత్సరం పండే, ఒక సంవత్సరం పండక రైతులు అనేక అవస్థలు పడి అప్పు తీర్చలేని పరిస్థితుల్లో రైతు వుంటే, వ్యవసాయ రంగం ఎలా వుంటుందనేది ప్రభుత్వం ఆలోచించవలసి వుంటుంది. ప్రపంచబ్యాంకు అప్పులతో మౌలిక సదుపాయాలు ఏర్పరచి, ఆ బ్యాంకు చెప్పినట్లు ఆర్థిక వ్యవస్థను పూర్తిగా సంస్కరిస్తే ప్రైవేటు పెట్టుబడులు కుప్పలుతెప్పలుగా వచ్చిపడి రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెబుతున్నారు. ప్రపంచబ్యాంకు సంస్కరణలను అమలుజరిపిన అత్యధిక దేశాల్లో ప్రైవేటు పెట్టుబడులు రాలేదు. మన పరిస్థితి కూడా అట్లాగే వుంది. పారిశ్రామికంగా రెండువేల సంవత్సరం నాటికి రు. లక్ష కోట్ల పెట్టుబడి తెచ్చి రాష్ట్రాన్ని పూర్తిగా డెవలప్ చేస్తామని ముఖ్యమంత్రి ఒక మాట అన్నారు. ఆయన అమెరికా వెళ్లినప్పుడు అదే మాట చెప్పారు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రాన్ని వస్తాయని ఆయన అన్నారు. కేవలం రు.65 లక్షల్లో, ఒక కోటి రూపాయల్లో మాత్రమే మనకు వచ్చాయి. ఈ పారిశ్రామిక విధానంలో, ఎక్కువ పెట్టుబడులను సమీకరించలేని పరిస్థితుల్లో మన రాష్ట్రం వున్నప్పుడు మనం అనుకున్నట్లుగా అప్పులను తీర్చడానికి పారిశ్రామిక రంగం ఉపయోగపడనప్పుడు, రేపు అధిక మొత్తం డబ్బు వడ్డీ రూపంలో చెల్లించవలసిన అవసరం వుంటుందనేది ఆలోచించవలసిన అవసరం వుంది. క్రొత్త విధానం ప్రకారం విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడంలో వేలాదిమంది వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేకుండా పాతుంది. ఫ్రీక్వెన్సీస్, ట్రాక్టర్స్ వీటి డోక్యం వల్ల, ఈ రకంగా కోట్ల రూపాయలు వెచ్చించడంవల్ల రాష్ట్రాన్ని డెవలప్ చేయాలని మీరు అనుకుంటున్నారు. ఆ రకంగా చేసిన పెట్టుబడి సద్వినియోగం అవుతుందా, కాదా అనేది ప్రభుత్వం ఆలోచించాలి. ఎవరిద్దో డబ్బు అవుతే విచ్చలవిడిగా ఖర్చు పెడతాము అనే విధానంలో, అధికారుల అలసత్వం, నిర్లక్ష్యం వల్ల కానీయండి, రాజకీయ నాయకుల్లో పెరిగిన అవినీతి, ఆశ్రిత పక్షపాతం వల్ల కానీయండి కోట్లాది రూపాయలను సద్వినియోగం చేసుకోగలిగిన పరిస్థితి లేదు. ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలతో కఠినాతి కఠినంగా దీన్ని అమలుచేయగలదా అనేది కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. వేలాదిమంది వ్యవసాయ కార్మికులు యిప్పటికే ఉపాధి లేక వారు చేసే పని యంత్రం చేస్తూ వుండడం వల్ల, గ్రామాల్లో తిండిలేని పరిస్థితుల్లో వారు ఏడుస్తున్నారు. కూలికి పోయే పరిస్థితి కూడా లేదు. రైతులే పంటలు సరిగా లేక, కూలీలుగా మారుతూ వుంటే, రైతు కూలీల పరిస్థితి ఏమిటనేది ఆలోచించవలసిన అవసరం

వుంది. అదనపు సిబ్బంది పేరుతో

(గౌరవ ఉపసభాపతి అధ్యక్షస్థానం వహించారు)

ప్రభుత్వోద్యోగులను తగ్గించడం వల్ల, ప్రభుత్వరంగ సంస్థలను మూసివేయడం వల్ల వేలాదిమంది తమ ఉపాధిని కోల్పోతున్నారు. నిరుద్యోగ సమస్య ప్రతి సంవత్సరం తీవ్రంగా పెంచుతున్నాము తప్ప, తగ్గించే పరిస్థితిని ప్రభుత్వం ఆలోచించలేకపోతున్నది. ఒకవైపు సామాజికన్యాయం దెబ్బతింటోంది. పేద వర్గాల కోసం యన్.టి.రామారావు గారు ఏడు సంవత్సరాలు సక్సెస్‌ఫుల్‌గా రెండు రూపాయలకు కిలో బియ్యం యిచ్చారు. నేను రెండు రూపాయలకు కిలో బియ్యం యివ్వమనడం లేదు. పరిస్థితిని బట్టి అతి పేద వర్గాలను గుర్తించి 30 శాతం మందికి రెండు రూపాయలకు కిలో బియ్యం యివ్వవచ్చు. బోగస్ కార్డులను ప్రభుత్వం తప్పకుండా ఏరివేయాలి. అర్హత వుండే వారు (ధనికవర్గాలు) కార్డులను నడిపిస్తూ వుంటే సామాజిక అన్యాయం అవుతుంది. ఇతరుల పొట్టకొట్టి వీరు నింపుకునే విధానం అవుతుంది. ఈ విషయంలో ప్రభుత్వం గట్టి నిర్ణయం తీసుకోవాలి. మన రాష్ట్రంలో 25 లక్షల కార్డులు ఎక్కువగా వున్నాయి. కోటి 30 లక్షల కుటుంబాలు వుంటే కోటి 70 లక్షల కార్డులను ప్రభుత్వం పంపిణీచేస్తోంది. అదనపు కార్డులను అనర్హులు ఉపయోగిస్తూ వుంటే అర్హులైన పేదవారు డొక్కలు ఎండి రోడ్డు ప్రక్కన వస్తున్నారు. దీన్ని సమూల స్థితికి తీసుకురావలసిన అవసరం వుంది. ఒకవైపు నిరుద్యోగ సమస్య పెంచుతున్నాము. మరొక వైపు వ్యవసాయ రంగం దెబ్బతినే విధానంలో విద్యుత్ ఛార్జెస్, నీటితీరువా విపరీతంగా పెరిగే పరిస్థితి వుంది. వ్యవసాయ కూలీలు, కార్మికులు రోడ్డునపడుతున్నారు. ప్రభుత్వరంగసంస్థలను మూసివేస్తున్నాము. వేలాది మంది కార్మికుల పొట్టకొట్టే విధానం విషయంలో ప్రభుత్వం పునరాలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేస్తున్న వారిలో ఎక్కువమంది బలహీనవర్గాల వారే వుంటున్నారు. ఇది ప్రభుత్వం ప్రధానంగా గమనించవలసిన అవసరం వుంది. యస్‌సిలు, బిసిలు, మైనారిటీస్ బలహీనవర్గాలకు చెందిన వారు కార్మికులుగా షవపడుతున్నారు. ఈరోజు ప్రభుత్వ నిర్ణయాల వల్ల, ప్రభుత్వరంగ సంస్థల మూతవల్ల బలహీనవర్గాలకు చెందిన వారు ఉపాధి కోల్పోయే పరిస్థితి వుంది. వి.ఆర్.యస్. పథకాన్ని తీసుకువచ్చారు. దాన్ని కూడా సక్సెస్‌ఫుల్‌గా అమలుచేయలేని పరిస్థితి వుంది. ఆల్విన్ కార్మికుల విషయంలో అమలు కాలేదని మొన్న కూడా ఆందోళన చేశాము. వాళ్ళు ఒకవైపు ఆందోళన చేస్తూ వుండగా, వాచ్ కంపెనీ ఒకవైపు మూసివేయడం జరుగుతోంది. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా ఎంతోమంది పొట్టకొట్టే విధానం అమలుచేస్తున్నారు. ఏ 15 ఏళ్లకో, 20 ఏళ్లకో వచ్చే రాష్ట్రాభివృద్ధిని, ఔన్నత్యాన్ని దృష్టిలో వుంచుకొని, ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలకు ఏ విధంగా సహాయం చేయగలం అనేది కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుంది.

(బెల్)

4.10 సా.

అట్లాగే ఉన్నత సాంకేతిక విద్యను పొందే వారి నుండి కనీసం 30 శాతం ఎక్కువగా ఫీజులు వసూలు చేయాలని చెపుతున్నారు. 70 శాతం పేద వర్గాలు ఉన్న పరిస్థితుల్లో విద్యను అందుబాటులోకి తేసుకొని వస్తామంటూనే, ఫీజుల రూపంలో ఎక్కువ వసూలు చేయడం అంటే, వాళ్ళు విద్యకు ఎంత దూరం అయ్యే పరిస్థితి ఉందో అది కూడ ఆలోచించవలసిన అవసరం ఉంది. ఆర్థిక సంస్కరణలు తప్పుకాదు. సంస్కరణలు లేని రాజకీయం చైతన్యరహితం అవుతుంది. అది డెడ్‌బాడీలాగా అయిపోతుంది. ఎప్పటికప్పుడు చైతన్యంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకొనివెళ్లాలి. మన రాష్ట్రంలో మన ప్రజల బాగోగులు గురించి ఆలోచించే దిశగా పోవాలి. ఎన్.టి.రామారావు గారు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఎప్పుడూ కూడ అదే ఉద్దేశ్యంతో రూపొందించబడ్డాయి. అప్పుడు కూడ లో-బడ్జెట్‌తోనే రాష్ట్రం ఉంది. అయితే దాని ప్రభావం ఇప్పుడు పడిందని మన ఆర్థిక నిపుణులు అంటున్నారు. ఏది ఏమైన పేద వర్గాలకు న్యాయం చేయలేనటువంటి ఏ ప్రభుత్వం అయినా దండగే. మనం తెచ్చుకున్న స్వాతంత్ర్యం, అదే విధంగా ఈ డెమక్రసీ ఈ విధానాలు మన దేశంలోనూ, మన రాష్ట్రంలోనూ ఉండే పేద వాళ్ల కడుపు నింపే విధానాలుగా ఉండాలి. మధ్యతరగతి ప్రజలను ఆదుకొనే విధానాలుగా ఉండాలి. అధ్యక్షా, వారందరినీ ఇక్కడ తొలగించేసి, ఉన్నత స్థాయి వర్గాల్లో, ధనవంతులకో ఆ అవకాశం కల్పించే విధానాలు, సంస్కరణలు రూపొందించుకోవడం పొరపాటు. అందువల్ల సామాజిక న్యాయంలో బలహీన వర్గాలు తప్పనిసరిగా వాళ్ల యొక్క బాగోగులను మనం దృష్టిలో పెట్టుకొని, వాళ్ల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఏ విధానం అయినా అనుసరించిన ప్రభుత్వానికి ఎప్పుడూ ముప్పు రాదు. ఒకవేళ వచ్చినా అది తాత్కాలికమే. తిరిగి ప్రజలు మనల్ని గమనిస్తారు. 1994లో తిరిగి ఎన్.టి. రామారావు గారికి ఇచ్చిన అపారమైన మెజార్టీని ఇవ్వడానికి ప్రజలు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. కనుక ఈ ప్రభుత్వం ఈ రోజు ప్రధానంగా గుర్తించుకోవలసినది ఎక్కువ శాతం పేద వర్గాలకు అన్యాయం జరుగుతున్నది. దానిని దృష్టిలో పెట్టుకొని, అప్పు తెస్తారో, ఇంకేమి చేస్తారో ఆ రకంగా చర్యలు తీసుకోనిరావాలి. గోదావరి జలాలను తీసుకొనివచ్చేందుకు అప్పు తీసుకొనిరమ్మనమని అందరం చెప్పాం. ఎందుకంటే దానికి 35 వేల కోట్లరూపాయలు అప్పు తీసుకొని వస్తే, దానినుండి 60 వేల కోట్ల రూపాయల లాభాన్ని ఆర్జించవచ్చు. కాని ఒక రోడ్డుకో, మరో దానికో అప్పు తీసుకొని వస్తే, దాని నుండి మనకు వచ్చే ఆదాయాన్ని కూడా కంపేర్ చేసుకోవలసిన అవసరం ఉంది. వీటిన్నింటి మీద ప్రభుత్వం జాగ్రత్తగా నిశితంగా, తాత్కాలికంగా కాకుండా, స్థిరంగా ఉండే విధంగా ప్రభుత్వం వ్యవహరించాలి. ప్రభుత్వాలు స్థిరంగా ఉండాలి. పాలసీలు స్థిరంగా ఉండాలి. ఆ దిశగా ప్రభుత్వం ప్రజా సంక్షేమ దిశగా సాగాలి అనే విధానంలో, సినాదంతో ముందుకు పోవాలి. ప్రభుత్వానికి చెప్పేది ఏమిటంటే, దయచేసి వరల్డ్ బ్యాంక్ నుండి లోన్స్ తీసుకొని వచ్చే సమయంలో మరొక్కసారి పున:సమీక్షించండి. దాని నుండి వచ్చే ఆదాయం, ఈ అప్పు రూపంలో రేపు ప్రజల మీద పడే భారాన్ని దృష్టిలో పెట్టుకోండి ఆ పన్నులను ప్రజలు ఏ విధంగా భరిస్తారో ప్రభుత్వం పూర్తిగా వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి· అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):– అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ రీ–స్ట్రక్చరింగ్ ప్రాజెక్టు విషయమ్మై మాట్లాడటం నాకు చాలా సంతోషంగా ఉంది· The Heading itself shows that the State Government is going for reforms. అని చెప్పి నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను· ఈవేళ ఏ ఒక్క దేశం చూసినా, ఏ రాష్ట్రం చూసినా రిఫామ్స్ అనేది ఇన్‌ఎవిటబుల్ అనేది మనం తెలుసుకోవలసిన విషయం·

గత 50 సంవత్సరాల్లో పొలిటికల్ ఇష్యూస్ గురించే మాట్లాడం· పొలిటికల్ ఇష్యూస్‌తోబాటు ఎకనామిక్ ప్రిస్క్రిప్షన్స్ విధానాలు గురించి మనం అధ్యాయనం చేయకపోతే, ఏ విధంగా పరిణామాలు సంభవిస్తాయో మనం తెలుసుకోవల్సిన అవసరం ఉంది·

ఈ వేళ, ఈ రోజు యొక్క ఎకనామిక్ రిఫామ్స్ చూసినపుడు నాకు అనిపిస్తున్నది– This project is for improving expenditure in social structure. అని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను·

వరల్డ్ బ్యాంక్ నుండి తెచ్చిన లోన్స్‌ను, ఎడ్యుకేషన్, హెల్త్, న్యూట్రిషన్ ఇన్‌ఫాస్ట్రక్చరల్ డెవలప్‌మెంట్ కోసం, రోడ్స్ డెవలప్‌మెంట్ కోసం అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి ఖర్చు పెడుతున్నామని ఈ సందర్భంగా మీకు మనవి చేసుకొంటున్నాను·

మన రాష్ట్రంలోని విద్యావకాశాల గురించి చూసేటప్పుడు 44 శాతం ఇంకా చదువురాని వారే ఉన్నారు· నేషనల్ యావరేజ్ చూసుకొంటే అది 52 శాతం ఉంటే, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యొక్క అక్షరాస్యత 44 శాతం· అదే విధంగా ఫిమేల్ ఎడ్యుకేషన్ 30 శాతం పై చిలుకు ఉందనే మాట మనవి చేస్తున్నాను· ఈ యొక్క పార్లమెంటరీ డెమక్రసీ సిస్టమ్‌ను ముందుకు తీసుకొని పోళ్లే ఉద్దేశ్యంతో ఆలోచన చేసేటప్పుడు డెఫినెట్‌గా మనం ఈ ఎడ్యుకేషన్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పి ఈ సందర్భంగా నేను మనవి చేసుకొంటున్నాను·

ఈ రెండు సంవత్సరాల్లో ప్రభుత్వం 65 వేల స్కూల్ బిల్డింగ్స్ కన్‌స్ట్రక్ట్ చేసింది· 80 వేల మంది టీచర్స్‌ను అపాయింట్ చేస్తున్నది· 10,647 హెడ్ మాస్టర్స్‌ను అపాయింట్ చేసుకొంటున్నాం· సుమారు 3 వేల మంది డాక్టర్స్‌ను అపాయింట్ చేసుకొంటున్నాం· అదే విధంగా 626 పి·హె·సి· బిల్డింగ్స్ కట్టుకొంటున్నాం· ఎడ్యుకేషన్ విషయంలో అమర్త్యసేన్ చెప్పారు· హ్యూమన్ రిసోర్సెస్ మొబిలైజేషన్ ఎక్కడైనా జరగకపోతే ప్రగతి సాధించలేమని చెప్పారు· ఆ సందర్భంగా ఈవేళ ముఖ్యమంత్రి సోషల్ రిఫామ్స్ కోసం ఎడ్యుకేషన్‌కు ప్యారమౌంట్ ఇంపార్టెన్స్ ఇచ్చి, అనేక స్కూల్ బిల్డింగ్స్ కట్టించడం,

టీచర్స్‌ను అపాయింట్ చేయడం జరుగుతున్నది. అధ్యక్షా, మొన్న వర్షాలు బాగా వచ్చినపుడు, లోతట్టు ప్రాంతాల వరకు బాగా తీవ్రవడం వల్ల సుమారు 10, 12 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వడానికి అవకాశం కల్పించింది. దీనికి ప్రధాన కారణం వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ ఏర్పాటు చేయడమేనని నేను ఈ సందర్భంగా తెలియచేసుకొంటున్నాను.

సాధారణంగా మనం పొలిటికల్‌గా ఆలోచన చేసేటప్పుడు క్యాపిటలిజమ్ ఉంటుంది. కమ్యూనిజం ఉంటుంది. సోషలిస్టిక్ ప్యాట్రన్ ఆఫ్ సొసైటీ ఉంటుంది. పార్టిసిపేటరీ డెమక్రసీ ఉంటుంది. కాని మన ముఖ్యమంత్రిగారి "ఇజం" ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా డెవలప్ చేయాలన్నదే. ఆ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. Water Users' Association is a successful story. స్కూల్ కమిటీలను సక్సెస్‌ఫుల్‌గా నడిపించుకొంటున్నాం. మెడికల్‌కు సంబంధించి ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌ను హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్స్ చక్కగా రన్ చేసుకొంటున్నాం. These are all successful stories. ఈ కమిటీలను వేయడం పట్ల వరల్డ్ బ్యాంక్ ముందిది అని మాత్రమే చెప్పింది కాని వాటిని వేయమని కోరడం జరగలేదని చెప్పి ఈ సందర్భంగా తెలియచేసుకొంటున్నాను.

ఈనాడు చెన్నై వంటి దేశాలు, వెస్ట్ బెంగాల్ వంటి రాష్ట్రాలు వరల్డ్ బ్యాంక్ నుండి, యూషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుండి లోన్స్ తీసుకొంటున్నాయి. మొన్న గోదావరి జలాల గురించి చర్చ వచ్చినపుడు కూడ గోదావరి జలాలను పూర్తిగా వినియోగించుకొనేందుకు గాను లోన్స్ తీసుకోవాలని అందరూ తెలియచెప్పడం జరిగింది.

ఒక రాష్ట్రాన్ని డెవలప్ చేయాలంటే సాధారణంగా మూడు పార్ట్స్ ఉంటాయి. ఇంటర్నల్ మొబిలైజేషన్ ఉండాలి. ప్రాయివేట్ ఇంవెస్ట్‌మెంట్స్‌ను తీసుకొనిరావాలి. ఎక్కడ నుండి అయినా అప్పు తీసుకొని రావాలి.

ఈరోజు ముఖ్యంగా చెప్పాలంటే 58 శాతం గ్రాంట్‌గా వస్తున్నది అని తెలియచేయడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను. గతంలో 30 శాతం మాత్రమే గ్రాంట్‌గా వచ్చేది. ఈ రోజు వ్యూమన్ రిసోర్సెస్ మొబిలైజేషన్ కోసం, ఐ.సి.డి.ఎస్. కోసం, స్కూల్స్ కోసం, హాస్పిటల్స్ కోసం చెప్పి ఖర్చు చేయడం వల్ల భారతదేశంలో మొట్టమొదటిసారిగా మన ఆంధ్రరాష్ట్రానికి గ్రాంట్‌గా రావడం జరిగింది. It shows the efficiency of the Chief Minister. అందుకోసమని ఈవేళ మనం కొత్త సిస్టమ్స్‌లోకి పోతున్నాం. కొత్తకొత్త సిస్టమ్స్‌ను అడాప్ట్ చేస్తున్నాం. అయితే ఈ కొత్త సిస్టమ్స్‌లోకి ట్రాన్స్‌ఫరెన్సీ రావాలి. అవినీతి లేని ప్రభుత్వాన్ని తీసుకొని రావాలన్నదే ఈ ప్రభుత్వ ఉద్దేశ్యం. ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

వై.ఎస్.గారు అనేక సందర్భాల్లో మేము వెళ్ళి కలిసినప్పుడు చెపుతూ ఉంటారు, మనం అప్పులు తీసుకొని వస్తే చేస్తున్నాం అంటూ అవినీతికి దారి వేసుకొంటే చాల దెబ్బ వస్తుంది. మనం అమలుచేస్తున్న పాలసీలు చాల దెబ్బ తింటాయి, ఎటువంటి పరిస్థితుల్లోనూ అవినీతి లేకుండా పటిష్ట యొక్క ఇంటర్నెన్షన్ ఉండేవిధంగా ట్రాన్స్పరెన్సీ ఉండాలి, ప్రజలకు తెలియచేయాలి అని. అందుకోసమే ఈ రోజు అనేక చర్యలు ముఖ్యమంత్రి తీసుకోవడం జరిగింది. ఈ రోజున ముఖ్యమంత్రి వరల్డ్ బ్యాంక్‌కు వ్రాసిన లెటర్ గురించి తప్పుగా అర్థం చేసుకోవడం ఈ లెటర్‌లో ఎక్కడ కూడ ఎకనామిక్ ప్రయారిటీస్‌కు డీవియేట్ అయ్యే ఒక్క కండిషన్ కూడ లేదని ఈ సందర్భంగా తెలియచేసుకొంటున్నాను. Emphasis on public maintenance of existing assets in preference to start new projects. ఎగ్జిస్టింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను ఉపయోగించుకొంటూ, అన్ గోయింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసుకొన్న తరువాతనే కొత్త ప్రాజెక్టులు చేపడతామని అంతవరకు పోకూడదు అనేది ఎకనామిక్ ప్రిన్సిపుల్‌గా ఈరోజు అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది. అందుకే అండ్రా, పెంగల్రాయసాగర్ వంటి అన్ గోయింగ్ ప్రాజెక్టులను కంప్లీట్ చేయడం జరిగింది. It is not a deviation of economic principle. Selection of new projects and schemes on strict cost benefit criteria while taking into account both positive and negative అని చెప్పి, ఎక్స్‌టర్నలిటీస్ గురించి చెప్పడం జరిగింది. ఈరోజు మనం కాస్ట్ ఆఫ్ నాన్-యాక్షన్ గురించి అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది..

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి నుండి అంతరాయం)

అందుకనే అవినీతి పోవాలనే కరండే ట్రాన్స్పరెన్సీ పెట్టుకున్నాం. స్కూల్ కమిటీస్ పెట్టుకున్నాం. అందులో తప్పేమిటి? హాస్పిటల్ కమిటీస్ పెట్టుకున్నాం తప్పేమిటి? ఇవన్నీ పబ్లిసిటీపుల్ ప్రోగ్రెస్.

4-20 పి. | శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– నగం డబ్బు అవినీతికి పోతోంది. దానిని అరికట్టడానికి కనీస చర్యలు కూడా లేవు.

శ్రీ కె. అప్పల సూర్యనారాయణ:– అందుకోసమే ఈరోజు పబ్లిక్ ఎకౌంటబిలిటీ యిస్తే. వాటర్‌యూజర్సు అసోసియేషన్స్ పెట్టాం. వీటిల్లు ఇన్‌వాల్వ్ కావాలని, కాంట్రాక్టర్సును ఎలిమినేట్ చేయాలని థియరీకో చేశాం. ఇంతకన్నా మరో రిపోర్టు ఉందని, అవినీతిని ట్రాన్స్ చేయడానికి మెడిసిన్ ఉందని అనుకోవడం లేదు. ఎప్పుడైనా సరే ఒక ప్రాబ్లెం వస్తే యింతకన్న మంచి రెమిడీ వుంటే చెప్పండి, డెఫినిట్‌గా ఆలోచన చేద్దాం. ప్రాబ్లెం వస్తే క్రిటిసైజ్ చేయడం పెద్ద కష్టం కాదు. రెమిడీ కనుక్కోవడమే డిఫికల్ట్ టాస్క్. ఇంతకన్న మంచి రెమిడీ ఉంటే చెబ్తం అని చెబుతున్నాము. ముఖ్యమంత్రి గారు

ఛేంజ్ వేసుకుంటారు. He is not addicted to Capitalism. He is not addicted to Communism. మన ముఖ్యమంత్రిగారికి ఆలోచన ఒక్కటే, ఆంధ్రరాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే. ఆ ఇజాన్ని యింప్లిమెంట్ చేయడానికి ఎవరిచ్చే సజెషన్స్ యిచ్చినా వింటారు.

ఎలక్ట్రిసిటీలో యితర రాష్ట్రాలలో రిఫారమ్స్ ఎన్నో వచ్చి చాలా మంచి రిఫారమ్స్ అని, ఆంధ్రరాష్ట్రంలో తెస్తే క్విడ్ప్రొకో చేస్తున్నారు. ఎలక్ట్రిసిటీలో గ్యాస్ సబ్సిడీ పెట్టి, వ్యవసాయం చేసుకునే రైతుకు తక్కువ రేటుకు యిచ్చి, కమర్షియల్‌కు వేరే రేటు పెట్టి డిస్క్రిమినేషన్‌తో రేషనల్‌గా ముందుకు తీసుకువెళ్ళాలని ముఖ్యమంత్రి గారు వెడుతున్నారని మనవి చేస్తున్నాను. ఇవన్నీ రిఫారమ్స్ వేరే వారు తీసుకువస్తే మంచిదంటున్నారు. ఆంధ్రరాష్ట్రంలో తెస్తే క్విడ్ప్రొకో చేస్తున్నారు. ఏమండర్‌స్టాండింగో ఎకనామిక్ పిన్‌పాయింట్స్ డీల్ చేయటానికి కాదేదు. ఎక్స్‌పెండిచర్ రేషనలైజింగ్ అన్నారు. గతంలో పి.ఎ.సి. మీటింగులో నేను వెళ్ళినప్పుడు కరంటార్‌కు రూ. మూడు కోట్ల యాభై లక్షలు యిచ్చారన్నారు. మరి ఎడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్ ఎంత తగ్గి అదిగితే రూ. 2 కోట్లు తగ్గారు. ఇరోజు ప్రొఫెషనల్ సెక్రటరీ పి.వి. రావు గారు కూడా ఉన్నారు. మూడున్నర లక్షలు యిస్తే రెండుకోట్లకు పెగా ఎడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్ తగ్గితే ఎవ్వాగానే అడిగేను. ఈరోజు ముఖ్యమంత్రిగారు నా వియోజకవర్గానికి అత్యధికంగా రూ.30 కోట్లు యిచ్చారు. ఈ 30 కోట్లు నుంచి ఎడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్ 2 కోట్లు తగ్గినా పర్సంటేజ్ తగ్గింది. ముఖ్యమంత్రి గారి ఆలోచన ఏమిటంటే ఎక్కువ ఫండు ఇచ్చు చేస్తే ఎయిక్క ఇండిసీర్సు పేస్తే, ఆటోమేటిక్‌గా ఎడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్ తగ్గుతుంది- ఫ్యాక్ట్ చెబుతున్నాను. ఈరోజు శ్రీకాకుళానికి రూ.30-40 కోట్లు యిస్తే అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్ రెండు మూడు కోట్లనుతోంది- ఇది డెఫినిట్‌గా రేషనలైజింగ్- అదే విధంగా ఎక్స్‌పెండిచర్ మేనేజిమెంటు.

ఎంప్లాయిమెంటు యిస్తానేసి మాట్లాడుతున్నారు- మ్యాట్ టీవర్సు 80 వేలు, డాక్టర్సు 3 వేల యిచ్చాం- పారామెడికల్ చాలా మందికి యిచ్చాం- విఫీల్డ్‌లో యివ్వాలనేది ఐడెంటిఫై చేసి ఒక పిడిఎస్‌తో ఎంప్లాయిమెంటు యిమ్మన్నయ్యకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేయాలి.

ఇక రెవెన్యూ ఆగ్మెంటేషన గురించి కొంతమంది ఏకనామిస్టులు చెప్పారు- సింప్లిఫికేషన్ చేయమన్నారు- టూక్సెస్ పెంచకుండా, ఏ విధంగా సింప్లిఫికేషన చేయాలనే ఆలోచించి, చట్టాన్ని చక్కగా అమలు చేసి రెవెన్యూ పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారు- పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్సువర్స్ వివిధంగా ఉండాలి అనేది అధ్యయనం చేస్తే బాగుంటుంది- పబ్లిక్ అండర్‌టేకింగ్సు అనేది నావల్ ఐడియా- వక్కని నావల్ అయిడియా- వోషలిస్టిక్ ప్యాటరన్‌తో తెద్దామని, డెమోక్రసీ డిసిపారిటీ తగ్గిద్దామని చేసిన నావల్ అయిడియా- డెసిషన మేకింగ్ లేకపోవడం వల్ల బ్యూరోక్రాట్స్ ఎక్స్‌పీరియన్స్‌గా లేకపోవడం వల్ల రెట్టి తింటున్నాం-

అటువంటి పరిస్థితులలో పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్సును ఎలిమినేట్ చేయాలని కాదు. ఎక్కడ మంచి ఫీల్డ్ అయితే అక్కడ యుటిలైజ్ చేసుకుందామనే విధానం. అందుకోసం ఈ అండర్ టేకింగ్సు విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి. మూతబడితే జీవన విధానాలు దెబ్బతింటాయి. అటువంటి వారికి పి.ఆర్.ఎస్. యిచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. చేసిన మనమంతా గౌరవించాల్సిన అవసరం ఉంది. ఎక్కడయినా ఒక ఇండస్ట్రీ మూత బడితే అందులో పనిచేసే వారు చాలా ఆకలి బాధలు పడతారు. అటువంటి పరిస్థితులలో వి.ఆర్.ఎస్. ఇచ్చి అదుకుంటామని యిటువంటి చర్యలు తీసుకుంటున్నారు.

కేరళ ఎక్కువు. అక్కడ బస్సులు ప్రైవేటులో ఉన్నాయా, పబ్లిక్‌లో ఉన్నాయా అవి చూస్తే ఒక్క కొచ్చిలోనే 100 శాతం మనం చేశాం. ఏ రాష్ట్రంలో కూడా 50 -40 శాతం కంటే ఎక్కువ చేయలేరు. అయితే వాళ్ళు కూడా అక్కడ పబ్లిక్‌లో నడుపుతూ, ప్రైవేటులో ఎలవ్ చేస్తూ పబ్లిక్ అండర్‌టేకింగ్సులో ఉన్న కన్సెషన్సు యివ్వాలని ఇన్సిస్ట్ చేశారు. అందుకోసం రెండూ సర్వైవ్ అయ్యేలా చూడాలి. కాపాడాల్సిన పరిస్థితి ఉంది. గ్రోత్ ఎనహాన్స్‌మెంట్‌సెక్టార్సి మనం పెంచుకోవాలి. అప్పుయిచ్చిన యిచ్చిన వాడికి రేపు తిరిగి రీపే చేయాల్సి ఉంటుంది. అందుకోసం అడ్మినిస్ట్రేషన్ స్ట్రెంగ్థెన్ చేసి, ఆ విధంగా పెర్‌క్యాపిటాను పెంచడం, గ్రాస్ డొమెస్టిక్ ప్రోడక్టును పెంచడం కొరకు చర్యలు తీసుకోవాలి. గ్రాస్ డొమెస్టిక్ ప్రాడక్టు కూడా విపరీతంగా పెరిగితే పెర్‌క్యాపిటా పెరిగితే అటోమేటిక్‌గా యిందులో పెర్సంటేజ్ తగ్గినా యింకా ఎక్కువ ఎక్స్‌పెండిచర్ పెట్టవచ్చుననే రిఫారం మనం అర్థం చేసుకోవాలి. మనం కష్టపడితే న్యామరల్ రిసోర్సెస్ వున్నాయి. అదే విధంగా అవేక రిసోర్సెస్ ఉపయోగించుకుంటూ గ్రాస్ డొమెస్టిక్ ప్రోడక్టును పెంచితే ఎటువంటి సమస్య కాదు. 'గ్రోరిచ్' అనే ఎకనామిక్ ఫిన్సిపుల్‌ను అధ్యయనం చేశారా లేదా? రాష్ట్రప్రయోజనాలను అధ్యయనం చేయకుండా మాట్లాడితే అది సరైన చర్య కాదు. 20వ శతాబ్దానికి-అందరికీ విద్య, ఆరోగ్యం యిద్దామనుకుంటున్నాం. అందరకీ ఎలా ఇవ్వండి? ఇంటర్నేషనల్ ఎగ్రిమెంట్సుకు వచ్చాము. ఆ విధంగా ముందుకు పోదాం. అదీ ముందు అధ్యయనం చేయాలి. అందుకోసం ఈరోజు, అధ్యయనం చేసేటప్పుడు చాలా ఎకనామిక్ ఫిన్సిపుల్స్ పెట్టుకొని, రాష్ట్రాన్ని స్ట్రెంగ్థెన్ చేయాలనే మంచి ఆలోచనతో బయటకు వస్తే, కార్యాయం జరుగుతుందని అంటున్నారు. ఈ చర్యల వల్లనే ప్రభుత్వానికి మళ్ళీ పట్టం కడతారనే ఆత్మవిశ్వాసం మాకుందని మనవి చేస్తున్నాను; మేము ఈ అపొజిషన్‌ని వేదికగా పెట్టుకొని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని మేము మా వాయకుడు బాధ్యతగా పెట్టుకున్నామని తెలియజేస్తూ, ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

4-30 పి.

శ్రీ వి. బ్రహ్మయ్య (కోడూరు):- ఈరోజు ఈ అంశం మీద ఈ విధంగా మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు. ఒక వైపు ఎంతోమంది కార్యకర్తలను పోగొట్టుకుంటే, ఆంధ్ర రాష్ట్ర పేద ప్రజానీకం కోసం ఒక

ముఖ్యోద్దేశ్యంతో రాష్ట్రాన్ని దారిద్ర్యం, నిరక్షరాస్యతను, ప్రజల ప్రాథమిక సౌకర్యాల కోసం వెనక్కి అందుబాటులోకి తెచ్చి శిశు మరణాల, మహిళల ఆరోగ్యాలను కాపాడి గ్రామీణ ప్రాంతాలలో రవాణా సౌకర్యాలు పెంచి నాగరికత పెంచడానికి వ్యవసాయం ద్వారా రైతుల ఆర్థిక పరిస్థితిని బాగుచేయడానికి ముఖ్యమంత్రిగారు శ్రద్ధతో పనిచేస్తున్న తరుణంలో ఈ విధంగా మన మిత్రులు మాట్లాడడం దురదృష్టకరమయిన విషయం. ఎందుకంటే రాజకీయాలు ప్రతి రాష్ట్రంలోను, ప్రతి దేశంలోను ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ గానీ, బిజెపి గానీ, టిడిపి గానీ ఏదయినా రాజకీయం కోసం రాష్ట్రాన్ని రాజకీయం స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకోవడం చూస్తున్నాము తప్ప ఇక్కడ 6, 7 కోట్ల జనాభా వున్నారు. ఎంతోమంది రైతులు సాగునీరు లేక పంటలు పండించుకోలేక సరైన కరంటు సరఫరా లేక ఇబ్బంది పడుతున్నవారిని మనం మర్చిపోతున్నాము. 93–94 కు ముందు ఈ రాష్ట్రం ఒకానొక అంధకారంలో కూరుకుపోయింది. ఆ పరిస్థితిని గమనించి మంచి ఉద్దేశ్యంతో రాజకీయాల జోలికి పోకుండా ప్రజలతో ఎన్నుకోబడ్డామనే మంచి ఆశయంతో రాష్ట్రాన్ని ఎన్నో విధాలుగా ముందుకు తీసుకొని పోకపోయినా కనీసం సౌకర్యాలు రాష్ట్ర ప్రజానీకానికి అందించాలనే చిత్తశుద్ధితో ప్రయత్నం చేసి మంచి కార్యక్రమాలు చేసి ప్రజల వద్దకు పాలన, జన్మభూమి ఈ మధ్య ఏర్పాటుచేసిన వాటర్ యూజర్స్ అసోసియేషన్ పథకాలు, ఆదరణ వంటి కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు దగ్గరై ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించి పెత్తనాన్ని ప్రజలకు ఇప్పించాలనే సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు చేస్తున్నాము. ఒక వైపు మేధావివర్గం, మరొకవైపు ఇతర రాష్ట్రాలు, ప్రపంచంలోని ఆర్థిక శాస్త్రవేత్తలు ఎన్నో మ్యాగజైన్లు పత్రికలు ప్రశంసిస్తున్నాయి; ఎందుకంటే 40 సంవత్సరాల నుండి ఏదో చేశారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని మ్యాగజైన్లు ఏమి చెబుతున్నాయంటే మానవుడి మనగడ కోసం, ప్రజానీకం సంక్షేమం, రాష్ట్రంలో నిత్యావసరాల కోసం మనం ఏమి చేసినా ప్రజాసేవలో తప్పులేదు. నాడుద్దేశ్యంతో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో వరల్డ్ బ్యాంకు నుండి అప్పుతెస్తున్నారు, కొంత మంది ఆరోపణ చేస్తున్నారు. చైనా తెచ్చారు, దక్షిణ కొరియా తెచ్చారు. ఇంతకంటే ముందు రాష్ట్రపభుత్వంలో వున్న కాంగ్రెస్ వారు తెచ్చారు. అది సద్వినియోగం చేశారా? వచ్చిన దానిని 100 శాతం కంటే ఎక్కువ టెండర్లు వేసి స్వాహా చేశారు అనేది ప్రజానీకానికి తెలిసిన విషయం. అటువంటి సౌకర్యం రాష్ట్ర ప్రయోజనాల కోసం పేదవర్గాల కోసం మహిళా సంక్షేమం కోసం రైతుల అభ్యుదయం కోసం దొంగతనం చేసయినా సరే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి. ముఖ్యమంత్రిగారు అప్పు మాత్రమే చేశారు. వారిని ఎన్నుకొన్న ప్రజల సంక్షేమం కోరినప్పుడు అప్పుచేయడం తప్పుకాదు. మా నాయనగారు మాకు 4 ఎకరాలుంటే ఒక ఎకరం నా చదువుకు కోసం అమ్మారు. మూడు ఎకరాలు పెట్టారు. నేను పెద్దవాడిని అయిన తరువాత నాకున్న పరిస్థితితో 4 ఎకరాలు సంపాదించాను. కుటుంబ నాగరికత పెంచడానికి, కుటుంబం చైతన్యవంతం చేయడానికి కొడుకుల అభివృద్ధికోరుకునే ఏతండ్రి ఈరాష్ట్రంలో 75 శాతం అప్పు చేయకుండా అభివృద్ధి చెందారు? అలాంటప్పుడు పేద ప్రజల కోసం చేయకతప్పదు. గత నాగరికత సమాజంలో నిరక్షరాస్యతతో 46 శాతం వరకు ఉన్నారు. ఈరోజు పేపర్లలో మాస్తున్నాము

ఎందుకు వారి బిడ్డలను 2 వేలకు మూడు వేలకు అమ్ముకొంటున్నారు? నాగరికత ఉంటే అమ్ముకొంటారా? సరైన పోషణ ఇచ్చే పరిస్థితి ఉంటే అమ్ముకొంటారా? వారికి నాగరికత, చదువు లేక ఈ విధంగా చేస్తున్నారు. ఆడపిల్లలకు సరైన ఆరోగ్యం, చదువు ఇస్తున్నామా? 50 సంవత్సరాలయినా ఇటువంటి సౌకర్యాలు లేని పరిస్థితి. లక్ష్మీపార్వతి గారు అన్నారు రాజస్థాన్‌లో ఆడపిల్లలు పుడితే గొంతులో వడ్లగింజవేసి చంపుతున్నారు అపి ఇటువంటి నాగరికత ఎందుకు వచ్చింది. కుటుంబపోషణ, ఆర్థిక పరిస్థితి. పత్తిరైతులు పనిపోయారు. కారణం ఏమిటి నాగరికత లేక వ్యవసాయాన్ని సరిగా చేసుకోలేక వ్యవసాయ పరంగా ఉన్నతమయిన పరిజ్ఞానం లేక, నాణ్యమయిన విత్తనాలు ఎరువులు వాడుకోలేక, సరైన ప్లానింగ్ లేక తెచ్చిన అప్పుకు, వచ్చిన పంటకు సంబంధం లేక చనిపోయారు. కనీస సౌకర్యాలు లేక సదుపాయాలు లేనందున, కనీస చదువు లేనందున ఎంతోమంది రాయలసీమ, తెలంగాణా ప్రాంతంలో చదువు లేదు. అప్పు వెయ్యి రూపాయలు ఇచ్చి, పది వేలు రాసుకొని వేలి ముద్రలు వేయించుకొన్న పరిస్థితిలో కుటుంబాలు నాశనం అయినాయి. పేదవారు, బడుగు బలహీన వర్గాలు చదువు నేర్చుకోవాలి. ఈ ప్యాకేజీ వలన వారు విద్యావంతులైతే వీరి ఆటలు సాగవని రకరకాల రంగులు పులిమి ఈ ప్యాకేజీకు అవరోధాలు కలిగిస్తున్నారు. నేను కూడా చిన్నప్పుడు కమ్యూనిస్ట్ పార్టీలో ఆంజనేయులు గారు చేర్చారు. కమ్యూనిస్ట్‌లవి మహత్తర సిద్ధాంతాలు అన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యన్నతి, నిరక్షరాస్యతను పారద్రోలడం, దగాకోరుతనం, మోసం, పెత్తందారీ వర్గాన్ని పారద్రోలడం, దరిద్రుల, సామాన్య ప్రజానీకాన్ని రక్షించి వారిని చైతన్యవంతులను చేయడం వారి సిద్ధాంతం చెప్పింది. అక్షరాస్యత కల్పించడం కోసం, వ్యవసాయం కోసం ఒక రైతుకు మూడు ఎకరాలు భూమి వుంటే అది ఆయకట్టు చివరన ఉంటే నీరు రాక ఎండిపోతున్నది. అతను అప్పుల పాలు కాకుండా ఏమిచేస్తాడు? ఇటువంటి పరిస్థితిలు ఉన్నందున వాటర్ యూజర్స్ అసోసియేషన్ పెట్టి ఏ కాలువ కంట్రాక్టరుకు ఇవ్వకుండా నీటి తీరువా సంఘాలను పెట్టి చెరువులు, కాలువలు వారికి ఇప్పించడం జరిగింది. దీనికి కోట్ల రూపాయలు దుర్వినియోగం కాకుండా చక్కగా ఆయకట్టు దారులకు ప్రాధాన్యం ఇచ్చి, పనిచేసుకొనే అవకాశం ఇచ్చి ఇంకా సాగునీరు అందించాలనే తపనతో ఈ ప్యాకేజీలకు అప్పుతేవడం తప్పా? దీనివలన 27 లక్షల హెక్టార్ల భూమి సాగుచేసుకోవచ్చు. ఆంధ్రాకష్టం అన్నపూర్ణ అనేది ఇంకా నిజం చేసి ఏ రైతు ఇబ్బంది పడవద్దని పేదప్రజానీకం బాగుండాలని ప్రయత్నం చేయడం చంద్రబాబు నాయుడి గారి తప్పా? మీరు ఇటువంటి కార్యక్రమాలు 50 సంవత్సరాల నుండి ఎందుకు తీసుకోలేదు? ఎన్నో మహత్తర కార్యక్రమాలు రాజకీయాలకు వీటు లేకుండా ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని వారు ప్రయత్నం చేస్తుంటే ఏమి ఎగ్రిమెంట్ రాశారు?

4·40 సా. ఎంత అప్పు తెచ్చారు, మాకు ఎంత మిగలస్తారు అనే ప్రశ్నలను వేయడం కాదు. ఏ ఉద్దేశ్యంతో తెస్తున్నారు, ఎవరి బాగు కోసం తెస్తున్నారు, ఏ రాష్ట్ర ప్రయోజనాల కోసం తెస్తున్నారు; ఆ తెచ్చినదాంట్లో గ్యాంటీ ఎంత బెనఫిట్

వస్తుంది. ఇంత గ్యాంటు ఏ రాష్ట్రానికి అయినా వచ్చిందా అనే విషయాలు ఆలోచించాలి. ఏ ముఖ్యమంత్రియినా ఇటువంటి సాహసాలు చేసి, జాతి ప్రయోజనాల కోసం, రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఇటువంటి కార్యక్రమాలు చేస్తారా అని మీద్వారా అడుగుతున్నాను.

అంతేకాకుండా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అని అన్నారు. కమ్యూనిస్టు వారు మావాళ్లు కొంతమంది కడపలో వున్నారు. పొద్దుటూరులో పాల ఫ్యాక్టరీ మూతపడింది, మీరు డబ్బులు ఇవ్వడంలేదు, కార్మికులు బజారున పడ్డారు, వారు పస్తులు వున్నారని అన్నారు. అటువంటివారు రోడ్ల మీద వుండకుండా వారికి రావలసిన డబ్బులు ఇప్పించి, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వి.ఆర్.ఎస్. ప్రకటింపజేసి, రాబోయే రోజులలో పునర్నిర్మాణం చేయించాలని, కార్మికుల శ్రేయస్సు కోసం వరల్డ్ బ్యాంకునుంచి అప్పులను తెస్తున్నాము. నా చిన్నపుడు కమ్యూనిస్టునాయకులు ఒకర్ని అంటుండేవారు. మద్యాసునుంచి కడపకు కార్లో వస్తుంటే, బ్రేకు వేసేసరికి ముందర వుండే సీటుకు తలకాయ కొట్టుకుని రక్తం వచ్చిందని అన్నారు. మద్యాసు దాటి సత్యవేడుకు వచ్చేసరికి కారు చక్రం ఒక గోతిలో పడి ఆయన తలకు డెబ్బ తగిలింది. ఆ చెప్పిన ఆయన రక్త కన్నీరు నాగభూషణంగారు. అంటే ఆంధ్ర రాష్ట్రంలో రోడ్లు ఆవిధంగా వున్నాయి. అటువంటి రోడ్లను విశాలం చేసేందుకు, రోడ్ల సౌకర్యాలు కల్పించడానికి, ప్రమాదాలను తగ్గించడానికి, ఎక్స్‌ప్రెస్ రోడ్లు, సూపర్ ఎక్స్‌ప్రెస్ రోడ్లు, గ్రామీణ రోడ్లను నిర్మించేందుకు, రాష్ట్ర ప్రజల కోసం, వారికి మేలు చేయడం కోసం చేపట్టిన ఈ కార్యక్రమాలను ప్రపంచంలోని మేధావులందరూ ప్రసంచించారు.

అందుచేత రాజకీయం చేసే విధంగా మాట్లాడడం మంచిది కాదు. అంతేకాక ఐ.సి.డి.ఎస్ ప్యాకేజ్ క్రింద వచ్చే నిధులలో 85 శాతం కేంద్రప్రభుత్వం భరిస్తోంది. కేవలం 15 శాతం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది. ఇవి ఎవరికోసం? కేవలం ఆంధ్రరాష్ట్రంలో వుండే శిశువుల కోసం. ఆంధ్రరాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం, మహిళలకోసం, వారి సంక్షేమం కోసం, వారికి పుట్టబోయే పిల్లలకోసం వాడుతున్నాము. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని మనం చేయక, చేసే మన ముఖ్యమంత్రిగారిని విమర్శించడం తగదు. అప్పు ఇవ్వాలంటే ఫిజిబిలిటీ ఏమిటి, రీపేమెంట్ ఎట్లా చేస్తారని అడుగుతారు. ఏ ఇన్‌స్టిట్యూషన్ అయినా అడుగుతుంది. ఒక ఉద్యోగి రు.100/- అప్పు తీసుకుంటే, తిరిగి అతని జీతం వచ్చేవరకు ఇచ్చిన వ్యక్తి ఎదురు చూస్తాడు. ఇచ్చేటపుడు కండిషన్స్ కూడా పెడతారు. వీళ్ళెనంతవరకు సరళమైన కండిషన్స్ పెట్టి రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేసే తరుణంలో వాటిని వక్రీకరించి, ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రచారం చేయడం మంచిదా అని అడుగుతున్నాను.

2,677 గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నాము. ఏ రోడ్డెళ్లినా ఒక పాల క్యాన్ పెట్టి స్కెకిలు మీద పిలిస్తే, సగం క్యాన్ కారిపోతోంది. 25 లీటర్లు పాలు తీసుకుని వేళితే, ఆఖరుకు 18 లీటర్లవుతుంది. కాయగూరలు అమ్ముకునేవారు, తట్ట నెత్తిన పెట్టుకుని వెళితే, బస్సు సౌకర్యం లేని పరిస్థితులలో వారి ఆర్థిక పరిస్థితి తగ్గుతూ పోతూ వుంటే, వారికి రోడ్డు సౌకర్యం కల్పించడం తప్పా? అప్పు తేవడం తప్పా? మన పెత్తందారీలో, గుత్తాధిపత్యంలో పెనుంచి బ్యాంకర్లను తెప్పించి, పాలు, కూరగాయలు బ్యాంకర్ చేతికి ఇచ్చి, వారి ఆదాయానికి గండి కొట్టే పరిస్థితులలో ఆ గ్రామాలను బాగు చేయడం తప్పా? ఇటువంటి మహాకార్యక్రమాలను ఆయన చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఇటువంటి మంచి కార్యక్రమాలను చేస్తున్నారు ప్రజలవద్దకు వెళుతున్నారు, ప్రజల సౌకర్యాల కోసం ఆయన ఖర్చు పెడుతున్నారు. ఆయన వర్షల్ బ్యాంకు నుంచి తీసుకోబోయే రు.100/- పనికి రు.250/- తెండరు వేయించి రు.150/- కొట్టెయ్యడంలేదు; జన్మభూమి కార్యక్రమాలను చేస్తున్నారు. రోపేమెంట్ మన రాష్ట్రం చేసే విధంగా ఆయన చెయ్యగలరు. ఆయన ప్రజాసేవా దృక్పథాన్ని, ఎఫిషియన్సీని, తెలివిని అందరూ మెచ్చుకుంటున్నారు.

ప్రపంచబ్యాంకే ముఖ్యమంత్రిని వెతుక్కుంటూ వచ్చింది. నువ్వు మంచి కార్యక్రమాలను చేస్తున్నావు, మాకు నీ మీద నమ్మకం వుంది అని వారు చెప్పిన క్రెడిట్ ఏదేశంలో కూడా ఎవరికీ దక్కలేదు ఒక్క నారా చంద్రబాబునాయుడుగారికి తప్ప. ఈ గొప్పతనాన్ని ఎవరూ ఒప్పుకోవడం లేదు. 7 కోట్ల మంది ప్రజలు ఒప్పుకుంటున్నారు, కాని ఇక్కడ వుండే 40, 50 మంది మాత్రం ఒప్పుకోవడంలేదు ఇది నా మనస్సులో వుండే అభిప్రాయం, ఇది వాస్తవం. 6 కోట్ల మంది ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం కలలు గనే స్వర్ణాంధ్ర తీసుకు రావాలని రాత్రింబగళ్లు కష్టపడ్డా, రోజుకు 18 గంటలు పనిచేసే ఈ ముఖ్యమంత్రిని ఎవరూ ఆపలేరు. ఇది తప్పకుండా జరుగుతుంది. ప్రభుత్వం తీసుకొచ్చే ఈ రుణ సవరణంతో ఆంధ్రరాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మారుస్తారని తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. స్వామిదాసు (తిరువూరు):- అధ్యక్షా, గత కొద్దిరోజులుగా కొన్ని అపోహలు సృష్టించి, ప్రపంచబ్యాంకు ద్వారా అంటే ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీ కన్‌స్ట్రక్షన్ అండ్ డవలప్‌మెంట్ మరియు ఇంటర్నేషనల్ డవలప్‌మెంట్ అసోసియేషన్ ద్వారా ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం లోన్ నెం.4360 ఎస్- ద్వారా తీసుకున్న అప్పుమీద కొన్ని రాజకీయ పార్టీలు, అదే విధంగా ఇంకా చాలా మంది వీటిలో ఏమేమి అంక్షలున్నాయని, రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారనీ, రాష్ట్రం ఆ ఆంక్షలకు తలవొగ్గి, ఒప్పందం కుదుర్చుకుందని కొన్ని అపోహలను సృష్టించడం జరిగింది.

ముఖ్యమంత్రిగారు ఆ రోజు చెప్పారు, ఈ రోజు కూడా చెబుతున్నారు. ఎప్పుడూ ట్రాన్స్‌పరేన్సీతో కూడిన ప్రభుత్వం మాదని చెప్పి, దీనికి చర్చకు ఎప్పుడో అంగీకరించారు. కాని ఈ రోజు ఉదయం మీరు మాట్లాడి, సభాకార్యక్రమాలను జరగకుండా చేసారు. ఇప్పుడు సభలో ఎంతమంది సభ్యులున్నారో, వారికి చర్చ మీద ఎంత ఇంటరెస్ట్ వుందో అర్థమవుతుంది. మీ దృష్టికి ఒకటి తీసుకు వస్తున్నాను. 1996 జూన్‌లో ఈ సభలో ఒక శ్వేతపత్రాన్ని విడుదల చేసారు మన ముఖ్యమంత్రిగారు. ఈ రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి జకదానిని కూడా శ్వేతపత్రంలో తెలియజేయడం జరిగింది. రాష్ట్రంలో జరుగుతున్నకార్యక్రమాలను అన్నిటినీ తిరిగి పునర్నిర్మించుకోవాలి, లేకపోతే ఈ రాష్ట్రం అభివృద్ధి పథంలోకి పోదు. 50 సంవత్సరాల స్వతంత్ర భారత చరిత్రలో ఎన్నో ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులూ మారారు. నేను కొత్తగా సరళ శాసన సభకు వచ్చాను. వాస్తవాలతో కూడిన, పారదర్శకత కలిగిన, వాగ్దానాలను ప్రజలకు ఇస్తున్నారు. ప్రజలు మన మీద పెట్టిన గురుతర బాధ్యతలను నిర్వర్తించి, ప్రజలు ఆశించినదానిని అందించే నిజమైన ప్రభుత్వం ఈ రోజు ఎక్కడైనా నడుస్తోందా అంటే అది వారా చంద్రబాబునాయుడు గారి అధ్వర్యంలో నడుస్తోందని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. ఈ రోజు ఈ చర్చ చాలా అర్థవంతమైన చర్చ. మారుతున్నకాలమాన పరిస్థితుల ప్రకారం మనం కూడా మారాలి. ఎవరైతే మార్పులను కోరుకోరో, ఎవరైతే వీటన్నిటిని ఆహ్వానించరో, అదేశం కాని, మనుషులు కాని పూర్తిగా అభివృద్ధి నిరోధి అని చెప్పవచ్చు. మన ముఖ్యమంత్రి అభివృద్ధి కారకుడని ఈ రోజు మనమే కాదు, ప్రపంచదేశాలలోని లీడింగ్ మ్యాగజైన్లు అన్నీ వార్తా పత్రికలు, మేధావి వర్గాలు కూడ ప్రశంసించాయి. ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్‌లో ఏమి జరుగుతోంది అంధ్రప్రదేశ్‌లో ఇక నిన్న ఏమి జరుగుతోంది, ఏమిటి, ఈ అభివృద్ధి ఏ విధంగా చేస్తున్నారు, అనే ఉత్సుకతతో పరిశీలిస్తున్నారు. గతంలో ఎందరో ముఖ్యమంత్రులు మారారు. ఎన్నికల కోసం, పదవుల కోసం, సీట్ల కోసం, అధికార దాహంతో చేసిన పనులను చూసాము. ఎన్నికలకు ముందు వాగ్దానాలను చేసారు. ఎన్నికల ముందు వచ్చి మీకు గొర్రెలు ఇస్తాం, బర్రెలు ఇస్తాం, లోన్లు ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకున్నారు. ఓట్లు వేసిన ప్రజానీకం అప్పటినుంచి ఈ రోజువరకూ నిరక్షరాస్యులుగానే వున్నారు.

4.50 సా. వీరికి సిద్ధాంతాలు లేవు. వీరికి పార్శ్వాలపై అవగాహన లేదు. మ్యానిఫెస్టోల గురించి తెలియదు. అలాగే ఉంటూవచ్చారు. రాష్ట్రములో హరిజన, గిరిజన బడుగు వర్గాల వారు ఉన్నారు. గిరిజనులోని 33 కులాలు ఉన్నాయి. వీరు కొండల్లో కోనల్లో ఉంటున్నారు. కనీస ప్రాథమిక, మౌలిక సౌకర్యాలు లేకుండా వీరు ఉన్నారు. దళితుల్లో 59 కులాల వారున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో దళిత విద్యార్థులు, గిరిజన విద్యార్థులు చదువుతున్నారు. వీరికి కనీస సౌకర్యాలు లేవు. స్కూల్ బిల్డింగులు లేవు. అదనపు తరగతులు లేవు. డబ్బులున్న వారి పిల్లలు కాన్వెంట్స్‌లో చదువుతున్నారు. 1996లో

ప్రభుత్వం స్పష్టతతో ప్రకటించి వాస్తవాలు తెలిపింది. రాష్ట్రాభివృద్ధిని కాంక్షిస్తూ ముందుకు పోవడానికి చెప్పింది. లేకపోయినట్లయితే భవిష్యత్ తరాల వారిని మోసం చేసిన వారం అవుతామని చెప్పింది. ఇరిగేషన్ రంగంలో ఎన్నో పెండింగ్ ప్రాజెక్టులు ఉన్నాయి. గత ప్రభుత్వం ఘనాది రాళ్లు వేసి మర్చిపోయింది. ఎన్నో సంవత్సరాల నుండి మాటలు చెపుతూ వచ్చారు కానీ సౌకర్యాలు కల్పించలేదు. 70 శాతం పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. కాలువలు, ప్రాజెక్టులు పూడికలు పడి ఉంటే మైనర్ ఇరిగేషన్‌లో, మీడియం ఇరిగేషన్‌లో ఒక్క చెరువుక్కైనా పూడికలు గత ప్రభుత్వాలు తీయించాయా? సప్లయి ఛానల్స్‌ని బాగుచేశారా? చేయలేదు. ఎన్నో మాటలు చెప్పారు. ఎలక్షన్స్ ముందు ఘనాది రాళ్లు వేశారు. ఏ విధంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనీ అనుకొన్నారో అర్థం కావడం లేదు. వాస్తవమైన పిలుపులతో చంద్రబాబునాయుడి ప్రభుత్వం పనిచేస్తోంది. ఈ రోజు రాష్ట్రములో 129.20 కోట్ల రూపాయలు ఇరిగేషన్‌లో ఖర్చు చేస్తున్నారు. వీటిని వారు గమనించడం లేదు. ఏదో ప్రపంచబ్యాంకుకి తలవొగ్గామని చెపుతున్నారు. మనం లోన్స్ పి.ఎ.సి.లో తీసుకొంటే భూమి తనఖా పెట్టాలి. పత్రాలపై సంతకాలు చేయాలి. ఈ రోజు ఏదో అభూత కల్పనలు సృష్టించి రాష్ట్ర ప్రజానీకాన్ని తాకట్టు పెట్టినట్లు వారు మాట్లాడుతున్నారు. వివిధ రాజకీయ పార్టీలు వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఆరోపణలు చేస్తున్నారే తప్ప దాంట్లో వాస్తవాలు లేవు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో 5936 గ్రామాలు ఉన్నాయి.

(అంతరాయం)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– రాజకీయ పార్టీలు స్వార్థపరంగా చెపుతున్నాయని అంటున్నారు. మేము ఎస్.సి. కార్పొరేషన్ దగ్గర కోటి రూపాయలు అప్పు తీసుకోలేదు. బాగుపడలేదు. 4వేల కోట్ల రూపాయల అప్పు గురించి 47 వేల కోట్ల విద్యుత్ బోర్డుని ప్రయివేటు వారికి కట్టపెట్టి లేదు. మాకేమీ స్వార్థం ఉంది.

శ్రీ ఎన్. స్వామీదాస్:– దేశంలో 25 రాష్ట్రాలు ఉన్నాయి. కమ్యూనిస్ట్ పార్టీలు పరిపాలించేవి, బి.జె.పి. ప్రభుత్వాలు పరిపాలించేవి, కాంగ్రెస్ పార్టీ పరిపాలించేవి ఉన్నాయి. కంపారెటివ్ స్టడీ చేద్దాము. పోల్చి చూస్తే ఏ రాష్ట్రము ఎట్లా చేస్తోందో తెలుస్తుంది. శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు గారి నాయకత్వములో ఈ తెలుగు దేశం ప్రభుత్వం ఎట్లా చేసిందో పోల్చి చూద్దాము. లెక్కలు ఉన్నాయి. మేము ఏదో అబద్దాలు చెప్పడానికి ఈ వేదికని ఉపయోగించుకోడం లేదు. ఈ విషయాలన్నీ ఆంధ్రరాష్ట్ర ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. గత 50 సంవత్సరాల్లో రోడ్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదుపాయాలు కల్పించలేదు. ఈ రోజు 5956 షెడ్యూల్డ్ గ్రామాలు ఉన్నాయి. గిరిజనులు 33 తెగలు, జాతుల వారు ఉన్నారు. వారికి రవాణా సౌకర్యాలు, ప్రాథమిక సౌకర్యాలు

కల్పించలేదు. ఈరోజు కల్పించడానికి 2,820 కి.మీ. రోడ్డు అప్‌గ్రేడ్ చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ కార్యక్రమం జరగాలి. చెప్పింది చేయని ప్రభుత్వాలను మాశాము. ఈరోజు అనేక కార్యక్రమాలను మనసున్న ముఖ్యమంత్రి ఒక క్రియాశీల రూపములో పనిచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు తీసుకువెళుతుంటే, దేశం లోని రాష్ట్రాలన్నింటికంటే అగ్రగామిగా చేయాలన్న సంకల్పంతో శ్రమిస్తుంటే ఆయనని అభినందించాల్సినదిపోయి విమర్శిస్తున్నారంటే విస్మయం కల్గుతోంది. స్థాయిమరీ ఎడ్యుకేషన్ కూడా కల్పించకుండా గత ప్రభుత్వాల వారు ఓట్లు వేయించుకొని గిరిజన, బడుగు బలహీన వర్గాల వారిని అభివృద్ధి చేయక వారికి అలాగే ఉంచారు వీరికి ఎలక్షన్ మ్యానిపెస్టోల గురించి కూడా తెలియని పరిస్థితుల్లో ఉంచారు. అక్షరాస్యత ఏదేశంలో అయితే ఉంటుందో ఆ దేశం అభివృద్ధి చెందుతుంది. విద్యలేని వాడు వింత పశువు అన్న సామెత ఉంది. విద్య మూడవ నేత్రం అని చెప్పుకొంటాము. గత ప్రభుత్వాలు మాటలు చెప్పాయి కాని చేతల్లో పెట్టలేదు. ప్రాథమిక విద్యని నిర్లక్ష్యం చేశాయి. 1991 జనాభా లెక్కల ప్రకారం 52.21 శాతం అక్షరాస్యత ఉంది. మన రాష్ట్రములో షెడ్యూల్డ్ కులాల వారు 31.56 శాతం అక్షరాస్యత కలిగి ఉన్నారు. గిరిజనుల అక్షరాస్యత 17.19 శాతం ఉంది. గిరిజన స్త్రీలలో అక్షరాస్యత కేవలం 8.98 శాతం ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రజల కోసం ఎన్నిక కాబడిన ప్రభుత్వం గతంలో ఏమి చేసింది? ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం విద్యా వ్యాప్తికి శ్రమిస్తుంటే ఆరోపణలు చేస్తారా? మనం ఇప్పుడు మార్పు కోరుకోకపోతే ప్రాథమిక అవసరమైన విద్యని పెంపొందించక పోతే ఈ దేశంలో మూఢ విశ్వాసాలతో అజ్ఞానాంధకారంలో కొట్టుమిట్టాడుతున్న ప్రజలు సామాన్య జనజీవనంలోకి రానటువంటి వ్యక్తులు ఈ రాష్ట్రములో ఉన్నారంటే 52 సంవత్సరాల స్వాతంత్ర్యం సిగ్గుతో తల వంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని తెలియజేస్తున్నాను. గిరిజన ప్రాంతాల్లో ఐ.టి.డి.ఎ. ప్యాకేజ్ ద్వారా గిరిజనులకు అందించాల్సిన విద్యనీ, టీచర్ల రిక్రూట్‌మెంట్‌ని మౌలిక సదుపాయాలను కల్పించడంలో ఈ రాష్ట్రప్రభుత్వం తీసుకొన్న శ్రద్ధ చరిత్రలో ఎన్నడూ జరుగలేదని తెలియజేస్తున్నాను. ఎవరైతే విమర్శిస్తున్నారో వారు వాస్తవాలను తెలుసుకోవాలి. వాస్తవాలను ఆలోచించాలని కోరుతున్నాను. మీరు చేస్తున్న ఆరోపణల్లో ఒక్కటైనా నిజం ఉందా? ఈ రాష్ట్రప్రభుత్వం పేదల సంక్షేమంకోసం, గిరిజనుల సంక్షేమంకోసం, దళితుల సంక్షేమం కోసం రాష్ట్ర ఆర్థిక పునర్నిర్మాణ ప్యాకేజ్‌ని చేపట్టింది. దీనిని ఒకసారి పరిశీలించండి. పేదలకు ఉపయోగపడదనీ, నష్టం కల్గించేదని అంటున్నారు.

(అంతరాయం)

ఇది చాలా ముఖ్యమైన సమస్య, రాష్ట్ర ప్రజానీకం మొత్తం ఈ విషయాలు తెలుసుకోవాలని కోరుకొంటున్నాను. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్యాకేజ్ ద్వారా గిరిజన ప్రాంతాల్లో

50 మంది డాక్టర్లను ఇస్తున్నారు. నేటికి గిరిజన ప్రాంతాల్లోని వారు పసరు మందులను వాడుతున్నారు. స్క్రీనింగ్ కేంద్రం జరగడం లేదు. క్యాన్సర్ వస్తే కానీ వారికి తెలియడం లేదు. వైద్య సదుపాయాలు పెంపొందవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. నేడు 7487 కొత్త పాఠశాలలను ఏర్పాటు చేశారు.

5.00 సా.

13,664 అదనపు తరగతి గదులను ఏర్పాటు చేసుకుంటున్నాము. గిరిజనులు, దళితులు, పేదవర్గాలకు అందరికీ ఉపయోగించే విధంగా ఆర్థిక పునర్నిర్మాణ ప్యాకేజీని గూర్చి విమర్శించడం చాలా హాస్యాస్పదంగా ఉంది. ఐ.సి.డి.ఎస్ నేడు పిల్లలకు న్యూట్రీషియస్ ఫుడ్ లభించడం లేదు. పౌష్టిక ఆహారం లేక చాలా మంది బాలబాలికలు చిన్నతనంలోనే జబ్బులకు గురి అవుతున్నారు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 52 సంవత్సరాలు గడచినా ఈ పరిస్థితిలో ఉండటం శోచనీయం. దీనిని మార్చాలంటే మనం చాలా చేయవలసి ఉంది. వెనుకబడిన, బడుగు, బలహీన వర్గాల ప్రజల జీవన విధానంలో మార్పులు తీసుకు రావలసిన అవశ్యకత ఎంతైనా ఉంది. అందుకుగాను మనం అందరం తప్పనిసరిగా సహకరించవలసి ఉంది. అందుకు ముందుగా ప్రజలకు మన మీద నమ్మకం కలగాలి. అవిధమైన నమ్మకాన్ని మన నారా చంద్రబాబు నాయుడుగారు ఈ రీ స్ట్రక్చరింగ్ ద్వారా పాదుగొల్పిన విషయాన్ని అందరూ గమనించాలని కోరుకుంటున్నాను. అంతే తప్ప ఇలా లేని పోని అపోహలను సృష్టించి నిబంధనల పేరిట ఈ హౌస్‌లో పెట్టడం మంచిది కాదు. రాష్ట్ర ప్రజానీకం అన్ని విషయాలలోనూ ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తారు. ఆ ప్రభుత్వాలకూ, ఈ ప్రభుత్వానికీ పోలికలను వారు చూస్తారన్న మాట వాస్తవం. బలహీన వర్గాల వారి కోసం ఎన్నో కార్యక్రమాలను ఈ ప్రభుత్వం చెప్పింది. ప్రైమరీ హెల్త్ రంగంలో ఈరోజు ఒక విప్లవాన్ని మనం తీసుకు రావడం జరిగింది. ఒక్క సంవత్సరంలో 626 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు భవనాలను మనం నిర్మించుకుంటున్నాము. ఇదివరలో ప్రపంచ బ్యాంకు నుంచి నిధులను తీసుకోవడం, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకునుంచి నిధులను తీసుకోవడం, వాటిని ఏమి చేశారన్న విషయాలన్నిటినీ రాష్ట్ర ప్రజానీకం గమనిస్తూనే ఉంది. రాష్ట్రంలో పేద ప్రజల కోసం, వారి అభివృద్ధి కోసం మౌలికమైన సదుపాయాలను కల్పించిన ప్రభుత్వం యిదేనని నేను నొక్కి చెపుతున్నాను. దీనిని ప్రజలందరూ కూడా గమనించారు. ఈ ప్రాథమిక ఆరోగ్యం నిమిత్తం 280.8 లక్షల రూపాయలను ఈప్రభుత్వం ఖర్చు పెడుతున్నది. ఇది గత ప్రభుత్వాలలో ఎప్పుడైనా జరిగిందా? మరి అప్పుడు ఎందుకు జరగలేదు? ఇప్పుడు ఎందుకు జరుగుతున్నది. అంకెలు ఏమిటో మీరు చూడాలి. అందులో ప్రజా వ్యతిరేకమైన అంకెలు ఏమీ లేవు. ఇంతకాలంగా ప్రజలను నిర్లక్ష్యం చేశారు. ఇప్పుడు చంద్రబాబుగారి నాయకత్వంలో మంచి జరుగుతూ ఉంటే, ఆయనకు నిందలు ఆపాదించడం మంచిదికాదు. ప్రజలు తప్పకుండా తమ ఓట్ల ద్వారా ఆ విషయాలను తెలియజేస్తారు. పేద

ప్రజలకోసం ప్రపంచబ్యాంకు నిధులు తెచ్చారు. అటవీ వారి డెవలప్‌మెంట్ కోసం. వాళ్ళకి యిచ్చే వడ్డీ కూడా చాలా తక్కువ. జీరో.5 శాతం తగ్గించారు. చిన్నకి పునర్నిర్మాణానికి, భారత దేశంలో వున్న అంక్షలను వారు ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌కు ఈ లోను విషయంలో కొన్ని వసతులు కల్పించారు. ఈ విషయాన్ని ఒకసారి మీరు ఆలోచించండి. రాష్ట్రప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రజలందరూ గమనిస్తున్నారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ద్వారా ప్రజలు తమ అభివృద్ధిని తామే పొందుతున్నారు. దేశానికి, రాష్ట్రానికి హెల్ప్ చేస్తున్నారు. ప్రజల భాగస్వామ్యం వల్లనే ప్రభుత్వం కూడా విజయ పంథాలో నడుస్తుంది. అలాగని మొట్టమొదటగా గుర్తించి ఈ డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసినది మన ముఖ్యమంత్రిగారే. డ్వాక్రా గ్రూప్స్, వాటర్‌షెడ్స్, ఎడ్యుకేషన్ కమిటీలు, హాస్పటల్స్ కమిటీలు, వి.ఎస్.ఎస్‌లు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో అంటే ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో 805 వన సంరక్షణ కమిటీను ఏర్పాటు చేసి, అక్కడి ప్రజానీకం వాళ్ళ మీద వాళ్ళు నిలబడేలాగా ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వం ఇది. కాంగ్రెసు పాలనలో వున్న రాష్ట్రాలలోగానీ, కమ్యూనిస్టులు పాలిస్తున్న రాష్ట్రాలలోగానీ, బి.జె.పి పరిపాలనలో వున్న రాష్ట్రాలతో పోలిస్తే, ఈరోజు మన రాష్ట్రం ఎంతో అభివృద్ధి పంథాలో నడుస్తున్నది. స్వర్ణాంధ్ర దేశంగా మారే దిశలో మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిగారి అధ్వర్యంలో ప్రయాణిస్తున్నది. దానిలోని భాగంగానే రాష్ట్ర అభివృద్ధి నిమిత్తం ప్రపంచ బ్యాంకు నుండి నిధులను తీసుకోవడం జరిగింది. కొంత మంది దీనిని వక్రంగా చిత్రీకరించి ప్రపంచ బ్యాంకుకు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టామన్న విమర్శలు చేస్తున్నారు. పేద ప్రజానీకం కోసం. ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం మన ముఖ్యమంత్రిగారు, తన మేధస్సును ఉపయోగించి నేనుడు మనకు లభించిన శక్తిని ఉపయోగించి, ఆర్థిక పురోభివృద్ధిని సాధించే ప్రయత్నాలు చేస్తున్నారని గౌరవ సభ్యులకు సభాముఖంగా తెలియజేస్తున్నాను. అవకాశం యిచ్చినందుకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు:– అధ్యక్షా, ఈ రోజు మన రాష్ట్రంలో, గత కొన్ని మాసాలుగా రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రాముఖ్యం సంక్రమించుకొని మన రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను నష్టపరిచేటువంటి, ప్రభుత్వం చేసినటువంటి పనికి సంబంధించి శాసన సభలో చర్చ జరగలేదు.

5.10 సా.

అనేక మాసాలుగా రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రాముఖ్యత సంతరించుకొన్న విషయం దీని మీద చర్చ జరగవలసి వుంది. అనేటటువంటి అభిప్రాయాన్ని అనేక సందర్భాలలో ప్రతిపక్షాలు చెప్పడం జరిగింది. నేను ఎప్పటినుంచో చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. అనవసరంగా ఉదయం నుంచి రెండు, మూడు గంటలు గొడవ చేసారు అని తిరిగి ప్రస్తావించారు అని ఆర్థిక శాఖా మాత్యులు చెప్పడం చాలా

దురదృష్టకరం. ముఖ్యమంత్రిగారి నిర్ణయం ప్రకారం డాక్యుమెంట్స్ సభముందు పెట్టాలనేటటువంటి అభిప్రాయం కనుక ముందే వచ్చివుంటే ఇప్పటివరకు కూడా ఈ విషయంపై సభలో అంధోళన జరిగి ఉండేది కాదు. ఉదయం నుంచే సభ ప్రశాంతంగా ప్రారంభమయ్యేది. డాక్యుమెంట్స్ సభముందు పెడతామని చెప్పారు. ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత వివరాలు అన్నీ చెప్పారు. అప్రైజల్ రిపోర్ట్ రానలసినటువంటి అవసరం వుంది. డాక్యుమెంట్ పెట్టివుంటే ఈ రకమైనటువంటి సమయం వృధా అయ్యేది కాదు, ఉదయం ప్రతిపక్షాలు చేసినటువంటి అంధోళన కూడా ఆ రకంగా జరిగి ఉండేది కాదు. అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ప్రపంచబ్యాంకుకు సంబంధించిన షరతులకు దాదాపు కొన్ని ముఖ్యమైనటువంటి అంశాలు గత అనేక మాసాలుగా అమలు జరుగుతున్నాయి. దేశంలో ఉన్నటువంటి వివిధ రాష్ట్రాలలో కూడా ఇంతకు ముందు ప్రపంచ బ్యాంకు సంబంధించి అనేక రకాలైనటువంటి ఆర్థిక సహాయం ఇతరత్రా పొందినటువంటి సాంప్రదాయం చరిత్ర ఉన్నది ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టి రాష్ట్రంలో అత్యధిక శాతం ఉన్నటువంటి పేద వర్గాలు కార్మిక వర్గాలకు అనేక రకమైన నష్టాలు కల్గించే పద్ధతిలో విషయ షరతులకు ప్రభుత్వం తల ఒగ్గటం చాలా దురదృష్టకరం. నేను మొట్టమొదటి సారే మాపార్టీ తరుపున తెలియచేశాను. ఈ రోజు అనేక అంశాలు ఇక్కడ చెప్పబడ్డాయి, మానాయకులు ఇతర ప్రతిపక్ష నాయకులు చెప్పారు. ఈ డాక్యుమెంటుకు సంబంధించినంతవరకు మే 28వ తేదీన మొట్టమొదటి దీనికి అంకురార్పణ జరిగింది. ఇది నాలా బాధాకరం. ఈ రాష్ట్రంలో పేద వర్గాల కోసం ఎదో రూపంలో అనేక రకాలైన సంస్కరణలు తెచ్చి పేద వార్గాల అభిమానాన్ని చూరగొన్న గౌరవనీయులు నందమూరి తారక రామారావు జన్మదినం. ఆరోజునే రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారు ప్రజలందరికి సంబంధించినటువంటి ప్రమాదకరమైన ప్రజాస్వామ్యానికి విరుద్ధమైనటువంటి ఆలోచనలను ఆ రోజు అంకురార్పణ జరిగింది. అనేక ప్రాంతాలలో రేషన్ కార్డులు సంబంధించినంతవరకు కుదింపు చేశారు. ఇవి అన్నీ ప్రపంచ బ్యాంకు కండిషన్స్‌లో ప్రధానమైనటువంటి బాగాలు. సభ జరిగేటటువంటి సందర్భాలలో అనేక సంస్థలను మూసివేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసేటటువంటి పద్ధతుల్లో ప్రభుత్వ ఆలోచన ఉన్నది. ఆ సంస్థలను ఏరకంగా సరిచేయాలి వాటి సామర్థ్య సంస్థలుగా తీర్చిదిద్దాలనేటటువంటి ఆలోచన ప్రభుత్వానికి లేదని స్పష్టంగా అర్థం అవుతుంది. అది అంధోళనకరమైనటువంటి అంశం. ప్రపంచ బ్యాంకు షరతులకు లోబడే భారత దేశంలో రాష్ట్రంలో కూడా చట్ట సభల్లో కూడా జరిగేటటువంటి అత్యున్నతమైనటువంటి హైకోర్టు సుప్రీం కోర్టు ఇచ్చిన డైరెక్షన్స్ ఖాతరు చేయకుండా వాటిని అమలు చేస్తున్నారు. కార్మిక వర్గానికి సంబంధించి అత్యంత ప్రమాదకరమైనటువంటి పద్ధతిలో ప్రభుత్వం యొక్క ఆలోచన కొనసాగుతున్నది. దీనికి కారణం ప్రపంచ బ్యాంకు యొక్క విషమ షరుతులు అనేటటువంటిది ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఈరోజు స్కూలు కమీటికి మదర్ కమిటీస్ ఆ రకమైనటువంటి

సంస్థలను ఈ దేశంలో భవిష్యత్తులో దశల వారిగా ప్రయివేటు వ్యక్తులకు, ప్రయివేటు సంస్థలకు ధారాదత్తం చేయాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉన్నది· ప్రభుత్వం ఇవాళ ప్రాథమిక విద్య కావచ్చు మా బాధ్యత ఏమీ లేదనేటటువంటి సమ్మతుల్లో పూర్తిగా బాధ్యతలు అప్పచెప్పి చేతులు దులుపుకొనే పద్ధతిలో ఈ ప్రభుత్వం యొక్క ఆలోచన కొనసాగడం జరుగుతోందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· మన రాష్ట్రంలో భారతదేశంలో ఎక్కడ లేనటువంటి పద్ధతుల్లో అప్పులకు మనం వెళ్లడం జరుగుతోంది· గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోని వచ్చిన తరువాత బహుశ మన రాష్ట్రానికి 3, 4 సంవత్సరాలుగా గణనీయమైన పద్ధతుల్లో అప్పులు తీసుకురావడం జరుగుతోంది·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, సుబ్బరాజుగారు మాట్లాడుతూ ప్రభుత్వం వారు అప్పులు తెచ్చారు అంటారు· రోడ్లు ఎట్లా పూర్తి అవుతున్నాయి, ఆసుపత్రులు ఎక్కడి నుంచి వస్తున్నాయి· గుమ్మపాలు పొదుగులోనే ఉండాలి బిడ్డ నూత్రం దొడ్డుగా ఉండాలి· అప్పులు చేయకుండా పనులు ఎక్కడ అవుతాయి అండీ·

శ్రీ కె· సుబ్బరాజు:– అధ్యక్షా, మేము ప్రపంచ బ్యాంకు అప్పులకు వ్యతిరేకం కాదు అని స్పష్టంగా చెప్పాము· తెచ్చినటువంటి అప్పులు పాక్షికమైన ప్రయోజనానికి కాకుండా శాశ్వతమైన ప్రయోజనాల కొరకు ఒనగూడేటటువంటి పద్ధతుల్లో ఉండాలి· అందువల్ల అప్పులు ఏవిధంగా అయితే తెస్తారో ఆ అప్పులు భవిష్యత్తుతో మీకే ముప్పు తెచ్చిపెడతాయి అనే విషయాన్ని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· గణనీయమైన పద్ధతుల్లో అప్పులతో మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకొని వెళ్లాలంటే సరైనటువంటి కాదు· ఇంతవరకు దాచిపెట్టబడ్డాయో ఈ విషమ షరుతులకు సంబంధించి ప్రభుత్వం పునరాలోచన చేయవలసిన అవసరం వుందనేటటువంటి మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను·

5·20 సా·

ఎ ఎమ్·ఎ· గఫూర్:– అధ్యక్షా, వరల్డ్ బ్యాంక్ కండిషనాలిటీస్ మీద గతంలో కూడ చర్చ జరిగింది· దాదాపుగా రెండు సంవత్సరాలుగా ఈ అంశం నానుతోంది· నలుగుతోంది· మన ఆర్థిక శాఖామంత్రిగారు ప్రతి విషయానికి ఆప్రజాస్వామికం అనే పేరుతో మామీద విసురుతుంటారు· ఒక ప్రజాస్వామ్య ప్రభుత్వం, ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రభుత్వం ప్రజలకోసం చేసే పనిని దాచటం ఎందుకో నాకు అర్థంకావటం లేదు· మేము చాలా కాలంగా అయ్యా మాకు కొన్ని అనుమానాలు ఉన్నాయి, కొన్ని విషమ షరతులు ఉన్నాయి, ఆంధ్రరాష్ట్రానికి అవి నష్టకరంగా ఉన్నాయని ఆరోపణలు చేస్తున్నాము· ఆవిధంగా ఆరోపణలు చేసినప్పుడు ప్రభుత్వం త్వరగా ముందుకువచ్చి ఆరోజున ఈ అగ్రిమెంట్ కాపీలు పెట్టలేదు· అనాడు వరల్డ్ బ్యాంక్ గురించి ఆర్థిక శాఖ మంత్రిగారు ఒక సందర్భంలో చెప్పినప్పుడు ఆ పుస్తకాన్ని మాకు ఇవ్వండి, మేము కూడా

చదువుతామంటే లేదు ఇది గవర్నమెంట్ వరకే పరిమితం, ఇది కాన్ఫిడెన్షియల్ డాక్యుమెంట అని చెప్పారు. నాకు బాగా గుర్తుంది, 1996లో ....

శ్రీ పి. అశోక గజపతిరాజు:– నేను చెప్పలేదెప్పుడూ.

ఎ ఎమ్.ఎ. గఫూర్:– సరే చెప్పలేదు. నేను ఆ డిస్ప్యూట్ లోకి పోను, గుర్తుచేస్తున్నాను అంతే. ఈ ప్రభుత్వం తరపున శ్వేతపత్రం ప్రకటించినప్పుడే ఆ శ్వేతపత్రంలో మీ లక్ష్యాలు, ప్రపంచబ్యాంక్ లక్ష్యాలు ఒకేరకంగా ఉన్నాయని ప్రకటించలేదు. దయచేసి మరొక్కసారి గుర్తుంచుకోవాలి. ఇప్పుడు మేము చెప్పేదేమంటే..

శ్రీ పి. అశోక్ గజపతిరాజు.– నేను ఆవిధంగా ఎప్పుడూ చెప్పలేదే.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:– నేను అన్న మాటలను ఉపసంహరించుకుంటున్నాను. మీకు గుర్తులేదేమో, దాని మీద ఇప్పుడు డిస్ప్యూట్ ఎందుకు? ప్యాకేజ్ అప్రైజల్ రిపోర్ట్ ఇంతవరకు మాకు ఇవ్వలేదు, ఈ రోజుకు కూడా ఇవ్వలేదు. ఇస్తామని అన్నారు కాని ఇవ్వలేదు. లీడర్స్‌కు ఏమైనా ఇచ్చారేమో, అందరు శాసనసభ్యులకు వరల్డ్ బ్యాంక్ ఏమి చెప్పిందో, వరల్డ్ బ్యాంక్ ఆలోచన ఏమిటో తెలియాలి. మేము ఎప్పటినుండో మాపార్టీ తరపున చేసే ఆరోపణలు ఏమంటే ఈ రాష్ట్రప్రభుత్వం వరల్డ్ బ్యాంక్‌తో చేసుకున్న ఒప్పందంలో అనేక చర్యలు ప్రజా వ్యతిరేకంగా ఉన్నాయి. రాష్ట్రం యొక్క ఆర్థిక సార్వభౌమత్వాన్ని హరించే పద్ధతిలో ఉన్నాయి. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంక్ చెప్పినట్లుగా తలూపుతోందని ఆరోపణలు చేస్తున్నాము. అప్రైజల్ రిపోర్ట్‌లో ఉన్న కొన్ని అంశాలు చదువుతాను. Reappropriated expenditure. Rice. Replace good quality rice by cheaper food-grains to facilitate self-targeting. Reduce number of beneficiaries from the present 85% to about 30% of the population. Reduce the staff in the public sector by 1% per annum between 2001 and 2002. The public enterprises shall be an autonomous commission to plan, implement and ensure that the Commission keep in mind an action plan with deadline for reforms and starts implementing it and prepare transparent guidelines for privatisation of public enterprises.

శ్రీ కె. విద్యాధరరావు:– అవి వారి కండిషన్స్, దానికి గవర్నమెంట్ ఏమి చేసింది కూడా చెప్పాలి. అప్రైజల్ రిపోర్ట్ కాదు, దానికి ఇచ్చిన రిప్లై చెప్పండి.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:– చెబుతాను. చర్చలో పాల్గొనప్పుడు ఓపికలేకపోతే ఎట్లా? దయచేసి ఓపిక పట్టండి. ఆ తరువాత టాక్స్ విషయంలో కొన్ని కన్సెషన్స్ ఇచ్చిన విషయానికొస్తే సేల్స్‌టాక్స్, రెడ్యూసింగ్ ఎక్సెస్ రేట్స్ మొదలైనవి వారు పెట్టుకున్నారు. సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ప్రొవిజన్స్ గురించి కొంత చెప్పారు. ఇక రీస్ట్రక్చరింగ్ ఆఫ్ పవర్ సెక్టార్ విషయానికొస్తే పవర సెక్టార్ మీద మీ నోట్ మాకు ఇంతవరకు రాలేదు. వరల్డ్ బ్యాంక్ వారు ఎటువంటి కండిషన్స్ పెట్టారో మాకు ఇంతవరకు తెలియరాలేదు. Raise the power rate in respect of farmers by 50 Paise oer unit or higher. Continue to adjust tariff to cover cross subsidies and reduce cross subsidies. Improve the quality of service and meter supply to farmers. Progressively Privatise the distribution business. పవర్ సెక్టార్‌ను ప్రైవేట్‌కీ చేయటం, డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్‌కీ చేయటం గురించి చెప్పారు. మీటర్స్ పెట్టి రైతులవద్ద కూడ డబ్బు వసూలు చేయాలని అందులో ఉంది. Improve the efficiency of public canal irrigation net-work. Raise water charges and ensure effective collection of water charges. Accelerate formation of WUAs and hand over maintenance and responsibility to them. వాటర్ ఛార్జెస్ క్రింద పెట్టే ఖర్చు మనమే బరాయించాలని వాటర్ ఛార్జెస్ రేట్స్ పెంచాలని ఉంది. Improving the maintenance and upgrading roads. For this purpose set up a special road fund financed from vehicle tax and sales tax. సర్, ఈరకంగా వెహికిల్ టాక్స్ పెంచాలని, ఫ్యూయల్స్ మీద సేల్స్‌టాక్స్ పెంచి నష్టాన్ని భర్తీ చేయాలని దేంట్లో ఉంది. Speeding up of private sector participation in port sector. పోర్టులన్నీ ప్రైవేట్‌కీ చేయాలని ఉంది. Improving the public health service. Raise charges for hospital services at the secondary and territorial levels to cover 15 to 20% of the costs with exemptions for the vulnerable groups. మేము చెప్పేదేమంటే సర్ ప్రజా జీవితంలో ప్రభుత్వం ఏమేమి చేయాలనేది ట్రిమ్‌బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి మీకు ఆదేశాలు ఇచ్చే విధంగా ఈ అప్రైజల్ రిపోర్ట్‌లో వరల్డ్ బ్యాంక్ చెప్పింది. ఈ ఆదేశాలను అంగీకరించారని ఆనాడు చెప్పాము, ఆనాడు అంగీకరించలేదని అన్నారు. ఒరిజినల్ డాక్యుమెంట్ పెట్టమంటే ఆనాడు పెట్టలేదు. ఈరోజు కూడా సభ స్థంబించి పోయిన తరువాత, రెండు, మూడు గంటల తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు వచ్చి

సభముందు పెడతామన్నారు, పెట్టారు, సంతోషం; మేము అనాడు వరల్డ్ బ్యాంక్‌వారు ఏ కండిషన్స్ అయితే పెట్టారని చెప్పామో మీరు ఈరోజు ఇచ్చిన డాక్యుమెంట్‌లో ఆ కండిషన్స్ ఉన్నాయో, లేదో ఒక్కసారి చూసుకోవాలని చెబుతున్నాము;

శ్రీ పి. అశోకగజపతిరాజు:- ప్రాజెక్ట్ అగ్రిమెంట్ మన గవర్నమెంట్ వరల్డ్ బ్యాంక్‌తో కుదుర్చుకున్నది; డెవలప్‌మెంట్ క్రెడిట్ అగ్రిమెంట్ అండ్ ల్యాండ్ అగ్రిమెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చేసింది; అప్రైజల్ రిపోర్ట్ పట్టుకుని చెబితే సభను మిస్‌గైడ్ చేసినట్లు అవుతుంది; Because it is not a Government document. After all, these are the Govt. of India documents. This is the State Government document.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:- అధ్యక్షా, ఇది ఫిబ్రవరి నాలుగవ తేదీని సంతకం చేశారు. కాని మూడు డాక్యుమెంట్స్ ఈరోజే మాకు ఇచ్చారు. ఫిబ్రవరి నాలుగవ తేది వెనక ఉన్న వరిత్ ఏమిటో చెప్పండి. ఫిబ్రవరి నాలుగవ తేదీ ఆల్ ఆఫ్ ఎ సడన్ ఒక్క నిమిషంలో సంతకం చేసుకోలేరు. 1996 నుండి ఈ ప్రభుత్వానికి, వరల్డ్ బ్యాంక్‌కు మధ్యన చర్చలు నడుస్తున్నాయి. వరల్డ్ బ్యాంకువారు మొత్తం రీస్ట్రక్చర్ చేసుకోవాలనే రికమండేషన్ ఇచ్చారా? లేదా? దానిమీద గౌరవ ముఖ్యమంత్రిగారు లెటర్ వ్రాశారా లేదా? రిటన్ కమిట్‌మెంట్ కావాలని వరల్డ్ బ్యాంక్‌వారు చెబితే 1998 మే నెలలో ముఖ్యమంత్రిగారు లెటర్ వ్రాశారు. ఇవన్నీ వాస్తవాలా కాదా? ముఖ్యమంత్రిగారు లెటర్ వ్రాసింది అబద్ధమని గౌరవ ఆర్థికశాఖామంత్రిగారు చెబితే ఒప్పుకుంటాము. ముఖ్యమంత్రిగారు వ్రాసిన లెటర్ మీరు ఎక్కడ దాచిపెడతారు? మేము చెబుతున్నది వాస్తవమని ఈ డాక్యుమెంట్‌లో ఉంది.

5.30 సా. ఎందుకంటే గత ఒకటిన్నర సంవత్సర కాలంగా ఆంధ్రరాష్ట్ర ప్రజానీకంలో వస్తున్నటువంటి వ్యతిరేకత దృష్ట్యా మీరు ఫైనల్ అగ్రిమెంట్‌లో అవి మార్చుకున్నారు. మీ అగ్రిమెంటునే నేను రెఫర్ చేస్తున్నాను. మీరు ఏమి చేయాలనుకున్నప్పటికీ వరల్డ్‌బ్యాంకు, ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ వారి యొక్క పర్మిషన్ లేకుండా ఏమీ చేయడానికి వీలులేదు. మీరు లేఖినా, కూర్చున్నా వారి అనుమతిలో నడవాలని ఈ అగ్రిమెంటులో రాసుకున్నారు.

(అంతరాయం)

నేను మీ అగ్రిమెంట్‌నే రెఫర్ చేస్తున్నాను సార్. ఈ అగ్రిమెంట్‌లో పేజీ 3లో అనేక జనరల్ కండిషన్స్‌తోపాటు ఇవికూడా రాసుకున్నారు. పేజీ నెం. 2లో 2(బి) క్రింద It is like this: 'Without limitation upon the provisions of paragraph (a) of this Section and except as the Association, the Bank and

Andhra Pradesh shall otherwise agree, Andhra Pradesh shall carry out the Project in accordance with the Implementation Program set forth in Schedule 2 to this Agreement'. ఆ తరువాత సెక్షన్ 2.02లో అది ఉంది. ఆ తరువాత 17వ పేజీలో పోగ్రాం ఫిక్స్ చేశారు. ప్రతి సంవత్సరం జనవరిలో మీరు ఏమి చేయాలి, మేలో ఏమి చేయాలి, ఇవన్నీ రాసుకున్నారు.

శ్రీ పి అశోక గజపతి రాజు:– ఏదీ, ప్రాజెక్టు అగ్రిమెంటులోనా?

శ్రీ ఎం.ఎ. గఫూర్:– ప్రాజెక్టు అగ్రిమెంటులోనే సార్. జనవరిలో ఏమి చేయాలి, మేలో ఏమి చేయాలి అన్నది ఉంది. ఈ తరువాత క్లాజ్ డిలో ఏముందంటే 'Implement Part B of the Project untill the formulation of the first annual work plan in accordance with the interim plan agreed with the Association and the Bank.' టైం వృధా చేయడం నా ఉద్దేశం కాదు. ఈ ప్రాజెక్టు అగ్రిమెంటులోనే అనేక క్లాజులు అసోసియేషన్, బ్యాంకు, అసోసియేషన్ బ్యాంకు ఇలా వారు ఏమి చెబితే అది చేయాలనేది మీరు రాసుకున్నారు. దానిలోనే ఉంది. అది చదివితే ఎకరిక్కైనా అర్థమవుతుంది. ఆ క్లాజులన్నీ వరుస బెట్టి చదివితే రిపిటీషన్ అవుతుంది. ఆ తరువాత 89.19లో...

శ్రీ పి. అశోక గజపతి రాజు:– ఏమి ఉంది?

శ్రీ ఎం.ఎ. గఫూర్:– ఏమీ లేదంటే ఎలా సార్? జనవరిలో ఏమి చేయాలి, మేలో ఏమిచేయాలి అని ఉంది.

శ్రీ పి. అశోక గజపతి రాజు:– గఫూర్ గారూ, ఒకసారి చదివితే తమకు క్లారిటీ వస్తుంది. 'Andhra Pradesh shall by January 31 of each year during the implementation of Part C of the Project provide to the Association and the Bank an annual work plan, acceptable to the Association and the Bank, setting forth the activities under Part C of the Project to be carried out during the following Fiscal Year.'

శ్రీ ఎం.ఎ.గఫూర్:– ఈ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం యొక్క వర్క్ ప్లాన్, ఈ రాష్ట్రప్రభుత్వం యొక్క ఇంటీరియం ప్లాన్, ఈ రాష్ట్రప్రభుత్వం యొక్క ప్రాజెక్టు ప్లాన్ ఇవన్నీ కూడా సాటిస్ఫ్యాక్టరీ టుది అసోసియేషన్, అండ్ బ్యాంక్ అయితేనే ఇంప్లిమెంట్ అవుతాయి.

(అంతరాయం)

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అదే సార్ మేమూ చెబుతున్నాం. మీరు ఏద్నైతే అవునని గర్వంగా చెబుతున్నారో అదే మేమూ చెబుతున్నాం.

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా, Is he pointing out? గఫూర్ గారు అన్నీ తెలిసిన వ్యక్తి. ఒక టార్గెట్ ప్రకారం చేయడానికి ఒక అండర్‌స్టాండింగ్‌కు వచ్చాము. దానిని వినుర్మిస్తున్నారు. అంటే ఖర్చు పెట్టకుండా ఇష్టానుసారం కాలయాపన చేసి వర్క్ రూపాయకు పది రూపాయలు ఎస్కలేటీ అయిపోయి దానినీ వృధా చేయడం మంచిదనా? ఇది ఏరకంగా తప్పు? దుర్వినియోగం అయితే తప్పని చెప్పవచ్చు కాని ప్లానీ, టార్గెట్, డైరెక్షన్ లేకుండా ప్రభుత్వం పనిచేయాలనేది మీ ఉద్దేశమా అని అడుగుతున్నాను.

శ్రీ ఎం. ఎ. గఫూర్:- రోడ్డు పాలసీ ఎలా ఉండాలనేది పేజీ 20లో ఎలా ఉందంటే Adopt a policy framework for rural roads, satisfactory to the Association and the Bank, and thereafter implement it in a timely manner. అంటే నేను చెప్పదలచుకున్నది ఏమంటే మీ ఎడ్యుకేషన్ పాలసీ, మీ రోడ్ పాలసీ ప్రతిది కూడా వరల్డ్ బ్యాంకు వారు డిక్టేట్ చేసిన పద్ధతిలో పోతుందనేది మా అలిగేషన్.

(అంతరాయం)

Adopt a policy framework for rural roads, satisfactory to the Association and the Bank, and thereafter implement it in a timely manner.

శ్రీ కె. విద్యాధర రావు:- సార్, మా గఫూర్ గారు ఒక భూతాన్ని ఇక్కడ ప్రొజెక్ట్ చేయాలని చూస్తున్నారు కాని. It is only target and work plan ఏ ప్రభుత్వానికయినా లక్ష్యాలుంటాయి. దానిని ఒక భూతం క్రింద చిత్రించాలని మాత్రం It is of no use. You are only fooling yourself but no anybody.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- సార్, మేము భూతాన్ని సృష్టించడం లేదు. ఉన్న భూత యొక్క నిజస్వరూపాన్ని తెలుసుకోమని చెబుతున్నాము. అంతే తప్ప భూతాన్ని మేవ సృష్టించడం లేదు.

(అంతరాయం)

సార్, మేము చెప్పదలచుకున్నదేమంటే పేజీ 20 క్లాజ్-2లో చూస్తే Adopt a poli framework for rural roads, satisfactory to the Associati and the Bank.

(అంతరాయం)

సార్, నేను డీవియేట్ కావడం లేదు. నేను మెల్షన్ చేయడం లేదు. మీ మీద బురద చల్లాలని చెప్పడం లేదు. మేము గతంలో ఆరోపించాం, అందులో వాస్తవముందని నేటి స్టాన్సియేట్ చేయడం కోసం చెబుతున్నాను. వాళ్లు ఏ ప్రొసీజర్ పెడితే, ఎవరిని కన్సల్టెంట్స్‌గా పెట్టుకోమంటే, కమిట్‌మెంట్ ఛార్జీలు, సర్వీస్ ఛార్జీలు ఇవన్నీ వాళ్లు చెప్పిన పద్ధతిలో చేస్తామని ఒప్పుకున్నారు. టెండర్లు కూడా ఫైనల్ చేసే అధికారం గవర్నమెంటుకు లేదు. వారితో చర్చలు జరిపి వారి అంగీకారంతోనే చేస్తామని ఒప్పుకున్నారు.

ఆ తరువాత ఇరిగేషన్ కాంపోనెంట్ విషయానికి వస్తే మీరు ఏమి చెబుతారో చెప్పండి ఇరిగేషన్ కాంపోనెంట్‌లో క్లాజ్-1 'Andhra Pradesh shall: (a) cause the WCRC: (1) to function in accordance with the Government Order establishing it; (ii) to hire consultants by not later than June 30, 1999 and (iii) to meet regularly to make annual recommendations to Andhra Pradesh commencing in FY 1999-00 regarding the water rates to be levied.' ఈదే వాటర్ ఛార్జీలు రైతుల మీద ఎంత వేయాలనేది వారు నిర్ణయం చేస్తారా సార్? అంటే డబ్ల్యు.సి.ఆర్.సి. అనే ఒక బాడీని ఏర్పాటు చేస్తారు. ఆ బాడీ ఏది నిర్ణయం చేస్తే ఆ నిర్ణయం ప్రకారం వాటర్ ఛార్జీలు వేయాలి. తరువాత 'The expenditure, requirements for maintenance works and other recommendations in areas within its competence; and (b) take steps to implement the annual recommendations of WCRC regarding full funding of maintenance works in a manner satisfactory to the Association and the Bank.'

(అంతరాయం)

అదేనండీ, నేను చెప్పేది. రైతుల మీద మీరు ఏరకంగా ఛార్జీలు వసూలు చేయాలనేది ఈ డబ్ల్యు.సి.ఆర్.సి అనేది ప్రతి సంవత్సరం చెబుతుంది. వరల్డ్ బ్యాంకు, తరువాత ఐ.డి.ఎ. వారు ఒప్పుకున్న పద్ధతిలో వారికి సంతృప్తికరంగా ఉన్న పద్ధతిలో వాటర్ ఛార్జీలు లెవీ చేయబోతున్నామనేది ఈ అగ్రిమెంటులో ఉంది. తరువాత పాయింట్ నెం. 5 లో వాటర్ యూజర్స్ అసోసియేషన్ నుండి ఏదైనా పనిచేయాలంటే 15 శాతం వాళ్లు పెట్టుకుంటే తప్ప పనిచేయడానికి వీల్లేదని అగ్రిమెంట్‌లో ఉంది.

(అంతరాయం)

ఆ తరువాత ఇంతవరకు మనం నీళ్లు వాడుకుంటే వాటర్ ట్యాక్స్ పద్ధతి అవలంబిస్తున్నాం. ఇప్పుడు ఏ విధంగా ఎలక్ట్రిసిటీ మీటర్లు పెడుతున్నామో ఆ విధంగా రైతులకు నీళ్లు వాడుకుంటే మీటర్లు పెడతామని రాసుకున్నారు. వాల్యూ మెట్రిక్ బేసిస్ మీద మేము ఛార్జీలు కలెక్ట్ చేస్తామని రాసుకున్నారు. ఈ కలెక్షన్‌ను ఎటువంటి

పరిస్థితులలోన్నైనా 90 శాతం వేసి తీరతామని రాసుకున్నారు.

ఆ తరువాత ముఖ్యమైన పబ్లిక్ సెక్టార్ రీస్ట్రక్చరింగ్‌కు సంబంధించిన విషయానికి వస్తే ఈ కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్, కోఆపరేటివ్ షుగర్ మిల్స్‌కు సంబంధించిన కండిషన్స్...

(అంతరాయం)

సార్, నేను కండిషన్స్ గురించి చెబుతున్నాను కాని పొలిటికల్ స్పీచ్‌కు పోవడం లేదు. నంద్యాల స్పిన్నింగ్ మిల్లును అమ్మాలంటే వరల్డ్ బ్యాంకు వారు మూసి సర్టిఫై చేసిన తరువాతనే ఎలా అమ్మాలంటే అలా అమ్మాలని రాసుకున్నారు. మీకు కూడా తెలుసు. మొన్ననే వరల్డ్ బ్యాంకు టీం వచ్చి చూసివెళ్ళింది. మేరేమీ రాసుకున్నారంటే ఫస్ట్‌ఫేజ్ మొత్తం పబ్లిక్ సెక్టార్ రీస్ట్రక్చరింగ్ అంతా మేం పూర్తిచేస్తామని రాసుకున్నారు. రీస్ట్రక్చరింగ్ అంటే దాని అర్థం ప్రయివేటైజ్ చేయడమని ఇక్కడే రాసుకున్నారు. క్లాజ్-బి ఆఫ్ సెక్షన్ టు పేజ్ 24లో ఇలా వుంది. 'by June 30, 1999 formulate a time-based action plan, satisfactory to the Association and the Bank, setting out the strategy for the privatization of the public enterprises identified for privatization in the First Phase Restructuring Programme for Public Enterprises and Cooperatives.' ఈ రకంగా ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటైజ్ చేస్తాము, దానికి ఒక టైంబౌండ్ జూన్, 30, 1999 అనే పోగ్రాం కూడా ఇక్కడ అగ్రిమెంట్‌లో రాసుకున్నారు.

తరవాత ఉద్యోగులకు సంబంధించి కూడా ప్రపంచబ్యాంకు, ఐ.డి.ఎ. వారు చెప్పినట్లు చేస్తామని క్లాజ్-3 (బి)లో రాసుకున్నారు. 'Andhra Pradesh shall implement the Voluntary Retirement Scheme under Part F.1 of the Project in a manner satisfactory to the Association and the Bank.'

5.40 సా. అంటే ఉద్యోగులను యింటికి పంపించడానికి ఏవిధంగా చేయాలో వరల్డ్ బ్యాంకు చెప్పినట్లు, అసోసియేషన్ చెప్పినట్లుగా చేస్తామని ఈ అగ్రిమెంటులో వ్రాసుకున్నారు. హెల్త్ ప్రోగ్రామ్‌కు సంబంధించి మేనేజ్‌మెంట్ ఎలా ఉండాలన్నది కూడా వాళ్లు ఏమి చెబితే అది చేస్తామని వ్రాసుకున్నారు. ఫిస్కల్ డెసిసిటీకు సంబంధించి సి.ఎం.గారి లెటర్‌లో ఉంది, యిందులో అవే కండిషన్స్ ఉన్నాయి. ఉద్యోగుల సంఖ్య తగ్గిస్తున్నారని మేము చెబుతున్నాము. లేదని వారంటున్నారు. In Page 25 it is stated like this: Item (c). 'to reduce employment in the State Government (excluding primary education) by 1.9 per cent each Fiscal year beginning with FY 1998-99.'

ఎడ్యుకేషన్‌లో తప్ప మిగతా అన్నింటిలో 1.9 పర్సెంటేజ్ ప్రకారం మేము తగ్గిస్తామని ఈ కండిషన్స్‌లో వ్రాసుకున్నారు. ఉద్యోగుల జీతాలు, సౌకర్యాలు కూడా తగ్గిస్తామని వ్రాసుకున్నారు. ర్వేస్ సబ్సిడీకి సంబంధించి పర్సెంటేజీ లేదు., నేను ఒప్పుకుంటున్నాను, అప్రెజల్ రిపోర్టులో పర్సెంటేజ్ వుంది, యిందులో లేదు. There is Item (h) in Page 26. 'to improve targeting of the beneficiaries of the rice subsidy by eliminating the bogus (illegal) rice subsidy cards by June 30, 1999.' అంటే 1999, జూన్ నాటికి బోగస్ కార్డులను ఎలిమినేట్ చేస్తామని కండిషన్స్‌లో పెట్టారు. దానికి ఒప్పుకున్నారు, సంతకాలు చేశారు. బోగస్ కార్డులు ఉండాలా, లేదా అన్నది కాదు పాయింట్, బోగస్ కార్డులను తీసేయమని మూడు సంవత్సరాల క్రితం యిదే శాసనసభలో గొట్టిపాటి హనుమంతరావుగారు మంత్రిగా ఉన్నప్పుడు నేను మాట్లాడాను. రికార్డు ఉంది, తీసి చూడండి. పందికొక్కులా డీలర్స్ తినేస్తున్నారు, బోగస్ కార్డులను తీసేయమని చెప్పాం. మూడు సంవత్సరాల నుంచి మీరు ఏమి చేయలేదు. వరల్డ్‌బ్యాంకు లెక్కలను బట్టి పావర్టీ అన్నది కేవలం 30 శాతం మాత్రమే, 30 శాతం పావర్టీ ఉన్నది కాబట్టి సబ్సిడీ 70 శాతం నుంచి 30కు తగ్గించమని ప్యాకెజ్ అప్రెజల్ రిపోర్టులో వరల్డ్‌బ్యాంకు వాళ్లు చెప్పారు. దానికి అనుగుణంగా యిక్కడ కట్లు వ్రాసుకున్నారు అన్నది మా ఆరోపణ. 30 శాతం కన్నా పైన ఉన్నవన్నీ బోగసు అని వాళ్ల లెక్క. ఈ రాష్ట్రంలో బోగసు కార్డులుండడం సరైనదా, కాదా అనే విషయాన్ని కూడా ప్రపంచబ్యాంకు వాళ్లే నిర్ణయించాలా? అధ్యక్షా, మేము ఈ రోజు అప్పులు తేవడానికి వ్యతిరేకం కాదు. వరల్డ్‌బ్యాంకులో మూడు రకాల లోన్లు ఉన్నాయి, ప్యాకెజ్ లోన్లు, సెక్టోరల్ లోన్లు, యితర లోన్లున్నాయి, మేము క్వశ్చన్ చేయడం లేదు, ప్యాకెజ్‌ల కోసం అప్పులు తెస్తున్నారు, ఖర్చు పెడుతున్నారు, కొంత దుర్వినియోగం అవుతోంది, అది వేరే సంగతి. వరల్డ్‌బ్యాంకు చరిత్ర ఏమంటే, ప్రపంచ వ్యాప్తంగా పేదదేశాల నుంచి సంవత్సరానికి కొన్నివేల కోట్ల రూపాయలను తరలించుకుపోతున్నారు, 1992లో ఒక రిపోర్టు ఉంది. పేదదేశాల నుంచి వరల్డ్‌బ్యాంకుకు ట్రాన్స్‌ఫర్ అయిన మనీ రెండు బిలియన్ డాలర్స్, దాదాపు ఈరోజు ధర ప్రకారం ఆరువేల కోట్ల రూపాయలు తరలించుకపోయారు. 1993వ సంవత్సరం మొదటి అర్ధసంవత్సరంలో రెండువేల ఒక వంద కోట్ల రూపాయలు అవిధంగా ప్రపంచబ్యాంకుకు లాభం వచ్చిందని రిపోర్టు ఉంది. కాబట్టి ధనాన్ని పేదదేశాల నుంచి ధనిక దేశాలకు తరలించడానికి వరల్డ్‌బ్యాంకు ఒక టూల్. వరల్డ్ బ్యాంకు లోన్లను సద్వినియోగం చేసుకోవాలిగాని వరల్డ్‌బ్యాంకు యొక్క రీస్ట్రక్చరింగ్ పేరుతో కండిషన్స్ పెట్టి వాటికి లొంగిపోవడం మంచిది కాదు. ఈ రాష్ట్రంలో వైద్యంకు సంబంధించి జి.ఒ. 151 ప్రపంచబ్యాంకు యొక్క డిక్టేట్స్ ప్రకారం, దానికి అనుగుణంగా వచ్చింది. వాటర్ యూజర్స్ ఛార్జెస్ కూడా వరల్డ్‌బ్యాంకు యొక్క డిక్టేట్స్‌కు అనుగుణంగా వచ్చింది, ఆరకంగా ప్రజా జీవితంలో పన్నుల భారం వేసి, యూజర్స్ ఛార్జెస్, సేవల పేరుతో, ప్రపంచబ్యాంకు వాళ్లు చెప్పారు కాబట్టి డబ్బులు వసూలు చేస్తున్నారు, ఈ ధనమంతా వరల్డ్‌బ్యాంకుకు తరలిస్తున్నారు. యిది మన ప్రయోజనానికి కాదు, వరల్డ్ బ్యాంకు ప్రయోజనాలకు అనుగుణంగా జరుగుతోంది. కావున దయచేసి ఈ కండిషన్స్‌ను

మరొకసారి పున:పరిశీలించండి. ఆంధ్రరాష్ట్ర ప్రజల ప్రయోజనాలు కాపాడండి, ఉద్యోగుల పట్ల్కి సెక్యూరిటీ ప్రయోజనాలు కాపాడండి. మీరు ఒక అగ్రిమెంటు చేసుకున్నారు, దానిమీద ఈ శాసనసభలో చర్చించమ్మ కదా, ఏమి తప్పు ఉంది అందులో? ఎం.ఎల్.ఎ.లు అంతా ఎన్నికోబడిన వాళ్లే. రాష్ట్ర శాసనసభలో చర్చించకుండా, రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా గవర్నమెంటు అగ్రిమెంటు చేసుకునే పద్ధతి ఏమిటి? శాసనసభలో చర్చకు పెట్టవలసివుండేది. వాళ్లు మెజారిటీలో ఉన్నారు కాబట్టి, యిది ట్రాన్స్‌పరెంట్ గవర్నమెంట్ కాబట్టి దాన్ని రహస్యంగా ఉంచడం ఎందుకు? మేము ఒత్తిడి చేసి శాసనసభను స్తంభింపజేస్తే బయటకు రాని పద్ధతి సర్కారుది కాదు. దయచేసి రివీల్ చేయమని కోరుతున్నాను.

శ్రీ జక్కా వెంకయ్య:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్, ఈ అప్రైజల్ రిపోర్టులో అంతా సెన్సార్ చేసి యిచ్చారు, కొన్ని లైన్స్ కొట్టేసి అగుపడకుండా యిచ్చారు, సెన్సార్‌చేసి యిచ్చారు. పేజీ నెం. 28, 33, 32లలో అవిధంగా చేశారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- వెంకయ్యగారూ, నేనే వెరిఫై చేసి సాయంత్రం లోపల మంచి కాపీ పంపిస్తాను, సరేనా, ప్రతిదానికి తప్పులు పడితే ఏమి చేయలేము, వరల్డ్‌బ్యాంకు వాళ్లు వ్రాసుకున్న డాక్యుమెంట్ అది, మీరు అడిగారు కాబట్టి యిచ్చాం, దానికి ప్రాధాన్యత ఏమిటి? ఆ అప్రైజల్ రిపోర్టు వాళ్లది, గవర్నమెంటుది కాదు.

ముందుగా యింకుపెన్నుతో పెన్సిల్ చేశారు, తర్వాత ఫోటోస్టాట్ చేశారు, కొట్టేసినట్లు వచ్చాయి, కావాలంటే మీకు ఫ్రెష్‌గా ఒక కాపీని జిరాక్సుచేసి పంపిస్తానని చెప్పాను కదా.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- వెంకయ్యగారూ, దాన్ని యింకుతో మార్కు చేశారు.

శ్రీ వి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు బాలా చాకచక్యంగా సమాధానం చెబుతారు. Andhra Pradesh Economic Restructuring Project dated February 4, 1999 కు సంబంధించి ఫిబ్రవరి 4, 1999 నాడు చేసుకున్న అగ్రిమెంటు కాపీ మాకు యివ్వడం జరిగింది. వరల్డ్ బ్యాంకు కండిషన్స్ ఏమిటి, 14.5.98నాడు ముఖ్యమంత్రిగారు వరల్డ్‌బ్యాంకు ప్రెసిడెంటుకు వ్రాసిన లెటర్‌లోని అంశాలు అఫిషియల్‌గా ప్రభుత్వం తరఫున రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని ఈరోజు ఉదయం మేము అడ్జోర్న్‌మెంట్ మోషన్ యివ్వడం జరిగింది. ఈ విషయాన్ని ఈరోజే అడగలేదు, గత శాసనసభ సమావేశాల్లో కూడా మేము అడిగాం, ప్రతిపక్షాలు అడిగినా యివ్వమంటే వాకౌట్ చేసి వాకౌట్ చేశాము. ఈరోజు రెండున్నర గంటలపాటు అసెంబ్లీని స్తంభింపజేస్తే తప్పని పరిస్థితుల్లో ప్రభుత్వం అగ్రిమెంటు కాపీలను అసెంబ్లీలో పెట్టడానికి ఒప్పుకున్నది. ఈరోజు వారికి బలం ఉన్నది, ఆబలాన్ని మంచిగా వాడుకుంటే

బాగుంటుంది, లేకపోతే అది వాపుగా మారి వారికే నష్టం వస్తుంది. వరల్డ్‌బ్యాంకు వాళ్లు ఏమేమీ కండిషన్స్ పెట్టారు, రాష్ట్రంలో ఉండే ప్రజానీకంపైన, దళితులపైన, బలహీన వర్గాలపైన, కార్మికులపైన, ఉద్యోగస్తులపైనగాని, రైతులపైనగాని ఏ విధంగా భారం పడబోతోందో ఈ అగ్రిమెంట్ వల్ల తెలుస్తోందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

5.50 సా. నేను మనవి చేసేది ఏమిటంటే నేను మాట్లాడిన తరువాత ముఖ్యమంత్రిగారు 1, 2 గంటలు ఉపన్యాసం ఇవ్వవచ్చు, వారికి అసెంబ్లీలో బలం ఎక్కువ ఉంది, వారు మాట్లాడవచ్చు, కాని వాస్తవాలు ప్రజలకు తెలుస్తున్నాయ్, మీరు ఈ విషయం అర్థం చేసుకోండి. వాస్తవాలు ప్రజలకు ఎట్లా తెలుస్తున్నాయో అర్థం చేసుకోండి. 1996 ఏప్రిల్ ఎలక్షన్స్‌లో మీకు 17 సీట్లు రావడం జరిగింది 1997 మార్చ్‌లో మీరు ఎలక్ట్రిసిటీ బోర్డును రీస్ట్రక్చర్ చేస్తామని చెప్పడం జరిగింది. ఆ తరువాత 1998లో పార్లమెంట్ ఎలక్షన్స్ వచ్చినప్పుడు మీరు ఈ రాష్ట్రాన్ని ప్రపంచ బ్యాంకుకు తాకట్టుబెట్టి పోతున్నారని ప్రజలు తెలుసుకొని తీర్పు ఇచ్చారు, చాలా కష్టంగా మీకు 12 సీట్లు రావడం జరిగిందని మీ దృష్టికి తెస్తున్నాను. ఇప్పుడు ఈ డాక్యుమెంట్లు గనుక బయట పెడితే రేపు నవంబరులో జరగబోయే ఎన్నికలలో మీ వాపు ఏమి కాబోతున్నదో అర్థం చేసుకోవాలని మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

వారిని కూర్చోబెట్టండి అధ్యక్షా, మేము ఏమీ అన్‌పార్లమెంటరీ మాట్లాడడం లేదు. వారు ఎందుకు ఉలిక్కిపడుతున్నారో మాకు అర్థం కావడంలేదు. ఇక్కడ మనం ఏమి మాట్లాడుతున్నామో, ఏమి చేస్తున్నామో ప్రజలు చూస్తున్నారు. ప్రజలు ఈరోజు ఇబ్బంది పడుతున్నారని మనవిచేస్తున్నాను. ఈ లోన్ అగ్రిమెంట్‌లో సెకండ్ పేరా ఏవిధంగా వుందో చూడండి. Whereas (a) the Association and the Bank have received a letter dated May 14, 1998 from the State of Andhra Pradesh describing a program of objectives, policies and actions designed to restructure the economy of Andhra Pradesh (hereinafter called the Program) and declariang Andhra Pradesh's commitment to carry out such Program.' అని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు మే 14 నాడు వ్రాసిన లెటర్ విషయం, ఇతర విషయాలు గతంలోనే మేము సి.ఎల్.పి. తరఫున ప్రెస్‌కు చెప్పడం జరిగింది. ఈరోజున అఫీషియల్‌గా ప్రజల ముందు వాస్తవాలు చెప్పాలనే ఉద్దేశంతో ఇక్కడ మేము ఆ సమాచారం కావాలని పట్టుపడటం జరిగింది. లేకుంటే రెండు రోజులు అయితే అసెంబ్లీ అయిపోతుంది, అందువల్ల వాస్తవాలు ప్రజలకు తెలియాలనే ఉద్దేశంతో అందుకు మేము పట్టుపడటం జరిగిందని మనవిచేస్తున్నాను. డియర్ మిస్టర్ ఓవల్‌సన్ అని సంబోధిస్తూ 14 మే 1998న ముఖ్యమంత్రిగారు ఒక డి.ఓ. లెటర్‌ను వ్రాయడం జరిగింది. ఆ లెటర్‌లో సుమారు 40 కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్‌గాని, షుగర్ ఇండస్ట్రీస్‌గాని – వాటిని రీస్ట్రక్చర్ పేరిట

ప్రైవేటైజేషన్ చేయబోతున్నారని అందులో వ్రాయడం జరిగింది. అంతేకాకుండా పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్‌లో వి.ఆర్.ఎస్.ను ఇంట్రడ్యూస్ చేయబోతున్నాం అని తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా Other than revenue enhancing measures were taken in June, 1996 అన్నారు. ఆరోజులలో సుమారు 4 నుంచి 5 వేల కోట్ల రూపాయల దాకా ప్రజలమీద పన్నులు వేసిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను. Introduction of 1% turn-over tax and luxury tax on Tobacco and Entry tax of 8% on motor vehicles. అని ఆరోజులలో టాక్స్ వేయడం జరిగిందని మీ దృష్టికి తెస్తున్నాను.. అదేవిధంగా పవర్ సెక్టార్ మున్, వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్‌గారికి లెటర్ వ్రాయడం జరిగింది ముఖ్యమంత్రిగారు. ఎవర్నైనా పర్యటనకు వస్తే, మినిట్ టు మినిట్ ప్రోగ్రామ్ ఎట్లా ఇష్యూ చేస్తామో అదే విధంగా రాష్ట్రంలో ఏమేమి జరుగుతుందో, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు ఏమేమి చేపడుతున్నారో, పేద కార్మికులకు, రైతులకు, దళితులకు, పేద ప్రజానీకానికి వ్యతిరేకంగా ఏమి కార్యక్రమాలు చేపడుతున్నారో వారికి తెలియజేస్తున్నారు. మేము పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలను సపోర్టు చేస్తున్నాం, మేము ఫలానా కార్యక్రమాలు చేపట్టడం వల్ల పెద్ద పెద్ద వ్యాపారస్థులు సంతోషపడుతున్నారని కూడా ఈ లెటర్లో వ్రాయడం జరిగించని మీ దృష్టికి తెస్తున్నాను. ఈ విషయం ప్రజలకు తెలియజేయాలనేదే మా ఉద్దేశమని మీ దృష్టికి తెస్తున్నాను. అన్ని సెక్టార్లలో కన్సిడరబుల్‌గా పవర్ టారిఫ్ ఇంక్రీజ్ చేసామన్నారు. అన్ని సెక్టార్లలో అంటే రైతుల కొరకు ఇచ్చేదిగాని, డొమెస్టిక్ పర్పస్ ఇచ్చేదిగాని, డొమెస్టిక్ పర్పస్‌కు ఇచ్చే కరెంటుగాని టారిఫ్‌ను పెంచడం జరిగిందని మీ దృష్టికి తెస్తున్నాను. 1994లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడు రూ. 3.50 పైసలకు కిలో బియ్యం ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో అనాడు సారా నిషేధాన్ని అమలు చేయడం జరిగింది. ఇప్పుడు ఐ.ఎం.ఎఫ్.ఎల్.ను అమ్ముతున్నట్టు అప్పుడు కూడా అమ్మడం జరిగింది. ఆరోజులలో ఎన్.టి. రామారావుగారు ప్రజలకు రూ. 2.00 లకు కిలో బియ్యం ఇస్తామని, రైతులకు కరెంట్ సప్లయి విషయంలో 1 హెచ్.పి. మోటారుకు 50 రూ.లు వసూలు చేయడం జరుగుతుందని ఎస్యూరెన్స్ ఇవ్వడం జరిగింది. ఎన్.టి. రామారావుగారిని పదవినుంచి దించిన తరువాత 1996 పార్లమెంటు ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇదే వాగ్దానం చేసారని మీ దృష్టికి తెస్తున్నాను. ఆరోజు లక్ష్మీపార్వతిగారు కూడా ఉన్నారు. అయితే ఈ రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి ఏమంటున్నారంటే ప్రతిపక్షం వారు గోదావరి జలాల గురించి అడుగుతున్నారు, మేము డబ్బులు ఎక్కడినుంచి తేవాలి అని అంటున్నారు. ఇదే విషయం 1994లో జరిగిన ఎన్నికలకు ముందు మీరు చెప్పివుంటే ప్రజలకు మీకు ఏం చెప్పాలో చెప్పేవారు. ముఖ్య మంత్రిగారు వారి ఉపన్యాసాలలో 1989 నుంచి 1994 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడు ఒక్క ఎకరం కూడా సాగు జరగలేదని చెపుతుంటారు. ఒక్క ఎకరం కాదు, కొన్ని లక్షల ఎకరాలలో సాగు జరిగిందని నేను ప్రూవ్ చేస్తాను, ఛాలెంజ్ చేస్తున్నాను. ఏవో కేవలం మాటలు చెప్పడం కాదు, నేను ఈ ఫోర్సెస్ మాట్లాడుతున్నానని మీ దృష్టికి

తెస్తున్నాను. 1990లో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండి కిర్లో ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసం అమెరికాకు వెళ్లినప్పుడు 700 కోట్ల రూపాయలు వరల్డ్ బ్యాంక్ లోన్ తీసుకు రావడం జరిగింది. రోడ్ల పనులు, తదితర పనుల కోసం వారు 700 కోట్ల రూపాయలు తీసుకురావడం జరిగింది, కాని అప్పుడు వారు ఎలాంటి కండిషన్స్ పెట్టలేదని మీ దృష్టికి తెస్తున్నాను, కాని ఈరోజు అట్లాకాదు. వరల్డ్‌బ్యాంక్ లోన్‌లో ఎన్నో కండిషన్స్ పెట్టారు, అదేవిధంగా ఎన్నో కాంట్రాక్టులు కేన్సిల్ కావడం చూస్తున్నాం. ఆ రోజులలో మేము కాంట్రాక్టులు ఎక్సెస్‌కు ఇచ్చామంటున్నారు. నేను గుర్తువేసేది ఈ రోజున మేము 26 మంది ఎమ్.ఎల్.ఎ.లము ఉన్నాం, 8 మంది ఎసోసియేటెడ్ ఎం.ఎల్.ఎ.లు ఉన్నారు. మేము ఇంత మందిమి వుండి మీరు ఏం చేసినా నీడలాగా వెంబడిస్తున్నాం, మీరు కాంట్రాక్టులను ఎక్సెస్‌కు ఇస్తే రెండో రోజు పేపర్లో ఇస్తున్నాం. అలాంటప్పుడు మేము వున్నప్పుడు ఎక్సెస్‌కు ఇస్తే మీరు మాట్లాడకుండా ఎందుకు ఊరుకొన్నారు? అంటే వేరే విధంగా మీకు వుండే, ఆ కాంట్రాక్టర్లు వేరే విధంగా వచ్చి మిమ్ములను కలిసారు, అందువల్ల మీరు ఊరుకున్నారు...

శ్రీ కె. విద్యాధరరావు:– అప్పుడు ఎందుకు ఊరుకొన్నారని జనార్ధనరెడ్డిగారు అన్నారు ఇదే హౌస్‌లో మేము రాత్రి 9 గంటలప్పుడు అకోడ్ చేసి వాస్తవాలను బయటకు తేస్తే అప్పుడు ముఖ్యమంత్రిగా వున్న జనార్ధనరెడ్డిగారు నేను కేన్సిల్ చేస్తాను అని ఈ సభలో స్పష్టంగా ప్రకటన చేసి, అసెంబ్లీ వాయిదా పడ్డాక మళ్లీ ఐ.ఎ. ఇచ్చారు, కాదని చెప్పమనండి వారిని. అదే విధంగా ఆనాడు మాధవరెడ్డిగారు, ఇప్పటి గౌరవ స్పీకర్ యనమల రామకృష్ణుడుగారు, నేను కలిసి వీరయ్యాస్కరరెడ్డిగారికి రిప్రజెంటేషన్ ఇవ్వడానికి వెళ్లాం. ఆరోజున కూడా చెప్పారు, విద్యాధరరావుగారూ, ఎస్.ఆర్.ఎస్.పి.కి సంబంధించి 150 పర్సెంట్ ఎక్సెస్‌ను వచ్చిన టెండర్లను మేము ఎలా చేస్తున్నామనుకొంటున్నావెమో, కాదు, వాటిని మేము కాన్సిల్ చేయబోతున్నాం అని చెప్పి సంవత్సరం తరువాత ఆ టెండర్లను అమలుపరిచారు. అలాంటప్పుడు ఆనాడు మేము అభ్యంతరపెట్టలేదని వీరు అంటున్నారు. మీకు ఎన్ని కోట్లు ఇచ్చారో, ఏ రూపంలో ఇచ్చారో లక్ష్మీనారాయణగారిని చెప్పమనండి...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఆ రోజులలో సంద్రబాబు నాయుడిగారి వెంట ముద్దు కృష్ణమనాయుడుగారు, విద్యాధరరావుగారు బాగా యాక్టివ్‌గా వుండి. అసెంబ్లీ వాయిదా పడ్డ తరువాత వారు ఫోన్ చేసి వారికి ఆ కాంట్రాక్టు ఇవ్వమన్నారని గుర్తుంది వెంకటేశ్వర రావుగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు.

6.00 సా. | శ్రీ ముద్దు కృష్ణమనాయుడుగారిని అడగండి? సిన్సియర్‌గా ఆపోజిషన్‌లో ఇక్కడ పనిచేస్తున్నాము.

— (ఇంటరప్షన్స్) —

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– సబ్జెక్టు మీద మాట్లాడండి...

శ్రీ వి. జనార్థన్‌రెడ్డి:– ఈ రోజు ఎలక్ట్రిసిటీ బోర్డును రెండు ముక్కలు చేసి వరల్డ్ బ్యాంకుకు తెలియడం జరిగిందని తెలియచేస్తున్నాను. సార్, అంతేకాకుండా, పవర్ సెక్టార్ రిఫామ్ బిల్లును స్టేట్ అసెంబ్లీలో పెట్టి, పాసుచేసి ముఖ్యమంత్రిగారు వరల్డ్ బ్యాంకుకు లెటర్ వ్రాయడం జరిగింది. రిస్ట్రక్చరింగు చేశాము; రెండు ముక్కలు చేశాము; ఉద్యోగస్తులను అందరిని బాధ పెడుతున్నాము; ప్రైవేటైజేషన్ చేస్తున్నాము అని వ్రాయడం జరిగింది. ఉద్యోగస్తులు ఎన్నో రోజులు సమ్మె చేశారు. ప్రైవేటు వారికి యివ్వడంవల్ల రేట్లు పెరిగాయి; ఎలక్ట్రిసిటీ బోర్డును రీస్ట్రక్చరింగు చేయడం వల్ల కార్మికులకు ఇబ్బంది ఏర్పడింది. రేపు రైతులకు 150 రూపాయలకు హెచ్‌పి వుండగా 1994లో, యీ రోజు 150 నుంచి 400 లకు పెంచడం జరిగింది. యీ ఎఫెక్ట్ ఎనరిమీద పడుతుంది? రైతుల మీద పడుతుంది. దీన్ని రైతులు తెలుసుకుంటున్నారు. ఈ ప్రభుత్వం ఏవిధంగా రైతాంగానికి అన్యాయం చేస్తుందో తెలుసుకుంటున్నారు. ఈరోజు కూడా ఇరిగేషన్ విషయంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ Andhra Pradesh Farmers Management of Irrigation System Act was passed by the Legislative Assembly. Sir, nearly 10,000 వాటర్ యూజర్స్ ఎసోసియేషన్లు మేము ఏర్పాటు చేశామని చెప్పారు. నిజంగా రైతులకు చేస్తే వరల్డ్ బ్యాంకుకు ఎందుకు చెప్పవలసి వచ్చింది? ఎందుకంటే, ఇవన్నీ వరల్డ్ బ్యాంకు వారి కండిషన్స్. స్కూలు కమిటీస్, విద్యా కమిటీస్ పెట్టామని, ఇవన్నీ పెట్టామని, ఏది చేసినా వరల్డ్ బ్యాంకు వారిని తృప్తిపరచాలనే ఉద్దేశ్యంతో యీ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. నిజంగా, రాష్ట్రప్రజల కొరకు తీసుకున్నది కాదు. కాకినాడ పోర్టును ఎల్ అండ్ టి వారికి ఇచ్చారు. ఓడరేవులు వారికి యిచ్చి, వారికి కావలసిన వారిని ఎండిగా పెట్టి, పోర్టుబోర్డు మెంబరుగా ఇవ్వడం జరిగింది. వారికి దారాదత్తం చేయడం జరిగింది తప్ప ఇంకేమీ లేదని మీ దృష్టికి తెస్తున్నాను. రేషన్ కార్డుల విషయం – ఆరోజుల్లో కాంగ్రెసు గవర్నమెంటు ఉన్నప్పుడు నేను సివిల్‌సప్లయి మినిష్టరుగా వున్నాను. సుమారు కోటి కార్డులు ఉన్నాయి 18 లక్షలకు పెంచారు. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తామన్నారు. తరువాత 3.50 పైసలకు పెంచారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, కోటి 18 లక్షల కుటుంబాలకు అన్యాయం జరిగిందని మీ దృష్టికి తెస్తున్నాను. ఈ రోజు బోగస్ కార్డులు పేరుమీద కార్డులను తీసివేస్తామని వరల్డ్ బ్యాంకుకు ఎస్యూరెన్స్ ఇచ్చారు. ఈ ఇయర్ ఎలక్షన్ ఇయర్ అని ముందుకు రావడం లేదు. లేకుంటే, ఎప్పుడో తగ్గించేవారు. బియ్యం ధర ఇంకా పెంచేవారు. ముఖ్యమంత్రిగారి లెటరు 10 పేజీలు వున్నది. ఎంప్లాయిమెంటు గురించి కూడా వున్నది. Sir, with regard to employment, the Chief Minister also wrote in his letter: 1998 – 99 లో 3 పర్సెంటువరకు ఎంప్లాయిమెంటు పెరిగిందని వారికి ఉత్తరంలో వ్రాశారు. ప్రభుత్వ ఉద్యోగస్తులను 1.9 పర్సెంటు తగ్గిస్తామని లెటర్‌లో వ్రాయడం జరిగింది. పేదవారికి ఉపాధి కల్పించాలిగాని, ఉన్నది తీసేస్తామంటే, ఇది ఏవిధంగా వుంటుంది? ప్రభుత్వం

వుంటుంది ఎవరి గురించి? ప్రజల గురించి, రైతుల గురించి గాని, పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలకు, ప్రపంచబ్యాంకు అధికారులను సంతృప్తిపరచడానికి కాదు. ఎ.పి. వాన్ ఇంప్రూవ్‌మెంట్ చేసి రిజిస్ట్రేషన్ ఆఫీసులోగ్గాని, కమర్షియల్ టాక్సెస్ ఆఫీసులో, ఎపిఎస్ఇబి ఎపిఎస్ఆర్టిసి ఆఫీసులోగ్గాని, యుటిలిటీ బిల్డింగు అని దీనివల్ల పెద్దపెద్ద ఆఫీసర్లకు...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్ కంప్లీట్ చేయండి...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఎపి వాన్ ఆపాలని అక్కడ వున్న ఉద్యోగస్తులు తిరగబడి, డైరెక్టరును. ఐ.జి గారిని ఘెరావ్ చేశారు. సీరియస్‌గా 4 – 5 రోజుల ధర్నాచేసి, సమ్మె చేశారు. ప్రెషర్ తీసుకువచ్చారు. గవర్నమెంటు ఒప్పుకోవలసి వచ్చింది. ఎపి వాన్ రద్దు చేస్తామని, రద్దుచేయడం జరిగింది. అది అమలు చేస్తే యారోజు వేలాది మంది ఉద్యోగస్తులు నిరుద్యోగులు అయ్యేవారు. కాబట్టి మీతో కోరేది ఏమిటంటే, పబ్లిక్ అండర్ టేకింగులలో ఎన్.జివోలు, కుటుంబ సభ్యులు 10 శాతం వున్నారు. ఈ సంగతి ముఖ్యమంత్రిగారికి తెలుసో తెలియదో. ఎలక్షన్స్‌కు పోతే, ప్రజలు మీకు ఓటుద్వారా బుద్ధి చెపుతారని మీ దృష్టికి తెస్తున్నాను. అందరు జనం చూస్తున్నారు. 39 ఇండస్ట్రీస్ యారోజు ఉన్నాయి. 40 కోఆపరేటివ్ ఇండస్ట్రీస్ ఉన్నాయి. 10 లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. 10 లక్షల కుటుంబ సభ్యులు బాధలకు, ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఉదా:– ఆల్విన్ వాచ్ ఫ్యాక్టరీ పటాన్ చెరువులో వున్నది. 2,200 ఉద్యోగస్తులు పనిచేస్తున్నారు. పెనుగొండలో ఒక ఇండస్ట్రీ ఉంది; వెయ్యి మంది మహిళలు పని చేస్తున్నారు. కార్మికులకు రెండు నెలల జీతాలు లేవు. వీఆర్ఎస్ డబ్బులు అయినా చెల్లించడం లేదు. వారు ఉద్యోగం నుంచి వెళ్లిపోవాలని బలవంతంగా రాజీనామా పెట్టాలని ఎం.డి. గారు ఒత్తిడి తెస్తున్నారని మీ దృష్టికి తెస్తున్నాను.

6.10 సా. నేను కోరేది ఏమంటే, మొన్ననే మహిళా దినోత్సవం జరిగింది. మహిళా జన్మభూమి చేస్తామంటున్నారు. ఒకవైపు ఉద్యోగులను తీసివేసేది ఉంది. మరొక వైపు మహిళల మీద మానభంగాలు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మాటలు చెప్పడం జరుగుతోంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎంతసేపండీ? ముగించండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– కార్మికులు, రైతులు, యువకులు సుమారుగా 7 కోట్ల జనాభా అంటే 35 శాతం 18 నుంచి 35 సంవత్సరాల మధ్యన యువత ఉంది. వారికి ఎటువంటి ఉద్యోగాలు లేవు. సి.ఎం.ఇ.వైలు పెట్టారు. దాని క్రింద ఎవరికి ఇస్తున్నారు? పచ్చ చొక్కాల వారికే ఇస్తున్నారు. ఈ రోజున యువకులు బాధపడుతున్నారు. వారికి ఉద్యోగాలు లేక నిరుత్సాహపడి, తప్పుదారి పట్టడం జరుగుతోంది. ఉద్యోగాలు లేవు. ఉన్నవి ఊడగొడుతున్నారు. మహిళలను ఉద్యోగాల నుండి తీసివేస్తున్నారు. రైతులకు ఇబ్బంది ఉంది. అధ్యక్షా, మైక్ పోయింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రెండు నిమిషాల కంటే ఇవ్వనన్నాను. మొదటి ఇష్యూ మీద చెప్పండి ఒకే రకంగా మాట్లాడితే ఎట్లా?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఆర్.టి.సి.ని ప్రయివేటైజ్ చేయ్యాలని చూస్తున్నారు. సింగరేణిని ప్రయివేటైజ్ చెయ్యాలని చూస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండస్ట్రీస్ పడితే చంద్రబాబునాయుడుగారు అమ్ముకుంటున్నారు అనేది మీ దృష్టికి తెస్తున్నాను. కాంగ్రస్ గవర్నమెంట్‌లో రైతులకు 16 లక్షల పంపుసెట్స్‌కు కనెక్షన్స్ ఇచ్చే, ఈ ప్రభుత్వం ఏం చేసింది? రైతులను ఇబ్బంది పెడుతున్నారు ప్రపంచ బ్యాంక్ లోన్ వల్ల లాభపడేది ఎవరు?

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్స్ ఉన్నారు. విషయం ఏంటంటే బ్యాంక్ రీకన్‌స్ట్రక్షన్ ప్రాజెక్ట్ గురించి అయితే పెట్టండి, తర్వాతికి ఒకటే మంత్రం. స్టీరియోటైప్ మాటలు. అదే చెబుతుంటే మేము వినాలి. మేమూ మనుషులమే. ఎంతవరకు ఓపిక ఉంటుంది? ఆలోచించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. అయనకి వారి పార్టీ వారు నేర్పాలి. ట్రయినింగ్ క్లాసెస్ పెట్టి, నేర్పిస్తే మంచిది.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:– ఇది సి.ఎం.గారు వ్రాసిన లెటర్ కాదా? 11 పేజీల లెటర్. వ్రాయలేదని చెప్పమనండి. ఎలక్ట్రిసిటీ బోర్డును రీస్ట్రక్చర్ చేస్తామని అన్నారు. 1.9 శాతం ఉద్యోగస్తులను తగ్గిస్తామని వ్రాయలేదా? వారిని చెప్పమనండి. నేను చెప్పిన మాటలలో తప్పుందా? 39 అండర్‌టేకింగ్స్, 40 కోఆపరేటివ్ సంస్థలను మూసివేస్తామని అనలేదా? చెప్పమనండి. ఆల్విన్ ఆటో బంద్ అయింది. వాచ్ ఫ్యాక్టరీ, రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ బంద్ అయినాయి. లక్షలాది మంది కార్మికులు నిరుద్యోగులయినారు. కార్మికులు ఆకలి చావులకు గురి అవుతున్నారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పేదప్రజానీకానికి రేషన్ కార్డ్స్ తగ్గిస్తామన్నారు. వరల్డ్ బ్యాంక్ లోన్ ఎవరికి లాభం అవుతోంది? ముఖ్యమంత్రిగారు పారిశ్రామిక వేత్తలలో ఒకరు వారితో కలవాలని, పారిశ్రామిక వేత్తలకు లాభం అవుతుంది. ఇది పేద ప్రజలకు, నిరుద్యోగులకు, కార్మికులకు, రైతులకు వ్యతిరేకం అని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, మళ్ళీ మైక్ కట్ అయింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎంతసేపు ఇవ్వాలండీ? కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా 1990లో రు. 700 కోట్లు లోన్ తెచ్చారు. ఏ కండిషన్ లేకుండా తెచ్చారు. ఏ కండిషన్ లేకుండా వీరిని కూడా తీసుకురమ్మనండి. కర్మాగారాలు తెరిపించమని చెయ్యమనండి. ఈ విధంగా కండిషన్స్ పెట్టి చేస్తే, మేము ఇక్కడ వ్యతిరేకిస్తాము. బయట ప్రజలు వ్యతిరేకిస్తారని చెబుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, ఇది మొదటి సారి కాదు. నేను ఈ అసెంబ్లీలో ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉన్నప్పటి నుంచీ ఒక నిర్దిష్టమైన విధానంలో, మా నాయకుడు ఎన్.టి. రామారావుగారు ఉన్నప్పటి నుంచీ కూడా...

(ఇంటరప్షన్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- రామారావుగారు నాయకుడని గుర్తు ఉంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వారు కూడా నాయకుడయితే, మంచి వస్తే నాకు కూడా సంతోషమే.

(ఇంటరప్షన్స్)

ఓపిక పట్టాలి. కొందరు సభ్యతా, సంస్కారం తెలియని వారు అట్లాగే ఉంటారు పూర్వ జన్మలో... ఇక నేను ఎక్కువ చెప్పను. భరించాలి. తప్పదు. భరిద్దాము. మన కర్మ. భరించాలి, తప్పదు.

ఒక సిద్ధాంతం ప్రకారం, కాన్సెప్ట్‌గా ఒక బ్లూప్రింట్ పెట్టుకుని ముందుకు పోతున్నాము. నా బడ్జెట్ స్పీచ్‌ను కానీ ఈ ప్రభుత్వం యొక్క ప్లాన్స్ కానీ చూస్తే, గవర్నర్ అడ్రస్ చూస్తే, ఎక్కడా కూడా ఏ మాత్రం కూడా డీవియేషన్ లేకుండా, మొదటి నుంచీ ఒక పద్ధతి ప్రకారం పోయాము. అందుకే రిజల్ట్స్ కూడా ఆ డైరెక్షన్‌లో వచ్చే పరిస్థితి ఉంది. ఎప్పుడూ కూడా ఈ రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ, ఒక వైపున సమీక్ష కార్యక్రమాలు చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలు భారీయెత్తున చెయ్యాలని పేదవారిని పవర్ఫ్ నుంచి నిర్మూలించాలని, దాని కోసం ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ముందుకు పోతున్నాము. అదే విధంగా రాష్ట్రమంతా ఒక బ్యాలెన్స్డ్ డెవలప్‌మెంట్ రావాలని, వెనుక బడిన ప్రాంతాలు అభివృద్ధి కావాలని ముందుకు పోతున్నాము. అన్ని సెక్టార్స్‌లో అభివృద్ధి కావాలని, ఎకానమీ అభివృద్ధి కావాలని, అన్‌హ్యాడిక్యాప్ ఎక్స్‌పెండిచర్ ఎక్కడున్నా స్ట్రీమ్‌లైన్ చెయ్యాలని, ప్రతిపైసా పేదల సంక్షేమం కోసం, పేదల అభివృద్ధి కోసం ఖర్చు చెయ్యాలని, పేదరికాన్ని నిర్మూలించాలని డిటర్మినేషన్‌తో ముందుకు పోతున్నాము. సిద్ధాంత పరంగా చూస్తే ప్రజలందరినీ ఎంపవర్ చెయ్యాలి. ప్రజలకే అధికారాలు ఇవ్వాలని, వారితో సెల్ఫ్ హెల్ప్ కాన్సెప్ట్‌తో ముందుకు పోతున్నాము. ప్రజల పార్టిసిపేషన్‌తో చెయ్యాలని ఉంది. ఈ రోజు వారు ఎన్నయినా మాట్లాడవచ్చు. నా స్పీచెస్ ప్రింట్ అయినాయి. ప్రపంచ బ్యాంక్ లోన్‌కి ప్రయత్నం చెయ్యకముందే సెల్ఫ్ హెల్ప్ కార్యక్రమం పెట్టాము. దీనిలో ఏ మాత్రం డిఫరెన్స్ అఫ్ ఒపీనియన్ లేదు.. ఇన్నోవేషన్, మోడ్రనైజేషన్ ఉపయోగించాలి. అదే విధంగా ప్రజలందరి వెల్‌ఫేరిని చూస్తూ, ముఖ్యంగా డెవలప్‌మెంట్‌ని, సోషియో ఎకానామిక్ ప్రాబ్లమ్స్‌ని ట్యాకిల్ చేస్తూ ముందుకు పోవాలి. ఈ రోజే కాదు,

మొదటి నుంచీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ భారీయెత్తున డెవలప్ చేయ్యాలని, మంచి ఎన్విరాన్‌మెంట్ క్రియేట్‌చేసి, మంచి పాలసీ డెసిషన్ తీసుకుని, ఇన్వెస్టర్స్‌ను ఎట్రాక్ట్ చెయ్యాలని, అన్ని రంగాలలో అభివృద్ధి చెయ్యాలని ముందుకు పోతున్నాము. ఒకసారి కాదు వంద సార్లు చెప్పాను. ఒక వ్యక్తికి కానీ, కార్పోరేషన్‌కి కానీ, గవర్నమెంట్‌కి కానీ విజన్ ఉండాలి. దూరదృష్టి ఉండాలి. హ్యూమన్ రిసోర్సెస్‌ను అభివృద్ధి చెయ్యాలి. ఆ విధంగా చేస్తే తప్ప ఈ రోజు మనం అనుకున్నది సాధించలేము. నేను ఎన్నోసార్లు చెప్పాను. ఇంటర్నేషనల్ బెస్ట్ ప్రాక్టీసెస్ – ప్రాసీజర్ కానీ ఇన్నోవేషన్స్ కానీ మనం కూడా అడాప్ట్ చేసుకోవాలి. మన పెద్దవాళ్లను చూశాము. వాళ్లు శారీరకంగా కష్టపడేవారు. కష్టపడి మనలను పెంచారు. ఈ రోజు శారీరకంగా కాదు మైండ్ పని చెయ్యాలి. అట్లా చేస్తేనే ఫలితం ఉంటుంది. ఎన్నో ఇన్నోవేషన్స్ ఉన్నాయి. కష్టపడాలి. కష్టపడితే తగిన ఫలితం వస్తుందని ఎక్కడికక్కడ ప్రోత్సహిస్తూ, ముందుకు పోతున్నాము. ఏ పని చేసినా, ఎప్పుడు చేసినా ఈ రాష్ట్రి ప్రయోజనాలనీ కాపాడాలని, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చెయ్యాలని, నేను ఒక్కడినే కాదు, అందరూ కష్టపడాలని – కలెక్టర్స్, అధికార యంత్రాంగం, మంత్రులు, శాసన సభ్యులు అంతా కష్టపడి పని చెయ్యాలనే ఉద్దేశ్యంతో ముందుకు పోతున్నాము. రాష్ట్రప్రయోజనాలను కాపాడుకుంటూ వస్తున్నాము. కొందరికి బాధ ఉండవచ్చు. కష్టపడే అలవాటు లేని వారికి చాలా బాధ ఉంటుంది. దానికి ఎవరూ ఏమీ చెయ్యలేరు.

6.20 ఆ విధంగా అధ్యక్షా, ఒక సిద్ధాంత పరంగా ముందుకు పోతున్నాము. ఈరోజు సా. మీరన్నారు. నేను సిన్నా, మొన్నా మాట్లాడానని. ఇది వాస్తవం కాదు. ఒకసారి మీరు ఆలోచిస్తే నేను ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి చూస్తే ఉద్యోగస్తులు నా దగ్గరకు వచ్చి అడిగారు – కనీసం మొదటి తారీఖున జీతాలు ఇస్తారా అని. అదే మాదిరిగా ఎన్నో సార్లు పేపర్లలో కూడా వచ్చింది. అంతే కాకుండా వెక్స్ బొన్నీ కాకుండా మూడో, అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోయే పరిస్థితి. ఇలా ఎన్నో విధాలుగా బాధపడుతూ ప్రతి రోజు దిన దిన గండంగా ఏరోజుకు ఆ రోజు గడుపుతూ వచ్చాము. దానివల్ల డెవలప్‌మెంట్ ఆగిపోయే పరిస్థితి వచ్చింది. ఎన్నో ఛాలెంజెస్ ఫేస్ చేశాము. కొన్ని సమస్యలు ఫేస్ చేసినప్పుడు నేను కొన్ని వైట్ పేపర్స్ పబ్లిష్ చేశాము. ఈరోజు మీరే మాట్లాడుతున్నారు. నేను కొత్తగా చేశానని. ఆ రోజు అరు వైట్ పేపర్స్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పైన, స్టేట్‌ఫైనాన్స్, రెవిన్యూ రీసోర్సెస్ కాని, ఎస్టాబ్లిష్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ కాని పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ అండ్ కో ఆపరేటివ్స్ కాని, ఎ.పి.ఎస్.ఇ.బి. కాని ఇరిగేషన్ సెక్టార్ కాని, వెల్‌ఫేర్ స్కీమ్స్ కాని వైట్‌పేపర్ పబ్లిష్ చేశాము. ఇదే అసెంబ్లీలో నేను చర్చించాను. ఆరోజు కూడ ఇక్కడ రికార్డులున్నాయి. There has been ten-fold increase in the interest on the debt. 153 కోట్లు 1984-85లో ఉంటే 1995-96 వచ్చేసరికి రు. 1520 కోట్లకు పెరిగింది. పదిరెట్లు ఇంటరెస్ట్ పెరిగింది. ఇదే అసెంబ్లీలో చెప్పాను. అదే విధంగా సబ్సిడీస్ ఏవయితే ఉన్నాయో వాటినీ రేషనలైజేషన్ చేసుకున్నాము. అదే మాదిరిగా సాలరీస్ చూస్తే 1984-85 కి రు. 1080 కోట్లు ఉంటే 1996-97కి రు. 5410 కోట్లు అయింది. ఆ విధంగా 5 రెట్లు

పెరిగింది. స్టాగ్నేషన్ ఆఫ్ వాటర్ రిసోర్సెస్ వల్ల మనకు ఎన్నో ఇబ్బందులు వచ్చాయి. ఆరోజు చెప్పాను. అదే మాదిరిగా వేరియస్ ఇష్యూస్ చెబుతూ, ఎలక్ట్రిసిటీకి రు. 2533 కోట్లు ఆరోజు డెఫిసిట్స్ ఉన్నాయని ఇరిగేషన్ చూస్తే రు. 5250 కోట్లు అభివృద్ధికి ఖర్చు పెట్టామని ఇంకా రు. 1900 కోట్లు మొత్తం ఇరిగేషన్ ప్రాజెక్టులకు కావాలని చెప్పాను. ఇంకా గోదావరి తీసుకుంటే రు 30 వేల కోట్లు అవసరం అనే చెప్పే పరిస్థితి వచ్చింది. ఎక్స్‌పెండిచర్ కమిట్‌మెంట్ పెరిగే పరిస్థితి ఉంది కాని తగ్గే పరిస్థితి కాదు. ఆరోజు కూడ బియ్యం విషయం చెప్పాను. 1996-97లో రు. 15800 కోట్లు ఉంది ఈ ప్రోగ్రామ్ స్టార్ట్ చేసినప్పుడు 1982-83లో రు. 4.00 కోట్లు వేశాము. 1983-84లో రు. 95.00 కోట్లు వేశాము. ఆ విధంగా ఖర్చు పెట్టే రు. 500 కోట్లు అయిందని ఆరోజు చెప్పాను. బియ్యం వెంచింది మళ్లీ ఈ సంవత్సరం చూస్తే దగ్గర దగ్గర రు. 1120 కోట్లు మళ్లీ బియ్యానికి ఖర్చు అయ్యే పరిస్థితి వచ్చింది. అదే మాదిరిగా మీరు మాసినప్పుడు ఆరోజు కూడ నేను చెప్పాను. ఇవన్నీ కూడ మీరు ఆలోచించినప్పుడు ఏమాత్రం కష్టపడకుండా ఈజీగా అయిపోతుందని నేను చెప్పలేదు. నా స్పీచ్‌లో క్లియర్‌గా చెప్పాను. ఎన్నో సమస్యలున్నాయి. కష్టతరం, కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలి అ విధమైన కఠినమైన నిర్ణయాలు తీసుకుంటే తప్ప రాష్ట్ర ప్రయోజనాలు కాపాడలేమని చెప్పాను ఇంకో విషయం మీరు ఆలోచించాలి. రాజకీయ నాయకులు రాజకీయం చేయవచ్చు కాని నాకు కూడా చాలామంది చెప్పారు. మేము తొందర పడుతున్నారు. ఈ నిర్ణయాలు తీసుకుంటే దెబ్బతింటాము. రేపు ఎన్నికలు వస్తే ఓడిపోతామని చెప్పినపుడు రాజకీయాలు కాదు రాష్ట్ర ప్రజలు ముఖ్యం, రాజకీయాల కంటే అతీతంగా రాష్ట్రం కోసం ముందుకు పోవాలని ధైర్యంగా ముందుకు పోయాను. ప్రజలకు కూడ చెప్పాను, మీరు నన్ను అర్థం చేసుకోండి. అపార్థం చేసుకున్నా ఫర్వాలేదు కాని రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో ముందుకు పోయాము. ఒక ఛాలెంజ్‌గా తీసుకున్నాము. ఒక టాస్క్ క్రింద తీసుకున్నాము. ఆ విధంగా తీసుకుని మీరు ఈ రోజు ఆలోచిస్తే ప్రజలందరితో 2, 3 నెలలు డిస్కస్ చేసిన తరువాత ప్రజలు కూడ అవగాహన చేసుకున్నారు. అందుకని ఆనాడు పెంచినా మళ్లీ ప్రజలు ఎన్నికలలో చూస్తే ఆదరించారు. అర్థం చేసుకున్నారని తెలియజేసుకుంటున్నాను. ఆ విధంగా ముందుకు పోయి ఇవన్నీ చేశాము. ఆ రోజున వరల్డ్‌బ్యాంక్ లోన్ వస్తుందని అనుకోలేదు. ఇంకోటి వస్తుందనుకోలేదు; నేను ఒక్కటే అనుకున్నాను. ఆలోచించాను. ఈ రాష్ట్రాన్ని బాగుచేయాలంటే మనం వనరులు సమీకరించుకోవాలి. బయట వనరులు తెచ్చుకోవాలి నిన్న మీరందరూ మాట్లాడారు. గోదావరి విషయం మాట్లాడుతూ ఏ విధంగా అయినా గోదావరి మీద ఒక అథారిటీ వేసి రు 20 వేల కోట్లతో యాక్షన్ ప్లాన్ తయారుచేసి కంప్లీట్ చేయమన్నారు. నేను అడుగుతున్నాను. రాఘవరెడ్డిగారు ఇక్కడ ఉన్నారు. నాకు ఎప్పుడు కనపడినా ఎస్.ఎల్.బి.సి. అడుగుతున్నారు. ఫ్లడ్ ఫ్లో కెనాల్ అడుగుతున్నారు. ఈరోజు డబ్బులు వచ్చాయంటే మనం చేసిన పనులు కాని, గవర్నమెంట్‌కు ఉండే క్రెడిబిలిటీ అని కూడా తెలియజేసుకుంటున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఎస్.ఎల్.బి.సి.పైన ఎంత ఖర్చు పెట్టారు? ఈ రోజు ఛాలెంజ్ చేసి చెబుతున్నాను. రేపు డిసెంబర్ నాటికి లేదంటే అక్టోబర్, నవంబర్ లోపల ఎస్.ఎల్.బి.సి. ద్వారా నీళ్లు ఇవ్వాలనే దృఢ సంకల్పముతో ఉన్నామని తెలియజేస్తున్నాను. ఇలాంటి ఇష్యూస్ వచ్చినప్పుడు మీరంతా ఆలోచిస్తే మొబిలైజ్ చేయాలి.

అదికూడ ఆలోచించాము. ఎక్కడెక్కడ నుంచి డబ్బులు వస్తున్నాయి అని అవన్నీ కూడ ఆలోచించుకుని ముట్టమొదటగా వనరులు పెంచాలనుకున్నాము. ఆ విధంగా వనరుల సమీకరించుకోవడం కోసం నిర్ణయాలు తీసుకున్నాము. ప్రజలు అర్థం చేసుకున్నారు. ఈ డబ్బు చాలదు అనుకున్నాము. ఏ విధంగా పెంచాలని అలోచిస్తే, మీరు కూడ మిత్రులు ఇవన్నీ ఆలోచించమని చెప్పండి. ఎల్.ఐ.సి. ద్వారా డబ్బులు వస్తున్నాయి 13.40 శాతం వడ్డీ. ఇది 25 సంవత్సరాలలో తిరిగి పే చేయవచ్చు. ఎన్.సి.డి.సి. ఉంది 16.75 శాతం – 14 సంవత్సరాలలో తిరిగి పే చేయవచ్చు. స్మాల్ స్కేల్ సేవింగ్స్ ఉన్నాయి తీసుకోమని మీరందరూ అన్నారు. చాలా గవర్నమెంట్స్ తీసుకుంటున్నాయి. 14.25 శాతం స్మాల్ స్కేల్ సేవింగ్స్ మీది వడ్డీ. దీనిని తిరిగి 25 సంవత్సరాలలో పే చేయవచ్చు. మార్కెట్ బారోయింగ్స్ . ఈ రోజు సెంట్రల్ గవర్నమెంట్ మనకు ఊరికే ఇవ్వడం లేదు. రు 300 500, 600 కోట్లు మార్కెట్ బారోయింగ్స్ ఇస్తున్నారు. 12.50 శాతం వడ్డీ. 10 సంవత్సరాలలో వాళ్ళు పే చేయాలి. ఎంప్లాయీస్‌కు జీతాలలో పి.ఎఫ్. ఉంది. దానిని ఖర్చు చేసుకుని కొంతవరకు రీసోర్సెస్ మొబిలైజ్ చేసుకోవచ్చు. అయితే 12 శాతం వడ్డీతో రిడెంప్షన్ అవుతూనే వారికి ఇవ్వాలి. బాండ్స్ గవర్నమెంట్ కార్పోరేషన్‌వి ఉన్నాయి. 7 సంవత్సరాలలో తిరిగి ఇవ్వాలి. దీనికి 14.5, 15.5 శాతం ఈ రోజు వడ్డీ రేటు ఉంది వరల్డ్ బ్యాంక్ ఉంది. ఒ.ఎస్.ఇ.ఎఫ్. ఉంది. ఇది కూడ మనం ఆలోచించుకుంటే 12.5 శాతం వడ్డీతో 70 శాతం రుణం ఇచ్చి 30 శాతం సబ్సిడీ ఇస్తున్నారు. అంటే మనకు ఇవ్వవలసిన టోటల్ గ్యాంట్ క్రింద ఇస్తున్నారు. 20 సంవత్సరాలలో తిరిగి పే చేయవలసి ఉంది. మిమ్మల్ని అందర్నీ కోరేది ఈ రోజు ఇరిగేషన్ కావాలని అంటున్నాము. పౌర్ కావాలంటున్నాము. ఎడ్యుకేషన్ పాఠశాలలు లేవు అంటున్నాము. ఇవన్నీ ఇచ్చినపుడు వేరియస్ రీసోర్సెస్ ద్వారా ఇవన్నీ మనం మొబిలైజ్ చేయడానికి అవకాశం ఉంది. నేను ప్లానింగ్ కమీషన్‌కు వెళ్ళినప్పుడు డెప్యూటీ ఛైర్మన్ గారు ఒక మాట అన్నారు. నేను ఆయనను అడిగాను. ఎ.పి.ఎస్.ఇ.బి. లో రు. 2000 కోట్లు కావాలి మార్కెట్ బారోయింగ్స్ ఇవ్వమన్నాము. మార్కెట్ బారోయింగ్స్ ఇస్తే వాళ్ళంతా బ్యాంకులలో ఇన్వెస్ట్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా ఇన్వెస్ట్ చేస్తే 12 శాతం 12.5 శాతం డబ్బులు వస్తాయి. ఆయన చెప్పింది ఆయా ప్రభుత్వాలు అన్ని కూడ ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వవలసిన అవసరం లేదు ఆ ప్రభుత్వానికి క్రెడిబిలిటీ ఉంది. మార్కెట్టుకు పోతే డబ్బులు వస్తాయి. మేము మార్కెట్టుకు పోతే సెంటర్ ఉంది తప్ప మాకు డబ్బు రావడంలేదు, కాబట్టి మీరే డబ్బు మొబిలైజ్ చేసి ఇవ్వాలని చెప్పారన్నారు. నేను ఒకమాట చెప్పాను మీ దయాదాక్షిణ్యాలు మాకు అవసరం లేదు, మార్కెట్ బారోయింగ్స్ మొబిలైజ్ చేసుకోగలుగుతాము. సమస్య అంతా కూడ నేను మొబిలైజ్ చేస్తే 14 శాతం, 15 శాతం ఇవ్వాలి. మీరు మొబిలైజ్ చేస్తే 12, 12.5 శాతం వస్తుంది. నాకు ఆ 2.5 శాతం కన్సెషన్ వస్తుంది. వేరేగా కూడ ఎక్కువ అప్పులు చేస్తున్నాము. దయచేసి కన్సిడర్ చేయమని నేను వత్తిడి తెచ్చామని మీకు తెలియజేసుకుంటున్నాను. అంటే మీరు అర్థం చేసుకోండి. ఒకటి ఉంది. ప్రీవియస్‌గా కొన్ని మనం చేశాము.

ఈరోజు ఎ.పి. వాటర్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ ద్వారా 1997 లో రు. 100 కోట్ల టార్గెట్ పెట్టుకున్నాము. రు. 303 కోట్లు డబ్బు రెయిజ్ చేశాము. మొదట అది కూడ రాలేదు. తరువాత నుంచి వచ్చాయి. 15 శాతం వడ్డీ పే చేస్తున్నాము. ఎ.పి. రోడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి రు. 150 కోట్లు కావాలంటే రు. 400 కోట్లు మొబిలైజ్ చేశాము. 14.5 శాతం వడ్డీ పే చేస్తున్నాము. ఎ.పి. ఎస్.ఇ.బి రు 100 కోట్లు కావాలంటే మొత్తం ఒక్కసారిగా రు. 500 కోట్లు చేశాము. 15.50 శాతం వడ్డీ పే చేస్తున్నాము. ఎ.పి.ఎస్.ఇ.బి-2 క్రింద ఆగస్టు 1998లో రు. 100 కోట్ల కోసం ఉంటే రు. 600 కోట్లకు పోయాము. 15 శాతం వడ్డీ పే చేస్తున్నాము. ఎ.పి.ఎస్.ఇ.బి 3 క్రింద జనవరి 1999లో రు. 300 కోట్లు కావాలంటే రు. 1428 కోట్లు తీసుకొచ్చాము. అదే మాదిరిగా డ్యూస్ రీపేమెంట్ రు. 600 కోట్లు చేశాము. అంటే 2 1428 కోట్లు మనం రీ-షెడ్యూల్ చేయడం కోసం కొన్ని అప్పులు తెచ్చాము. 15 శాతం వడ్డీ పే చేస్తున్నాము. ఆ విధంగా 15 శాతం వచ్చింది. అదే మాదిరిగా పీర్‌లెస్ నుంచి రు 200 కోట్లు వస్తే 17.5 శాతం పే చేశాము నేను అందుకే ఈ విషయం చెబుతున్నాను. ఎమోషన్‌లో అందరూ నా దగ్గరకు వచ్చి ప్యాకేజీలు మీరెన్నయినా సరే స్పాట్ లో చెయ్యండి, మేము డబ్బు పెడతాము, మేము కంప్లీట్ చెస్తాము అంటున్నారు కాలువలు తవ్వుతాము అంటున్నారు. చెబుగొండ ఒక ఉదాహరణ. నా దగ్గరకు అందరూ వచ్చారు. మేము తవ్వుతాము మీరు డబ్బులు ఇవ్వక్కర్లేదు అన్నారు.

6.30 సా.

ఈరోజు మరల వాళ్లే వచ్చి ప్రభుత్వం పెట్టింది సంతోషం అన్నారు. ఇప్పుడు రు. 100 కోట్లు పెట్టండి, రు. 250 కోట్లు పెట్టండి, ఈ టైమ్‌లో చెప్పండి లేకపోతే మేము యాజిటేషన్ చేస్తాము అంటున్నారు డబ్బులు ఎవ్వమంటే మా దగ్గర డబ్బులు లేవు అంటున్నారు. ఇది వాస్తవం కూడా. ఇలాంటి పరిస్థితులలో మనం అర్థం చేసుకుని ఏమి చేయవలయుననేది ఆలోచించాలి. అసెంబ్లీలో పెద్దలు అందరు మాట్లాడుతున్నారు. రెవిన్యూ లోటు గురించి, ఫిజికల్ లోటు గురించి మాట్లాడుతున్నారు. సాలరీస్ గురించి మాట్లాడుతున్నారు. ప్లాన్ మరియు నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ గురించి మాట్లాడుతున్నారు. ఈ విధంగా మన రిసోర్సెస్ పడిపోయాయని ఆవేదనతో చెబుతున్నారు. డిమాండ్‌మీది చర్చ వచ్చినప్పుడు కానీ, బడ్జెట్‌మీద చర్చ వచ్చినప్పుడు కానీ ఏవో మాట్లాడారు. అందుకనే నేను ఒక నిర్దిష్టమైన టార్గెట్ పెట్టుకున్నాను. వారు అర్థం చేసుకోవాలి. నేను ఆలోచించి ఇలాంటి టార్గెట్స్ పెట్టుకుని ఎక్కడంగా ఆర్థిక పరిస్థితి స్ట్రీమ్‌లైన్ చేయవలయుననేది, ఒక దారిలో మంచిగా తీసుకురావాలని ఆలోచిస్తూ వచ్చాము. అందుకని మన రిసోర్సెస్‌ను చూసినప్పుడు 1994-95లో 8.3 శాతం వుంటే దానిని 1997-98లో 8.8 శాతానికి పెంచాము. అదే మాదిరిగా రాబోయే రోజులలో 2002 మరియు 2003 10 శాతం చేయాలని అనుకుంటున్నాము. అదే మాదిరిగా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చేది 4.9 శాతం వుంటే అది 5.2 శాతానికి వచ్చింది. దానిని కూడా 5.8 శాతానికి తీసుకుపోవాలని అనుకుంటున్నాను. రెవిన్యూ లోటు 1994-95లో మైనస్ 1.2 వుంటే 1997-98లో మైనస్ 0.3 వున్నది. 1998-99కి మైనస్ 0.4 కు వచ్చింది.

దీనిని 2002కు పుగియ్యు 2003కు ప్లస్ 8కు తీసుకుపోతున్నాము. ఫీజికల్ లోటు కూడా మైనస్ 3.8 ప[illegible] 1997-98 సంవత్సరానికి మైనస్ 3 వున్నది. ఇది 2002 మరియు 2003 సంవత్సరానికి మైనస్ 2.5 వస్తున్నది. వారంతా ఈ రోజు సాలరీస్ మొదలగు వాటిమీద మాట్లాడారు. ఇది కూడా చూస్తే 1994-95వ సంవత్సరంలో 6.2 వున్నది. 1997-98వ సంవత్సరంలో 5.3 వున్నది. దీనిని 2002 మరియు 2003 సంవత్సరానికి 4.9 చేయాలని చూస్తున్నాము. నాన్ సాలరీ ఆపరేషన్ మెయింటెనెన్స్ క్రింద ఈ రోజు కాలువలు కానీ, బావులు కానీ, డ్యాములు కానీ పెయింట్ చేసిన పాపాన పోలేదు. ఎసర్ట్స్ మెయింటెనెన్స్ గురించి లేదు. పనిలోపెట్టాము. అవి ఎప్పుడయినా వానలు పడే సరికి అయిపోయి [illegible]కునోయే పరిస్థితికి వస్తున్నాయి. అలాంటి వాటికి 1994-95వ సంవత్సరంలో [illegible] ఖర్చు పెడితే 1997-98వ సంవత్సరంలో 1.2 అయితే దానిని 2002 మరియు 20[illegible] సంవత్సరాలకు 2.2కు పెంచాలని ఆలోచిస్తున్నాము. నేను ఎందుకు ఈ విషయాలు [illegible] అంటున్నానంటే ఈ రోజు వరల్డ్ బ్యాంక్ చెప్పినా, వారు మాట్లాడినా, పార్లమెంట్‌లో [illegible]డినా, ఎకనమిస్ట్ మాట్లాడినా ఇదే నార్మ్స్ మాట్లాడుతున్నాము. డెఫిసిట్ ఫైనాన్స్ అంటున్నాము. ఓన్ రిసోర్సెస్ మాట్లాడుతున్నాము. ఆపరేషన్ మెయింటెనెన్స్ ఎక్స్‌పెండిచర్ అంటున్నాము. క్యాపిటల్ ఎసర్ట్స్ గురించి మాట్లాడుతున్నాము. ఇదే నార్మ్స్ మాట్లాడుతున్నాము తప్ప ఇంకో నార్మ్స్ కాదని తెలియజేసుకుంటున్నాము. వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్ ఇండియాకు వచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు రమ్మని అన్నాము. నేనయితే ఇన్విటేషన్ పంపలేదు కానీ నేను ఆంధ్రప్రదేశ్‌కు రాను, ప్రాపర్టీటీ లేదు నేను బొంబాయి, బెంగళూరుకు, ఢిల్లీకి వెడుతున్నానని అన్నారు. నేను ఢిల్లీలో ఆయనను కలిశాను. ఎందుకు కలిశాను? ఏదో నాకు ఫ్యాక్టరీ కోసం, ఇంకో దాని కోసం కాదు. రాష్ట్ర ప్రయోజనాలకోసం కలిశాను. డబ్బులు కావాలి. ఇరిగేషన్ ప్యాకేజ్‌లు కావాలి. ఇవన్నీ అయితే తప్ప రాష్ట్రం బాగుపడదని ఆయనను కలిసి నేను ఏమీ చేశాను, ఏమీ చేయబోతున్నాను, 4, 5 సంవత్సరాల విజన్ అంతా కూడా నేను ఎక్స్‌ప్లెయిన్ చేశాను. ఆయన వెళ్లిన తరువాత నాకు ఒక ఉత్తరం రాశారుWhat he stated is: "I must congratulate you for the initiative taken by your Government to restructure the State Finances." ఇది 31-10-96 ది. ఇప్పుడు మనం అడిగినది కాదు.

(కాంగ్రెస్ పార్టీ నుంచి అంతరాయం)

వాస్తవం అండీ, వాళ్లు అన్నీ పినాలి. ఓపిక లేకపోతే ఎవ్వరూ ఏమీ చేయలేరు. దేవుడు కూడా వారిని కాపాడలేడు. అన్ని వినండి. పిని అవగాహన చేసుకోండి. తెలియకపోతే అర్థం చేసుకునే ప్రయత్నం అయినా చేయండి. వారు ప్రయత్నం చేయకపోతే ప్రజలే ప్రయత్నం చేసుకుంటారు. వారికే వదిలిపెడతాను ఈ విధంగా చేసి ఆ లెటర్ అందులో కోట్ చేశారు. ఈ లెటర్‌లో తప్పు ఏమి వున్నదని నేను అడుగుతున్నాను. నేను అడిగింది వారు చూస్తే

The impact of these reforms has been positive. The fiscal deficit has been brought down from 3.8% of G.S.D.P. in 94-95 to 3% in 1997-98. The revenue deficit and Primary Deficit have also been reduced from 1.2% and 1.8% of GSDP to .3% and .7% respectively in the same period. We told that they were happy to invest. It is an attractive investment. అంతకు ముందు పాలసీ ఇన్‌సెంటివ్స్ లేవు. లాబీ పడి వేసుకునే వాళ్లం. ఇప్పుడు పాలసీ ఇన్‌సెంటివ్స్ పెట్టాము. ట్రాన్సఫరెంటు అడ్మినిస్ట్రేషన్ ఇచ్చాము. అదే మాదిరిగా Andhra Pradesh has become one of the leading States in attracting new investments. Growth has accelerated.

(కాంగ్రెస్ పార్టీ నుంచి అంతరాయం)

వారు అర్థం చేసుకోకపోతే ఎవ్వరు వారిని కాపాడలేరు. కానీ ఇండియా లెవల్‌లో ఎక్కడన్నా ఇండస్ట్రీ వస్తే అంధ్రప్రదేశ్‌కే వస్తున్నది. పేపర్లు చెబుతున్నాయి. వారికి అర్థం కాదు చూడలేరు. వినలేరు. విన్నా ఓర్చుకునే స్వభావం వారికి లేదు. కాబట్టి ఎవ్వరు ఏమీ చేయలేరు. అదే మాదిరిగా రన్నింగ్ కామెంట్రీ మంచిది కాదు. రన్నింగ్ కామెంట్రీ అపండి. నేను వారిని రిక్వస్టు చేస్తున్నాను. మాట్లాడేటప్పుడు రన్నింగ్ కామెంట్రీ మంచిది కాదు.

కన్నా లక్ష్మినారాయణ:- మా లీడర్ మాట్లాడుతూ వుంటే రన్నింగ్ కామెంట్రీ వుండవచ్చా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, రైస్ సబ్సిడీ విషయంలో వాళ్లు వ్రాసుకోవచ్చు, కానీ ఇక్కడ నేను నా లెటర్‌లో కూడా వ్రాసినప్పుడు సబ్సిడీ విషయం స్పష్టంగా చెప్పాను. కండిషన్స్‌తో అగ్రిమెంట్ వ్రాసుకున్నప్పుడు బోగస్ కార్డ్స్ వీడింగ్ ఔట్ చేయమంటున్నాము. ఎందుకంటే 20 లక్షలు, 30 లక్షలు బోగస్ కార్డులు - రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇలా వున్నప్పుడు బోగస్ కార్డులు పెట్టుకుని ఎలిజిబుల్ కాని వాళ్లు కొంత మంది షాప్ ఓనర్స్ కాని ఎంజాయ్ చేయడం కరెక్ట్ కాదు. ఆ కార్డ్స్ తీసి వేసినప్పుడు అదే గ్రామంలో ఆ ఫేర్‌ప్రైజ్ షాప్ పరిధిలోనే మరల కార్డ్స్ ఇస్తామని అంటే అవి ఇవ్వడానికి కూడా గవర్నమెంట్ ఒప్పుకోవడం జరిగింది. ఆ విధంగా ఆదేశాలు ఇచ్చాము. అదే మాదిరిగా గవర్నమెంట్ స్టాఫ్ వెట్ చెప్పారు. ఈ రోజు ఏ విధంగా స్టాఫ్ పెరిగింది 1994-95వ సంవత్సరంలో 88.5 శాతం రాష్ట్ర వనరులు అంటే మనకు వచ్చే డబ్బులను ఎస్టాబ్లిష్‌మెంట్‌కు ఖర్చు పెట్టడం, 1995-96వ సంవత్సరంలో 95.6 శాతం పెట్టాము. 1996-97 సంవత్సరంలో 94.5 శాతం పెట్టాము. 1997-98వ సంవత్సరంలో రివైజ్డ్ 72.4 శాతం, 1998-99వ సంవత్సరంలో 71.1 శాతం ఇలా ఒక ప్రక్క రెవిన్యూ పెంచాము. ఒక ప్రక్క ఎస్టాబ్లిష్‌మెంట్ కాస్ట్ తగ్గించుకుంటూ వచ్చాము. ఈ సంవత్సరం మరల మనకు పి.ఆర్.సి. వచ్చింది. ఇటీవల జీల్లాల్లో మాస్తే అన్నీ రాష్ట్ర ప్రభుత్వాలు

కూడా మేము పి.ఆర్.సి. భరించలేము. కేంద్రం ఇస్తే తప్ప మేము జీతాలు కూడా ఇవ్వలేము అంటున్నాయి. మా పరిస్థితి ఈ మాదిరిగా వున్నది. మొన్న కూడా ఎన్.డి.సి.లో ఇంక్లూడింగ్ కమ్యూనిస్ట్ గవర్నమెంట్ ఇన్ వెస్ట్‌బెంగాల్ అందరు రిప్రజంట్ చేశారు. ఈ రోజు ఒక్క సాలరీస్ ఇవ్వడమే కాదు. పనులు చేయడమే కాదు. వేరే అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు వున్నాయి. అందుకని నేను ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాలేదు. ఎంప్లాయీమెంట్ విషయంలో కూడా 3.7 శాతం Employment in Government has grown by about 3.7% a year in 1980s and earlier part of 1990s. As a result, the salary bill has been consuming about half of the State Revenue. The measures taken in recent years have already made a significant impact in containing this un-sustainable growth. Reforms to change its composition ఈ రోజు ఏమన్నానంటే 2.5 పర్సెంట్ ప్రతి సంవత్సరం రిట్రెంచ్ అవుతారు; కాబట్టి దీన్ని ఆసరాచేసుకుని ఐదు సంవత్సరాల్లో 2.5 సంవత్సరం రిక్రూట్ అవుతారు. కాబట్టి దీన్ని ఆసరా చేసుకుని ఐదు సంవత్సరాల్లో 2.5 శాతం స్ట్రాఫ్‌ను తగ్గిద్దాము. ఎక్కడయితే అవసరం వుందో అక్కడ మాత్రం పెంచుదాము, అన్నాను. ఈరోజు హెల్త్ కానివ్వండి, ఎడ్యుకేషన్ కానివ్వండి, ఇలాంటి రంగాల్లో పెంచుదామని స్పష్టంగా చెప్పాను. హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ మూస్తే పది సంవత్సరాలకు గాను 5 సంవత్సరాలు కాంగ్రెస్ గవర్నమెంట్ ఒక్క ఉద్యోగం కూడా యివ్వకపోతే ఒక లక్షా 50 వేల మంది టీచర్స్‌ను గానివ్వండి, ఎడ్యుకేషన్ వాలంటీర్స్‌ను కానివ్వండి మేము తీసుకున్నాము. ఈ రోజు ఆలోచిస్తే...

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్థనరెడ్డి:- మేమూ ఉద్యోగాలు యిచ్చాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఇవన్నీ ఫ్యాక్ట్స్ వున్నాయి. ఎవరు యిచ్చారో చెప్పుకోమనండి, పోయి.

(ఇంటరప్షన్స్)

వారు చెప్పింది ఓపిగ్గా విన్నాను. వారికి వినే ఓపిక వుండాలి.

శ్రీ డి. నాగేందర్:- ఉన్న యిండస్ట్రీస్ మూతపడుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్, కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఈరోజు మీరు చూస్తే పవర్ ఎ పిరియడ్ ఆఫ్ టెన్ యియర్స్ తగ్గిస్తామంటూనే, రిటైర్ అయిన వారి పేస్‌లో మరలా రిక్రూట్ చేయకుండా, గవర్నమెంట్‌కు ఆదాయం వచ్చే పరిస్థితుల్లో ముందుకు పోతున్నాము. ఎక్కడ అవసరం అక్కడ రిక్రూట్‌మెంట్ చేస్తున్నాము. హెల్త్, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్స్‌లో రిక్రూట్ చేశాము. ఈ సంవత్సరం నోటిఫికేషన్ యిచ్చాము. సుమారు 18 వేల మంది టీచర్స్‌ను రాబోయే రెండు నెలల్లో రిక్రూట్ చేస్తున్నామని నేను మీకు తెలియజేసుకుంటున్నాను. రాజకీయ నాయకులంటే ప్రతి ఒక్కరు ఏమనుకుంటారంటే ఎందుకు వచ్చిందిలే. 4, 5 వేల మందిని వేసుకొని డబ్బు తీసుకొని యిందికి పోవచ్చును. అనుకుంటారని అనుకుంటారు. అది అలవాటయింది. ఈ దేశంలో రాజకీయ నాయకులు, మనమందరం కలిసి దేశాన్ని ఎంత భ్రష్టు పట్టించాలో, ఎంత చేయాలో అంతా మనమే దూరదృష్టి లేకుండా చేశాము. నేను ఒక నిర్ణయం తీసుకున్నాను. నేను కావాలనుకుంటే మా పార్టీవారికి లక్షమందికి ఉద్యోగాలు యిచ్చి పోవచ్చును. కానీ రాష్ట్ర ప్రయోజనాలకోసం, నేను కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకున్నాను. ఎక్కడా ఉద్యోగంలో వున్న వారిని తీసివేయడం లేదు. వుండేవారికి ఉద్యోగాలు వుంటున్నాయి. రిట్రెంచ్‌మెంట్ పేస్‌లో అవసరం వుంటే పోస్టింగ్స్ యివ్వడం, మిగతావి స్టాప్ చేయడం చేస్తున్నాము. ఇది తప్పా సర్? నాకు అర్థం కాదు. ఒకప్పుడు రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకోకుండా ఒక కార్పొరేషన్ యివ్వడం, అందులో 500 మందిని వేసుకోవడం, అ రకంగా చేసేవారు. ఆల్విన్‌లో కొన్నివేలమందిని వేసుకుని వందలకోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారు.

(ఇంటరప్షన్స్)

నేను ఒక పద్ధతి ప్రకారం రిక్రూట్‌మెంట్ చేస్తున్నాను- మేక్సిమం గవర్నమెంట్ ఉద్యోగాలు 12 లక్షల్లో, 14 లక్షల్లో వున్నాయి. రాష్ట్ర జనాభా 7 కోట్ల 5 లక్షలు దగ్గర దగ్గర వున్నాము. అన్ ఎంప్లాయ్‌మెంట్ 30, 40 లక్షల మంది వరకు వున్నారు. గవర్నమెంట్‌లో అవసరం వున్న దగ్గర వుద్యోగాలు యిస్తూనే, గవర్నమెంట్‌లోనే కాకుండా ప్రైవేట్ యిన్వెస్ట్‌మెంట్ ప్రమోట్ చేయడం కోసం, పార్ట్‌టైమ్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ యివ్వడం కోసం డ్వాక్రా ద్వారా ముందుకు పోతున్నాము. సియంఇన్నే. అదరణ మొదలైనవి చేశాము. వ్యవసాయాభివృద్ధి చేశాము. ఎన్నో ఎవినూస్ పెట్టి కొన్ని వందల వేల కోట్ల రూపాయలు తెచ్చి ఎంప్లాయ్‌మెంట్ జనరేట్ చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. ఇండస్ట్రీస్ క్రియేట్ చేస్తున్నాము. ఇన్వెస్ట్‌మెంట్ ఎట్రాక్ట్ చేస్తున్నాము. ఇన్‌ఫాస్ట్రక్చర్ కానివ్వండి, యిండస్ట్రీస్ కానివ్వండి, టూరిజం కానివ్వండి, ఫైనల్‌గా యిన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా కానివ్వండి. ఉద్యోగావకాశాలు ఏవయితే వున్నాయో, అవన్నీ ప్రమోట్ చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాము. అ రకంగా నిర్ణయాలు తీసుకున్నామని తెలియజేసుకుంటున్నాము. అదే మాదిరిగా ఎలకేషన్ ఫర్ ఆపరేషన్ అండ్ మెయిన్‌టెనెన్స్ గురించి అందరం మాట్లాడాము. ఓ అండ్ యం.డి. లేదన్నాము. ఎక్స్‌పెండిచర్ చూస్తే 1997-98లో 1.2 శాతం పెట్టి జియస్‌డిపిలో దీన్ని 2.2 శాతానికి 3, 4 సంవత్సరాల్లో

తీసుకువోవాలని అనుకుంటున్నాము. ఇది చేయగలిగితే ఎస్సెట్స్ బాగుంటాయి. ఎలకేషన్ ఫర్ ఎడ్యుకేషన్ విషయంలో క్లియర్‌గా చెప్పాము. హెల్త్ విషయంలో కూడా చాలా క్లియర్‌గా చెప్పాము. Government is planning to increase expenditure on Primary Education and Primary Health from 9% of GSDP in 1997-98 to 1.8% by the the end of the programme period. ఈ విధంగా విద్యకోసం, ఆరోగ్యం కోసం, మానవవనరుల కోసం పెంచామని మీకు తెలియజేసుకుంటున్నాను. క్యాపిటల్ యిన్‌వెస్ట్‌మెంట్ విషయం మీరు చూసినట్లయితే The Government is planning to increase the capital outlay from 1.1% of GSDP in 1997-98 to 2.2% in 2000-2001 and increase it to 2.5% by 2002-03. క్యపిటల్ యిన్‌వెస్ట్‌మెంట్ పెంచుతున్నాము. ఈ విధంగా రాష్ట్రం కోసం, యివన్నీ పెంచాలనుకున్నాము. అది మాదిరిగా, ఎక్స్‌పెండిచర్, మేనేజ్‌మెంట్ చెప్పాము. వెంగళరావుగారు ఫౌండేషన్ స్టోన్ వేసి ప్రారంభించిన పనులు మేము వచ్చి కంప్లీట్ చేసే పరిస్థితికి వచ్చాము. అదే విధంగా ఫ్రెష్ కమిట్‌మెంట్స్ విషయంలో వయబిలిటీ చూసి, కాస్ట్ బెనిఫిట్ చూసి చేయండని అంటున్నాము. జీరో బేస్డ్ బడ్జెట్‌లో ప్యాకేజ్‌ల విషయంలో టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి అవన్నీ కంప్లీట్ చేయండని అన్నాము. అది మాదిరిగా రెవిన్యూ అగ్రిమెంటేషన్ చూస్తే The Statement Resources of GSDP ratio came down from 9.1% in 1990-91 to 8.8% in 1997-98. declined from 6% of GSDP to 5.2% in the same 8.8% in 1997-98 Transfer from Center declined from 6% of GSDP to 5.2% in the same period. ఆ విధంగా తగ్గుతూ వుంటే దీన్ని పెంచాలని, ముందుకువోయామని మీకు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, పబ్లిక్ సెక్టార్ రిఫార్మ్స్ గురించి మాట్లాడారు. ఈ విషయం కూడా ఆలోచించవలసిన అవసరం వుంది. పబ్లిక్ సెక్టార్‌లో చాలా డిపార్ట్‌మెంట్స్ లాసెస్‌లో వున్నాయి. ఈ లాసెస్ 1997-98లో కుములేటివ్‌గా 1734 కోట్ల 38 లక్షల 26 రూపాయలు. పెయిడ్ అప్ క్యాపిటల్ 1843 కోట్ల 39 లక్షల రూపాయలు. పెయిడ్ అప్ క్యాపిటల్ ఎంత వుందో అంత లాసెస్ వచ్చే పరిస్థితి వుంది. ఈరోజు టూరిజంలో రు. 2 కోట్ల 20 లక్షలు, ఎవియస్‌యస్ఐడిసిలో రు. 16 కోట్లు, ఎన్‌ఆర్‌టిలో రు. 2 కోట్ల 47 లక్షలు, హౌసింగ్ కార్పొరేషన్‌లో రు. 94 లక్షలు, అర్బన్ డెవలప్‌మెంట్ హౌసింగ్‌లో రు. 72 లక్షలు, ఆర్‌టిసి, ఇవన్నీ కూడా లాసెస్ వచ్చాయి. చాలా మంది చాలా మాట్లాడారు. అన్ని కార్పొరేషన్స్ క్లోజ్ చేయబోతున్నారు, ప్రైవేటైజ్ చేయబోతున్నారు అని అంటున్నారు. వెస్ట్ బెంగాల్‌లో బస్సులన్నీ ప్రైవేటువే వున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో అన్నీ ఆర్‌టిసి బస్సులే వున్నాయి. ఒకటి విజ్ఞప్తి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ యస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, వెస్ట్‌బెంగాల్‌లో బ్రిటిష్ వారి చేతిలో బస్సులు, కరెంట్ వున్నాయి. స్వాతంత్ర్యం కాలం నుండి మన దగ్గర వున్నాయో, లేవో తెలుసుకోమనండి. మనం వచ్చి సృష్టించాయనుకుంటే పొరబాటు. చెప్పేటప్పుడు వాస్తవాల మీద ఆధారపడి చెప్పాలి. దయచేసి వినండి. మన బస్సులు స్వాతంత్ర్యం ప్రవేశపెట్టిన బస్సులు. అనాటి నుండి కూడా ఆర్‌టిసి లాభాల్లో నడుస్తోంది.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు:- తరువాత వచ్చిన ప్రభుత్వాలు నేషనలైజ్ చేశాయి. వెస్ట్‌బెంగాల్‌లో కూడా చేసివుండవచ్చు, కానీ చేయలేదు. ప్రైవేటు బస్సులే వున్నాయి. ఈ వాస్తవాలన్నీ వదిలిపెట్టి మాట్లాడడం కరెక్టు కాదు. వాస్తవాలు వాస్తవాలే. ఈ ప్రభుత్వానికి అటువంటి యింటెన్షన్ లేదు. భారతదేశంలోనే ఎపియస్ఆర్‌టిసి బ్రహ్మాండంగా రన్ అవుతోంది. సమర్థత బాగుంది. ఎటువంటి వుద్దేశాలు లేకపోయినా ప్రతిరోజూ కావాలని ప్రైవేటైజ్ చేస్తున్నారని మాట్లాడడం మంచిది కాదని తెలియజేసుకుంటున్నాను.

(ఇంటరప్షన్స్)

వారు డెస్పరేట్ మూడ్‌లో వుంటే ఏమీ చెయ్యలేము చూడవలసిందే.

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎందుకు హారకే డిస్టర్బ్ చేయడం? స్లీజ్ కూర్చోండి.

శ్రీ డి. నాగేందర్:- సభను తప్పుదారి పట్టించే విధంగా ముఖ్యమంత్రి మాట్లాడుతున్నారు.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు:- ప్రజలు అన్ని వాచ్ చేస్తున్నారు. ఈరోజు సింగరేణి కాలరీస్‌లో 1117 కోట్ల రూపాయలు నష్టం వస్తే, సెంట్రల్ గవర్నమెంట్ యిచ్చిన రు.630 కోట్లు టోటల్‌గా రెమిట్ ఆఫ్ చేయండని అన్నాము. అది రెమిట్ ఆఫ్ చేస్తే యూనిట్ రివైవ్ అవుతుందని ప్రయత్నం చేస్తున్నాము. మేరు ఆకోవిస్తే పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్ ఏవయితే వున్నాయో, ఎక్కడెక్కడ రివైవ్ చేయగలిగితే అక్కడక్కడ రివైవ్ చేస్తున్నాము. ఆ విధంగా స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాము వెరిలేని పరిస్థితుల్లో విఆర్ఎస్‌గాని క్లోజర్‌గానీ చేస్తున్నాము. ఉదాహరణకు ఆస్సీనీ ఆటోలో రు.20 కోట్లు, ఆల్విన్ వాచెస్‌లో రు.176 కోట్ల నష్టం వచ్చింది.

6.50 సా. | ఆ 176 కోట్ల రూ.లు తెచ్చి, మనం ఖర్చు పెట్టి, ప్రయివేటైజ్ చేయడం, ఇంకొకటి చేయడం కాని మనం చేసుకొన్నామని మీకు తెలియచేసుకొంటున్నాను. సార్, బుచ్చి వెంకయ్యగారు మాట్లాడుతూ, చైనాతో కంపేర్ చేశారు. నేను వారికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. China's regions of small and medium size State Enterprises have been told to fund for themselves. Many of them have stopped receiving State Fund. Many have been merged or privatised. Almost all of them have been sacking workers or sending them home on leave. Remaining workers have been put on notice that they will have to pay higher rents or buy their homes. అంటే చైనా గురించి మీరు టి.వి.లో చూశారు. అన్నిటిలోనూ చూశారు. రిఫామ్స్ వచ్చిన తరువాత అక్కడ అందరికీ వి.ఆర్.ఎస్. ఇచ్చారు, లేకపోతే క్లోజ్ చేశారు తప్ప ఇంకొకటి కాదని మీకు తెలియచేసుకొంటున్నాను.

అనేక అవ్వన్స్ ఆలోచించి, ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఈ ఎ.పి.ఎకనామిక్ రీ-స్ట్రక్చరింగ్ ప్యాకెజ్ను క్రియేట్ చేయడం జరిగింది. ఆ విధంగా దీనిని ఒక సంవత్సరం నుండి ఆలోచించి, నెగోషియేన్స్ చేసిన తరువాత ఈ పథకం చేపట్టామని మీకు తెలియచేసుకొంటున్నాను.

ఈ రోజు డబ్బుల్ని ఏ విధంగా తెచ్చుకున్నాం అనే అనుకొంటే, ఏవయితే సెక్లూడ్ సోషల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ఉన్నాయో, లేకపోతే ప్రజలకు కావలసిన కనీస అవసరాలు లేకుండా, ఎన్నో సంవత్సరాలుగా చెట్ల క్రింద చదువుకొంటున్న పిల్లలు, కాలువలు లేకుండా బీడు పడిన పొలాలు, గిరిజన ప్రాంతాల్లో సరైన తిండి దొరకక, మాల్ న్యూట్రిషన్స్తో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ, అనారోగ్యాలకు గురవుతున్న ప్రజల కోసం ఈ ప్యాకెజ్ను క్రియేట్ చేశాం. వీటన్నింటి గురించి 3320 కోట్ల రూ.ల లోన్ కోసం అది కూడ మొన్న ఫిబ్రవరి 4వ తేదీన సైన్ చేశామని మీకు తెలియచేసుకొంటున్నాను.

అధ్యక్షా, నేను అనుకొన్నాను – కనీసం మీరందరూ అప్రిషియేట్ చేస్తారని. ఇంతకు ముందు చెప్పారు. ఈ ప్యాకెజ్కు కండిషన్స్ ఉన్నాయి, ఇంతకు ముందు ఎప్పుడూ లేవని చెప్పారు. ఇంతకు ముందు కూడా ఉన్నాయి, ఎ.పి. స్పెక్లూన్ ఎమర్జన్సీ రీ-కనస్ట్రక్షన్ ప్యాకెజ్ను సెప్టెంబర్ 18, 1990వ తేదీన తీసుకొని వచ్చినపుడు కూడ కండిషన్స్ ఉన్నాయి. వాటిని ఒకసారి చూస్తే, Government of Andhra Pradesh however gave an assurance that the Operation Maintenance allocation would be increased to atleast Rs.130.00 per hectare within the project period. It is very clear. ఇది కండిషన్ కాదా అని మిమ్మల్ని అడుగుతున్నాను. కాపీ పంపిస్తాను. చదువుకోండి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

I am sending it to you.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- కండిషన్స్ కాపీ ఇవ్వమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఇచ్చామండీ. ఇది పబ్లిక్ డాక్యుమెంటరీ. ఇదేమీ రహస్యం కాదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఉద్యోగస్థులను తీసేస్తాం అని కండిషన్స్ ఉన్నాయా? ఎలక్ట్రిసిటీ బోర్డును రీ-స్ట్రక్చర్ చేస్తామని చెప్పామా?.....

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- నేను మీరంగా అభినందిస్తారని అనుకొన్నాను...

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- సార్, ఇక్కడ ఎక్కడ పేపర్స్ కాంట్రిబ్యూషన్‌తో చేస్తామని లేదు.

శ్రీ జక్కా వెంకయ్య:- అప్పటి కండిషన్స్ కూడ పెట్టండి. వారు (కాంగ్రెస్) ఏ కండిషన్స్‌కు ఒప్పుకున్నారో చెపితే మా అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, అమెరికాకు పోయి ఆపరేషన్ చేసుకొన్నప్పుడు సి.ఇ.ఆర్.వి. ప్యాకేజీ తెచ్చామని ఇంతకుముందే కాంగ్రెస్ నాయకులు చెప్పారు. ఆరోజు కండిషన్స్ లేకుండా తెచ్చారా అధ్యక్షా, సెప్టెంబర్ 18వ తేదీ, 1990, బడ్జెట్ బుక్‌లోని పేజీ నంబర్ 18 చూసినట్లయితే The Government of Andhra Pradesh however gave an assurance that the Operation Maintenance allocation would be increased to at least Rs.130.00 per hectare within the project period. Is it not a condition?

శ్రీ గాదె వెంకటరెడ్డి:- సార్, చెప్పమంటే నేను చెపుతాను..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అయిపోనీయండి. తరువాత మాట్లాడుదురు....

శ్రీ గాదె వెంకటరెడ్డి:- 1990 లో చెన్నారెడ్డిగారుండగా, వరల్డ్ బ్యాంక్ నుండి ఏయిడ్ తీసుకొనివచ్చారు, కండిషన్స్ పెట్టారని చెపుతున్నారు. కాని ఒకటి మాత్రం మనం దృష్టిలో పెట్టుకోవాలి. ప్రతి ఇష్యూలో మేము హెల్ప్ గురించి తెచ్చిన లోన్ కాని, ఎడ్యుకేషన్ లోన్ కాని, పీపుల్స్ కాంట్రిబ్యూషన్ పేరుతో డబ్బులు వసూలు చేసి వ్యవహారం చేయాలనే కండిషన్ దీంట్లో ఎక్కడా లేదు. ప్రజలపై భారం పెట్టే కండిషన్ లేదని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ప్రజల మీద భారం లేదు. ప్రజల మీద భారం మోపుతూ

1000 కోట్ల రూపాయలతో వీటి పనులు చేస్తామనీ ఎక్కడా లేదు. we never utilised it we never utilised it.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

సార్, ఒక మాట నేను ఎందుకు మనవి చేస్తున్నాను అంటే దిస్ రూల్ గాట్ ఏ కండిషన్ ఈ కండిషన్ల వల్ల ప్రజల మీద భారం లేదు. ఎవరికీ నష్టం లేదు రాష్ట్రానికి నష్టం లేదు కాని ఇప్పుడు మీరు ఒప్పుకున్న కండిషన్స్ వల్ల ప్రజలకు నష్టం ఉంది, రాష్ట్రానికి నష్టం ఉంది.

శ్రీ ఎస్. చంద్రబాబు నాయుడు:- సార్, కండిషన్స్ అక్కడా ఉన్నాయి, ఇక్కడా ఉన్నాయి. ఆపరేషన్ అండ్ మేయిన్‌టినెన్స్ భారైస్ పెంపుతాం ఎకరానికి 130 రూ.లు అనీ క్లియర్‌గా కండిషన్‌కు ఒప్పుకున్నారు. ఇక్కడ కూడ అదే ఆపరేషన్స్ అండ్ మేయిన్‌టినెన్స్‌కు ఒప్పుకున్నారు. కండిషన్స్ అక్కడా ఉన్నాయి, ఇక్కడా ఉన్నాయి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ క్రింద 100 రూ.లు అప్పు తెచ్చి ఖర్చు పెడితే, ఆ 100 రూ.లో 15, 20 శాతం ప్రజలు భరించాలని ఉందా, లేదా? దీనిని కండిషన్ అంటారా, కాదా?

Sri N. Chandrababu Naidu:- That is what I am saying. అగ్రిమెంట్‌లో క్లియర్‌గా ఉంది. వాటర్ యూజర్స్ అసోసియేషన్ వాళ్ళు ఇవ్వాలని లేదు. పేజీ నెంబర్ 7 చూసుకొంటే, Allocation for Operation Maintenance Works - Budgetary allocation for non-salary O & M declined from 1.4% of GSDP in 1990-91 to 1.2% in 1997-98. This has substantially reduced the efficiency of public assets in physical and social infrastructure. Inadequate O & M: Spending is common problem in all sub-sector but particularly acute in Irrigation and Roads. Actually O & M allocations are for short of established norms. Moreover, a large proportion of these funds is spent on Salaries. The Government plans to bifurcate O & M into Works and Salaries to raise the Works component to the required norms to enable efficiency utilisation of the public investment particularly in Irrigation and Roads. Same. కాబట్టి మేము కూడ రైతులకు పెంచుతామని ఎక్కడా చెప్పలేదు. అది ఒక్కటే, ఇది ఒక్కటే. మీరు అర్థం చేసుకోకపోతే నేనేమీ చెపుతాను? ఆ ప్రాజెక్టును ఈ ప్రాజెక్టును కనుక మీరు చూస్తే, ఇది ఎ.పి.ఎకనామిక్

రీ-స్ట్రక్చరింగ్ ప్యాకేజ్. ఇది 5320 కోట్ల రూ॥ ల ప్యాకేజ్. ఇందులో మీరు మాస్తే, నీదిపారుదల రంగానికి 30 శాతం గ్రాంట్ కింద 170 కోట్ల రూ॥లు వస్తుంది. గోస్తనీ నిర్వహణకు 135 కోట్ల రు॥లు గ్రాంటుగా వస్తున్నది. పట్టణ రోడ్లకు 65 కోట్ల రూ॥లు, గ్రామీణ రోడ్లకు 71.3 కోట్ల రూ॥లు, ప్రాథమిక విద్యకు 572.3 కోట్ల రూ॥లు బోటల్‌గా ఇది గ్రాంట్. ఆ విధంగా మీరు మాస్తే, ఐ.సి.డి.ఎస్.కు 351.2 కోట్ల రూ॥లు గ్రాంటు, ప్రాథమిక ఆరోగ్యానికి 70 కోట్ల రు॥లు, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ రీస్ట్రక్చరింగ్‌కు నబ్బై 22 కోట్ల రూ॥లు ఈ విధంగా మొత్తం 5320 కోట్ల రూపాయల లోన్‌లో 1321.7 కోట్ల రూ॥లు బోటల్‌గా గ్రాంట్ క్రింద వస్తుంటే, కనీసం అభినందించకపోగా, దీనిని తప్పుబట్టే విధంగా మాట్లాడుతుంటే దానికి ఏమి చెప్పాలో నాకు అర్థం కావడం లేదు.

7.00 రా॥

శ్రీ గాదె వెంకటరెడ్డి:– హౌసును మిస్‌లీడింగు చేస్తే ఎట్లా సార్?

శ్రీ ఎన్. నందమూరి బాబు నాయుడు:– మిస్‌లీడింగ్ కాదు. ఇది వెరీ క్లియర్‌గా. మీనర్స్ అడగండి. నేను అన్ని క్లారిఫికేషన్స్ యివ్వడానికి సిద్ధంగా ఉన్నాను. భరించలేకపోతే ఎట్లా?

(కాంగ్రెసు పక్షం వైపు నుంచి అంతరాయం)

వినే ఓపిక లేకపోతే ఎట్లా? ఓపిక పట్టండి. అధ్యక్షా, వారు డెస్పరేట్ కండిషన్లో ఉన్నారు. వాళ్లకి కేసులేదు.

శ్రీ పి. జనార్థనరెడ్డి:– అధ్యక్షా, ఇష్టం వచ్చినట్లు ఆయన మాట్లాడితే మైకు యిచ్చి, మరి మాకు మైకు యివ్వరా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– వెంకటరెడ్డి గారు అడిగింది చెబుతున్నాను. 30 శాతం గ్రాంటు ఉంది. ఈరోజు చూస్తే రూ.3,320 కోట్లలో రూ.1321.7 కోట్లు అంటే 58.8 శాతం గ్రాంటు వచ్చింది. అంటే 30 శాతం పోతే 28.8 శాతం ప్రాథమిక విద్యకు రూ.572, ఐ.సి.డి.ఎస్.కు రూ.351 బోటల్డ్ సెంట్రల్డ్ స్పాన్సర్డ్‌గా పెట్టాం. బోటల్ గ్రాంటు వచ్చింది. ఆ విధంగా 30 శాతమే కాకుండా సి.ఎస్.ఎస్. క్రింద నేనే ఒప్పించి అక్కడ వరల్డ్ బ్యాంకును, డి.ఎఫ్.ఐ.డి.ని, కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి ఈ డబ్బు అదనంగా తెచ్చామని తెలియజేసుకుంటున్నాను. ఆవిధంగా ఆలోచిస్తే దీనిలో రూ.927.6 కోట్లు మనకు రుణంగా వచ్చింది. 927.6 కోట్లు రుణంగా వస్తోందని తెలియజేసుకుంటున్నాను. మన రాష్ట్రప్రభుత్వం రూ.1070 కోట్లు పెడుతున్నాం. కేంద్ర ప్రభుత్వం నుంచి సబ్సిడీగా గాని, గ్రాంటుగాగాని వచ్చేది రూ.1327.7 కోట్లు వచ్చింది. దీనిపైన 5 శాతం రేట్ ఆఫ్ ఇంట్రస్టు. నేను అడుగుతున్నాను, ఈరోజు యిన్ని విషయాలు

చెప్పారు. ఓవరాల్‌గా మాస్టర్ ఫారెన్ ఫ్లక్చువేషన్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చూసుకొని మనకు వాళ్లు యిచ్చే డబ్బు మొత్తం 5 శాతం వడ్డీ మీద యిస్తున్నారు. 5 శాతం చొప్పున యిస్తే కూడ దానిని కాంట్రవర్సీ చేస్తున్నారు. ఇంతకన్నా తక్కువగా వస్తే మేము సిద్ధంగా ఉన్నాం.

(అంతరాయం)

నేను ఒకటే చెబుతున్నాను. ఇది రాష్ట్రం మొత్తం మీద డిబేట్ జరగాలి. వినే ఓపిక వుండి, ఐనాక అడగండి చెబుతాను. అందరికీ క్లారిఫికేషన్స్ యిస్తాను. నాకు బాధలేదు. ఇంకా థరోగా డిస్‌కషన్‌జరగాలి. మీరుర్నెట్ నేనుర్నెట్ తేలాలి. ఈవిధంగా నాకుమీరు సహాయం చేస్తున్నారు మీకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నాను. మాకు ఈ అవకాశం యివ్వక పోతే మీరు చెప్పేదే ప్రజలు నమ్మేవారు

శ్రీ డి.సి. దివాకరరెడ్డి:– అవాస్తవాలు చెబుతున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అవాస్తవాలు కాదు, డాక్యుమెంటు ఉంది.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్, వారిని కంప్లీట్ చేయనివ్వండి. తర్వాత క్లారిఫికేషను యిస్తా.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– మీరు వినకపోతే నేనెలా చెబుతాను? క్లారిఫికేషను అడగండి. ఈ రోజు సమస్యలను అడుగుతున్నాను. నీటిపారుదల మొత్తం రూ.1129.2 కోట్లు. ఈరోజు వాటర్ యూజర్స్ అసోసియేషన్ ద్వారా డబ్బు యిచ్చి, కాలువలను ఎక్స్‌టెండ చేయమని రూ.120 కోట్లు యిస్తే రూ.90 కోట్లు, వంద కోట్లు ఖర్చు చేసి బ్రహ్మాండంగా పనులు చేశారు. ఈ సంవత్సరం...

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– అబ్బా, అబ్బా....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అబ్బా కాదు. అక్కడకు పోతే ర్నెతులే అనిపిస్తారు అబ్బాఅని. ఈ సంవత్సరం రూ.300 కోట్లు అప్పుడే ప్లాను చేశాం. ఇంకా మెన్‌నర్ ఇరిగేషనుకు అడుగుతున్నాను. అది కూడా వస్తే రూ.400 కోట్లో, 500 కోట్లో ఫార్మర్స్ ఆర్గనైజేషన్స్ ద్వారా, వాటర్ యుజర్స్ అసోషియేషన్ ద్వారా ఖర్చు చేస్తే ఈ 5 నెలల్లో, రంగారెడ్డి గారడిగితే చెప్పాను, అంటే కాలువలు మార్చి 31కు కట్టమన్నాం, ఏప్రిల్, మే, జూన్, జుల్నెలలో కాలువలు రిపేర్లు చేయమన్నాం. మళ్లీ మీరు వారం రోజుల సమావేశాలలో యిక్కడకు వస్తారు. అప్పుడు 'అబ్బా, అమ్మా' అని చెబితే నేను సంతోషిస్తాను. మీరు చెప్పబోతున్నారు కూడా.

ఈరోజు ఎన్నోసంవత్సరాల నుంచి మెయిన్‌టెనెన్సుకు నోచుకోని కాలువలమ స్థితం యింత భారీ ఎత్తున అభివృద్ధి చేస్తున్నాం. ఒక ప్రక్కన అది. ఈరోజు తెలంగాణా ప్రాంతాల్నైన, ఎక్స్‌టెమిస్ట్ ఏరియాలు, ఆదిలాబాద్, కరీంనగరు, వరంగల్ బ్యాబల్ గ్రామాలలో రోడ్సు లేకపోతే ఒక్కొక్కజిల్లాకు రూ.100 కోట్లు ఖర్చు చేసి చరిత్రలో ఎప్పుడూ చేయని విధంగా రోడ్సును డెవలప్‌మెంటుకోసం పెట్టాం. జిల్లా ప్రధాన రోడ్సు గురించి ఆలోచిస్తే రూ.302 కోట్లు ఖర్చు చేశాం. గ్రామీణ రోడ్లకు రూ.415 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఇదే కాకుండా....

(శ్రీమతి కొమ్మారెడ్డి జ్యోతిదేవి నుంచి అంతరాయం)

మీ మెట్‌పల్లి కూడా ఉందమ్మా. ఇన్‌క్లూడ్ చేస్తాం. తర్వాత క్లారిఫికేషన్ అడగండి. ప్లీజ్. రోడ్ల నిర్వహణ కోసం అధ్వాన్నంగా వుంటే, రూ. 715 కోట్లు 1200 కి.మీ. రోడ్డును ఇన్‌క్లూడ్ చేయడం, అదే విధంగా 2 వేల కిలోమీటర్ల పంచాయతీరాజ్ రోడ్డును ఇన్‌క్లూడ్ చేయడం ఈ విధంగా జిల్లా ప్రధాన రోడ్సు 302, గ్రామీణ రోడ్సు 415 ఈ రెండూ కలిపితే సుమారు 1440 కోట్లతో ఖర్చు చేసే పరిస్థితి వచ్చింది. ఆర్. అండ్ బి. పంచాయతీ రోడ్సుతో కలిపి రూ. 1440 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను.

వాలాచోట్ల గ్రామీణప్రాంతాలలో స్కూలు బిల్డింగ్సు లేకుండా ఎండకు ఎండి, చెట్ల క్రింద ఉంటూవానకు తడుస్తున్నారు. అటువంటి చోట్ల స్కూలు కమిటీలకు యిచ్చి 25 వేల స్కూలు బిల్డింగ్సుకు 6 నెలల లోపున ఖర్చు చేస్తున్నాం.

7.10 రా. ఇది తప్పా అని అడుగుతున్నాను. మీకు కావాలంటే పేర్లు ఇస్తున్నాను. వెరిఫై చేసుకోవమ్మ. ఇదే కాకుండా ఎడ్యుకేషన్ వాలంటరీ స్కీమ్‌కు డబ్బులు ఇవ్వడం జరుగుతున్నది. 1 లక్ష 30 వేల మంది టీచర్లను ఇప్పటికే రిక్రూట్ చేశాము. మే నెలలో 20 వేల మందిని చేస్తున్నాము. మొత్తం 1 లక్ష 50 వేల మంది టీచర్లను చేయడం జరుగుతోంది. ఐటిడిఎస్ క్రింద భయంకరమయిన పరిస్థితి వుంది. ఐటిడిఎస్ స్కూల్సు డిపిఇపి క్రింద శ్రీకాకుళం, విశాఖపట్నం, గుంటూరు, ప్రకాశం, విజయనగరం, కడప, అనంతపూర్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, ఖమ్మం, నల్గొండ 14 జిల్లాలో ఈ స్కీము క్రింద ఇప్పటికే బిల్డింగులు ప్రారంభమయినాయి. మీరు వెరిఫై చేసుకోవమ్మ. ఇటీవల కొన్ని జిల్లాలకు వెళ్ళినప్పుడు పేదపిల్లలు సరైన ఆహారం లేక భయంకరమైన పరిస్థితి వుంటే రు.413.2 కోట్లు గ్రాంటు ఐసిడిఎఫ్‌కు 143 మండలాలలో ఈ కార్యక్రమం అదనంగా చేస్తున్నాము. 8,500 ఐసిడిఎస్ సెంటర్లకు భవనాలు కడుతున్నాము. ఈ కార్యక్రమం చూస్తే, బిల్డింగులు కాకుండా పేదపిల్లల ఆరోగ్యం కాపాడడం కోసం, చిన్నప్పుడు సరైన పౌష్టికాహారం ఇస్తే వారు ఎదుగుతారు. దాని కోసం ఇటువంటి కార్యక్రమం పెట్టాము. ప్రాథమిక ఆరోగ్యం కోసం రు.280.8 కోట్లు ఖర్చు పెట్టాము. 500 ప్రైమరీ హెల్త్

సెంటర్లు రిపేర్లు, 626 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కొత్తగా భవనాలు కట్టడం కోసం ఈ కార్యక్రమం పెట్టామని తెలియజేస్తున్నాను. ఈరోజు 40 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో 1325 ప్రైమరీ హెల్త్ సెంటర్లు వుంటే, 626 ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌ను ఒక సంవత్సరం లోపల పూర్తి చేస్తున్నామంటే ఏవిధంగా చేస్తున్నామో మీరే ఆలోచించాలి. ఈరోజు 170 కమ్యూనిటీ హాస్పిటల్స్‌ను కడుతున్నారు. నల్గొండలో కూడా కడుతున్నాము. రు.2 కోట్ల నుండి 8 కోట్ల వరకు ఈ హాస్పిటల్స్‌లో బ్రహ్మాండమయిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో కడుతున్నామనీ, ఇవన్నీ ఈ 3, 4 సంవత్సరాల కాలంలోనే చేయగలిగామని చెబుతున్నాను. ఇదే కాకుండా ప్రభుత్వరంగ సంస్థలకు రు.104.8 కోట్లు బీఆర్ఎస్ క్రింద ఖర్చు చేస్తున్నాము. ఎవరు మాట్లాడినా వరల్డ్ బ్యాంకుకు కండిషన్స్ ఒప్పుకున్నామని అంటున్నారు. ఈరోజు చాలా విషయాలు స్పష్టంగా చెబుతున్నాను. మొట్టమొదటిసారిగా రైతు సంఘాలు సాగునీటి పనులు ఇవ్వడం కోసం ప్రపంచం లోని ఇతర దేశాల నుండి ఆంధ్రప్రదేశ్‌కు నామినేషన్ పైన పనులు వచ్చాయని తెలియజేస్తున్నాను. ఇంతవరకు ఒక్కటీ ఇవ్వలేదు. మొదటిసారిగా ఇస్తున్నాము. కాంగ్రెస్‌గానీ, టిడిపి గానీ కమిటీలకు ఇచ్చి పనులు చేయిస్తున్నాము; గ్రామ విద్యా కమిటీలు ఏర్పాటు చేసి 25 వేల స్కూల్స్ ఇప్పటికే వారికి ఇచ్చి పనులు చేయిస్తున్నాము; ఇదికాకుండా వేరే పనులు వరల్డ్ బ్యాంకు వారి ప్రొసీజర్ ప్రకారం వారు 150 శాతం వరకు ఎగ్జంప్షన్ ఇచ్చారు. అప్పుడు మీరు రూల్స్ ప్రకారం వస్తే మీ డబ్బులు యాక్సెప్ట్ చేస్తాము; అవసరం అయితే మీ డబ్బులు తీసుకోవడం మానేస్తాము గానీ డబ్బులు దుర్వినియోగం చేయనని స్పష్టంగా చెప్పాను; మొన్న కె.సి. కెనాల్ క్యాన్సిల్ చేశాము; తెలుగు గంగ క్యాన్సిల్ చేశాము; ఎ.ఇ.ని.ఎఫ్. డబ్బులు క్యాన్సిల్ చేసి రెపు టెండర్లు పిలుస్తున్నాము. ఈ రోజు ఎవరు చూచినా వరల్డ్ బ్యాంక్ విషయం మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

నేను వరల్డ్ బ్యాంకు విషయమే మాట్లాడుతున్నాను. వేరే విషయానికి పోవడంలేదు. మీరు భరించలేకపోతున్నారు. వరల్డ్ బ్యాంకే చెబుతున్నాను. డీవియేట్ కావడంలేదు.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– రాష్ట్ర ముఖ్యమంత్రి వరల్డ్ బ్యాంకుకు రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారు. ఇది క్యాన్సిల్ చేస్తారా లేదా చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కంప్లీట్ కానివ్వండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– వరల్డ్ బ్యాంకు కండిషన్స్ పిత్‌డ్రా చేస్తారా లేదా అది చెప్పండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నన్ను కంప్లీట్ చేయనివ్వండి. వాళ్ళు భరించలేక పోతే ఏమి చేస్తాం.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఓపిక ఉండాలండీ, లేకపోతే ఎట్లా? కూర్చోండి.

శ్రీ డి. నాగేందర్:– ఈ రాష్ట్రంలో పుట్టబోయే ప్రతి బిడ్డ రూ. 3 వేల అప్పుతో పుడుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ముందు కంప్లీట్ చేయనివ్వండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను కంప్లీట్ చేస్తాను. తరువాత మాట్లాడండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సి.ఎం.గారిని కంప్లీట్ చేయనివ్వండి. తరువాత ఇస్తాను. సి.ఎం.గారు పూర్తి చేయాలా వద్దా? మధ్యలో మైక్ ఎట్లా ఇస్తారండీ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:–అయన నీతులు చెబుతూ ఉంటాడు. మీరు మైక్ ఇవ్వండి సార్.

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్:– మీరు మైక్ ఇస్తారా ఇవ్వరా? మైక్ ఇవ్వకపోతే ఇక్కడే కూర్చుంటాము. ఏమిటిది?

(శ్రీ డి. నాగేందర్, శ్రీ కన్నా లక్ష్మీనారాయణ పోడియంవద్ద కూర్చున్నారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సి.ఎం.గారి స్పీచ్ కంప్లీట్ అయిన తరువాత ఇస్తాను. కంప్లీట్ చేయకుండా ఎట్లాగండీ?

శ్రీ పి. అశోక గజపతిరాజు:– అధ్యక్షా, లీడర్ ఆఫ్ ది హౌస్ మాట్లాడుతుంటే ఇటువంటి అన్‌రూలీ బిహేవియర్ మంచి పద్ధతి కాదు. చెప్పడం పూర్తి అయిన తరువాత వారికి ఇస్తారు కదా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ముందు కూర్చోండి. ఇట్లా అయితే ఎడ్జర్న్ చేయవలసి వుంటుంది.

(అంతరాయం)

సి.ఎం. గారిది కంప్లీట్ కానిదే ఇవ్వను. కంప్లీట్ చేయనివ్వండి.

(పోడియం వద్దనున్న సభ్యులు తిరిగి తమ స్థానాలకు వేరుకున్నారు)

శ్రీ డి. నాగేందర్:– వారి ఇష్టం వచ్చినట్లు మాట్లాడిస్తారా సార్?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– వాళ్లకు ఓపిక లేకపోతే ఎవరు కాపాడుతారు సార్. అసెంబ్లీ అంటే పద్ధతి ప్రకారం వుంటుంది. మీద్వారా అపీల్ చేస్తున్నాను. మీరు వినండి లేకపోతే మీ ఇష్టం. మీరు వినే పరిస్థితిలో లేరు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అయిపోనివ్వండి, నేను మైక్ ఇవ్వను. వినే ఓపిక ఉండాలండీ.

(అంతరాయం)

7.20 రా. (కాంగ్రెసు సభ్యులనుండి అంతరాయం)

వరదరాజుల రెడ్డిగారూ, కంప్లీట్ చేయనివ్వండి. మీరు కూర్చుంటారా లేదా, సభను నడవనీయండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– సర్, నేను ఇక్కడ వున్న ఫ్లోర్ లీడర్స్ అందరినీ అడుగుతున్నాను ఆలోచించి చెప్పండి. ఇది కరెక్టా, కాదా? ఇది సభా మర్యాదా? శాసన సభలో తాము ఏమీ చేయలేమనే భయంతో వారు ఇట్లా చేస్తున్నారు. వారిని చెప్పనివ్వండి, నేను సమాధానం చెబుతాను. నేను పెద్దలందరినీ అడుగుతున్నాను. మీరు ఎన్నో సమావేశాలు చూసారు ఇది పద్ధతా? సభా సమయాన్ని వారు ఏరకంగా దుర్వినియోగం చేస్తున్నారో రాష్ట్ర ప్రజానీకం చూస్తోంది.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు కూర్చోండి. సి.ఎం.గారు లేచి మాట్లాడుతుంటే మీరు మధ్యలో లేచి ఎట్లా మాట్లాడతారు? మీకు ఏమైనా అనుమానం వుంటే తరువాత అడగండి, మీకు మళ్లీ అవకాశం ఇస్తాను. మీరు నా అప్పీల్ వినండి.

శ్రీ పి. అశోక గజపతిరాజు:– రిప్లయి వినకుండా మధ్యలో వచ్చి ఇలా మాట్లాడడం నేను ఎక్కడా చూడలేదు. This is not the way to behave. తమరు డైరెక్షన్ ఇవ్వండి.

(అంతరాయం)

వ్యవస్థీకరణ ప్రాజెక్టు గురించి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇప్పుడు టైమ్ 7.30 కావస్తోంది. సి.ఎం.గారు టైమ్ ఇస్తానని చెప్పారు కదా? ఆయనను కంప్లీట్ చేయనివ్వండి. ఆయనను మాట్లాడనిస్తేనే నేను మీకు మైకు ఇస్తాను.

శ్రీ డి. నాగేందర్:– సర్, వరల్డ్ బ్యాంకు పెట్టిన కండిషన్ల మీద మాత్రమే వారిని మాట్లాడమనండి. మన రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారు. మీరు నా మాట వినండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు ముందు నా అపీల్ విని కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను మళ్లీ ఒకసారి ఫ్లోర్ లీడర్స్‌ను అడుగుతున్నాను. నేను మాట్లాడింది ఇర్రెలవెంట్‌గా ఉందా? నేను వరల్డ్ బ్యాంక్ లోన్ గురించి మాట్లాడుతున్నాను. అప్పులు ఎందుకు తెచ్చాను, ఏ విధంగా తెచ్చాను, వరల్డ్ బ్యాంక్ కండిషన్స్‌కు ఈల్డ్ కావడం లేదు, ఇవన్నీ వున్నాయని చెబుతున్నానే తప్ప నేను వేరే సబ్జెక్ట్‌కు వెళ్లడం లేదు. దయచేసి కోపరేట్ చేయాలి.

(తిరిగి అంతరాయం)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– సర్, వారు ఏదో చెబుతానంటున్నాడు కాబట్టి వారికి ఒకసారి ఇవ్వవచ్చుకదా?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వారు కూర్చుంటే కదా ఇవ్వడానికి, వారు కూర్చోరు, మాట్లాడనివ్వరు.

శ్రీ పి. అశోక గజపతిరాజు:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు లీడర్ అఫ్ ది హౌజ్ కదా? ఆయన తన కాళ్లపై నిలబడి మాట్లాడుతున్నప్పుడు మధ్యలో దూరి తమరిని దౌర్జన్యంతో ఈ విధంగా అవకాశం అడగడం – రాంగ్ మెసేజెస్ పోతాయి This is wrong. పార్లమెంటరీ ప్రజాస్వామ్య పద్ధతిలో వస్తే ఒకరకంగా వుంటుంది. కాని ఇలాగ ఎవరైనా దౌర్జన్యం చేస్తే వారిదే పై చెయ్యి అంటే ఇది మంచి పద్ధతి కాదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– సర్, నేను నిలబడి వున్నాను. తమరు అనుమతించారు మాట్లాడడానికి. మీరు దయచేసి....

(అధికారపక్ష సభ్యులనుంచి తీవ్ర అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:– మీకు సంస్కారం వుండాలి. సి ఎం.గారు లేచి మాట్లాడుతున్నారు. ఈ 15 సంవత్సరాలలో ఇటువంటి సంస్కారం ఎక్కడా చూడలేదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– మాకు సంస్కారం బాగా తెలుసు. మీ దగ్గర నేర్చుకోవలసిన అవసరం లేదు. సర్, శాసనసభ పక్షనాయకుడైన ముఖ్యమంత్రి అంటే మాకు గౌరవం ఉంది. ఒకానొక సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారు లేచి ఏమన్నారు? మా

లీడర్‌గారు మాట్లాడుతుంటే, పెళ్లి తద్దినం అని మాట్లాడారు. వరల్డ్ బ్యాంకు అగ్రిమెంటు, కండిషన్స్ గురించి మాట్లాడుకుందామని అనుకున్నాము. మీకు, వరల్డ్ బ్యాంక్‌కు మధ్యన జరిగిన ఒప్పందాలు కాని, సంతకాలు కాని, లేకపోతే కరస్పాండెన్స్ కాని శాసన సభ ముందర పెట్టాలని అనుకున్నాము, చర్చించాలని అనుకున్నాము. మేము మాట్లాడాము, ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతున్నారు. మీరు చూస్తున్నారు. ఒక సందర్భంలో మా లీడర్ మాట్లాడినపుడు దానికి సంబంధించిన ప్యాకెజ్‌ల గురించి మాట్లాడుతూ పెళ్లి, తద్దినం అన్నారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతుంటే మేము శ్రద్ధగా ఆలకిస్తున్నాము. గంటన్నర అయింది ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారు, అనేక విషయాలు చెబుతున్నారు. దీనికి సంబంధం లేని విషయాలన్నీ చెప్పినా కూడా ఓపికతో వింటున్నాం. ఇది పద్ధతి కాదు. ఎప్పుడైనా ముఖ్యమంత్రిగారు శాసనసభలో ఏదైనా ప్రకటన చేస్తే, దానిని రాజకీయ వేదికగా వాడుకుంటున్నారు. ఇది మంచిపద్ధతి కాదని తమద్వారా తెలియచేసుకుంటున్నాను.

శ్రీ ఎన్. నందిబాబునాయుడు:– సర్, గౌరవ కోదండరెడ్డిగారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. నేను లాస్ట్ మాట్లాడుతుంటే మీరు గొడవ చేసింది ఏ ఇస్యూ మీద? వరల్డ్ బ్యాంకు లోన్స్ ఇచ్చిన దాంట్లో, టెండర్లు ఎట్లా పిలిచాము, ఆ టెండర్లలో ఎక్సెస్ వుండే రిఫార్ట్స్ ఎట్లా తెచ్చాము, ఒకవేళ వారు ఇవ్వకపోతే మీ డబ్బులు అక్కరలేదు, ఒక్కపైసా కూడా దుర్వినియోగం కాదుము అనీ వారికి చెప్పానని చెప్పాను. ఇది ఇర్రెలవెంటా? Is it irrelevant? విజ్ఞులు కోదండరెడ్డిగారు చెబితే నేను మాట్లాడను. నేను చెప్పింది ఇర్రెలవెంటా అనే మాట ఒకటే నాకు కావాలి. ఇది ఒకటే చెప్పాను. మీరు కావాలంటే హౌజ్‌ను ఎడ్జర్న్ చేసి రికార్డులను పరిశీలించవచ్చు. నేను తప్పుగా మాట్లాడానని మీరు చెబితే నేను అపాలజీ చెబుతాను. నేను వాస్తవాలు మాట్లాడుతుంటే వారు విని భరించలేకపోతే నేను ఏమి చెయ్యాలి? ఈ రోజు చాలామంది ఎం.ఎల్.ఎ.లు ఇక్కడ వున్నారు, అనుభవజ్ఞులు వున్నారు.

మామూలుగా వరల్డ్ బ్యాంక్ లోన్ అంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఫైనల్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి 70/30 క్రింద పంపిస్తారు. మొట్టమొదటిసారిగా సబ్ నేషన్ లెవెల్‌లో, అంటే ఒక స్టేట్ లెవెల్‌లో నెగోషియేట్ చేసి ప్రత్యేకంగా ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం అనేది, ఆ ఘనత ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే దక్కిందని మనవిచేసుకుంటున్నాను.

(చప్పట్లు)

దీనికి మనమందరమూ గర్వపడాలి. మీరు కావాలంటే వరల్డ్ బ్యాంక్ డాక్యుమెంట్లు వున్నాయి. వరల్డ్ బ్యాంకులో మొత్తం అన్నీ వున్నాయి. మొట్టమొదటిసారిగా సబ్ నేషన్ లెవెల్‌లో పోతున్నామంటే కేంద్రాలే కాదు, ధేశాలే కాదు, కొన్ని కొన్ని రాష్ట్రాలు బాగా పని చేస్తున్నాయి కాబట్టి ఆ విధంగా ఇంటరెస్ట్ వుండి ఈ స్టేట్‌కు వచ్చామనీ, వరల్డ్ బ్యాంక్ వారు స్పష్టంగా చెప్పారు. ఈ రోజుకు చాలా డబ్బులు చాలా డిపార్ట్‌మెంట్లలో ఖర్చు పెట్టాము. నేను ఆ డిటెయిల్స్‌లోకి పోవడం లేదు. వరల్డ్ బ్యాంకు ద్వారా కాని, మిగిలిన ప్యాకెజ్‌ల ద్వారా కాని చాలా డబ్బులు మొబిలైజ్ చేసాము. ఎ.పి. రిఫరల్ హెల్త్ ఫస్ట్ ప్యాకెజ్ క్రింద రూ. 608.00 కోట్లు, ఎ.పి.ఇ.ఆర్.పి. క్రింద రూ. 3,320.00 కోట్లు, ఎ.పి. హజార్డ్ మిటిగేషన్ ప్యాకెజ్ కోసం రూ. 800.00 కోట్లు, ఎ.పి. స్టేట్

వేవేస్ ప్రాజక్ట్ క్రింద రూ.1845.00 కోట్లు, ఇరిగేషన్ ప్రాజక్టుల క్రింద రూ.1890.00 కోట్లు, అగ్రికల్చర్ హ్యూమన్ రిసోర్సెస్ క్రింద రు.83.00 కోట్లు, నెషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ క్రింద రు.36.65 కోట్లు, ఇండస్ట్రియల్ పొల్యూషన్ ప్రాజక్ట్ క్రింద రు.19.00 కోట్లు, ఎ.పి.పవర్ సెక్టార్ ప్రాజక్ట్ క్రింద రు.4,000 కోట్లు, ఎనర్జీ ఎఫిషియన్సీ కోసం రు.57.00 కోట్లు, కె.సి.కెనాల్ మోడర్నైజేషన్‌కు ఓ.ఇ.సి.ఎఫ్ క్రింద రు.1,033 కోట్లు, కొత్తగూడెం పవర్ కోసం రు.150.00 కోట్లు, సింహాద్రి ట్రాన్స్‌మిషన్ కోసం రు.814.00 కోట్లు ఏర్పాటు చేయడం జరిగింది.

7.30 రా.

ఎ.పి.వెల్ ప్రాజక్టుకి 73 కోట్ల రూపాయలు, హైదరాబాద్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కోసం 16.43 కోట్ల రూపాయలు వరల్డ్ బ్యాంకుగానీ, ఓ.ఇ.సి.ఎఫ్ నుండి 14,745 కోట్ల రూపాయలు ఆన్ గోయింగ్ ప్రాజక్టులు ఉన్నాయి. ఇంతకు ముందు సభ్యులు శ్రీ నాగేశ్వరరావు గారు, గాజేశ్వరరావు గారు మాట్లాడుతూ తమ తమ నియోజక వర్గాల్లో 70 నుండి వంద కోట్ల రూపాయలు ఇప్పటికే ఖర్చుచేయడం జరిగిందని అన్నారు. ఈ డబ్బంతటినీ ఖర్చు చేస్తే రాష్ట్రంలో ఉన్న పేదల అవసరాలన్నింటినీ దూరం చేయగల్గుతాము. పేదలకు విముక్తి కలుగుతుంది. అన్ని ప్రాజక్టులు పేద వారి కోసమే వస్తాయని, కోటీశ్వరుల కోసం కాదని తెలియజేస్తున్నాను. మంచి పనులు చేస్తుంటే డబ్బులు వస్తాయి. ఈ ప్రాజక్టులే కాకుండా మనం బాగా పనిచేస్తున్నామని డి.ఎఫ్.ఐ.డి వారు నాలుగు వందల కోట్ల రూపాయలు ఈ నెలలోనే ఇవ్వడానికి యూ.కె.లో అగ్రిమెంట్ నిమిత్తం సిద్ధంగా ఉన్నారు. వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంట్ కోసం, వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కోసం వంద శాతం, నాలుగు వందల కోట్ల రూపాయలు గ్రాంటుగా ఇస్తున్నారు. తీసుకోవద్దంటారు చెప్పండి. మంచిప్రోగ్రామ్స్ చేస్తున్నాము కాబట్టి చాలా ఏజన్సీలు డబ్బులు ఇచ్చే పరిస్థితికి వచ్చాయి. ఓ.ఇ.సి.ఎఫ్. జపాన్ సహాయంతో ప్లడ్ పోర్ట్ కెనాల్ నిమిత్తం నెగోషియేట్ చేస్తున్నాము. ఆంధ్రప్రదేశ్‌లో ప్రోగ్రామ్స్ బాగా జరుగుతున్నాయని మేము ముందుకు వస్తాం మేం ముందుకు వస్తామని చెప్పి వేల్తే మరో 15 వందల కోట్ల రూపాయలు ఇవ్వడానికి నెగోషియేషన్స్ జరుగుతున్నాయి. తీసుకోవాలా? వద్దా? చెప్పండి. కె.ఎఫ్.డబ్ల్యు సంస్థ ఉంది. కె.టి.పి.ఎస్. విజయవాడకి 2500 కోట్ల రూపాయలు జర్మనీ వారు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. చాలా మంది సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేస్తోందనీ, రాష్ట్రం అప్పుల మయమైపోతోందని అన్నారు. మనం చేసిన అప్పులో ప్రతి పైసా ప్రజల అభివృద్ధి కోసం, వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరడం కోసం ఖర్చు చేస్తున్నాము. చేస్తామని చెపుతున్నాను. నేను మూడు, నాలుగు రాష్ట్రాలతో కంపేర్ చేస్తాను. కావాలంటే ఈ సమాచారాన్ని సభ్యులకు పంపిస్తాను. 1995-96 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ అప్పు 13,565 కోట్ల రూపాయలు ఉంది. ఇప్పుడు యూడ్ అయ్యే అవకాశం ఉంది. 1998-99కి 20 వేల 430 కోట్లకి పెరిగింది. ఓన్ రిసోర్సెస్ చూస్తే 1995-96 కి 5 వేల 725 కోట్లు ఉంది. 19 వేల 226 కోట్లకి పెంచుకొన్నాము. దీని కంపారిజన్‌లో విషయమ్మె వెళితే ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న ఒరిస్సాలో 1995-96వ సంవత్సరానికి 7079 కోట్ల రూపాయల అప్పులు ఉన్నాయి. 1998-99 వ సంవత్సరానికి 11 వేల 137 కోట్లకి వచ్చారు. ఓన్ రిసోర్సెస్ చూస్తే 1,755 కోట్లు. అదే మాదిరిగా 1998-99వ సంవత్సరానికి 2,606 కోట్లు అంటే 1600 నుండి వెయ్యి కోట్లు పెంచుకొంటూ వెళితే

మనం డబుల్ చేశాము. వెస్ట్ బెంగాల్‌లో అదే అప్పు 1998-99 వ సంవత్సరానికి 25 వేల 757 కోట్ల రూపాయలకు పెరిగింది. ఓన్ రిసోర్సెస్ చూస్తే 4,460 కోట్ల రూపాయలు. 1995-96 వ సంవత్సరానికి ఉంది. 6,153 కోట్ల రూపాయలకు పెరిగింది. అంటే మనం 10 వేల కోట్లకు పెంచాము. వారు 6 వేల కోట్లకు పెంచారు. ఇంట్రిస్ట్ మీరు చూస్తే 1995-96వ సంవత్సరానికి 15,025 కోట్ల రూపాయలు మనకి ఉంటే ఇంట్రిస్ట్ పేమెంట్ వచ్చి 2,727 కోట్ల రరూపాయలకి పెరిగింది. దయచేసి మీరు అర్థం చేసుకోవాలి. మీరు ఒక ప్రచారం చేస్తున్నారు. అప్పులు ఎక్కువగా తెచ్చి రాష్ట్రాన్ని దివాళా తీస్తున్నారని ప్రచారం చేస్తున్నారు. ఈ ఫిగర్స్ అన్ని నేను తయారు చేసినవి కావు. ఇవి రిజర్వ్ బ్యాంకు వారి ఫిగర్స్ అని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

నన్నుమాట్లాడనీయండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- పేదలకు వ్యతిరేకమైన విధానాలు వేపడుతున్నారు. వాటర్, కరెంటు ఛార్జీలు పెంచారు. పబ్లిక్ అండర్‌టేకింగ్స్‌ని మూసేశారు.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- నన్ను మాట్లాడనివ్వండి వార్ని తరువాత మాట్లాడమనండి. నేను అన్నిటికీ సమాధానం చెపుతాను. నేను చాలా ట్రాన్స్‌పరెంట్‌గా ఉన్నాను.

(అంతరాయం)

ఈ దేశంలో అన్ని రాష్ట్రాలు అప్పులు తెస్తున్నాయి. రాష్ట్ర ప్రయోజనాలను ఈ ప్రభుత్వం కాపాడుతోంది. పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని అప్పులు తీసుకువచ్చి చేస్తున్నాము. దీనిపైన చెప్పనియండి. చర్చించాల్సిన అవసరం ఉంది. నన్ను చెప్పనియండి.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- కండిషన్స్ చెప్పమనండి. కథలు వద్దు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- వారంత బాధపడితే ఎట్లా? అన్నీ దేశంలో భాగాలే; రాష్ట్ర ప్రయోజనాల గురించే చెపుతాను. కంపేర్ చేసుకోండి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వారిని చెప్పనీయండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పమనండి. ఇప్పటికే రెండు గంటల సేపు ఆయన మాట్లాడారు.

శ్రీ ఎన్. వంద్యబాబునాయుడు:– అన్ని విషయాలు చెపుతాను. మీరు వినండి.

(అంతరాయం)

శ్రీ కె.సి. దివాకరరెడ్డి:– ఏమిటండీ. వరల్డ్ బ్యాంకు కండీషన్స్‌పై చెప్పండి. సోది వద్దు.

(అంతరాయం)

శ్రీ పి. అశోకగజపతి రాజు:– అధ్యక్షా, వారికి ఇది మంచి పద్ధతి కాదు. ముఖ్యమంత్రిగారు సమాధానం ఇచ్చినప్పుడు మధ్యలో రావడం, అడ్డుపడడం మంచి పద్ధతి కాదు. ఏదైనా వారు అడగదలచుకొంటే ముఖ్యమంత్రి గారి సమాధానం అయిన తరువాత మీరు అవకాశం ఇవ్వండి. వారేదడిగినా ప్రభుత్వానికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంటుంది. ఇలా ప్రతిదానికి అడ్డం తగిలితే ఇది ప్రజాస్వామ్యం అనిపించుకోదు.

(అంతరాయం)

వారు వాకౌట్ చేయాలని అనుకొంటే సమాధానం అయిపోయిన తరువాత చేయమనండి.

(అంతరాయం)

(శ్రీ డి. నాగేందర్, శ్రీమతి కొమ్మారెడ్డి జ్యోతిదేవి, శ్రీ ముద్దు కృష్ణమ నాయుడు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ, శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి పోడియం వద్దకు వెళ్లి కూర్చొన్నారు.)

అధ్యక్షా, వారు వ్యాసినట్లు ముఖ్యమంత్రిగారు, నేను సమాధానం చెప్పలేము. నేను చెప్పినట్లు వారు చెప్పలేరు. Everybody has his own opinion. They are entitled to have their own opinion.

7.40 ప్రా. | ఇది ఏమిటండీ? ముఖ్యమంత్రిగారిని కంప్లీట్ చేయనీయండి. ఏమిటి ఇది అంతా? వారు ఉదయం నుంచి అల్లరి చేసిన దానిలో సగం టైము కూడా ముఖ్యమంత్రి గారు తీసుకోలేదు.

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్:– ప్రపంచ బ్యాంకు కండిషన్స్‌ను విత్‌డ్రా చేసుకోవాలి. రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టే ముఖ్యమంత్రి డౌన్ డౌన్.

శ్రీ పి. జనార్థనరెడ్డి:– వారు రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారు.

(అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు:– నాది ఒక సజెషనండీ. సార్, గౌరవ శాసన సభ్యులను, కాంగ్రెసు శాసన సభ్యులను తమ స్థానాలలోకి రమ్మని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారికి రిప్లయ్ చెప్పుకునే అధికారం వుంది. ప్రొద్దున రెండున్నర గంటల పాటు అడిగితేగానీ మైకులు యివ్వలేదు. అల్టిమేట్‌గా సి.ఎం. స్పందించి చెప్పడంతో మైకులు యిచ్చారు. చర్చ రెండు గంటలపాటు సాగింది. అందుకు ఫలితంగా, అల్టిమేట్‌గా రిజల్ట్ను కావాలి. ప్రజలకు వారు వేటిని ఆమోదించారు, వేటిని ఆమోదించలేదన్న విషయాలు తెలియాలి. అందువల్ల మేము స్పష్టంగా అడిగాము. వారిని రిప్లయ్ చెప్పనీయండి. వారు డెవలప్మెంట్సుకు. డబ్బు తెచ్చి చేస్తున్నారు. ఎలా చెప్పినా మాకు అభ్యంతరం లేదు. There must be limit, Sir. గౌరవ సభ్యులు (కాంగ్రెసు) తమ స్థానాలలోకి రావాలి. సి.ఎం.గారు మా ఓపికను పరీక్షించకుండా, వారు ఏమి చెప్పదలచుకున్నారో దానిని, ప్రజలకు యివ్వదలచిన మెసేజ్‌ను తెలియజేయాలి. వారు చెప్పదలచుకున్నది వారు చెప్పాలి. మేము చెప్పదలచుకున్నది మేము చెపుతాము. ముఖ్యమంత్రి గారు ఇదంతా కాకుండా వరల్డ్ బ్యాంకు నిధులకు సంబంధించిన కండిషన్స్‌ను వారు వేటిని యాక్సెప్ట్ చేశారు? ఏమి చేయడం లేదు అన్న అంశాలను చెప్పాలి. ఈ విషయం 1996 నుంచీ మొదలైంది. 1996లో సి.ఎం. గారి లేఖ ప్రకారం ఏవో జరిగాయి. ఇప్పుడు వాటిని చెప్పడం లేదు. చేసిన డెవలప్‌మెంట్స్‌ను గూర్చి యాక్సెప్ట్ చేయవమ్మ. ఆంధ్రదేశ ప్రజలకు మీ అభిప్రాయం, వారి అభిప్రాయం, మాఅభిప్రాయం, అందరి అభిప్రాయాలూ అర్థం అవుతున్నాయి. అయితే వారు అభిప్రాయాన్ని ప్రాపరిగా చెప్పాలని కోరుతున్నాను. అల్టిమేట్‌గా డెమోక్రసీకి దోహద పడేదిగా చెప్పాలి. కనుక మా ఓపికను పరీక్షించకుండా త్వరగా ముఖ్యమంత్రిగారు ముగించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:– అధ్యక్షా, దయచేసి వినండి. ఇప్పుడు తమరిని అడిగేదేమంటే యింకా గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంత సేపు చెప్పి ఆపుతారు. బడ్జెటు వివరాలు చెపుతున్నారు. అవన్నీ అవసరం లేదు. వారు ఎంతసేపు చెప్పి ఆపుతారో మాకు తెలియదు. బడ్జెటు గురించి చెపుతున్నారు. ఇంకా ఇతర రాష్ట్రాల అప్పుల లెక్క తెస్తున్నారు. అవన్నీ ఎందుకండీ. కనుక వారు అభివృద్ధికి సంబంధించి చెపుతారా? ఎప్పటికి ముగిస్తారు? మేము ఎప్పుడు అడగాలి? అసలు ప్రపంచబ్యాంకు కండిషన్స్ వేటికి మీరు ఒప్పుకున్నారు? వేటికి లేదన్నది మీరు చెప్పాలి. అవన్నీ వదిలేసి ఏదో చెపితే ఎలాగండీ? మీరు ఏమిచేసిననా ఎలక్ట్రిసిటీ బోర్డును 4 వేల 900 కోట్ల రూపాయలకు దానం తెచ్చి, 47 వేల కోట్లకు అమ్ముతున్నారని తెలుస్తున్నది. అసలు చెప్పవలసింది

వదిలేసి, 5 శాతం షడ్డీకి తెచ్చాము అంటున్నారు. ఇల్లే రాసిచ్చిన తరువాత 5 శాతం వడ్డీ ఏమిటండీ? కొంపే అమ్మిన తరువాత ఇంక వడ్డీ ఎందుకు? ఎలక్ట్రిసిటీ బోర్డును అమ్మేశారు ఆర్.టి.సి., సింగరేణి పోయేవే.

(అంతరాయం)

శ్రీ వి. అశోక గజపతి రాజు:– అధ్యక్షా, ఇందులో చాలా క్లియర్‌గా వుంది. మూడు విషయాలలో డాక్యుమెంట్స్ వున్నాయి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, స్టేట్ గవర్నమెంట్ ఒప్పుకుంది. ఇందులో ఇది చాలా క్లియర్‌గా వుంది. మీగతా వారు చెప్పేవన్నీ అభూత కల్పనలే.

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్:– అత్త సోమ్ము అల్లుడు దానం చెసినట్లు చేస్తున్నారు.

శ్రీమతి ఎస్. లక్ష్మీ పార్వతి:– స్వార్థానికి వాడుకోకుండా దానం చేస్తే మంచిదే. అధ్యక్షా, ఉదయం 9 గంటల నుంచి ఇంతవరకూ మంచినీళ్ళు కూడా తాగలేదు. పోనే శనివారం అనుకోండి. నేను, ఇతర పార్టీల సభ్యులు అంతా పట్టపగలు బాంకు కండిషన్స్‌ను సంబంధించి ఒప్పందం మీద అడిగాము. వేలాది కోట్ల రూపాయలు అప్పు తీసుకు వచ్చి, అప్పుచేసి పప్పు కూడు చేస్తున్నారు దానితో బాగానే చేస్తున్నారు అయితే భవిష్యత్తులో యిది ఎలా రూపొందుతుందీ? అందరికీ ఈ విషయమ్మీ ఒక అనుమానం వుండి, భయం వుండి. కనుక దానిని క్లియర్‌గా చెప్పాలని అడుగుతున్నాను. మేమడిగిన దానికి సమాధానం రాలేదు. వారు చెప్తున్న ఆర్థిక అభివృద్ధి గూర్చి చెప్తున్నారు. ప్రపంచబ్యాంకు మీద పూర్తిగా ఆధారపడితే ఏవిధంగా ఆర్థిక పురోభివృద్ధిని సాధిస్తామని అడిగితే, లాస్ట్ ఇయర్ కన్నా ఈ సంవత్సరం 10 శాతం ఆర్థిక అభివృద్ధినే సాధించామని సమాధానం చెప్పారు. మా ఓపికను పరీక్షించకుండా మీరు ఏర్పాటు చేసుకున్న కండిషన్స్ గూర్చి చెప్పండి.

7.50 రా. శ్రీ టి. దేవేందర్‌గౌడ్.– అధ్యక్షా, ఉదయం నుంచి చాలా సేపు డాక్యుమెంట్స్ కావాలని అన్నారు. ముఖ్యమంత్రిగారు రాగానే డాక్యుమెంట్స్ పేపర్స్ ఇచ్చారు. కండిషనాలటీస్ పెట్టాలని వాళ్ళు అడుగుతున్నారు. ఈ పుస్తకాల్లో ఉన్న విషయాలు తప్ప అడిషనల్‌గా కండిషనాలటీస్ ఏది లేదనే విషయాన్ని చాలా స్పష్టంగా చెప్పడం జరుగుతావున్నది. బోగస్ కార్డ్స్ రెడ్యూస్ చేసుకోమని, ఆర్థిక పరిస్థితి రెడ్యూస్ చేసుకోమన్నీ, ఆ వచ్చిన డబ్బులు అదనంగా ప్రపంచ బ్యాంకుకు కట్టమని వారు చెప్పలేదు. ఈ సమాచారం వాళ్ళ దగ్గర వుంటే చెప్పమనండి. మీ ఎకానమీనీ బాగు చేసుకోండి, మీరాష్ట్రాన్ని బాగుచేసుకోండి. అన్న విషయాలు చెప్పారు తప్ప అడిషనల్‌గా ఇంకా కండిషనాలటీస్ ఏమీ లేవు. పేపరు రూపంలో మీ దగ్గర పెట్టిన తరువాత ఇంకా ఇంతకు మించి ఏమి ఉన్నది మీరు ఒకసారి వాళ్ళనే అడగండి సర్; మొత్తం క్లారిఫికేషన్ ఇక్కడ

జరుగుతావున్నది. ఈ రోజు చర్చకు పెట్టినారు. ప్రపంచ బ్యాంకు నుంచి డబ్బు ఏవిధంగా తీసుకొనివచ్చాము, ఏవిధంగా ఖర్చు పెట్టాము, ఏసెక్టార్లో ఖర్చు పెడుతున్నాము, వాళ్లు అనేక విషయాలు రెఫర్ చేసిన తరువాత ఒక రెస్పాన్సిబుల్ గవర్నమెంటుగా జవాబు చెప్పకుండా పోతే అప్పుడు అనుకోవాలి, మొత్తం పేపర్సు చదువుకొని చెప్పండి. ఇందులో ఉన్నదానికి కంటే అపసంగా ఒక్కవర్డు మీ దగ్గర ఉన్నట్లయితే దానిమీద మీరు పొడిగించడానికి మాకు అభ్యంతరం లేదు. ఇ అనెస్సరీగా పొల్టికల్, చేయాలని కనుక ఇది మొత్తం క్లారిఫికేషన్ చేస్తావుంటే ఏమాత్రం అర్థం కాని పరిస్థితి వచ్చి డెస్పరేట్ మూడ్‌లో ఉన్నది అపుచేసి ఎక్కడ ఉన్నదో దీనిని రాజకీయం చేసి ఎక్కడికి పెళతామో దేరీజ్ నో ఇన్సర్ మీరు ఆలోచించండి అని మీకు తెలియచేస్తున్నాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, విపిత్రం, విత్రం కూడా పువ్వాడ నాగేశ్వరరావు అపీలు చేస్తూ నాగేంద్రగారు నడుముకొంటూ వెళితే పోడియం మీద కూర్చోన్నారు. వాళ్ల ఫ్లోర్ లీడరు అందరిని పంపిస్తే ఇది న్యాయమా అని మనందరికి అనిపిస్తువుంది. హౌస్‌ను ఆర్డర్లో పెట్టకుండా ముఖ్యమంత్రిగారు మాట్లాడాలి అంటే న్యాయమా? ప్రజాస్వామిక వ్యతిరేక శక్తులు పోడియం ఎక్కివోయారు. తమరి గౌరవాన్ని మేము అందరం కాపాడాలి. వాళ్లని వాళ్ల సీట్లలో కూర్చొమని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, నాకు అర్థం కాని ఇస్యూ ఏమీటంటే . . .

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఇంకా అర్థం కాలేదా గంటన్నర అయితే .

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, మీరు కూడా కామెంటు చేస్తే ఎట్లా? ఇంతవరకు ఒక సెంటెన్సు మాట్లాడ లేదు. ఒక మాట మనవి చేస్తున్నాను.

Sri Ch. Rajeswara Rao:- Sir, point of order.

Sri Gade Venkat Reddy:- Speaker Sir, the House is not in order.

Sri P. Ashok Gajapathi Raju:- House is not in order. Agreed. Who is responsible? You are responsible. What is this?

Sri Ch. Rajeswara Rao:- Sir, I am on a point of order.

శ్రీ గాదె వెంకటరెడ్డి:-అధ్యక్షా, అపీల్ చేస్తాము, వాళ్లని కన్వీనుచేయాలి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- అధ్యక్షా, ఈ రోజు యావత్ దేశంలో చర్చనీయాంశంగా వచ్చినటువంటి ప్రపంచ బ్యాంకు సమస్యపైన దాని రుణాలపైన చర్చిస్తున్నాము. ఈ చర్చకు ప్రతిపక్షాల తరుఫున చాలా ఒత్తిడి చేయడం జరిగింది. అధికార పక్షం జోక్యం చేసుకుని సమాచారం అంతా కూడా అందించడం జరిగింది. ఇంకా ఏమైనా సమాచారం తక్కువ వుంటే మేము అడుగుతున్నాము. చర్చ చాలా జరుగుతావున్నది. ఇప్పుడు సమాప్తికి వచ్చినపుడు ముఖ్యమంత్రిగారు తమ సమాధానం తమ పద్ధతుల్లో ఇస్తున్నారు. గౌరవ సభ్యులు పువ్వాడ నాగేశ్వరరావుగారు, మిత్రులు కూడా అపీలు చేశారు. వారి స్థలాల్లో వాళ్లను కూర్చోమందాము. క్లారిఫికేషన్ అడుగుదాము. క్లారిఫికేషన్ స్పష్టం లేకపోతే అవసరమైతే ప్రొటెస్టు కూడా చేస్తాము. అది సహజమైన పద్ధతి. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు కండిషనాలిటీస్ వివరించాలి, చెప్పాలి అని అన్నారు. ముఖ్యమంత్రిగారి మనస్సులో ఉన్నదో, లేదో, ఏమి చెబుతున్నారో మాకు తెలియదు. సోదర శాసనసభ్యులు వచ్చి ఇక్కడ కూర్చొనకుండా నిబంధనలకు విరుద్ధంగా మా సమయాన్ని సభా సమయాన్ని వాడుకోవడం, ఒక విధంగా నష్టపోతున్నాము. నేను అపీలు చేస్తున్నాను. ఎవర్నైనా రూల్స్ పాటించకపోయినపుడు రూల్స్ బాగా పాటించడం లేదని మనం అడ్డుకోవచ్చు. మన అభిప్రాయాలు గట్టిగా చెప్పే అవకాశం మనకు వున్నది. ఈ సభా సమయాన్ని దృష్టిలో పెట్టుకుని సమస్యకు న్యాయం చేయాలని సోదర సభ్యులను కోరుతున్నాను. మీ సీట్లలోకి మీరు రండి. ముఖ్యమంత్రిగారిని చెప్పనీయండి. క్లారిఫికేషన్స్ తీసుకొందాము. వీళ్లు కండిషనాలిటీస్ మార్చలేరు. వాళ్ల విధాలను వాళ్లు మార్చలేరు. ప్రజాస్వామ్యంలో ప్రజలు అర్థం చేసుకొంటారు. ప్రజలకు సమాధానం చెబుతారు. ఈ పద్ధతిలో ఏమాత్రం న్యాయం కనిపించడం లేదు. ఈ శాసన సభలో మా హక్కులు ఉన్నాయి. మా హక్కులకు భంగం మేము ఊరుకోము.

శ్రీ పి. అశోక గజపతి రాజు:- అధ్యక్షా, ప్రజాస్వామ్యానికి అన్యాయం జరుగుతుందనే ఉద్దేశ్యంతో తమరికి సబ్‌మిట్ చేస్తున్నాను.

(అంతరాయం)

ఒకపార్టీ వాళ్లు సభను ప్లాజాక్ చేసి, తమరిని ప్లాజాక్ చేసి అగౌరవంగా తమరి పోడియం ఎక్కిపోయి హాస్యాస్పదంగా, ప్రజాస్వామ్యానికి సిగ్గు వచ్చే విధంగా మేము అపీలు చేస్తామంటూ, తమరిని కాపాడే బాధ్యత మనందరిది, వారు అక్కడ తమ పోడియం నుంచి దిగివోయి, తమరి తల నుంచి దిగివోయి కుర్చిలో కూర్చోమని అడిగితే అది ప్రజాస్వామిక పద్ధతి. తమరు విశాల హృదయంతో అవకాశం ఇచ్చినా ప్రజాస్వామ్యానికి సిగ్గు వచ్చే విధంగా తమరి గౌరవాన్ని కాపాడలేని వ్యక్తులుగా మాకు బాధాకరంగా వుంది. అందుకోసం మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. మేముకూడా అపీలు చేస్తున్నాము. వాళ్లు పోతే తరువాత మీరు ఆ పార్టీకి అవకాశం ఇస్తే న్యాయం జరుగుతుంది. తమరి గౌరవం కాపాడే బాధ్యత వుందని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, నాకు ఏమీ అర్థం అవుతుంది అంటే అశోక గజపతి రాజుగారు లేచి మాట్లాడుతూవుంటే, స్పీకర్‌గారు చెప్పినా మాకు మైకు వచ్చే పరిస్థితి లేదు. న్యాయంగా ఇపుడు ఒక మాట మనవిచేస్తున్నాను. శుభ్రంగా వర్షం జరుగుతున్నది, వర్షం జరుగుతున్నప్పుడు...

(అంతరాయం)

8.00 ర. మంత్రులుగా ఉండి కూడా మర్యాదలేకుండా చేస్తే ఎట్లా? ముఖ్యమంత్రిగారు మాట్లాడుతుంటే స్మాలెంట్‌గా, పిన్‌డ్రాప్ సైలెంట్‌గా విన్నాము. ఎప్పుడైతే అపుటాఫ్ సబ్జెక్టు పోయి, ఈ రాష్ట్రంలో లెచ్చైన అప్పు సంగతి పోయి ఇతర రాష్ట్రాలతో పోలుస్తూ.....

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీద్వారా వెంకటరెడ్డిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు ఒక్క నిమిషం వినండి. నేను అపుటాఫ్ సబ్జెక్టు పోయానని మీరు భావిస్తే హౌస్‌ను కాసేపు ఎడ్జర్న్‌చేసి ఏ విధంగా నేను అపుటాఫ్ సబ్జెక్టులోకి పోయానో చెబితే ఒప్పుకుంటాను. వరల్డ్ బ్యాంక్ కండిషనాలిటీస్ విషయం చెప్పేప్పుడు అప్పు తీసుకురావటానికి పోయామని చెబుతూ ఎక్కడెక్కడ తీసుకు వచ్చింది, ఏవిధంగా తీసుకు వచ్చింది చెప్పాను. తెలియనివారు మాట్లాడితే అప్రిషియేట్ చేస్తానుగాని, అడ్వకేట్ అయి ఉండి మీరు మాట్లాడటం మంచిది కాదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– ముఖ్యమంత్రిగారు గాని, అశోక్‌గారు గాని, విద్యాధరరావు గారుగాని మధ్యలో లేచి మాట్లాడుతున్నారు. ఈ విధంగా డిస్టర్బ్ చేస్తూ మాట్లాడితే ఎట్లా సర్? ముఖ్యమంత్రిగారు ఇతర రాష్ట్రాల అప్పుల గురించి, వరల్డ్ బ్యాంక్‌నుండి వారు తెచ్చిన అప్పుల గురించి ప్రస్తావించటం ఏమి పద్ధతి? రాష్ట్రం యొక్క ప్రయోజనాలు వరల్డ్ బ్యాంక్‌కు తాకట్టు పెట్టారని, ఫిస్కల్ పాలసీస్‌లో వారు ఇంటర్‌ఫీర్ అయ్యారని, కండిషన్స్ పెట్టారని చెప్పాము. దానికి ముఖ్యమంత్రిగారు వ్రాసిన లెటరే తార్కాణం అని మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ లెటర్‌లో అగ్రిమెంట్ లేదని అన్నారు. ముఖ్యమంత్రిగారు లెటర్‌లో రైస్ ధర పెంచడం మొదల్నైన విషయాలు ప్రస్తావించారు. కావాలంటే పేరావారీగా చదివి వినిపిస్తానని మనవి చేస్తున్నాను. ఈ లెటర్‌లోనే అంగీకరించిన కండిషన్స్ ఉన్నాయి. కండిషన్స్ లేవని, అంగీకరించలేదని అనటం సరికాదు. మేమందరం పోడియం వద్దనుండి వెనక్కువస్తాము. టైమ్ ఫిక్స్‌చేయండి. అందరికి, మాకు, వారికి మరియు అందరికి టైమ్ ఫిక్స్‌చేయండి. అట్లానే మాకు క్లారిఫికేషన్స్‌కు కూడా టైమ్ ఇవ్వండి. మీరు చెప్పదలుచుకుంది మీరు చెబుతారు, మేము చెప్పదలుచుకుంది మేము చెబుతాము, ప్రజలే నిర్ణయం చేస్తారు. మాకున్న అధికారాలు మాకున్నాయి, మీకున్న

అధికారాలు మీకున్నాయి. సభను సజావుగా నడపండి. మేము వ్రాజెక్ట్ చేస్తామో, ఏమి చేస్తామో తరువాత విషయం. మా సభ్యులను కూడా తప్పకుండా వారివారి సీట్లవద్దకు రమ్మని కోరుతున్నాము. టైమ్ లిమిట్ ఫిక్స్‌చేయండి. ముఖ్యమంత్రిగారు కూడా అవుటాఫ్ సబ్జెక్ట్ పోకుండా టైమ్ లిమిట్ ఫిక్స్‌చేయండి.

(పోడియం వద్ద బైఠాయించిన సభ్యులు తిరిగి తమ తమ స్థానాలకు వేరుకున్నారు.)

(అధికారపక్షం నుండి షేమ్ షేమ్ అని నినాదాలు)

శ్రీ డి. నాగేందర్:– ఎందుకు షేమో చెప్పండి?

శ్రీ ముద్దు కృష్ణమనాయుడు:– ఎందుకు షేమ్ చెప్పండి, సిగ్గులేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– రాష్ట్రాన్ని అమ్ముతున్నారు, అందుకు మీరు సిగ్గుపడాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్ కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ డి. ముద్దు కృష్ణమనాయుడు:– ఎన్.టి.ఆర్.ను చంపి ముఖ్యమంత్రి అయ్యాడు. అప్పుడు షేమ్ లేదా?

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అసెంబ్లీలో రయవేసి.....

(అంతరాయం)

శ్రీ డి. ముద్దు కృష్ణమనాయుడు:– మీ ముఖ్యమంత్రికి చేతకాదు. ఎన్.టి.ఆర్.ను చంపి ముఖ్యమంత్రి అయ్యాడు. షేమ్ అంటున్నారు, ఏమి షేమ్?

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:– ఏమి మాట్లాడుతున్నావ్?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– వారు ఏమి మాట్లాడతారో మాట్లాడనీయండి. లెట్ హిమ్ టాక్.

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్:– రాష్ట్రాన్ని తాకట్టుపెడుతున్నందుకు వీరికి సిగ్గుండాలి, మాకు కాదు సిగ్గు ఉండాల్సింది, వారికి సిగ్గుండాలి.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:– ఎవరికి షేమ్? మీకు షేమ్. వెన్నుపోటు దారులు మీరు. దొంగలకు ముఖ్యమంత్రి. ఎవడికి చెబుతావు నీతులు నువ్వు?

(అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వరావు:– పోడియంవద్ద వారు ఉన్నప్పుడు రిక్వెస్ట్ చేస్తే వచ్చి వారివారి సీట్లలో కూర్చోబోయారు. అప్పుడు పద్ధతి ప్రకారం సభ నడిచేది. కాని వీరు వచ్చేప్పుడు వారు అన్ని మాటలు అనటం బాగోలేదు. I leave it to the wisdom of the Chief Minister. I appeal to the Leader of the House to react properly so that we can put an end to this pandimonium. I request him.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నాగేశ్వరరావుగారూ, ఏద్నైతే జరిగిందో దానికి నేను విచారిస్తున్నాను. అసెంబ్లీని హుందాగా నడుపుకోవాల్సిన అవసరం ఉంది. మీరు కూడా చూస్తూనే ఉన్నారు. వారు ఇక్కడకు వచ్చి ఏవిధంగా మాట్లాడారో చూస్తూనే ఉన్నారు, దానికి కూడా మనం బాధపడాలి. మన్నం ఒక డెమొక్రసీలో ఉన్నాము, ప్రజలు మనల్ని వాచ్ చేస్తున్నారు. దానిగురించి నేను ఎక్కువగా మాట్లాడదలచుకోవటం లేదు. ఈరోజు చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడేప్పుడు వరల్డ్ బ్యాంక్ నుండి లోన్స్ తెచ్చామనే విషయం ప్రస్తావిస్తున్నారు కాబట్టి వేరే రాష్ట్రాల వారు కూడా ఏ విధంగా డబ్బులు మొబిలైజ్ చేసుకుంటున్నారనే విషయం తెలియచేశాను. చాలామంది మాట్లాడేప్పుడు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తీసుకు వెళ్తున్నామని అంటున్నారు కాబట్టి ఈ విషయాలన్నీ క్లారిఫై చేయవలసిన అవసరం ఉన్నది. ఆర్.బి.ఐ. లెక్కల ప్రకారం 1995–96లో మన అవుట్ స్టాండింగ్ డెట్ రూ. 11,565 కోట్లు.

శ్రీ పి. రామస్వామి:– ఇంతకుముందు చెప్పారు సర్.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– మీరందరూ అర్థం చేసుకునేంతవరకు చెబుతూనే ఉంటాను. రామస్వామిగారూ, ఇప్పుడు నేను ఏమి చెప్పానో మీరు చెబితే నేను గమ్మున కూర్చుంటాను.

శ్రీ పి. రామస్వామి:– చెప్పమంటే చెబుతాను. ముఖ్యమంత్రిగారు ఇంతకు ముందే ఫిగర్స్ చెప్పారు, మరలా రిపీట్ చేస్తున్నారు, ఈ హౌస్ ఒకరిద్దరికే కాదు. ముఖ్యమంత్రిగారు అట్లా చెప్పుకుంటూ పోతే ఎట్లా?

శ్రీ ఎస్. చంద్రబాబు నాయుడు:– రామస్వామిగారూ, కాగితం ఉంటే వ్రాసుకోండి. మధ్యలో ఆగిపోయింది కాబట్టి చెబుతున్నాను. 1995–96లో అవుట్ స్టాండింగ్ డెట్ రూ. 11,565 కోట్లు, అదే సంవత్సరాలలో ఒరిస్సాలో రూ. 7,079 కోట్లు, వెస్ట్ బెంగాల్‌లో రూ. 11,206 కోట్లు అవుట్ స్టాండింగ్ డెట్ ఉంది. 1998–99కి వచ్చేప్పటికి ఆంధ్రప్రదేశ్ రూ. 20,430 కోట్లకు వేరుకోగా, ఒరిస్సా రూ. 11,137 కోట్లకు, అదేవిధంగా వెస్ట్‌బెంగాల్ ఒకేసారి రూ. 25,787 కోట్లకు చేరుకుంది. ఓన్ రిసోర్సెస్ విషయానికి వస్తే మన రాష్ట్రం రిసోర్సెస్ 1995–96లో రూ. 5,765 కోట్ల నుండి 1998–99 నాటికి రూ. 10,266 కోట్లకు పెంచుకున్నాము. ఒరిస్సావారు 1,755 కోట్ల నుండి రూ. 2,606 కోట్లకు పెంచుకున్నారు. అదేవిధంగా వెస్ట్‌బెంగాల్‌వారు రూ. 4,460 కోట్ల నుండి రూ. 6,151 కోట్లకు పెంచుకున్నారు. ఈ మూడు రాష్ట్రాల్లో మనమే ఎక్కువగా ఓన్ రిసోర్సెస్ పెంచుకున్నాము.

8.10 రా. అప్పుల ఊబిలోకి పోయామని మీరు చెబుతున్నారు కాబట్టి చెబుతున్నాను. 1995–96లో ఆంధ్రప్రదేశ్‌లో ఇంటరెస్ట్ పేమెంట్ 1529 కోట్లు. అది 1998–99 సంవత్సరానికి రు. 2722 కోట్లు. అదే ఒరిస్సాలో ఇంటరెస్ట్ పేమెంట్ 1529 కోట్లు. అది 1998–99 సంవత్సరానికి రు. 2722 కోట్లు. అదే ఒరిస్సాలో చూస్తే రు. 929 కోట్ల నుండి రు. 1426 కోట్లకు పెరిగింది. వెస్ట్‌బెంగాల్ చూస్తే రు. 1616 కోట్ల నుండి రు. 3011 కోట్లకు పెరిగింది. ఈరోజు చూస్తే మనం రు. 2722 కోట్లలో ఉంటే వెస్ట్ బెంగాల్ మనకంటే ఎక్కువగా రు. 3011 కోట్లకు వెళ్ళారు. రెవిన్యూ డెఫిసిట్ ఫైనాన్స్ చూస్తే ఆంధ్రప్రదేశ్‌లో 1995–96లో మైనస్ 739 కోట్ల రూపాయలుంటే అది 1998–99కి మైనస్ 589 కోట్ల రూపాయలకు తగ్గింది. అదే ఒరిస్సాలో చూస్తే రు. 887 కోట్ల నుండి రు. 1583 కోట్లకు పెరిగింది. వెస్ట్ బెంగాల్‌లో మైనస్ 1250 నుండి మైనస్ 1656 కోట్లకు పెరిగింది.

(అంతరాయం)

వినండి. ఇవన్నీ నా ఫిగర్స్ కాదు. ఆర్.బి.ఐ. ఫిగర్స్. ఇక స్మాల్‌సేవింగ్స్ విషయానికి వస్తే 1992–93లో ఆంధ్రప్రదేశ్‌లో రు. 172 కోట్లు ఉంటే ఈ రోజు 1998–99కి వస్తే అది రు. 550 కోట్లకు పెరిగింది. అదే వెస్ట్ బెంగాల్ రు. 460 కోట్ల నుండి రు. 2700 కోట్లకు పెరిగింది. ఉత్తరప్రదేశ్ రు. 607 కోట్లు ఉంటే రు. 3,000 కోట్లకు పెరిగింది. మహారాష్ట్ర రు. 678 కోట్లు ఉండగా రు. 3000 కోట్లకు పెరిగింది. మధ్యప్రదేశ్ రు. 113 కోట్లు ఉంటే రు. 750 కోట్లకు పెరిగింది. ఒరిస్సా రు. 110 కోట్ల నుండి రు. 275 కోట్లకు పెరిగింది. ఆ విధంగా స్మాల్‌సేవింగ్స్‌లోనే 14.5 శాతం వడ్డీకి డబ్బులను బారో చేయడంలో మనకంటే వారు ఎక్కువ చేశారు. సంవత్సరానికి రెండు, మూడు వేల కోట్లు చేసి అప్పుల ఊబిలోకి వారు పోయారు తప్ప మనం వాళ్ళకంటే బెటర్‌గా ఉన్నాం. ఈరోజు మనం తీసుకున్న అప్పులకు ఇంటరెస్ట్

వివిధంగా పే చేస్తున్నామన్నది చూస్తే మన రిసోర్సస్‌ను బట్టి చూసుకుంటే ఆంధ్రప్రదేశ్‌లో 1995-96లో 26.71 ఉంటే అది 1998-99లో 26.51 ఉంది. అంటే 0.20 తగ్గాం. అదే అస్సాంలో 47 నుండి 48 అయింది. బీహార్‌లో 57 నుండి 53 అయ్యింది. గుజరాత్‌లో 19 నుండి 21 అయ్యింది. హర్యానాలో 12 నుండి 19 అయ్యింది. జమ్మూ అండ్ కాశ్మీర్‌లో 99 ఉంటే 88కి, ఒరిస్సాలో 52 నుండి 56 అయ్యింది. అంటే వాళ్లు 56 శాతం పడ్డీ కడుతున్నారు. దీనినిబట్టి ఎవరు ఏ రాష్ట్రాన్ని దివాళా తీయిస్తున్నారో ఒకసారి ఆలోచించండి. ఈరోజు వెస్ట్‌బెంగాల్ కూడా 36.23 నుండి 48.94కు వెళ్లారు. అంటే మనకంటే ఇంకా చాల ముందుకు వెళ్లే పరిస్థితికి వచ్చారు. ఈరోజు ఎన్.ఎస్.డి.పి. అంటే మనం అప్పు తెచ్చిన దానికి నెట్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్ కింద కంపేర్ చేసి మానుకుంటే 1996-97లో ఆంధ్రప్రదేశ్ 20.39 అంటే 2.44, అస్సాం 31.97 అంటే 3.33, బీహార్ 38.44 అంటే 3.80, కర్నాటక 18.35 అంటే 2.65, కేరళ 26.63 అంటే 3.87, మధ్యప్రదేశ్ 17.43 అంటే 2.50, మహారాష్ట్ర 12.50 అంటే 1.97, ఒరిస్సా 35.71 అంటే 4.82, పంజాబ్ 32.13 అంటే 3.98, రాజస్థాన్ 25.32 అంటే 3.71, తమిళనాడు 17.37 అంటే 2.30, ఉత్తరప్రదేశ్ 28 60 అంటే 4 45, వెస్ట్ బెంగాల్ 23.89 అంటే 2.75. మనది 20 అయితే వాళ్లది 23 వరకు ఉంది

కాబట్టి ఏ ఫిగర్స్ చూసుకున్నా మనకు వచ్చే ఆదాయంలో కానీ, అప్పులు తీసుకోవడంలో కానీ మనం వడ్డీలు రేపే చేయడంలో కానీ చాల రాష్ట్రాల కంటే మనం ముందున్నాం. ఈరోజు మనం ఫిస్కల్ డిసిప్లిన్‌కు పోయాం కాబట్టి రాబోయే రోజుల్లో ఆ సమస్య కూడా లేదని తెలియజేసుకుంటున్నాను. మనం అప్పు ఊబిలోకి పోయామంటున్నారు కాబట్టి రాష్ట్రాల అన్ని ఫిగర్స్ ఇచ్చాను. అన్ని రాష్ట్రాల కంటే మనం బెటర్‌గా ఉన్నాం. ఈరోజు వచ్చే డబ్బును అభివృద్ధి కార్యక్రమాలకే పెడుతున్నాం. పేదరికం పోగొట్టి ఇంకా ఎక్కువ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకోనడానికి, పేదవారికి ఆరోగ్యం, విద్య అందించి అభివృద్ధి కావడానికి సనికి వచ్చే కార్యక్రమాలనే తీసుకుంటున్నాం. ఈరోజు ప్యాకేజ్ అగ్రిమెంట్‌లో చాలమంది కండిషనాలిటీస్ గురించి మాట్లాడారు. ఎక్కడ కూడా దానిలో కండిషనాలిటీస్ అన్నమాట కూడ లేదు. లాస్ట్‌లో 25వ పేజీ చూస్తే ఫిస్కల్ మెజర్స్ అన్నారు. "Andhra Pradesh State took all necessary measures satisfactory to the association and the bank in order to reduce fiscal deficit by .5% during the implementation in the project from 3% of gross domestic product in fiscal order 1997/98 according to the following annual targets. 1) 3% in 1998/99 2) 3.4% in 1999/2000 3) 2.9% in 2000/2001 4) 2.17% in 2001/2002. ఆవిధంగా మనం ఇచ్చాము. ఇవన్నీ ఫిస్కల్ మెజర్స్. దానిని మీరు కండిషనాలిటీస్ అని మాట్లాడుతున్నారు. ఇవి కండిషనాలిటీస్ కాదు. వరల్డ్ బ్యాంకు వర్క్ ఇంప్లిమెంట్ చేయడం కాని, షెడ్యూల్ కాని, టర్మ్ ఆఫ్ పేమెంట్ కానీ ఇవన్నీ కూడా ఉంటాయి కాబట్టి దానితోపాటు ఇక్కడే మెజర్ చేశారు. రెవెన్యూ విషయంలో కూడా ...

to improve targeting of beneficiaries of rice by eliminating the bogus illegal rice subsidy cards by June 30, 1999 and to improve the implementation of the rice subsidy scheme and to better target the poor and to strengthen the existing food committees at all levels and to increase representation of women groups to a level satisfactory to the association and the Bank by December-30 th, in order to better monitor the rice subsidy scheme for the perspective beneficiaries. అవిధంగా క్రింద మూస్తే To increase the collection rate of irrigation water tax charges to atleast 90% of the collectable demand to improve in accordance with the provisions of Andhra Pradesh Water Tax Act by 31st December, 2001 and maintain atleast at that level thereafter... అది కూడా మేమేమన్నామంటే వాటర్ యూజర్స్ అసోసియేషన్ వాళ్ళు కలెక్ట్ చేసే డబ్బు కూడా మీ పన్ను తగ్గించడానికే ఇస్తున్నాం. మీకు ఇచ్చే డబ్బు మీకు ఉంటుంది. ఆ డబ్బుతో మీరు ఇరిగేషన్ చేసుకొని మీ కాలువలు మీరే మెయింటైన్ చేసుకోమని వాటర్ యూజర్స్ అసోసియేషన్‌కు ఇచ్చాం. ఆ విధంగా కొన్ని ఫిస్కల్ మెజర్స్ ఉన్నాయి. లోఅల్ బాడ్యీస్‌లలో ఇమ్మీ ఉన్నాయి. వీటి మీమ్మల్ని కోరేది ఒకటి. ఈరోజు అన్నీ నిబంధనలు పెట్టి చేసుకువచ్చాయి. ఈరోజు రాష్ట్రీ ప్రజల ప్రయోజనాల కోసం డబ్బు తీసుకొచ్చాం. 5 శాతం వడ్డీకి డబ్బు తీసుకున్నాం. ఈరోజు మనం డబ్బు మొబిలైజ్ చేశాము. ఇతర రాష్ట్రాలు వెళ్తే 14, 15, 16 శాతం వడ్డీ వరకు పోయారు. ఈరోజు ఆ రాష్ట్రాలు దెబ్బ తింటున్నాయి. ఫిస్కల్ డిసిప్లిన్ పెట్టాలని అనుకుంటున్నాం. డబ్బు ఖర్చుపెట్టడానికి కాదు, ప్రయారిటీలకు పెట్టాలని, అభివృద్ధి కార్యక్రమాలకు పెట్టాలని, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకుంటూ పేదరికాన్ని నిర్మూలించాలని, రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం, మన రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తయారుచేయడం కోసం, ఏదైతే స్వర్ణాంధ్రప్రదేశ్ అన్నామో ఆ స్వర్ణాంధ్రప్రదేశ్ దిశలోనే ముందుకు పోతున్నాం. ఈరోజు మనం ఎన్నో పనులు ప్రారంభించుకుంటూ వచ్చాం. వద్దంటారా చెప్పండి. ఇరిగేషన్ వద్దంటారా? ఐ.సి.డి.ఎస్. వద్దంటారా? లేకపోతే ప్రైమరీ ఎడ్యుకేషన్ వద్దంటారా? హెల్త్ వద్దంటారా? ఏమన్నా క్లోజ్ చేయమంటారో మీరేచెప్పండి; మీరే కాదంటారు, మీరు ఎక్కడయినా డబ్బులు వస్తాయో అదికూడా చెప్పండి అదికూడా కండిషన్స్ లేకుండా 3 శాతానికే ఇవ్వండి. లేకపోతే 8 శాతానికే ఇవ్వండి అంటే దానికి కూడా సిద్ధంగా ఉన్నాం. దయచేసి మీరు ఆర్డర్ చేసుకుని ఏవిధంగా చెప్పాలో చెప్పండి. మనందరం కూర్చొని ఆలోచిద్దాం. ఈ ప్రాజెక్ట్ వచ్చినంత మాత్రాన అవి వారి సొంతం కాదు. రాష్ట్రం కోసం తెచ్చాం. పేదల కొరకు తెచ్చాం. ఐ.సి.డి.ఎస్. విషయానికి వస్తే తిండి లేకుండా మాల్‌న్యూట్రీషన్‌తో వారి అవస్థలు పడుతూ పేదరికంలో మగ్గుతున్న పేద పిల్లలున్నారో వారి కోసం తెచ్చాం. స్కూళ్ళలో స్కూల్ బిల్డింగ్ లేకుండా చెట్ల క్రింద కూర్చొని టీచర్లు లేకుండా ఉన్నటువంటి పరిస్థితులను చక్కదిద్ది చదువుకోలేని

పేదపిల్లల చదువుకోసం తెచ్చాం అదేవిధంగా కాలువలు త్రవ్వి అదనంగా వ్యవసాయం చేసి రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవాలనుకుంటున్నాం. ట్రైబల్ ఏరియాలలో రోడ్లు లేకుండా బాధపడుతున్నారని, ఆయా ప్రాంతాలలో రోడ్లు వస్తే కనీసం ఆయా ప్రాంత ప్రజలు తీవ్రవాదుల బారి నుండి తప్పించుకొని తిరిగి మెయిన్‌స్ట్రీమ్‌లోకి వస్తారని, దాని గురించి డబ్బు తెచ్చాం.

8.20 రా. ఏది తీసేయమంటారో చెప్పండి, హెల్త్‌ను తీసేయమంటారా? 623 ప్రైమరీ హెల్త్ సెంటర్లుంటే, 30, 40 సంవత్సరాల నుంచి కూడా రెంటల్ బిల్డింగ్‌లోనే ఉంటాయి. ఏమి తీసేయమంటారో మీరే నిర్ణయించండి. మీకు యిన్‌ఫ్యూయెన్స్ ఉంటే వేరే దగ్గర డబ్బులు తెద్దామంటే అక్కడ కూడా తెద్దాం. డబ్బులు అవసరం లేదంటే రేపే క్యాన్సిల్ చేసుకోవచ్చు. వద్దంటే యిచ్చేవారు ఎవరు లేరు. వద్దన్నప్పుడు బలవంతంగా యిచ్చే వారు ఎవ్వరు లేరు. దయచేసి అర్థం చేసుకోమంటున్నాను, ఆలోచించమంటున్నాను ఈరోజు మనకు కెపిడిబిలిటీ ఉంది కాబట్టి, ప్రభుత్వం సక్రమంగా ఖర్చు చేస్తోందనే అభిప్రాయం ఉంది. కాబట్టి మన దగ్గరకు వస్తున్నారు, డబ్బులు యిస్తామంటున్నారు. ఈరోజే డిఎఫ్‌ఐడి బ్రిటన్ నుంచి మంత్రి వచ్చారు, ఆయన నాతో డిస్‌కస్ చేశారు, వాళ్లు ఏమన్నారంటే, ఎడ్యుకేషన్ కోసం బాగా చేస్తున్నారు, గ్రాంటు కావాలంటే యిస్తామన్నారు, ఈనెల 30వ తారీఖున లండనులో సైన్ చేస్తున్నాం, నాలుగు వందలో కోట్ల రూపాయలను అయిదు డిల్లాల్లో వాటర్‌షెడ్స్ కోసం డబ్బులు యిస్తున్నారు, మన పనిని చూసి, కష్టపడే తీరును చూసి, రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని, దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ఉందని, రిఫార్మ్స్ తీసుకొచ్చామని డబ్బులు యిస్తున్నారు. ఈరోజు హైదరాబాదు మీకందరికీ ఒక ఎగ్జాంపుల్. ఆరోజు ప్రైవేటైజేషన్ వద్దన్నారు, నేను కాదనలేదు. ఈరోజు 23 శాతం హైదరాబాదుకు ఖర్చు పెడుతున్నాం, పరిశుభ్రంగా ఉంది, క్లీను చేస్తున్నారు, 33 శాతం ఖర్చు చేస్తున్నాం. అవిధంగా ప్రతి పైసా కూడా పేదవాళ్ల కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం, పేదరిక నిర్మూలన కోసం ఖర్చుపెడుతున్నామని తెలియజేసుకుంటున్నాను. సహృదయంతో, మంచి మనసుతో ఆలోచించమని కోరుతున్నాను. రాజకీయాలు చేయకుండా, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావలసిందిగా మరొకసారి మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ఆ విధంగా వస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను, జైహింద్, జై జన్మభూమి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్ష, రాష్ట్ర ముఖ్యమంత్రిగారు సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. ముఖ్యంగా వివరిలో హైదరాబాదు సిటీ గురించి చెప్పారు, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు నగరానికి కృష్ణాజలాలను తీసుకొచ్చేందుకు వెయ్యి ఎకరాలను సేకరించడం జరిగింది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– మేరు ఒప్పుకుంటే ప్రపంచబ్యాంకు దానికి కూడా డబ్బులు యిస్తామన్నారు, మనమిద్దరం కలసి ఆ విషయం గురించి మాట్లాడదాం.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:– తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అయింది. విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వెయ్యి ఎకరాలను కృష్ణా జలాల రిజర్వాయర్ కోసం సేకరించి శంఖుస్థాపన చేయడం జరిగింది. ఈరాష్ట్ర ముఖ్యమంత్రిగారు రాష్ట్రప్రజలకు మత్తుమందు ఎక్కించినట్లు కనబడుతోంది. నెక్లెసు రోడ్డు మట్టూ లెట్లు పెట్టారు, బుద్ధపూర్ణిమ దగ్గర పచ్చని పూలు పూయిస్తున్నారు, దానితో వారు ఆనందపడిపోతున్నారు. అయితే జంటనగరాలలో ప్రజలు మంచినీటికి కటకటలాడుతున్నారు. అది చేయడానికి ప్రభుత్వానికి చేత కావడం లేదు. ఎన్‌టిపిసి తరపున హైదరాబాదు సిటీకి థర్మల్ పవర్ స్టేషన్ వస్తే అది చేయలేక పోతున్నారు, కేవలం మాటలతో కడుపునింపుతున్నారు. ఈరోజు రాష్ట్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లు, స్కూల్స్ కట్టిస్తున్నారంటే, అవి కొత్తవేమీకాదు, ఎప్పటినుంచో అవి ఉన్నాయి. గవర్నమెంట్ అంటే అది కంటిన్యుయస్ ప్రాసెస్, ఏ గవర్నమెంట్ వచ్చినా వాటిని ఎక్స్‌టెన్షన్ చేస్తూనే ఉంటుంది. ఈ ముఖ్యమంత్రిగారు వచ్చి చేసిందేమీ లేదు ఆదిలాబాదు గిరిజన ప్రాంతంలో, కరీంనగర్ ప్రాంతంలో, యితర వెనుకబడిన ప్రాంతాలలో కాంగ్రెస్ ప్రభుత్వ ఉన్నప్పుడు రోడ్లు వేయడం జరిగింది రిమోట్ ఏరియాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈరోజు ఈ ప్రభుత్వం వచ్చి ఏమీ చేసిందని అడుగుతున్నాను. ప్రైమరీ ఎడ్యుకేషన్, ప్రైమరీహెల్త్‌కు చర్యలు తీసుకున్నామని చెబుతున్నారు, ఈరోజు 30 శాతం పబ్లిక్ అండర్‌టేకింగ్స్‌ను, 40 కోఆపరేటివ్ యూనిట్స్‌ను మూసేశారు, ఇప్పుడొకరకు 12 మూసేశారు, వచ్చే మూడు సంవత్సరాలలో ఆర్‌టిసి, సింగరేణి కాలరీస్ మూసస్తున్నట్లు ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్‌లో ఉంది. లక్షలాదిమంది నిరుద్యోగులై పోతున్నారు. అంతేగాకుండా, ప్రపంచబ్యాంక్ కండిషన్స్ వల్ల ఈరోజు ఎలక్ట్రిసిటీ బోర్డును రిస్ట్రక్చర్ పేరుమీద మూడు ముక్కలు చేసి రైతులకు కరెంటు ఛార్జీలను పెంచారు. రీస్ట్రక్చర్ పేరు మీద కృష్ణపట్నం థర్మల్ పవర్‌స్టేషన్, బిపిఎల్, హిందూజా, పార్వ డెస్టేషన్ మరి పవర్ ప్లాంట్స్ ప్రైవేటు వ్యక్తులకు చెందినవి కావడం వల్ల రాబోవు రోజుల్లో రైతులు ఛార్జెస్ కట్టలేని పరిస్థితి వస్తుంది. ప్రైవేటు పవర్ ప్రాజెక్టులకు సహోర్ట్ యిచ్చాలనే ఎలక్ట్రిసిటీ బోర్డును ముక్కలు చేశారు, రీస్ట్రక్చర్ వల్ల రేట్లు పెంచడం, ఒక సంవత్సరంలోనే మూడు సార్లు ఎలక్ట్రిసిటీ రేట్లును పెంచడం జరిగింది. 1994లో యూ. 2.00 కు కిలో బియ్యం, రూ. 75లకు హెచ్.పి. ఉంటే దాన్ని మూడింతలు, నాలుగింతలు చేశారు, ముఖ్యమంత్రిగారు వాలంటరీగా తనంతట తానే 21 కండిషన్స్‌ను ఒప్పుకొని ప్రపంచబ్యాంకుతో అగ్రిమెంటు చేసుకున్నారు. ప్రభుత్వం ఉద్యోగులను ప్రతి సంవత్సరం 1.9 శాతం తగ్గించాలని చెప్పారు.

ఎ.పి. వ్యాన్‌ను అమలు పరచాలని, ఆర్‌టిసి., రిజిస్ట్రేషన్స్, కమర్షియల్ ట్యాక్స్ మొదలైన ఆరు శాఖల్లో ఎవి వ్యాస్‌ను యింట్రొడ్యూస్ చేయాలని, ఉద్యోగులను తగ్గించాలని ప్రయత్నం చేశారు. ఇదంతా రైతులకు, కార్మికులకు పేద ప్రజానీకానికి వ్యతిరేకంగా ఉంది; బిజినెస్ పీపుల్ ఫ్రెండ్లీగా, పాజిటివ్‌గా ఉన్నారని ముఖ్యమంత్రిగారే తెలియజేశారు. ప్రపంచబ్యాంక్ కండిషన్స్ అన్నీకూడా పెద్దపెద్ద యిండస్ట్రియలిస్టులకు, పెద్దపెద్ద పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా ఉన్నవే తప్ప రైతులకు కార్మికులకు

విుద్యోగులైన యువకులకు ప్రయోజనం అనుకూలంగా లేవు. ప్రైమరీ హెల్త్, ప్రైమరీ ఎడ్యుకేషన్ తర్వాత పిల్లలు పెరిగి పెద్దవారైన తర్వాత, ఉద్యోగాలు యివ్వకుండా, చిప్పలు యివ్వి భిక్షం అడుక్కోమనివి పెబుతున్నారు. కావున వెంటనే ఈ ప్రపంచబ్యాంకు పెట్టిన కండిషన్స్‌కి ఒప్పుకోకుండా అగ్రిమెంటు నుంచి విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. అంజనేయులు:– అధ్యక్షా, కండిషన్స్ ఉన్నాయని అంటున్నాం, ముఖ్యమంత్రిగారు కండిషన్స్ లేవని అంటున్నారు, అగ్రిమెంటు ఫిబ్రవరి 4, 1999 నాడు చేశారు, సహజంగా అప్పు యిచ్చేవాళ్ళు కొన్ని కండిషన్స్ పెడతారు, వడ్డీతో సహా కట్టమనివి అడుగుతారు, తాము యిచ్చిన డబ్బు సరిగా వినియోగం అవుతోందా, లేదా అనే విషయాన్ని కూడా సూపర్‌విజ్ చేసారు. 1959లో అగ్రిమెంటు జరిగింది, మీరు చర్చలు 1996 నుంచి ప్రారంభించారు, మీలేఖలోనే చెప్పారు, 1996లో ఢిల్లీలో కలుసుకున్నపుడు మట్లాడుకున్నామని అంటున్నారు, ఏమి మాట్లాడుకున్నారో ఆ మినిట్స్ ఇవ్వడం జరగలేదు.

శ్రీ ఎస్. వంగ్రాబువాయుడు:– 1996 నుంచి ఎపి ఎకనామిక్ రీస్ట్రక్చర్ ప్రోగ్రాము ఒక్కటే కాదు, అనేక ప్రాజెక్టులు వచ్చాయి. ఆ ప్రాజెక్టులన్నీ చదివి వినిపించాను, చాలా డబ్బులు మొబిలైజ్ చేశాం, అప్పటి నుంచి ఎ.పి.రోడ్ ప్రాజెక్ట్, ఎపి–3 ఇరిగేషన్ ప్రాజెక్టు వంటివి చాలా వచ్చాయి: ఆరోజు నుంచి వారికి మన మీద నమ్మకం పెర్పడింది, వాళ్ళు యిచ్చే ప్రాజెక్టులను ఫాలో చేస్తున్నాము, చాలా డబ్బులు మొబిలైజ్ చేశాం, వాటివి తిరిగి పెట్టే పరిస్థితి యిపుడు స్టార్ట్ అయిందన్నమాట, దయచేసి అర్థం చేసుకోవాలి.

శ్రీ ఎం. అంజనేయులు:– 1996 నుంచి ఏవో ప్రాజెక్టులు వచ్చాయి, వాటికి కోలికి వెళ్ళడంలేదు. మే 14, 1998 నాడు ముఖ్యమంత్రిగారు ప్రపంచబ్యాంకుకు ఒక లెటర్ వ్రాశారు, వారు అప్రైజల్ రిపోర్టును మే, 28న చేశారు. తర్వాత అగ్రిమెంటు 8:30 వచ్చింది; అదిజరిగినదువంటికథ. మే 14న వ్రాసినలేఖలో the Chief Minister రా; stated that the sanctity of State lies and there is no agreement between the World Bank and us by that time. ఈ లేఖలో చాలా విషయాలు చెప్పారు. దీనిలో పబ్లిక్ సెక్టార్‌ను ఏమి చేయబోతున్నాం అనేది చెప్పారు, లగ్జరీ టాక్స్ విషయం చెప్పారు, టాక్సులు వేసామని చెప్పారు. మేము అనుకొన్నాం, ఈ లగ్జరీ టాక్స్ అవన్నీ మేము పాస్ చేశాము కాబోలు అనుకొన్నాం. కానీ ఈ లేఖ మాస్టర్ అర్థం అయ్యేది ఏమిటంటే మీరు ఇవన్నీ వేసుకొని మా దగ్గరకు వస్తే లోన్ సాంక్షన్ చేస్తామని నెగోషియేషన్స్ సందర్భంగా వారు చెప్పినట్లు, ఇది మేము చేసాం, ఇదీ మా ప్రోగ్రెస్ రిపోర్టు, మీరు చెప్పినట్లు నడుచుకొంటున్నాం, చూడండి, మేము పబ్లిక్ సెక్టార్‌ను మూసివేస్తున్నాం. కావాలంటే రేషన్ కార్డులను తగ్గిస్తాము అని ఇవన్నీ చెప్పినట్లు అర్థం అవుతోంది. మనం అప్పులు తీసుకొన్నప్పుడు వారు కొన్ని కండిషన్స్ పెట్టినమ్ము. because they have got every right to recover.

అంతేకాని మన జీవితానికి సంబంధించి, మన అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి వారు అనేక కండిషన్స్ పెడితే వారి కాళ్ల దగ్గర పడవలసిన అవసరం లేదు. మీరు ఆలోచించండి, పబ్లిక్ సెక్టార్ సంస్థలు వయబుల్ కాదు కాబట్టి మూసివేయమని సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్టులో చెప్పారు. అయితే అవి ఎందుకు నాన్–వయబుల్ అయ్యాయనేది ఎప్పుడైనా మీరు స్టడీ చేసారా? నేను అనేది ఏ కార్పొరేషన్ కూడా సంవత్సరం నుంచి 16 సంవత్సరాల దాకా స్టాట్యుటరీ ఆడిట్ చేసుకోలేదు. దానికి పెద్ద మిషనరీ కూడా అవసరం లేదు. ఆడిట్ చేయకపోతే ఆ ఎం.డి. లపై లేదా అందుకు ఎవరు బాధ్యుల్తో వారిపై మీరు తీసుకొన్న చర్య ఏమిటి? 16, 17 సంవత్సరాలుగా పబ్లిక్ సెక్టార్ కార్పొరేషన్స్ ఆడిట్ లేకుండా వుంటే మీరు ఎవరిపై ఎకౌంటబిలిటీ ఫిక్స్ చేయకుండా, ఎందుకు నష్టాలు వచ్చాయో తేల్చకుండా, ఇన్నేళ్ల నుంచి ఆ పని చేయకుండా నష్టాలు వచ్చాయి. కాబట్టి మూసివేస్తున్నామని ఇప్పుడు చెప్పడం అంటే ఇది న్యాయంగా ఉంటుందా? సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్టులో ఫలానా కారణాలవల్ల ఫలానా సంస్థ నష్టంలోకి పోయిందనే మాట చెప్పారా? ఆ స్టడీ ఎవరు చేయాలంటే మనమే చేయాలి. What are the reasons for the non-viability of public sector? Sir, who are responsible for that? అనేక ఆర్గనైజేషన్స్‌ను ఎందుకు మూసివేశామనేది చర్చించడానికి ఎప్పుడూ మనం అవకాశం కల్పించలేదు. అందువల్ల మీరు మమ్మల్ని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవడం కంటే వరల్డ్ బ్యాంకును కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని వారికి మన విధానం గురించి, అడ్మినిస్ట్రేషన్ గురించి చెప్పుకొన్నామనే అభిప్రాయం కలుగుతున్నది. వారి కోర్కెలను మనం తీర్చాం కాబట్టి వారు లోన్ ఇవ్వడం జరుగుతున్నది, వారి డైరెక్షన్స్‌ను అనుసరించి మనం వ్యవహరించి వారిని సంతృప్తిపరచాం కాబట్టి అది జరిగింది. ఆ కండిషన్స్ బాగున్నాయో లేదో ఆలోచించండి. అంతేకాని మనం పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్‌ను మూసివేయడం వంటి పనులకు పాల్పడుతూ వారి ట్యూనింగ్ అనుకూలంగా డాన్స్ చేయడం అనేది ఇది స్టేట్ సావరినిటీకి వ్యతిరేకం అని మీ ద్వారా మనవిచేస్తున్నాను. మనం అప్పు తెచ్చుకొనేందుకు స్టేట్ గవర్నమెంట్ చేసే యాక్టివిటీస్ అన్నింటిని ముందుగానే వారికి చెప్పవలసిన అవసరం ఉందని నేను అనుకోవడం లేదు. అందువల్ల ఏ ఉద్దేశంతో ఈ లేఖను వ్రాసారో, ఈ లేఖలో ఎన్ని అంశాలు లేవనెత్తారు అనేది మీ ద్వారా తెలుసుకోగోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, అప్పుచేయడం తప్పని మేమెవరం అనడం లేదు. మనకు అప్పు తీర్చే శక్తి వుందని వారు అంటున్నారు. అట్లా అంటే ఒక్క ఏడాదిలో ఈ సర్కారు మాదిరిగా 4 వేల కోట్ల రూపాయల పన్నులు వేసిన రాష్ట్రం ఏదీలేదు. ఆ విధంగా పన్నులు వేసి మా ఆదాయం చూడండి, వేరేవారికంటే ఎక్కువ వుందని చెబితే ఉపయోగం లేదు. అదేవిధంగా అప్పులు చేసి మనం బ్రహ్మాండంగా అభివృద్ధి పెందుతున్నాం, బళ్లు కడుతున్నాం, హాస్పిటల్స్ కడుతున్నాం అని చెబుతున్నారు. అసలు వ్యవసాయమే మెరుగుపరచకుండా హాస్పిటల్స్ కట్టినంత మాత్రాన ఏమైనా ప్రజలు బాగుపడతారా? ఆరోగ్యం మెరుగుపడుతుందా? నాకు తెలియదు చెప్పండి. అట్లాగే పాఠశాలలు కట్టినంత మాత్రాన విద్య మెరుగు అవుతుందా? మీరు ఎంతసేపు చెప్పినా వాటర్ యూజర్స్ కమిటీ వేశాము, విద్యా

కమిటీ వేశాము. అట్లాగే డ్వాక్రా గ్రూప్స్‌ను ఏర్పాటుచేసాము. దీనివల్ల స్వయం ఉపాధి బ్రహ్మాండంగా వృద్ధి చెందింది అని మీరు సంతోషిస్తున్నారు. ఏ డ్వాక్రా గ్రూపులో అయినా మహిళలు రోజుకు 10, 15 రూపాయలకంటే ఎక్కువ తెచ్చుకోగలిగితే చెప్పండి. అదే విధంగా వాటర్ యూజర్స్ కమిటీలు వేసామన్నారు. విద్యా కమిటీలు వేసామన్నారు. విద్యా కమిటీలు విద్యా వాలంటీర్ల నియామకంలో డబ్బులు తింటుంటే చివరికి ఆ బాధ్యతను కమిటీలనుంచి తీసి అధికారుల మీద పెట్టారు. ఇక వాటర్ యూజర్స్ కమిటీల విషయానికి వస్తే ఎంత మంది కాంట్రాక్టర్లు లేకుండా చేసారో చెప్పమనండి, వారు చెప్పే సుబ్బరామి రెడ్డిగారి చేత ఎంక్వయిరీ పెట్టమనండి. కేవలం మనం వ్రాసుకొని సంతృప్తిపడే పరిస్థితే ఉంది. నీటి సంఘాలనుంచి 17 పర్సెంట్ వసూలు చేయాలని చెపుతున్నారు. అన్నింటికంటే మించి 4,200 కోట్ల అప్పుకొరకు ఆంధ్రదేశాన్ని మొత్తం ఎలక్ట్రిఫై చేసే 47 వేల కోట్ల విలువ చేసే విద్యుత్ మండలిని అన్యాయంగా అమ్మి పారేస్తున్నారు. విద్యుత్ బోర్డును ఏ విధంగా అమ్ముతున్నారో ఆ కండిషన్స్ బయటపెట్టండి. అందులో నాలుగవ కిస్తు నాటికి పూర్తిగా ప్రైవేటైజ్ చేయడం జరుగుతుంది. విద్యుచ్ఛక్తి బోర్డును ప్రైవేటైజ్ చేసే పక్షంలో రైతాంగం నాశనం అవుతుంది. ఈ రాష్ట్రంలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తామని మీరు చెపుతున్నారు, వ్యవసాయం మొత్తం నాశనం అయ్యే కార్యక్రమం ఇప్పటికే మొదలైంది. రెండేళ్లనుంచి రైతాంగం ఆత్మహత్యలు చేసుకోవాలంటే అలా ఎందుకు జరుగుతోందన్న ఆలోచన ప్రభుత్వం చేయలేదు. చచ్చేవాడు చస్తున్నాడన్న ధోరణే మీకు ఉంది. రెండోవైపు అనేక కర్మాగారాలు మూసివేశాం. ఇవేవీ పట్టలేదు. ప్రపంచ బ్యాంకును సంతోషపరిస్తే చాలు, ఎవడు ఎట్లా పోయినా ఏమీలేదు, మా వాళ్లందరికీ డబ్బులు మంజూరు చేసొంది. అది చాలు అన్న సంతోషం మీద మీరు పోతున్నారు తప్ప దీనివల్ల రాష్ట్రాభివృద్ధి, అంటే పేదల అభివృద్ధి జరగడంలేదు. పేదవాడు నష్టపోతున్నాడు. కరెంట్ ఛార్జీలు పెరిగితే పేదవాడే నష్టపోతున్నాడు, ఏ భారం పడ్డా పేదవాడి మీదే పడుతోంది. అదేవిధంగా కార్మికులకు ఈనాడు పనిలేదు. ఇక పంతుళ్లకు 3 వేలరూపాయల నౌకరి వుంటే 1200 రూ.ల కాడికి వచ్చారు. ఆ విషయం గమనించండి. మాకు ఇవన్నీ పట్టవు, మాకంటే వాడు పైన వున్నాడు అని సంతోషపడే పద్ధతి కాదు. మేము 'ఏమైనా చెపితే మా నోరు మూసే కార్యక్రమంలో ఉన్నారు. ప్రపంచ బ్యాంకు నుంచి అప్పుతెచ్చి ఈ రాష్ట్రంలో వున్న సంపదను, ఎప్పటినుంచో మనం సమకూర్చుకొన్న సంపదను ప్రభుత్వం ప్రైవేటు వాళ్లకు కట్టబెట్టే కార్యక్రమం పెట్టుకొన్నది కనుక ఆ కార్యక్రమానికి మేము నిరసన తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంలో సి.పి.ఐ.ఎం. పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ ఎన్. రాఘవరెడ్డి గారి నాయకత్వంలో సభనుంచి వాకౌట్ చేసారు)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, ప్రభుత్వం కండిషన్స్ ఏమీ లేవని చెపుతున్నా వరల్డ్ బ్యాంక్ యిచ్చే అప్పులను, వరల్డ్ బ్యాంకు ఆయా రంగాలకు ఇచ్చిన అప్పులను ఆ రంగంలో వచ్చే ఆదాయం – అసలు + వడ్డీ కలిపి చెల్లించగలిగే పరిస్థితి వుంటేనే ఆ రంగానికి కేటాయింపులు చేయడం జరుగుతోంది. అలాంటి క్లోమే ప్రభుత్వం

నుంచి వస్తేనే తప్ప ఏ బ్యాంకు కూడా ఎగ్రిమెంట్‌కు రాదు. ఈనాడు నీటి పారుదల రంగంలోగాని, అదే విధంగా ఎలక్ట్రిసిటీ బోర్డు విషయంలో గాని, పున:నిర్మాణ ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం స్పష్టంగా వరల్డ్ బ్యాంక్‌తో ఎగ్రిమెంట్ చేసుకొన్న మాట వాస్తవం. ఆర్థిక సంస్కరణల పేరుతో ప్రభుత్వ సంస్థలను మూసివేయడం, 40 సంవత్సరాలు పెంచి పోషించిన విద్యుత్ బోర్డును మూడు ముక్కలు చేయడం వంటి పనులకు పాల్పడడం జరిగింది. విద్యుత్ బోర్డు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి పోతే విద్యుచ్ఛక్తి ఛార్జీలు ప్రభుత్వం అదుపుతప్పి పోవడం జరుగుతుంది. ఇప్పటికే యూనిట్‌కు 50 పైసలు రైతు చెల్లించవలసిన పరిస్థితి ఉంటే రేపు ప్రైవేటు వ్యక్తుల చేతులలోకి పోతే వారి ఇష్టం వచ్చినట్టు ఛార్జెస్ పెంచే అవకాశం ఉంది. ఏ పారిశ్రామిక రంగం, ఏ వ్యవసాయ రంగం పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో వుంటే అభివృద్ధి సాధించడానికి అవకాశం వుందో – ఆ రంటి మీద పట్టును కోల్పోయే ప్రమాదకర పరిస్థితి రాబోతున్నది.

8.40 రా. ఈ విషయాలు ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వున్నది. రష్యా ఏవిధంగా విచ్ఛిన్నం అయిందో రాష్ట్రప్రభుత్వం కూడా అదేవిధంగా విచ్ఛిన్నం అయ్యే పరిస్థితి కూడా వస్తుంది సార్. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వంలో లేనటువంటి విషయం. అన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పజెపితే ఏమి ప్రయోజనం సార్?

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి:– కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వ్యక్తులు, నిపుణులు చెప్పారు – ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గొప్పతనం వల్ల యీ అప్పు వస్తుందని చెప్పారు. ఢిల్లీలో ఉన్నవారికి మంచిగా అనిపిస్తే, వేరే పరిస్థితి ఏమైందో అర్థం కావడంలేదు. ఢిల్లీలో ఉన్నవారు ప్రతి ఒక్కరూ అప్రిషియేట్ చేస్తున్నారు. భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్‌కు పేరు ఎక్కడ వస్తుందోనని భయపడుతున్నారు. ముఖ్యమంత్రిగారి పనితీరును ఒప్పుకున్నవారు అసూయ పడుతున్నారు. మాడలేక పోతున్నారు. భారతదేశంలో ఉన్న లిటరెసీరేటు విషయంలో కాన్‌స్టిట్యూషన్ గ్యారంటీ చేసింది స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అందరికి విద్య, అందరికి ఆరోగ్యం అని 2000 సంవత్సరానికి– ఆరోగ్యం – ప్రసాధిస్తామన్నారు. ఆల్ ఇండియా ఏవరేజ్‌గాని, స్టేట్ ఏవరేజ్‌గాని, మాస్తే వెనుకబడి పోయాము. నేను ముఖ్యమంత్రి గారిని తమద్వారా కోరుచున్నాను. ముఖ్యంగా, వెనుకబడిన జిల్లాలకు అత్యంత శ్రద్ధ చూపాలి. లిటరెసిపెన, హెల్తు పెన ప్రపంచ బ్యాంకు డబ్బులుతోగాని, వేరే డబ్బులతో గాని మన రాష్ట్రంలోని నిధులతోగాని యీ వెనుకబడిన జిల్లాలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఖర్చు చేయాలి. నీటిపారుదల, విద్య, ఆరోగ్యం విషయంలో శ్రద్ధ తీసుకోవాలని తమద్వారా కోరుచున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, కొంతమంది కొన్ని విషయాలు చెప్పారు. మళ్లీ, చాలామంది మాట్లాడారు. కండిషన్స్ గురించి మాట్లాడుతున్నారు. కండిషన్స్ అనేమాట లేదు – మళ్లీ ఒకసారి రిపీట్ చేస్తున్నాను. ఫిస్కల్ మేజర్స్ కింద ఒక

అండర్‌స్టాండింగు వుంటుంది. ఫిస్కల్ డిసిప్లిన్ తీసుకురావడానికి అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తున్నాము. ఏలోన్‌కు అయినా మిత్తి ఒకే మాదిరిగా వుంటుంది. మిత్తిగురించి కూడా ఇంతకు ముందే తెలిపాను. ఆ విధంగా వుండదని మీరు తెలియచేసుకుంటున్నాను. మళ్లీ మాట్లాడుతూ పబ్లిక్ సెక్టారు ఎంటర్ ప్రైజెస్ గురించి కొన్ని విషయాలు చెప్పారు. నేను ఎన్నోసార్లు చెప్పాను. రిపీట్ చేస్తున్నాను. పారు చేయకముందే యీ ఎగ్జిమెంట్లు స్కారు చేశాము. యీరోజు 1700 కోట్ల రూపాయలు షేర్‌క్యాపిటల్ లిక్విడేట్ అయిపోయి, అప్పుల పాలు అయ్యే పరిస్థితి వుంది. ప్రతి ఒక్కరూపాయి ఖర్చు చేస్తున్నాము. దయచేసి, ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి. టాక్సు పేయర్స్ మని ఖర్చు చేస్తున్నాము. పన్నులు వసూలు అవుతున్నాయి. ఎక్కడినుంచో రావడం లేదు. ప్రింటింగు మెషిన్ పెట్టుకుని చేయడంలేదు. పేదవారు పన్నులు కడుతున్నారు. శిరిగి సర్వీసెస్ కావాలని కడుతున్నారు. మంచి కావాలని కడుతున్నారు సంక్షేమ కార్యక్రమాలు కావాలని కోరుకుంటున్నారు. అవిధంగా కోరుకుంటున్నప్పుడు వారికి అధికారులు ఎలా ప్రజల డబ్బును దుర్వినియోగం చేసే అధికారం ఎవరికి లేదు. ఎక్కడ అయినా పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్‌లలో వీఆర్ఎస్ ఇస్తున్నామంటే, ఇంకా బాగా పనిచేస్తాడు. ఇంకా కొన్నింటిలో వన్‌టైమ్ సెటిల్‌మెంట్ యిచ్చి రెమ్యే చేసుకుంటూ పోతున్నాము. ఎక్కడకూడా పబ్లిక్‌సెక్టార్ ఎంటర్‌ప్రైజసీను సిక్ చేయాలని వుండదు. చేయాలని ఎక్కడా లేదు. ఇక్కడే కాదు అన్ని రాష్ట్రాలలో జరుగుతుందని మీకు తెలియచేసుకుంటున్నాను. లిబరల్ వీఆర్ఎస్ ఇస్తున్నాము. మళ్లీ మాట్లాడి రిపీటెడ్‌గా చెప్పారు కాంగ్రెసు వారు. ఎపిఎస్ఆర్టీ ప్రైవేటైజేషన్ గురించి ప్రతిఒక్కరు మాట్లాడారు. నేను చాలా స్పష్టంగా చెప్పాను. దీంట్లో కూడా కండిషనాలిటీస్ ఏమిటంటే, ఫిస్కల్ మెజర్స్‌గానీ చాలా స్పష్టంగా ఉన్నాయి. దీన్ని అవిధంగా కాకుండా, లేనిపోని విధంగా, శ్రీ ఎం. అంజనేయులు కూడా ఒక మాట అన్నారు. గవర్నమెంటు ఏమి పని చేస్తున్నదని? 45 రోజుల నుంచి మామంత్రులు, ఏమి పని చేస్తున్నారో మాశారు. అసెంబ్లీలో మీకు సమాధానం చెప్పడం జరిగింది. ఎన్ని కార్యక్రమాలు చేయగలుగుతారు? ఇక్కడ పరిటీపెడితే, ఆరున్నర గంటలకు నిద్రలేస్తే రాత్రి 11 గంటలవరకు పని చేస్తున్నాము. ఎంతవరకు వీళ్లెతే అంతవరకు రాష్ట్ర ప్రగతి, అభివృద్ధి కొరకు సర్వశక్తులా పని చేస్తున్నాము. అదేమాదిరిగా, ఎన్నో కాన్‌స్ట్రెంట్స్ ఉన్నాయి. ఇన్ని ఆలోచించాలి. మళ్లీ లెటరు గురించి మాట్లాడారు. ఆరోజు చెప్పాను, ఈరోజు చెప్పాను. అన్ని స్క్రీనింగ్ నా దగ్గర ఉన్నాయి. రాజకీయ ప్రయోజనాలు కాదు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం. అవసరం అయితే ఇంకా నీధులు తీసుకువస్తాము. ఇవన్నీ షరతుల కోసం కాదు రాష్ట్రం కోసం – రాఘవరెడ్డి గారు మాట్లాడుతూ, ఫలానా రాష్ట్రంలో పూర్తిచేశారు. యీరాష్ట్రంలో ఏమి చేశారని అన్నారు. అదే మాదిరిగా టాక్సు గురించి మాట్లాడారు. నేను ఆరోజు కూడా చెప్పాను. ఏవి అయితే కాంగ్రెసు పార్టీ పెంచిందో అవే రెండు కోట్ల

మూడు సంవత్సరాలు దామాషా పెంచాము తప్ప టాక్సులు వేయలేదు- ఒకసారి ఆర్టీసీలో పెంచాము- ఎపిఎస్ఇబిలో డబ్బులు కట్టేవారిని పెంచాము తప్ప వేదవారికి పెంచలేదు- యీ సంవత్సరం మొత్తం వ్యవసాయానికి కరెంటు ఇచ్చాము- కొన్ని ఇచ్చాము- ఆ విధంగా ఇప్పటికి కూడా 200 కోట్ల నష్టం వస్తోనా కూడా వేదవారివి ఆదుకోవాలని, రైతాంగం దెబ్బతినకూడదని పెంచకుండా వేశాము- మనందరికీ తెలుసు – ప్రపంచం అంతా యూనివర్సలైజేషన్ వైపు వెళ్తున్నమన్నది- ఎకొంతవరకో కావాలంటే, రిఫామ్స్ రావాలి- ఎకొంతవరకో లేకుంటే, పర్పస్ లేదు- అందుకని ప్రపంచం అంతా పోయారు- వైనా పోయారు- మిగతా వారు పోతున్నారు- వైవాళ్ళో ఏ రిఫామ్స్ వేశారో ఆ రిఫామ్స్ మనం వేస్తామంటే, వద్దు అనే పరిస్థితుల్లో ఉన్నారు- నేను ఒక్కటే కోరుతున్నాను- ప్రపంచం మారుతున్నది- మనం మడికట్టుకుని కూర్చుంటే సమస్యలు పరిష్కారం కావు- ఎవరు అయితే దానిని అనుసరించకుంటే, వెనకబడి పోయే పరిస్థితి వుంది- ఈరోజు ఎన్నిమాటలు చెప్పినా నమ్మే పరిస్థితి లేదు- దాపరికం అంటూ ఏమీ లేదు- ఎన్నో సందర్భాలలో చెప్పాము- మీకు డాక్యుమెంట్లు ఇచ్చాము– ఎపిఎస్ఇబికి–సంబంధించి పబ్లిష్ చేస్తాము- దాపరికాలు లేవని తెలియచేసుకుంటున్నాము- యీ విధంగా ముందుకు వస్తినప్పుడు కనీసం మీరందరూ ముందుకు వచ్చి సపోర్ట్ చేస్తారు అనుకుంటాము- విక్షన్ కావాలి- మనస్పాక్ష్నిగా మీరు చెప్పండి? ఎడ్యుకేషన్ తీసేయమంటారా? హెల్త్ను తీసేయమంటారా? న్యూట్రిషన్, రోడ్లు, మొత్తం క్యాన్సిల్ చేసుకుని వద్దు అని చెప్పండి? మాకు అవసరంలేదని చెప్పండి? ఇది ఆలోచించాలి- ఆలోచించి, ముందుకు రావలసిందిగా కోరుకుంటూ మీరు అవకాశం ఇచ్చారు- ప్రజలు అర్థం చేసుకుంటున్నారు- ఏవిధంగా చేశాము:- ఏవిధంగా ముందుకు పోతున్నామో, ప్రజలు నిర్ణయిస్తారని తెలియచేసుకుంటున్నాను- దయచేసి, మరొక్కసారి కోరుతున్నాను – యీ ప్రాజెక్టును అనవసరంగా కనీష్యూడ్ చేయకుండా వేదవారి సంక్షేమం కోసం పెట్టాము- కాబట్టి, పూర్తిగా సహకరించ వలసిందిగా మరొక్కసారి కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాము – థ్యాంక్!

8.50 శ్రీ గాది వెంకట రెడ్డి:– ఇంతకు ముందు వి-ఎం గారు మాట్లాడుతూ వరల్డ్ బ్యాంక్ కండిషన్స్కు సంబంధించి చెప్పారు- Para 15 of the Notes circulated by the Government - I will read out some portions. Secondly we have to note the World Bank Assistance normally routed through the Govt. of India i.e., 70% loan and 30% grant. The loan component carries a rate of interest of 12.5% PA with repayment of 20 years with a moratorium of 5 years. This is the generally accepted condition so far as World Bank Agreement is concerned. Wherever you take this - it is throughout the Country. This is the position క్రిందివానికి సంబంధించి క్రింది వేరాలో ఏం వెబుతున్నారంటే Under ICDS programme Rs. 378.00 crores, I am not speaking about lakhs, but they are crores.

ఎడ్యుకేషన్ క్రింద కానీ వరల్డ్ బ్యాంక్ క్రింద కానీ సెంట్ పోర్సెంట్ కానీwhatever it may be the total is about Rs.558.00 crores. రెండు సెక్టార్స్‌లో ఖర్చుచేస్తున్నాము. వారు చెప్పిందే. అదే చదివాను. ఐసిడిఎస్ క్రింద ఉన్నదివదివాను. On account of the fact that Primary Education and ICDS components have been made into Centrally Sponsored schemes with the persuasive efforts of the State Gvoernment. So, the point for consideration here is almost all 85% is outright grant and the State Government is required to pay only 15% as matching grant. By this, when the Government of India accepted ICDS, Education - Centrally Sponsored Schemes, automatically the burden shifts on Government of India. Naturally, if we take into consideration the interest calcultion, all the remainming portion which we bear, that should not be taken into consideration. The original agreement 12.5% it may be a grant, whatever it may be, the interest still remains at 12.5%. There is no question of reduction in interest. This is a misleading statement. రెండు నిమిషాలలో పూర్తి చేస్తాను. లెటర్ అడ్రస్డ్ టు సి-ఎం. మొదటి కండిషన్ మూడండి. Reforms already initiated. Reforms already imituated by Government. ఎప్పుడిది? 14 మే, 1998 When you met the World Bank President? In october, 1996.

1996లో వారు రిపోర్టు ఇచ్చారు. ఇవన్నీ ఉన్న తరువాత ప్రభుత్వం తీసుకున్న స్టెప్స్, ఫిస్కల్ మెజర్స్ చెప్పారు. ఏం చెయ్యబోతున్నారో చెప్పారు. పవర్ సెక్టార్ చెప్పారు. ఇర్రిగేషన్ సెక్టార్ పాలసీ చెప్పారు. ఇంపాక్ట్ ఆఫ్ రిఫార్మ్స్ చెప్పారు. ఏం చెయ్యబోతున్నారో చెప్పారు. ఇవన్నీ వరల్డ్ బ్యాంక్ చెప్పే పరిస్థితి ఎందుకు వచ్చింది? మేరా 23 మూడండి- ఒకటే చెబుతున్నాను. 12 మీడియం అండ్ స్మాల్ స్కేల్ కంపెనీస్‌కి పరుగుపెట్టింది Government is adopting gradually reforms so as to build not only institutional capacity of the projects but also gemerate public support in the reforms as an initial stage. This is most important. 12 Medium and Small size companies will be re-structured and privatised in the next four years. This is what you have stated to the World Bank. Is it not a condition? Another aspect is also there, but subject to correction. As regards General Interest so far as World Bank is concerned when you compare, interest యు.ఎస్‌లో

చాలా తక్కువ: ఇంట్రెస్ట్ 5 శాతం, 4 శాతం, 3 శాతం ఉంటుంది: యు.ఎస్.లో తక్కువ ఇంట్రెస్ట్: సబ్సిడీ టు కరెక్షన్ 5 శాతం డాలర్ మీద అంటున్నారు. మాకు అర్థం కాలేదు: రూపాయిమీద కాదు:

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– రాజకీయంగా మాట్లాడితే మేము ఏమీ చెప్పలేను కానీ నేను చెప్పేది రికార్డుపరంగా చెబుతున్నాను. నేను చెప్పేది రు.3320 కోట్లు వస్తోంది. అందులోప్రాథమిక విద్య, ఐ.సి.డి.ఎస్‌కి కావీ, టోటల్‌గా పి.హెచ్.పిలకు రెండూ కలిపి రు.1321 కోట్లు గ్రాంట్ వస్తోంది. రు.927 కోట్లు లోన్. టోటల్ గ్రాంట్ 58.8 శాతం. టోటల్ మీదనే. కనుక దాని మీద మాస్టే 12.5 శాతం ఇంట్రెస్ట్ పే చేసే బదులు మొత్తం 58.8 శాతం గ్రాంట్ వస్తుంది కనుక 5 శాతం పడుతుంది. మీరు అర్థం చేసుకోకపోతే నేను ఏమీ చెయ్యలేను. 5 శాతం ఇంట్రెస్ట్‌కు తెస్తే– ఇంత ఇవ్వా చేస్తున్నారు ఎందుకు అంటున్నాను.

శ్రీ గాదె వెంకట రెడ్డి:– వరల్డ్ బ్యాంక్ వారు పంపిన రిపోర్టు ఆధారంగా చేసుకుని, డిస్కస్ చేసుకుని, లెటర్ కమిట్‌మెంట్ రానంత వరకూ, అది అయిన తరువాత అగ్రిమెంట్ అయినారనే మాట మనవి చేస్తున్నాను. ఇవన్నీ ఒప్పుకున్న మాట మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– నా రిపోర్టు ప్రకారం వరల్డ్ బ్యాంక్ వారు వచ్చారు. కానీ వారి వద్దకు నేను పోలేదు. అది ఎన్నోసార్లు చెప్పాను. వేరు రిపోర్టు చేస్తున్నాను కనుక వస్తున్నారు. ఇది మంచి రాష్ట్రం. ఇకడ ఇప్పే బాగుంటుందనీ. రిపోర్టు ముందుకు పోతాయని వారు ముందుకు వచ్చారు. నాగేశ్వర రావ్‌గారు ఉన్నారు. ఈ ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉంది. నేను చంద్ర పార్టు చెప్పాను. మాకు ఒక పాలసీ ఉంది. దాని ప్రకారం ముందుకు పోతున్నామని చెబుతున్నాను.

శ్రీ గాదె వెంకట రెడ్డి:– ఎంప్లాయిమెంట్‌కి సంబంధించి ఒక మాట చెప్పాలి. 1987 నుంచి 89 వరకు తెలుగుదేశం అధికారంలో ఉంది. ఎంతో మందిని ఇంపరియల్‌గా ఎన్.ఎం.ఆర్.ల పేరుతో నియమించారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేదు. వారు చేసిన పాపాని మేము వచ్చిన తరువాత రెగ్యులరైజ్ చేశాము. 22-4-92న పర్మనెంట్ రెగ్యులరైజ్ చేశాము. యాక్ట్ 2 ఆఫ్ 94 పెట్టాము. ఈ విధంగా క్రొత్తగా రిక్రూట్‌మెంట్ చెయ్యలేదు. ఉన్న ఫ్యాక్ట్‌ని మరచిపోరాదు. టీచర్స్ విషయం చెప్పారు. ఒక మాట చెబుతున్నాను. కమిటీ కాన్‌స్టిట్యూట్ చేసినప్పుడు, నాన్ ఆఫిషియల్ మెంబర్ ఉండేవారు. నాన్‌ఆఫిషియల్స్ ఉండరాదని హైకోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది. అప్పుడు టీచర్స్ రిక్రూట్‌మెంటు స్టార్ట్ చేశారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధర రావు:– అధ్యక్షా,....

శ్రీ గాదె వెంకట రెడ్డి:– మేము ఎగ్జామినేషన్స్ పెట్టి, ఇంటర్వ్యూస్ కండక్ట్ చేశాము. 52 వేల మందికి వేశాము. వరిత్ర చెబుతోంది. లిస్ట్ వచ్చింది. ఇంతలో ఎలక్షన్స్ నోటిఫికేషన్ వచ్చింది. ఆగిపోయింది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత రిలీజ్ చేసింది.

శ్రీ కె. విద్యాధర రావు:– కోర్టుకు వెళ్ళారు.

శ్రీ గాదె వెంకట రెడ్డి:– అదే చెబుతున్నాను. డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ఉంది. కలెక్టర్ ఉండేవారు. నాన్ అఫిషియల్ మెంబర్ ఉండేవారు. హైకోర్టు క్వశ్చన్ చేసింది. ఈ గవర్నమెంట్ వెళ్ళిన దాని మీదనే హైకోర్టు చెప్పింది. నాన్ అఫిషియల్ మెంబర్ ఉండరాదని హైకోర్టు చెప్పింది.

9.00 రాత్రి | ఇవన్నీ ఉన్న ఫ్యాక్ట్స్. వారన చేసినంత మాత్రాన ఎక్కడికీ పోదు. విద్యాధర రావు గారు రండి మాట్లాడుదాము.

(అంతరాయం)

ఈ విధమైన అన్ని షరతులకు లోబడి చేశారనే విషయం నేను చెబుతున్నాను. తక్కిన విషయాలన్నీ కూడ హైలెట్ చేసారు మా లీడర్ గారు చెబుతారు.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:– ముఖ్యమంత్రిగారు మా మీద పెద్ద బాధ్యత పెట్టారు. థ్రిటీన్ మంది అప్పు తెప్పిస్తామన్నారు. ఒట్టిగా ఇస్తామంటే గ్యారంటీ అంటే వద్దు అని చెప్పేంత తెలివి తక్కువ వారం కాదు. ఇపుడు ఏదో అప్పు ఇస్తామన్నారు.

శ్రీ కె. విద్యాధర రావు:– యు.కె.ఎయిడ్.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:– అదే గ్యారంటీనా? వాటివర్ ఇటీజ్. సి.ఎం. గారిని చెప్పమనండి. అప్పు ఇస్తామంటే మనకు ఉపయోగపడే అప్పు తెమ్మని మేము సలహా ఇచ్చాము. మేము ఎప్పుడూ అభిమర్థి కోసం అప్పు తేవడానికి వ్యతిరేకం కాదని మేము పదేపదే చెప్పాము. వందేళ్ళాయి వాయిదు గారు ఇక్కడ కూడా ఉన్నారు. ప్రతిపక్షంలో మేము వారు బాగా కలసి మెలసి పని చేశాము. 5 సంవత్సరాలు బాగా నేర్చుకున్నాము. మిత్ర పక్షంగా ఉండి చాలా విషయాలు నేర్చుకున్నాము. వారి లెటర్ బేసి చేసుకొని కండిషన్స్ ఉన్నాయా అంటే లేవు అన్నారు. ఇట్స్ ఎ రైట్. షెడ్ రెండీలో డిస్కస్ చేశారు. వితౌట్ వర్డ్స్ బ్యాంక్. మీ లెటర్‌లో వ్రాశారు. అనవసరంగా బ్రేక్ వేస్తే చేయడం మంచిది

కాదు· 9·00 గంటలయింది· The Government of Andhra Pradesh is doing all that is possible to mobilise resources either through taxation or by doing something-else and re-orient expenditure priorities. మీ ప్రయారిటీస్ మీకు ఉంటాయి ఎన్హాన్స్ ది లెవల్స్ ఆఫ్ ది ఎఫిషియన్సీ· మీరు బాగా పని చేస్తున్నారు· 12 గంటలు తిరుగుతున్నారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కానివ్వండి నాగేశ్వర రావు గారు· మేముకూర్చుని 12 గంటలయింది·

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు:– గంటలు టైం వేస్ట్ చేస్తున్నారు· మేము కూడ ఓపిక పట్టాము· మాకు తిండి కూడా లేదు· మీరు మధ్యలో తిని వచ్చి ఉంటారు· మాకు అది కూడ లేదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు మధ్యలో బయటకు వెళ్లి వస్తుంటారు· మాకు అది కూడ లేదు· కానివ్వండి·

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు:– ఎక్కడ నుంచి అయినా సరే ఇప్పుడు విద్యకు డబ్బు తెస్తున్నారు· ప్రైమరీ ఎడ్యుకేషన్, స్కూల్ బిల్డింగ్స్ కడుతున్నారు· ప్రైమరీ హెల్త్ కోసం ఖర్చు పెడుతున్నాము· పవర్ ఫరీట్· వ్యతిరేకం కాదు· అప్పు తేకుండా సాధ్యం కాదు· అప్పు తీసుకురండి· వద్దు అనడం లేదు· మీకు మాకు పడని అంశం చాలా స్పష్టంగా పదేపదే చెబుతూ వచ్చాము· ఇప్పుడు కూడా చెబుతున్నాము· మీ లెటర్‌లో అనేక విషయాలు ప్రపంచ బ్యాంక్ వారికి తెలియజేశారు· మీరు ఎట్లా ఎగబ్బీ టాక్స్ పెంచారు, ఎట్లా లక్షరీ టాక్స్ పెంచారు, టుబాకో మీద ఎలా పెంచారు ఇవన్నీ చేశామని మీ లెటర్‌లో వ్రాశారు· చివరకు వారి పాలసీ· మేము పబ్లిక్ సెక్టార్‌ల కమాండింగ్ హైట్స్‌లో ఉండాలని కోర్ సెక్టార్‌లో ప్రైవేటైజేషన్‌ల అంగీకరించామనే పరిస్థితి నుంచి ఎక్కడైనా సెలక్టివ్‌గా వచ్చే ఇది కావాలని వారి సన్నిహితం వచ్చిన తరువాత మేము ఒప్పుకున్నాము· వారి లెటర్‌లో Page No.5 for which we are protesting. In para 2 it is stated We are actively encouraging private sector participation in infrastructure development. The first two private Power projects in the country are located in Andhra Pradesh. We have entrusted development of a new Port and the management of existing Port to a private institution. In the Road sector, management of some existing roads and construction of new stretches have been given to the private sector. Sir, this is the theory they have developed. వారికి ప్రైవేటైజేషన్ ద్వారా

రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోగలుగుతామని ఒక నమ్మకం ఉంది:। I can understand their philosophy. Let them also understand our philosophy. We are for public sector - viable public sector. కోర్ సెక్టార్‌లో ప్రైవేట్ వారికి కీ రోల్ ఏమీ ఇవ్వలేదు. He knows very well. When he is here we argued. He is also with us at that time. Now, he is ruling. that is a different aspect.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కంప్లీట్ చేయండి:

శ్రీపువ్వాడ నాగేశ్వరరావు:– చివరికి సర్ టెక్నికల్ అసిస్టెన్స్ తీసుకుంటున్నారు: తీసుకోవద్దని అనడం లేదు. ఎ.పి: వ్యాన్ వెనుకకు పోయారు: ఇట్సాల్ రైట్. టెక్నికల్ అసిస్టెన్స్ కూడ Public Sector Enterprises Reforms and Privatisation to support Government's on-going Public Enterprises Reform and Privatisation by creating a termsparent, efficient infrastructure frame-work. You may be transparent. కాని మాకు ఈ లెటర్ తలియదు. మే 14న వ్రాసిన లెటర్: మాకు తెలియదు. మీరు ట్రాన్స్‌పరెంట్‌గా ఉంటే అప్పుడే చెప్పేవరాం. అరమరికలు లేకుండా చెబుతూఉన్నాము. మేము ప్రభుత్వ రంగ పరిరక్షణ కోసం చివరి దాకా ఎ.పి.ఎస్.ఇ.బి కాని, సింగరేణీ కాని, ఆర్.టి.సి కాని లేక కొన్ని పబ్లిక్ సెక్టార్ యూనిట్స్‌లో వారి ప్రయోజనాలు పరి రక్షంపబడాలని మనసా వాచా కోరుకున్నాము. ఇక్కడ మీరు ఉన్నప్పుడు చెప్పారు. అందరమూ కలసి చెప్పామ:ు. అక్కడ ఉన్నప్పుడు చెప్పాము. ఇప్పుడు కూడ చెబుతున్నాము: మీ థియరీ ప్రైవేటైజేషన్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన చేస్తున్నారు. ఒకవేళ సక్సీడ్ అయితే సంతోషం: మీరు సక్సీడ్ కారని మా అభిప్రాయం: ఎవరైతే ఈ మార్గాల ద్వారా పోతున్నారో ప్రపంచంలో ఆ మార్గాల ద్వారా పోయే వారికి ఇప్పటికే చాలా అనుభవాలున్నాయి: మీరు కంపేర్ చేస్తున్నారు ఇతర రాష్ట్రాలతో: మన స్టేట్ మంచిగా ఉందని: ఈ మంచిగా ఉన్న స్టేట్‌ని మీరు అప్పులు తెచ్చి బాధాకరమైన ప్రైవేటైజేషన్‌లోకి పోకూడదని మేము కోరుతున్నాము: అయినా సరే పీ ఈజ్ ఇన్‌సిస్టింగ్. మమ్ములను పదే పదే చెప్పమని కోరుతున్నారు: అభివృద్ధి కోసం అప్పుడు ఎక్కడ తెచ్చినా ఎటువంటి కండిషన్స్ లేని పరిస్థితి ఉండాలని నేను కోరుకుంటున్నాను: అభివృద్ధిని బలపరుస్తాము. ప్రైవేటైజేషన్ థియరీకి మేము వ్యతిరేకం: మా పార్టీ ఇందులో భాగస్వామ్యం కాదలచుకోలేదు: మీ పార్టీ తరఫున మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేసారు)

శ్రీ పి: జనార్థన్‌రెడ్డి:– అధ్యక్షా, రాష్ట్ర ముఖ్యమంత్రి మొట్టమొదట చెప్పడం జరిగింది: వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్ గారిని మన రాష్ట్రానికి రమ్మంటే రాలేదు కనుక తాను స్వయంగా అక్టోబర్ 1996లో న్యూ ఢిల్లీలో కలిశానని చెప్పారు: నేను మీ ద్వారా మనవి

మునేది వారు 39 ఎంటర్‌ప్రైజెస్ గురించి కాని 40 కో ఆపరేటివ్ ఇండస్ట్రీస్ గురించి కాని రీస్ట్రక్చర్ చేస్తున్నామని చెప్పడం జరిగింది. ఈ లెటర్‌లో, In page 9 of CM's letter it is stated: The key tax role under consideration is introduction of VAT to replace: the General Sales Tax which accounts for 2/3 VAT. వ్యాట్ కూడ మేము ఇంట్రడ్యూస్ చేస్తామని 2986లో ముఖ్యమంత్రిగారు చెప్పారు, వారు వరల్డ్ బ్యాంక్ ఛైర్మన్ గారితో కలిశారు, వారు ఏవిధంగా అయితే సి.ఎం గారికి డిక్టేట్ చేశారో – సి.ఎం గారు మే 14, 87న వారి కండిషన్స్‌కు ఒప్పుకోవడం జరిగింది; కాని మేము మనవి చేసేది ఈ రీస్ట్రక్చర్ వరల్డ్ లోన్ వల్ల రాష్ట్రి ప్రభుత్వానికి, రాష్ట్రి ప్రజలను, రాష్ట్రి ముఖ్యమంత్రి తాకట్టు పెట్టడం జరిగింది కనుక దీనివల్ల ఇండస్ట్రీస్ కాని, కార్మికులు కాని రైతులు కాని ఆకలి చావులకు, ఆత్మహత్యలకు గురవుతున్నారు, నిరుద్యోగానికి గురవుతున్నారు; ఇది పూర్తిగా పేద ప్రజానీకానికి వ్యతిరేకంగా ధనిక వర్గాలకు సహాయం చేస్తున్నారు, పారిశ్రామిక వేత్తలకు సహకరించగా ఈ లెటర్ ఉంది; ఈ కండిషన్స్ వున్నాయి కాబట్టి తమ ద్వారా నేను 9,10 మనవిచేస్తున్నాను; ఈ రాష్ట్రి ముఖ్యమంత్రి ఏ ఒక్క నాడు కూడా నమ్మిన వ్యక్తి రా, కాదు; ఎప్పుడు ఈ రాష్ట్రి ప్రజలను మోసం, దగా చేయడమే ఆయన పని; ఈ సారి కూడా ఈ రాష్ట్రి ప్రజలను ముఖ్యమంత్రి మోసం చేస్తున్నారు. ఈ రాష్ట్రి ముఖ్యమంత్రి చరిత్ర అలా వున్నది. అందుచేత ఈ కండిషన్స్ విత్‌డ్రా చేయమని దానికి ప్రొటెస్ట్‌గా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసారు)

శ్రీమతి ఎన్. అక్కిపార్వతి:– అధ్యక్షా, మొదటి నుంచి విద్యుత్ బోర్డు ప్రైవేటీకరణకు మేము వ్యతిరేకంగా వున్నాము. అందులో ఇంత డెవలప్ చేసుకుంటూ గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం ఎక్కువ శాతం విద్యుత్‌ను మనం ఉత్పత్తి చేసుకోగలిగాము. ప్రపంచ బ్యాంక్ ఒప్పందం మేరకు ఈ విద్యుత్ బోర్డును కూడా ప్రైవేటీకరణ చేస్తున్నారు. అదే విధంగా అనేక ఒప్పందాలు చేసుకున్నారు. ఈ రోజు కాలువలు పూడికలో కానీ, కాలువలు త్రవ్వడంలో కానీ, రోడ్లు వెడనింగ్ చేయడంలో కానీ అనేక అవినీతి కార్యక్రమాలు పూర్తిగా బాటు చేసుకున్నాయి. రేపు వచ్చే ఈ ఫండ్స్ అన్నీ సక్రమంగా వినియోగించి ప్రజలకు న్యాయం జరుగుతుందనే మాట అవాస్తవం. దీని వలన ఉత్పత్తి ప్రజల మీద పడే భారం చాలా ఎక్కువగా వున్నది. అందువలన మేము కండిషన్స్ గురించి, ప్రైవేటీకరణ గురించి ఎన్నిసార్లు చెప్పినా ముఖ్యమంత్రిగారు కరెక్ట్ సమాచారం ఇవ్వలేకపోయారు. దీనివలన రాను రోజులలో రైతులమీద విపరీతమైన విద్యుత్ ఛార్జీలు పెరిగే ప్రమాదం వున్నది. వ్యవసాయ రంగం రెబ్బతిని రైతులు బజారున పడే పరిస్థితి రాబోతున్నది దీనిని వ్యతిరేకిస్తూ, నిరసన తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాను.

(ఎన్.టి.ఆర్. టి.డి.పి. సభ్యురాలు శ్రీమతి ఎన్. అక్కిపార్వతి సభ నుండి వాకౌట్ చేశారు.)

526 27 మార్చి, 1999 లఘుచర్చ: ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పునర్ వ్యవస్థీకరణ ప్యాకేజీకు గురించి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 30-3-1999 ఉదయం గం. 9-00లకు సభ తిరిగి సమావేశమగుటకుగాను వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి 30-3-99 మంగళవారము ఉదయం గం. 9-00లకు సమావేశమగుటకుగాను రాత్రి గం. 9-12కు వాయిదా పడినది)

1999 - 2000 సం: నకు వార్షిక ఆదాయ
వ్యయ పట్టిక
గ్రాంట్ల కొరకు అభ్యర్థన - పదిహేడవ రోజు

అభ్యర్థన నెం.	IX	రవాణా పరిపాలన
అభ్యర్థన నెం.	XV	ప్రజా పనులు
అభ్యర్థన నెం.	XLIII	చిన్న తరహా ఓడరేవుల అభివృద్ధి
అభ్యర్థన నెం.	XLIV	రోడ్లు, వంతెనలు

(ప్రతిపాదించబడినవి)

401

ం. లఘు చర్చ:
ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పునర్వ్యవస్థీకరణ ప్యాకేజీ గురించి.